# D. S. C.

# సైకాలజీ మెటీరియల్

**Prepared by**
S. Rambabu
**M.A., B.Ed.**

**సాయి స్రవంతి పబ్లికేషన్స్**
**Shop No. 10, Sai Complex,**
**Mayuri Junction,**
**విజయనగరం.**
**Cell :** ***9885455706, 9885864878.***

# రచయిత మాట

సైకాలజీ విభాగం చాలా కష్టంతో కూడుకున్న విభాగం అనుకొని చాలామంది ప్రిపరేషన్ ప్రారంభించడం జరుగుతుంది. కాని ఒక పథకం ప్రకారం ప్రిపేరైతే సైకాలజీ చాలా సులభంతో కూడుకున్న విభాగం. "All is well that starts well"- ఆది బాగుంటేనే అంతా బాగుంటుంది. కావున ప్రిపరేషన్ ప్రారంభమే ఒక పథకం ప్రకారం జరగాలి. దీనికి ఈ పుస్తకం లో ఉన్న 'సైకాలజీ ప్రిపరేషన్ విధానంలో సోపానాలు' అనే శీర్షిక చాలా ఉపయుక్తంగా ఉంటుంది.

'అధ్యయనం.... అర్ధవిశ్లేషణ.... అన్వయం...' అనునది సైకాలజీ ప్రిపరేషన్‌లో ఇమిడి ఉన్న సూత్రం. సైకాలజీలోని ప్రతి అంశాన్ని అధ్యయనం చేసి అర్ధవిశ్లేషణ చేసుకొని, అన్వయించు కోవడమే సైకాలజీ ప్రిపరేషన్ విధానం. తదానుగుణంగా రూపొం దించబడినదే ఈ మెటీరియల్.

**ఆల్ ది బెస్ట్........**

రాంబాబు. ఎస్

# సైకాలజీ ప్రిపరేషన్ విధానంలో సోపానాలు

**మొదటి సోపానం:** ప్రీవియస్ డి.యస్.సి. పేపర్స్‌లోని సైకాలజీ విభాగంను పరిశీలించి, అందు ఏ పాఠ్యాంశం నుంచి ఎన్ని ప్రశ్నలు వస్తున్నాయి, ప్రతీ పాఠ్యాంశం లోను ఏ ఏ అంశాల నుంచి ప్రశ్నలు వస్తున్నాయి, ప్రశ్నలు అడిగే విధానంను తెలుసు కోవాలి.

**రెండవ సోపానం:** ప్రతీ పాఠ్యాంశంను కొన్ని అంశాలుగా విభజించుకోవాలి.

**మూడవ సోపానం:** ప్రతీ అంశాన్ని కూలంకషంగా అధ్యయనం చేయాలి.

**నాల్గవ సోపానం:** తగినన్ని ప్రశ్నలు ప్రాక్టీస్ చేయాలి.

## పాఠ్యాంశాల వారిగా విశ్లేషణ

| క్రమ సంఖ్య | పాఠ్యాంశం పేరు | గత డి.యస్.సి. లో వచ్చిన ప్రశ్నల సంఖ్య | | | |
|---|---|---|---|---|---|
| | | 2006 SGT | 2006 ASST | 2003 SGT | 2003 ASST |
| 1. | పరిచయం | 3 | 4 | 2 | 3 |
| 2. | పెరుగుదల - వికాసం | 4 | 4 | 7 | 4 |
| 3. | అభ్యసనం | 13 | 10 | 7 | 13 |
| 4. | అభ్యాసకులు - ప్రత్యేకావసరాలు | 1 | 3 | 3 | 1 |
| 5. | వైయక్తిక భేదాలు - ప్రజ్ఞ | 8 | 7 | 9 | 8 |
| 6. | మూర్తిమత్వ వికాసం - సర్దుబాటు | 5 | 5 | 8 | 5 |
| 7. | మార్గదర్శకత్వం - మంత్రణం | 2 | 2 | 1 | 2 |
| 8. | సాంఖ్యక శాస్త్రం | 4 | 3 | 3 | 4 |
| 9. | అదనపు అంశాలు | 0 | 2 | 0 | 4 |
| | మొత్తం | 40 | 40 | 40 | 40 |

# విషయసూచిక


| క్ర.సం | అంశం | పే.నం. |
|---|---|---|
| **1.** | **మెటీరియల్** | |
| | 1. పరిచయం | 1-11 |
| | 2. పెరుగుదల - వికాసం | 12-23 |
| | 3. అభ్యసనం | 24-39 |
| | 4. అభ్యాసకులు - ప్రత్యేకావసరాలు | 40-45 |
| | 5. వైయక్తిక భేదాలు - ప్రజ్ఞ | 46-55 |
| | 6. మూర్తిమత్వ వికాసం - సర్దుబాటు | 56-70 |
| | 7. మార్గదర్శకత్వం - మంత్రణం | 70-74 |
| | 8. సాంఖ్యక శాస్త్రం | 75-85 |
| | 9. స్కూల్ అసిస్టెంట్ అదనపు అంశాలు | 85-92 |
| **2.** | **ప్రీవియస్ పేపర్స్** | |
| | 2006 డి.యస్.సి. సెకండరీ గ్రేడ్ పేపర్ | 93-95 |
| | 2006 డి.యస్.సి. స్కూల్ అసిస్టెంట్ పేపర్ | 96-98 |
| **3.** | **మోడల్ పేపర్** | 99-100 |

# I

# పరిచయం

డి.యస్.సి. సైకాలజీ విభాగంలో ఈ పాఠ్యాంశానికి సంబంధించి 3 నుండి 5 ప్రశ్నలు వస్తున్నాయి. ఈ పాఠ్యాంశంను 6 అంశాలుగా విభజించి వివరించడం జరిగింది.

1. మనోవిజ్ఞాన శాస్త్రం
2. సాంప్రదాయాలు
3. మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు
4. మనోవిజ్ఞాన శాస్త్రవిభాగాలు
5. విద్యా మనోవిజ్ఞాన శాస్త్రం
6. విద్యా మనోవిజ్ఞాన శాస్త్ర అధ్యయన పద్ధతులు

## 1. మనోవిజ్ఞాన శాస్త్రం

- విజ్ఞానాన్ని ఒక శాస్త్రీయ పద్ధతిలో అందించడానికి ఉపయోగపడే వ్యవస్థ - పాఠశాల
- సాంప్రదాయ పద్ధతిలో విద్యను బోధించే వ్యవస్థ - పాఠశాల
- పాఠశాల నిర్వహణ సౌలభ్యం కోసం రూపొందించబడిన విభాగం - తరగతి గది
- తరగతి గదికి కేంద్రబిందువు - విద్యార్థి
- తరగతి గది విధానంలో మార్గదర్శకుడు, స్నేహితుడు, తాత్వికుడు - ఉపాధ్యాయుడు
- విద్య అనే పదంలో గల ప్రక్రియలు - వికసింపచేయడం, నేర్పించడం లేదా అభ్యసింపచేయడం
- "సైకాలజీ" అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించినది - రుడాల్ఫ్ గోయెకల్ (1590)
- 19వ శతాబ్దం వరకు మనోవిజ్ఞాన శాస్త్రం ఏ శాస్త్రంలో భాగంగా ఉండేది - తత్వశాస్త్రం
- 1879 లో జర్మనీ లోని లీప్‌జిగ్ నగరంలో మనోవిజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలను స్థాపించినది - ఊంట్
- మనో విజ్ఞాన శాస్త్ర పితామహుడు - ఊంట్
- మనో విజ్ఞాన శాస్త్రం ఒక శాస్త్రంగా మారి సుమారు 125సం॥లు అయింది.
- సైకాలజీ అనే పదం సైకె, లోగస్ అనే రెండు గ్రీకు పదాల నుండి ఉద్భవించింది.
- సైకె అనగా ఆత్మ అని, లోగస్ అనగా అధ్యయనం అని అర్థం.
- సైకాలజీని, ఆత్మను అధ్యయనం చేయు శాస్త్రంగా పేర్కొన్నది. - ప్రాచీన గ్రీకు తత్వవేత్తలు
- సైకాలజీని, మనస్సును అధ్యయనం చేయు శాస్త్రంగా పేర్కొన్నది. - సెయింట్ అగస్టీన్
- సైకాలజీని, చేతనత్వంను అధ్యయనం చేయు శాస్త్రంగా పేర్కొన్నది. - ఊంట్, జేమ్స్, టిష్నర్
- సైకాలజీని, అచేతనత్వంను అధ్యయనం చేయు శాస్త్రంగా పేర్కొన్నది - సిగ్మండ్ ఫ్రాయిడ్
- సైకాలజీని, ప్రవర్తనను అధ్యయనం చేయు శాస్త్రంగా పేర్కొన్నది. - జె.బి.వాట్సన్ (20 శతాబ్దంలో)
- ప్రవర్తన రెండు రకములుగా ఉంటుంది. అవి 1. బాహ్యా ప్రవర్తన - ఉదా:- గీయడం, వ్రాయడం
  2. అంతర్‌ప్రవర్తన - ఉదా:- ఆలోచించడం.
- జీవి యొక్క ప్రవర్తనను మూడు రంగాలకు అన్వయించారు.

| జ్ఞానాత్మకరంగం | భావావేశరంగం | మానసిక చలనాత్మక రంగం |
|---|---|---|
| గుర్తించడం | అభిరుచులు | నడవడం |
| జ్ఞప్తికి తెచ్చుకోవడం | వైఖరులు | పరిగెత్తడం |
| వర్గీకరించడం | సహజసామర్థ్యాలు | పాడటం |
| ఉదాహరణలు యివ్వడం | విలువలు | ఆడటం |
| భేదాలను గుర్తించడం | సంతోషం | గీయడం |
| సారూప్యాలను గుర్తించడం | ఆనందం | రాయడం |
| లోపాలను చూడటం | దయ,జాలి | సేకరించడం |
| విశ్లేషించడం | ప్రేమ, వాత్సల్యం | భద్రపరచడం |
| సంశ్లేషించడం | దుఃఖం, బాధ | పరికరాలను, యంత్రాలను |
| ఉపయెగించడం. | | |

"మనో విజ్ఞాన శాస్త్రం మొదట తన ఆత్మను, తరువాత తన మనస్సును పోగొట్టుకొంది. చివరికి తన చేతనత్వాన్ని కూడా పోగొట్టుకొని ప్రస్తుతం తన ప్రవర్తనను మాత్రమే నిలుపుకొంది" - ఉడ్‌వర్త్

మదింపుచేయడం
మూల్యాంకనం చేయడం
ఊహించడం
స్మృతి - విస్మృతి
ప్రజ్ఞ
ఈర్ష్య, ద్వేషం
అసూయ, పగ
సాంఘిక ప్రవర్తనలు
నాయకత్వలక్షణాలు
నాట్యం చేయడం
సమైక్యంగాను, విభిన్నంగాను ఆలోచించడం.

## 2. సాంప్రదాయాలు

**1. సంరచనాత్మక వాదం :**

- ఈ వాద మూలపురుషుడు ఊంట్ (జర్మనీ)
- ఈ వాదం ప్రకారం మనోవిజ్ఞాన శాస్త్రం చేతనత్వాన్ని అధ్యయనం చేస్తుంది.
- ఈ వాదం ప్రకారం మనస్సులోని అంశాలు - సంవేదనలు, ప్రతిమలు, అనుభూతులు
- ఈ వాదం యొక్క లక్ష్యం - మనసులోని అంశాలను విశ్లేషించడం
- మనస్సు నిర్మాణం, మనస్సు అంటే ఏమిటి ? ఏ విధంగా ఉంది ? అనే విషయాలను తెలియజేస్తుంది.
- కంజెంట్ సైకాలజీ అందురు.

**2. కార్యకరణ వాదం :**

- ఈ వాద మూలపురుషుడు విలియం జేమ్స్ (అమెరికా)
- Principles of Psychology గ్రంథ రచయిత
- మనస్సు చేసే పనులు గురించి తెలుపుతుంది.
- పరిసరాలతో సర్దుబాటు చేసుకొనే కారకాలైన అవధానం, ప్రత్యక్షం, ప్రజ్ఞలను గురించి తెలుపుతుంది.

**3. ప్రవర్తనా వాదం :**

- ఈ వాద మూలపురుషుడు - జే.బి.వాట్సన్ (అమెరికా)
- ఇది జంతువుల మీద పరిశోధనలు చేయడానికి తోడ్పడుతుంది.
- పావ్‌లోవ్, థైక్, స్కిన్నర్ ప్రయోగాలు ఈ వాదాన్ని సమర్థిస్తున్నాయి.
- Behavior : An Introduction to comparative Psyhology గ్రంథ రచయిత - వాట్సన్

**4. మనోవిశ్లేషణా వాదం :**

- ఈవాద మూలపురుషుడు సిగ్మండ్ ఫ్రాయిడ్ (ఆస్ట్రియా)
- వ్యక్తులు యొక్క చింతనలు, అనుభూతులు, కలలు, పగటి కలలు విశ్లేషణ ద్వారా అర్థం చేసుకోవచ్చు అనేది ఈ వాదం.
- పైకి చెప్పలేని, సమాజం ఆమోదించని భావాలు, ఆలోచనలు, కోరికలు, భయాలు అచేతనత్వంలో వుంటాయి.
- వ్యక్తుల నాడీరుగ్మతలు, స్వప్నాలు, నోరు జారడం ద్వారా అచేతన ప్రక్రియను బహిర్గత పరుస్తారు.
- అచేతన ప్రేరణ సిద్ధాంతంను ప్రతిపాదించెను.
- మూర్తిమత్వాన్ని వివరించడం దీనియొక్క ముఖ్య ఉద్దేశ్యం.
- "ఇంటర్‌ప్రిటేషన్ ఆఫ్ డ్రీమ్స్" గ్రంధరచయిత - ఫ్రాయిడ్

**5. గెస్టాల్ట్ వాదం :**

- ఈవాద మూలపురుషులు - వర్థిమర్, కోఫ్‌కా, కొహిలర్ (జర్మనీ)
- సంరచనాత్మక , కార్యకరణ, ప్రవర్తనా వాదాలకు వ్యతిరేకంగా ఉద్భవించింది.

- గెస్టాల్ట్ అనే జర్మన్ పదానికి అర్థం - సమగ్ర ఆకృతి
- మనస్సును, సంవేదనలు, ప్రతిమలు, అనుభూతులుగా విడగొట్టడాన్ని విమర్శించింది.
- భాగాలన్నింటిని మొత్తంగా పరిశీలించినపుడే అర్థవంతంగా ఉంటుంది.
- వీరు అంతర్‌దృష్టి అభ్యసనం పై ప్రయోగాలు చేసారు.
- గెస్టాల్ట్ సంప్రదాయాన్ని అనుసరించి మూర్తిమత్వ సిద్ధాంతాన్ని వివరించినది - లెవిన్
- క్షేత్ర సిద్ధాంతాన్ని రూపొందించినది - లెవిన్

6. ప్రయోజనతా వాదం :
- ఈ వాద మూలపురుషుడు - విలియం మెక్‌డోగల్ (బ్రిటన్)
- దీనినే హార్మిక్ సిద్ధాంతం అని కూడా అంటారు.
- అంతఃప్రేరణ వ్యక్తిని గమ్యచర్య శీలత వైపు నడిపిస్తుంది.
- సహజాత సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది - విలియం మెక్‌డోగల్

7. వైయక్తిక మనోవిజ్ఞాన శాస్త్రం - అడ్లర్

8. విశ్లేషణాత్మక మనో విజ్ఞాన శాస్త్రం - యాంగ్

9. సంజ్ఞానాత్మక వాదం - పియాజె

10. సంసర్గవాదం - జాన్ లాక్

11. మానవతా వాదం - అబ్రహం మాస్లో

## 3. మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు

- మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు మనస్సును విశ్లేషించి అందులోని భాగాలను ఏమన్నారు - భావనలు, సంవేదనలు
- "నిన్ను గురించి నీవు తెలుసుకో" అనే సూక్తి గ్రీక్‌డెల్ఫీ దేవాలయంపై వ్రాయబడివుంది.
- ప్రాచీన తత్వవేత్తలు సంవేదనలు స్వీకరించే అంగంగా దేనిని పరిగణించారు - మనస్సును
- జగత్తు నుంచి వచ్చే సంవేదనలను సమగ్ర పరిచే ప్రక్రియ - బుద్ధి

సోక్రటీస్ (గ్రీస్) :
- అచేతనమైన మానసిక కృత్యాలను వివరించడానికి మొదట ప్రయత్నం చేసినవారిలో చెప్పకోదగినవాడు.
- ఆత్మలో జ్ఞానం ఇమిడి ఉందనీ, అది అంతర్గతంగా నిగూఢంగా ఉంటుందనీ, దాన్ని చైతన్య మానసిక స్థితిలోకి తీసుకురావచ్చని తెలిపాడు.

ప్లాటో (గ్రీస్) :
- సోక్రటీస్ శిష్యులలో పేరొందినవాడు, ఇతడు భావవాది.
- మనస్సు మెదడులోను, ఇచ్ఛ హృదయం లోను, తృష్ణ లేదా వాంఛ ఉదరం లోను ఉంటాయని అభిప్రాయపడినాడు.
- ప్రాచీన పాఠశాల ఉద్యమ ప్రారంభికుడు
- విద్య అనేది వ్యక్తిలో మంచిని బయటకు తేవడానికి చేసే ప్రయత్నమని పేర్కొనెను.
- రిపబ్లిక్ గ్రంధ రచయిత
- జిమ్నాషియా పాఠశాలలో మంచి భాష, మంచి అలవాటు, మంచి అందం, శరీర వ్యాయామం, సంగీతం మొదలైన కళలు ప్రవేశపెట్టాడు.

అరిస్టాటిల్ (గ్రీస్) :
- మనోవిజ్ఞాన శాస్త్రానికి తాత్విక రూపంను తీసుకువచ్చాడు.
- ప్రాచీన పాఠశాల ఉద్యమానికి జీవం పోసాడు

- డి అనిమో, పర్వతురాలియా, ఎథిక్స్, పాలిటిక్స్ గ్రంథాలను రచించాడు.
- ఆత్మను క్రియాత్మక, నిష్క్రియాత్మలుగా విభజించెను.

సెయింట్ అగస్టీన్ (ఆస్ట్రియా) :
- మనస్సు కొన్ని శక్తుల సముదాయమని పేర్కొనెను.
- మానసిక అనుభవాలను స్వయంగా పరిశీలించడం ద్వారా మనస్సు స్వభావాన్ని అర్థం చేసుకోవచ్చునని పేర్కొనెను.
- ఇతను రూపొందించిన అంతఃపరీక్షణ పద్ధతి ద్వారా వ్యక్తి తన అనుభవాలను తానే స్వయంగా పరిశీలించుకోవచ్చు.
- ఈయన అంతఃపరీక్షణ పద్ధతి ద్వారా మానసిక ప్రాకర్యాలను గుర్తించాడు.
- ఇతని పాండిత్యవాదం ఆధునిక మనోవిజ్ఞాన శాస్త్రంలో సంరచనాత్మకవాదానికి దారి తీసింది.
- మనస్సును పరిశీలించడానికి అంతఃపరీక్షణ పద్ధతిని ఉపయోగించెను.
- పాండిత్యవాదం - విద్యావిధానంలో కంఠతపెట్టడం, మానసిక, శారీరక విషయాలలో శిక్షణ యివ్వడం, పిల్లల హస్త నైపుణ్యాలను అభ్యాసం ద్వారా పెంపొందిచడం మొదలైన పద్ధతులకు ఆధారభూతమైనది.
- వ్యక్తి చైతన్య పూరితుడుగా ఉన్నప్పడు వ్యక్తి యొక్క మనస్సును అధ్యయనం చేయవచ్చునని చెప్పారు.

రూసో (ఫ్రాన్స్)
- విద్యాతత్వంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చినారు.
- ప్రాకృతిక వాదానికి మూలపురుషుడు.
- ప్రాకృతిక వాదం విద్యాతత్వానికి ఆధారమైనది.
- ఈయన గ్రంధాలు - సోషల్ కాంట్రాక్ట్ (సామాజిక ఒడంబడిక), ఎమిలి.
- ఈయనరూపొందిన ఆదర్శ విద్యార్థికి నమూనా - ఎమిలి
- విద్యా విధానంలో అనుభవం ద్వారా విద్య, స్వయం ప్రేరణ పద్ధతులను, క్రీడా విధాన పద్ధతిని ప్రతిపాదించాడు.
- "ప్రకృతికి తిరిగి పోదాం" అనే నినాదం ను యిచ్చారు.

పెస్టాలజీ (స్విట్జర్లాండ్)
- ఈయన 1805 - 1825 మధ్య యోర్డాన్ బోర్డింగ్ స్కూల్లో తన విద్యా ప్రయోగాలు చేసాడు.
- తెలిసిన విషయాలనుంచి తెలియని విషయాలకు బోధన కొనసాగాలని చెప్పాడు.
- విద్యార్థి స్వయం అనుభవం ద్వారా విద్య నేర్చుకోవాలని చెప్పాడు.
- సామూహిక కృత్యాలను నిర్వహించాలని చెప్పాడు.
- భోదనాభ్యసన ప్రక్రియలో విద్యార్థి కేంద్ర బిందువని పేర్కొన్నాడు.
- ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ అవసరమని పేర్కొన్నాడు.
- 1780 లో "ఈవినింగ్ ఆఫ్ హెర్మిట్" గ్రంధాన్ని రచించారు.
- విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చినవారిలో పెస్టాలజీ అగ్రగణ్యుడు
- ఈయన సిద్ధాంతాలు వ్యక్తులు లోని వైయక్తిక బేధాలను, సహజ సామర్థ్యాలను గుర్తించడంలో సహాయపడ్డాయి.

ఫ్రోబెల్ (జర్మనీ)
- పెస్టాలజీ సమకాలికుడు
- కిండర్ గార్డెన్ అనే చిన్నపిల్లల పాఠశాల వ్యవస్థకు పితామహుడు.
- 1837లో ఇతను స్థాపించిన "CHILD NURTURE AND ACTIVITY INSTITUTE" కిండర్ గార్డెన్ పాఠశాలగా రూపొందింది.
- ఈయన బోధనా పద్ధతులు - స్వయం వివర్తనం, స్వయం ప్రకాశం, స్వయం బోధన,
- బోధనలో బహుమతులను, క్రీడల ద్వారా విద్య, సంగీతం ద్వారా విద్యలను ప్రవేశపెట్టాడు
- "PLAY WAY" అనే పదాన్ని రూపొందించిన వ్యక్తి

- ఉపాధ్యాయుడిని తోటమాలితోనూ, విద్యార్థిని తోటలోని మొక్కతో పోల్చాడు.

హెర్బార్ట్ (జర్మనీ)

- ఈయన ప్రకారం "అభ్యసమనేది భావాలను చర్యల రూపంలో తర్జుమా చేసే ఒక చైతన్యవంతమైన ప్రక్రియ"
- బోధనా విధానంలోసోపానాలను రూపొందించాడు.
- పాఠ్యప్రణాళికను రూపొందించడానికి సోపానాలను తయారు చేసాడు. అవి ః

1.సన్నాహం 2. ప్రదర్శనం 3. సంసర్గం 4. సాధారణీకరణం 5. అన్వయం 6. సింహావలోకనం.

- నైతిక విలువలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చాడు.

మారియా మాంటిస్సోరి (ఇటలీ)

- ఈమె వైద్యవృత్తిలో ప్రవేశించి ఉపాధ్యాయ వృత్తికి మారెను.
- ఈమె మందబుద్ధిగల పిల్లల మీద ప్రయోగాలు చేసింది.
- విద్యావిధానంలో జ్ఞానేంద్రియ ప్రత్యక్షం, చొరవ, స్వేచ్ఛ, ఆత్మప్రకటనలను ప్రతిపాదించెను.
- ఇంద్రియాలకు తర్ఫీదు యివ్వటం ఈమె విద్యా విధానంలో మొదటి సోపానం.

జాన్ డ్యూయీ (అమెరికా)

- వ్యవహారిక సత్తావాదాన్ని రూపొందించారు.
- వ్యక్తి జీవితాన్ని, అతను పరిసరాలతో సర్దుబాటు చేసుకునే కృత్యాలను వివరించే వాదం - వ్యహారిక సత్తావాదం.
- కార్యకారణవాదంను కనుగొన్నాడు.
- పాఠశాలను "చిన్న మోతాదు సమాజం" గా పేర్కొన్నాడు.
- "డెమోక్రసీ మరియు ఎడ్యుకేషన్" గ్రంథకర్త.

జోహాన్స్ ముల్లర్ (జర్మనీ)

- నిర్దిష్టనాడీశక్తుల సిద్ధాంతాన్ని రూపొందించాడు.
- అనేక ఉద్దీపనలు ఒకే రకమైన ప్రతిస్పందనను కలుగజేయవచ్చునని తెలిపాడు.

సర్‌ఫ్రాన్సిస్ గాల్టన్ (బ్రిటన్)

- డార్విన్ సిద్ధాంతాల వల్ల ప్రభావితం అయ్యెను
- అనువంశికత, ప్రజ్ఞకు ఉన్న సంబంధాలను గురించి పరిశోధనలు చేసారు.
- అనువంశిక వాది
- "Heriditary Genius", An Inquiry into the Human Faculty and its Development" గ్రంధాల రచయిత.
- మానవశాస్త్ర ప్రయోగశాలను స్థాపించాడు.

విల్‌హెల్మ్ ఊంట్ (జర్మనీ)

- ఊంట్ తన పరిశోధనలను విద్యా విషయాలకు అన్వయించారు.
- చేతనత్వాన్ని పరిశీలించడానికి అంతఃపరీక్షణ పద్ధతిని ఉపయోగించెను.

విలియమ్ జేమ్స్ (అమెరికా)

- స్మృతి, విస్మృతి, అభ్యసన బదలాయింపు లపై సిద్దాంతాలు చేసెను.
- ఆధునిక మనో విజ్ఞాన శాస్త్ర పితామహుడు

స్టాన్లీ హాల్ (అమెరికా)

- బాల మనో విజ్ఞాన శాస్త్ర మూలపురుషుడు
- ఊంట్ ప్రయోగపద్ధతులను శిశు అధ్యయనానికి అన్వయించాడు
- శిశు అధ్యయన పద్ధతులను రూపొందించాడు.

"వ్యక్తి తన పరిసరాలకు అనుగుణంగా నిర్వహించే కార్యకలాపాలను అధ్యయనం చేసే శాస్త్రమే మనోవిజ్ఞాన శాస్త్రం" - ఉడ్‌వర్త్

- 1883 లో "THE CONTENT OF CHILDREN MIND" పుస్తకాన్ని రాసాడు.
- అమెరికన్ సైకలాజికల్ అసోషియేషన్‌ను ప్రారంభించాడు.
- బాలల అధ్యయన ఉద్యమానికి మూలపురుషుడు

**ఆల్‌ఫ్రెడ్‌బినే (ఫ్రాన్స్)**

- ప్రజ్ఞామాపక ఉద్యమానికి ప్రారంభికుడు
- పిల్లలలో మందబుద్ధులు ఎందుకు ఉంటారో తెలుసుకోవడానికి అన్వేషించాడు.

గమనిక :-

- నిష్క్రియాత్మక ఆత్మ - ఇది వ్యక్తిని చైతన్యపరచదు, పనులు చేయుటకు తోడ్పడదు. ఇది ఏమి రాయనటువంటి నల్లబల్ల, టాబ్యూలారాసా అని అందురు. చిన్న పిల్లల మనస్సు ఈ విధంగా ఉంటుంది. చిహ్నాలు దీనిపై పడితే జీవిత కాలం ఉండిపోతాయి.
- క్రియాత్మక ఆత్మ - ఇది వ్యక్తిని చైతన్యపరుస్తుంది. పనులు చేయుటకు తోడ్పడుతుంది.
- మనో విజ్ఞాన శాస్త్రం ఆత్మను అధ్యయనం చేయు శాస్త్రం అని అరిస్టాటిల్ “డి ఆనిమో” గ్రంథంలో పేర్కొన్నాడు.
- మనో విజ్ఞాన శాస్త్రం ప్రవర్తనాశాస్త్రంగా మార్చాలనుకున్నది - వాట్సన్

## 4. మనోవిజ్ఞాన శాస్త్రం - విభాగాలు

- మనో విజ్ఞాన శాస్త్ర విభాగాలు రెండు రకాలు :- 1. శాస్త్రీయ మనో విజ్ఞాన శాస్త్రం 2. అను ప్రయుక్త మనోవిజ్ఞాన శాస్త్రం
- కొన్ని రకాల ప్రవర్తనలను గురించి నిర్దిష్టంగా అధ్యయనం సాగించే దానిని శాస్త్రీయ మనో విజ్ఞానశాస్త్రం అందురు.
- వివిధ రంగాలకు మనో విజ్ఞాన శాస్త్ర సూత్రాలను, సిద్ధాంతాలను అన్వయించగా వచ్చు మనో విజ్ఞాన శాస్త్రవిభాగాలను అను ప్రయుక్త మనో విజ్ఞాన శాస్త్రం అందురు.

| శాస్త్రీయ మనోవిజ్ఞాన శాస్త్రం పేరు | అధ్యయనం చేయు అంశాలు |
|---|---|
| 1. సామాన్య మనోవిజ్ఞానశాస్త్రం | అనువంశికత, పరిసరాలు, స్మృతి, విస్మృతి, అభ్యసన పద్ధతులు, ప్రజ్ఞ, మూర్తిమత్వం |
| 2. ప్రయోగాత్మక మనోవిజ్ఞాన శాస్త్రం | అవధానం, ప్రత్యక్షం, జ్ఞానేంద్రియాలపై ప్రయాగాలు చేసారు. |
| 3. శరీర ధర్మ మనోవిజ్ఞాన శాస్త్రం అధ్యయనం | శరీర భాగాల ప్రక్రియలకు, ప్రవర్తనకు మధ్య సంబంధాలను చేస్తుంది. |
| 4. అపసామాన్య మనోవిజ్ఞాన శాస్త్రం | మానసిక వ్యాధులు, విపరీత మనస్తత్వం, అపసవ్యలైంగిక ప్రవర్తన |
| 5. సాంఘిక మనోవిజ్ఞాన శాస్త్రం | ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవడం, వైఖరులు, గుంపు మూకలలో వ్యక్తి ప్రవర్తన. |
| 6. బాల మనోవిజ్ఞాన శాస్త్రం | తల్లిగర్భందాల్చినపుడు నుండి యుక్త వయస్సు వచ్చే వరకు |
| 7. వికాస మనోవిజ్ఞాన శాస్త్రం | జననం నుండి మరణం వరకు వ్యక్తి ప్రవర్తనను అధ్యయనం చేస్తుంది. |
| 8. మనోమితి శాస్త్రం (మనోవైజ్ఞానిక మాపనం) | సాంఖ్యిక విధానాలను, గణితశాస్త్రానికి సంబంధాలను అధ్యయనం. |
| 9. పరామనోవిజ్ఞాన శాస్త్రం | ప్రయోగాలకు అతీతమైన మానవ ప్రవర్తనలైన పునర్జన్మ, మానసిక వార్తవాహనం గురించి అధ్యయనం చేస్తుంది. |
| 10. జంతు మనోవిజ్ఞాన శాస్త్రం | జంతువుల ప్రవర్తనను అధ్యయనంచేసి మానవులకు అన్వయిస్తుంది. దీనినే సరిపోల్చే మనోవిజ్ఞానశాస్త్రం అందురు. |
| 11. తారతమ్యమనోవిజ్ఞానం | వైయక్తిక బేధాలను వివరిస్తుంది. |

| అనుప్రయుక్త మనో విజ్ఞాన శాస్త్రం పేరు | అధ్యయనం చేయు అంశాలు |
|---|---|
| 1. విద్యామనోవిజ్ఞానశాస్త్రం | విద్యా విషయాలను |
| 2. పారిశ్రామిక మనో విజ్ఞాన శాస్త్రం | పారిశ్రామిక విషయాలను |
| 3. చికిత్సా మనో విజ్ఞాన శాస్త్రం | రోగ నిర్ధారణ, రోగ నివారణ, వ్యక్తులను సర్దుబాటు చేసుకునే పద్ధతులు |
| 4. ఆరోగ్య మనో విజ్ఞాన శాస్త్రం | రోగులతో డాక్టరు, నర్సులు ప్రవర్తించు తీరు గురించి అధ్యయనం చేస్తుంది. |

## 5. విద్యా మనోవిజ్ఞానశాస్త్రం

- 'బోధనాభ్యసన కృత్యాలను గురించి తెలిపేదే విద్యా మనోవిజ్ఞాన శాస్త్రం' - చార్లెస్ ఇ. స్కిన్నర్
- 'విద్యాశాస్త్రమే విద్యా మనో విజ్ఞానశాస్త్రం' - పీల్
- 'ఒక వ్యక్తి ఆజన్మాంతం పొందే అభ్యసనానుభవాలను వర్ణించి విశదపరిచేదే విద్యా మనోవిజ్ఞానశాస్త్రం' - క్రో & క్రో.
- 'మనోవిజ్ఞాన శాస్త్ర సూత్రాలను, సిద్ధాంతాలను విద్యారంగానికి అన్వయించేదే విద్యా మనో విజ్ఞానశాస్త్రం' - కొలెస్నిక్
- మనోవిజ్ఞాన శాస్త్రం జీవితంలోని అన్ని దశలో కనబరిచే ప్రవర్తనను గురించి అధ్యయనం చేస్తే, విద్యా మనో విజ్ఞాన శాస్త్రం పాఠశాల పరిసరాలతో విద్యార్థుల ప్రవర్తనను గురించి మాత్రమే వివరిస్తుంది.
- బోధనాభ్యాస ప్రక్రియలో ఉత్పన్నమయ్యే సమస్యలను కనుగొనడానికి ఉపాధ్యాయుడు ఉపయోగించే పద్ధతి - కార్యాత్మక పరిశోధన (చర్యాత్మక పరిశోధన).
- విద్యను మనోవిజ్ఞాన శాస్త్ర పరంగా మార్చాలని పేర్కొన్నది - పెస్టాలజీ.

**పరిధి :**

పరిధిని అయిదు రకాలుగా వర్గీకరించినది - సాండీఫర్డ్

| పరిధిలోని అంశాలు | అవి అధ్యయనం చేయు అంశాలు |
|---|---|
| 1. విద్యార్థి మూలప్రవృత్తి | అనువంశికత, పరిసరాలు, ప్రజ్ఞ, మూర్తిమత్వం |
| 2. అభ్యసన ప్రక్రియ | అభ్యసన సిద్ధాంతాలు, స్మృతి, విస్మృతి, అభిరుచులు, వైఖరులు |
| 3. విద్యాసాధన | మూల్యాంకనం, కాంక్షాస్థాయి |
| 4. సాంఘికీకరణ | క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామూహిక కృత్యాలు. |
| 5. ఉపాధ్యాయుడు | ఉపాధ్యాయుని మానసిక ఆరోగ్యం, మార్గదర్శకత్వం. |

## 6. విద్యామనోవిజ్ఞానశాస్త్రం అధ్యయన పద్ధతులు

**పురాతన పద్ధతులు :** 1879 సం॥వరకు ఈ పద్దతులను ఉపయోగించారు. అవి

1. ఊహా పద్ధతి - ఊహించి చెప్పడం
2. సంఘటన రచనా పద్ధతి - వ్యక్తి జీవితంలో ఏదో ఒక సంఘటనం ఆధారంగా (ఉపఖ్యానిక పద్ధతి)

**ఆధునిక పద్ధతులు :**

1. అంతఃపరిశీలన పద్ధతి :

- దీనిని ప్రవేశపెట్టినది సెయింట్ అగస్టీన్
- ఊంట్ తన ప్రయోగశాలలో ఈ పద్ధతిని ఉపయోగించారు.
- అంతఃపరీక్షణం అంటే ఓ వ్యక్తి తన అనుభూతులను తాను పరీక్షించుకోవడం
- అంతఃపరీక్షణం స్వీయ పరిశీలన అని ఉడ్‌వర్త్ పేర్కొన్నారు.

- Introspection అను ఆంగ్ల పదం Intro (లోపలికి), Spere (తొంగిచూడటం) అను రెండు లాటిన్ పదాల నుండి ఉద్భవించింది.
- దీనిలోని లోపాలు - వ్యక్తి నిష్టత, భాషాలోపాలు, ఉద్వేగాల మార్పులు.
- ఇతరులతో చెప్పకోలేని మానసిక ప్రక్రియలు (ఉదా:-లైంగిక అనుభవాలు) ను కూడా ఈ పద్ధతి ద్వారా పరిశీలించవచ్చు.
- లైటువేస్తూ చీకటిని చూడటం అని ఈ పద్ధతిని విలియం జేమ్స్ విమర్శించారు.
- చిన్నపిల్లలు, మానసికరోగులు, నిరక్షరాస్యులు, మూగవాళ్లు, పశుపక్ష్యాదులు విషయంలో ఇది పని చేయదు.
- ఈ పద్ధతిలో పరిశీలించబడేవాడు - పరిశీలించేవాడు తానే అవుతాడు.

2. పరిశీలన పద్ధతి :

విషయనిష్టతతో, సన్నద్ధతతో, ఆసక్తితో చూడటాన్ని పరిశీలన అందురు.

సహజ పరిశీలన (అనియంత్రత) :- పరిశీలనాంశాలను సహజ పరిస్థితులలో పరిశీలించడం, ఇక్కడ పరిశీలింపబడేవారికి తాము పరిశీలింపబడుతున్నామని తెలియదు. ఉదా:- పావ్‌లోవ్, స్కిన్నర్, థార్న్‌డైక్, కోహెలర్ ప్రయోగాలు.

నియంత్రణ పరిశీలన (కృతిమ) :- పరిశీలనాంశాలను నియంత్రించి కృత్రిమమైన పరిస్థితులలో పరిశీలించడం, ఇక్కడ పరిశీలింపబడేవారికి తాము పరిశీలింపబడుతున్నామని తెలిసివుంటుంది. ఉదా:- పావ్‌లోవ్, స్కిన్నర్, థార్న్‌డైక్, కోహెలర్ ప్రయోగాలు.

సంచరిత పరిశీలన (సహభాగి) :- పరిశీలనా సన్నివేశంలో తాను కూడా భాగమై పరిశీలించడం. ఉదా:- పిల్లలతో పాటు ఆటలో పాల్గొని పరిశీలించడం.

అసంచరిత పరిశీలన (సహభాగేతర) :- పరిశీలనా సన్నివేశం నకు దూరంగా ఉండి పరిశీలించడం. ఇటువంటి పరిశీలన ఎవరో కొత్త వ్యక్తి ఉన్నాడని తెలిసిభయాందోళనలకు గురై నిజప్రవర్తన మరగున పడుతున్నప్పుడు చేపట్టాలి. పసిపిల్లలు, జంతువుల, పక్షుల ప్రవర్తనాంశాలను అధ్యయనం చేయుటకు ఈ పద్ధతి శ్రేష్ఠమైనది.

- అమెరికాలోని ఏల్, అయోవ యూనివర్సిటీలలో అబ్జర్వేషన్ డోమ్‌ను గెసెల్ ఏర్పాటు చేసారు.
- అబ్జర్వేషన్ డోమ్‌లో వన్ - వే - విజన్ - తెర ఉపయోగిస్తారు.
- అబ్జర్వేషన్ డోమ్ అసంచరిత పరిశీలనకు సంబంధించినది.
- గెసెల్ బాలల వికాస దశలను అధ్యయనం చేయడానికి అబ్జర్వేషన్ డోమ్‌ను అమర్చారు.
- పరిశీలన పద్ధతిలో లోపాలు - విషయనిష్టత, ఇగో ఇన్వాల్వ్‌మెంట్

3. వ్యక్తి చరిత్ర పద్ధతి :

- దీనినే సమగ్ర వ్యక్తి పరిశీలన లేదా చికిత్స పద్ధతి అని అందురు.
- సమస్యాపూరిత విద్యార్థికి సంబంధించి సమగ్రవిచారణ జరిపి, ఆ వ్యక్తి సమస్యలను నివారించేందుకు ఉపయోగించే పద్ధతి వ్యక్తి చరిత్ర పద్ధతి - బోని అండ్ హలపిల్‌మాన్
- వ్యక్తి అధ్యయనం లో రెండు దశలుంటాయి . అవి 1. సమస్య నిర్ధారణ దశ 2. సమస్య నివారణ దశ

4. క్రమాభివృద్ధి పత్రం :

- విద్యార్థి సమగ్రాభివృద్ధి పై వ్యాఖ్యానించే పాఠశాల రికార్డు
- సెకండరీ విద్యా కమీషన్ (మొదలియార్ లేదా మధ్యమిక) దీనిని మొదటిగా ప్రతిపాదించినది.
- భారతీయ విద్యాకమీషన్ (కొఠారీ) దీని అవశ్యకతను పునరుద్ఘాటించింది.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1970 - 71 లో దీనిని ప్రవేశపెట్టింది.

- దీనిలో మూడు భాగాలుంటాయి. 1. విద్యార్థి బోగట్టా 2. ఇంటిని గురించి 3. విద్యా ప్రగతి

**5. పరిపృచ్ఛా పద్ధతి :**

- "ఒక వ్యక్తి, మరో వ్యక్తితో లేదా వ్యక్తులతో ముఖాముఖి సంభాషించి, వారి నుంచి కావలసిన సమాచారాన్ని రాబట్టి నమోదు చేసి, విశ్లేషించి వాఖ్యానించే పద్ధతిని పరిపృచ్ఛ పద్ధతి అందురు" - మెకాబే
- ప్రశ్నలడిగే వ్యక్తి - పరిపృచ్ఛకుడు
- ప్రశ్నించబడే వ్యక్తి - పరిపృచ్ఛకుడు అని అందురు
- సంచరిత పరిపృచ్ఛ - ముందుగా ప్రశ్నలు తయారు చేసుకుంటారు.
- అసంచరిత పరిపృచ్ఛ - ముందుగా ప్రశ్నలను రచించుకోడు. ఉదా:- యిద్దరు స్నేహితులు మధ్య జరిగే సంభాషణ
- పరిపృచ్ఛ పద్ధతిలో ముఖ్యాంశం - సామరస్యం (Rapport)
- అసంచరిత పరిపృచ్ఛను ప్రవేశపెట్టినది - కార్ల్‌రోజర్స్

**6. పరీక్షా పద్ధతి :**

- వ్యక్తుల ప్రజ్ఞ, మూర్తిమత్వ లక్షణాలు, ఉద్వేగ స్థితులు, సహజ సామర్థ్యాలు, అభిరుచులు, విలువలు మొదలగు వాటిని మాపనం చేయడానికి ఈ పద్ధతిని ఉపయోగిస్తారు.
- ఈ పరీక్షలు ఎక్కువగా మనోవిజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన ప్రామాణికమైన సాధనాలు

**7. సర్వే పద్ధతి :**

- ఎక్కువ మంది నుంచి విషయ సేకరణ చేయవలసి వచ్చినపుడు ఈ పద్ధతి మంచిది.

  ఉదా :- గేలప్ పోల్ - ఇది అమెరికా అధ్యక్షుడుగా ఎవరు ఎన్నికవుతారు అనే విషయంపై అభిప్రాయం సేకరిస్తుంది.

**8. ప్రయోగ పద్ధతి :**

- ఉద్దీపనలలో మార్పులు కలుగజేసినపుడు తత్ఫలితంగా ఏర్పడే ప్రతిస్పందనలను కొలవడాన్ని ప్రయోగం అంటారు.
- ఉద్దీపన - ప్రవర్తనలో మార్పుకు కారణమైనది.
- ప్రతిస్పందన - ఉద్దీపనకు వ్యక్తి చూపే ప్రతిచర్యే ప్రతిస్పందన
- ప్రయోక్త - ప్రయోగంను నిర్వహించే వ్యక్తి
- ప్రయోజ్యుడు - ప్రయోగంనకు గురి అయిన వ్యక్తి

చరాలు :- మార్చడానికి వీలుగా వున్నది లేదా తనంతట తానే మారేది సాధారణ ప్రయోగంలో చరాలు రెండు వుంటాయి.

1. స్వతంత్ర చరం - ఇది ప్రయోక్త ఆధీనం లో వుంటుంది - ఉద్దీపనలను స్వతంత్ర చరాలు అనవచ్చు
2. పరతంత్ర చరం - స్వతంత్ర చరాలకు ప్రయోజ్యుని ప్రతిస్పందనే పరతంత్రచరం
3. మధ్యస్త చరం - ఇవి ప్రయోక్త ఆధీనంలో వుండవు (జోక్యం చేసుకొనేచరాలు) ఉదా :-ప్రయోజ్యుల అలసట, విసుగుదల, మానసిక సమస్యలు, భౌతిక పరిస్థితులు, వయస్సు, లింగం, ప్రయోగ పరికరాలు.

- ప్రయోక్త ప్రయోగానికి ముందు జోక్యం చేసుకునే చరాలు స్థిరంగా ఉండేటట్లు చూడాలి.
- సమూహాలు 1. నియంత్రిత సమూహం - ఇది సహజస్థితి 2. ప్రయోగాత్మక సమూహం - ఇది సహజ పరిస్థితికి భిన్నమైనది.
- ఏక సమూహ నమూనా : ఈ నమూనాలో ఒక సమూహం ఉంటుంది. ఇది ఒక స్థితిలో నియంత్రిత సమూహంగానూ, మరో స్థితిలో ప్రయోగాత్మక సమూహంగా వుంటుంది.
- సమాంతర సమూహ నమూనా :- ఇందులో రెండు సమూహాలుంటాయి. ఒక సమూహం నియంత్రిత స్థితికి, మరొక సమూహం ప్రయోగస్థితికి గురిచేయబడుతుంది.

- పరిభ్రమణ సమూహ నమునా :- ఇందులో రెండు సముహాలుంటాయి. భ్రమణపద్ధతిలో ఒక సమూహం నియంత్రిత స్థితికి, మరొక సముహం ప్రయోగ స్థితికి గురి చేయబడుతుంది.

**ప్రయోగపద్ధతి ప్రయోజనాలు :**

- శాస్త్రీయమైన పద్ధతి.
- విశ్వసనీయత, లక్ష్యాత్మకత (వస్తునిష్టత) ఎక్కువగా ఉంటుంది.
- పరిశోధన ఫలితాలను మళ్లీమళ్లీ సరిచూసుకోవచ్చు.
- కార్యకారణ సంబంధాన్ని నెలకొల్పవచ్చు.

**ప్రయోగపద్ధతి లోపాలు :**

- జోక్యం చేసుకొనే చరాలను అదుపుచేయటం కష్టం.
- యుద్ధాలు, విప్లవాలపై ప్రయోగాలు చేయలేము.

గమనిక:

**కన్సాలిడేషన్ :**

విస్మృతి అనేది తొలి దశలో అధికంగా ఉంటుందని ఎబ్బింగ్‌హాస్ చేసిన ప్రయోగాల ద్వారా తెలుస్తుంది. కాని నేర్చుకున్న తరువాత మొదటి నిమిషం చాలా ముఖ్యమైనది. ఎందుకంటే ఈ కాలంలోనే స్మృతి నిర్మాణం ఉంటుంది. ఇటువంటి ప్రక్రియనే కన్సాలిడేషన్ అంటారు. ఈ విషయాన్ని డంకన్ ప్రయోగాత్మకంగా నిరూపించాడు.

**జైగార్నిక్ ప్రభావం :**

సగంలో ఆపిన పనులు, పూర్తిగా నేర్చుకున్నపనులకంటే బాగా గుర్తుంటాయని చెప్పడాన్నే జైగార్నిక్ ప్రభావం అందురు. జైగార్నిక్ అనే అతను జర్మనీ దేశస్తుడు.

**సాధన ప్రేరణ :**

- అమెరికాలో వెలుగుచూసిన సాధనాప్రేరణ పూర్తిగా నూతనాంశం.
- మెక్లిలాండ్, అట్కిన్‌సన్‌లు సాధన ప్రేరణ మీద పరిశోధనలు చేశారు.
- 'ఈనాడు నేను ఈ స్థాయిలో ఉండడానికి కారణం, రేపు ఏ స్థాయిలో ఉండాలో నేను నిన్ననే ఆలోచించుకొని ఉండడమే.' - మైకెవర్. ఈ వాక్యం సాధనా ప్రేరణకు మంచి ఉదాహరణ.
- సాధన ప్రేరణను మాపనం చేయు పరీక్షలు - TAT, సాధనా ప్రేరణ మాపనలు.

**అవధానం :**

- ఇతర ఉద్దీపనల పట్ల ఆకర్షితులవక, వాటిని అలక్ష్యం చేసి అవసరమైన ఒకటి లేదా కొన్ని ఉద్దీపనల పట్ల మనస్సు లగ్నం చేయడాన్ని అవధానం అంటారు.
- అవధానంలో ముఖ్యాంశాలు :1. అవధాన క్షేత్రం - మనకు కనిపించే మేర ఉన్న బాహ్య వాతావరణం.
  2. అవధాన కేంద్రం : ఒక నిర్ణీత సమయంలో ఏ అంశంపై మనస్సు కేంద్రీకృతం చేస్తామో ఆ అంశం.
- అవధాన కారకాలు : 1. బాహ్య కారకాలు (వస్తురూప కారకాలు) - ఆకారం, తీవ్రత, మార్పు, కొత్తదనం, కదలిక, పునరుక్తి, వైవిధ్యం, 2. అంతర్ కారకాలు (స్వీయకారకాలు లేదా వ్యక్తి రూపకారకాలు) - ఆవశ్యకత, వాత్సల్యం, అలవాటు, వైఖరి, అభిరుచి.
- అవధానంలో రకాలు :1. సంకల్పిత అవధానం. 2. అసంకల్పిత అవధానం
- ఒక లిప్త పాటు కాలంలో ఎంత విషయాన్ని అవధానం చేయగలంఅనే అంశాన్ని అవధాన అవధి అంటారు.

# II

# పెరుగుదల - వికాసం

డి.యస్.సి. సైకాలజీ విభాగంలో ఈ పాఠ్యాంశానికి సంబంధించి 5 నుండి 7 ప్రశ్నలు వస్తున్నాయి. ఈ పాఠ్యాంశంను 7 అంశాలుగా విభజించి వివరించడం జరిగింది.

1. **పెరుగుదల - వికాసం - పరిపక్వత**
2. **అనువంశికత - పరిసరాలు**
3. **వ్యక్తివికాస దశలు**
4. **వికాసాంశాలు**
5. **నైతిక వికాస దశలు**
6. **సంజ్ఞానాత్మక వికాస దశలు**
7. **వికాస నియమాలు**

## 1. పెరుగుదల - వికాసం - పరిపక్వత

**పెరుగుదల :**

- శారీరక పరిమాణం లో మార్పును తెలుపుతుంది.
- అంతర్గత భాగాలైన మెదడు, జీర్ణాశయం, జననేంద్రియాలలో వచ్చే మార్పును కూడా తెలుపుతుంది.
- ఇది కొంతకాలం తరువాత ఆగుతుంది.
- వ్యక్తి వికాసానికి పెరుగుదల పునాది వేస్తుంది.
- ఇది వికాసం లో ఒక భాగం

**వికాసం :**

- వ్యక్తి ప్రవర్తనకు వికాసం ఆధారంగా వుంటుంది.
- వికాసం = f (పరిపక్వత X అభ్యసనం )

| పెరుగుదల | వికాసం |
|---|---|
| 1. శారీరక సంబంధమైనది. | శారీరక, మానసిక, సామాజిక, ఉద్వేగాత్మక, చలనాత్మక అంశాలకు సంబంధించింది. |
| 2. సంకుచితమైన భావన. | సమగ్ర, విస్తృతమైన భావన. |
| 3. కచ్చితంగా కొలవగలం. | కొలవడం సాధ్యంకాదు. కేవలం అంచనా వేయగలం |
| 4. పరిమాణాత్మకం, గణనాత్మకం. | గుణాత్మకం. |
| 5. బహిర్గతమైనది. | అంతర్గతమైనది. |
| 6. ఒక దశలో ఆగిపోతుంది. | నిరంతర ప్రక్రియ. |
| 7. వికాసానికి దారితీయవచ్చు లేదా దారితీయకపోవచ్చు. | పెరుగుదల లేకుండా కూడా వికాసం జరిగిపోవచ్చు. |

**పరిపక్వత :**

- జన్మతః వ్యక్తిలో ఉన్న సహజసామర్థ్యాలు వయసు తో పాటు క్రమంగా వికసించడాన్నే పరిణతి లేదా పరిపక్వత అంటారు.
- ఇది ఒక క్రమ పద్ధతిలో జరుగుతుంది.
- అభ్యసనం వల్ల వచ్చే మార్పు పరిణతి కాకపోయినా ఏ చర్యను అభ్యసించాలన్నా దానికి అవసరమయ్యే ముఖ్యకారకం పరిణతి.
- ప్రత్యేక శిక్షణ ఏ మాత్రం అవసరం లేకుండానే అంతర్గతంగా జరిగే గుణాత్మక స్వభావం కలిగిన చర్యే పరిణతి.
- పరిణతి జన్యు ప్రభావం వల్ల ఏర్పడుతుంది.
- వికాసంలో ప్రముఖపాత్ర వహించే అంశం - పరిపక్వత

## 2. అనువంశికత - పరిసరాలు

- వ్యక్తి వికాసనమూనా అనువంశికత, పరిసరాల ప్రభావం వలన ఏర్పడుతుంది.

**అనువంశికత :**

- వ్యక్తి పుట్టుకతో వంశపారంపర్యంగా పొందిన లక్షణాలను అనువంశికత అంటారు.
- అండం, శుక్రకణం తో ఫలదీకరణం చెంది సంయుక్త బీజం (ZYGOTE) తయారువుతుంది.

- మానవునిలో 23 జతల క్రోమోజోములు వుంటాయి.
- క్రోమోజోము ఒక సూక్ష్మమైన దారంలా వుంటుంది.
- క్రోమోజోము లో జన్యువులు వుంటాయి.
- జన్యువులు ద్వారా అనువంశిక లక్షణాలు సంక్రమిస్తాయి.
- తల్లి లో సెక్స్ క్రోమెజోములు - x-x
- తండ్రిలో సెక్స్ క్రోమెజోములు - x-y
- ప్రముఖ అనువంశిక వాది - గాల్టన్
- అనువంశక వాదులు - గొడ్డార్డ్, కెల్లాగ్
- రాజవంశీయుల, పండితుల, సంగీత విద్వాంసుల కుటుంబ చరిత్రను పరిశీలించినది - గాల్టన్
- ప్రజ్ఞలో అనువంశకత ప్రముఖపాత్ర వహిస్తుందని పేర్కొన్నది - గాల్టన్
- కల్లికాక్ కుటుంబాన్ని పరిశీలించినది - గొడ్డార్డ్
- తమ బిడ్డ డోనాల్డ్,చింపాంజీ శిశువు గువా లను పరిశీలించినది - కెల్లాగ్ దంపతులు.
- వ్యక్తి వికాసం లో మొట్టమొదట ప్రభావం చూపేకారకం - అనువంశికత

**పరిసరాలు :**

- ప్రముఖ పరిసరవాది - వాట్సన్
- పరిసరాలను సమర్ధించినవారు - న్యూమన్ , స్కోడక్
- 19 జతల సమరూప కవలలమీద పరిశోధనలు జరిపినది - న్యూమన్
- న్యూమన్ పరిశోధనలో ఒకే చోట పెరిగిన సమరూప కవలల మధ్య ప్రజ్ఞాలబ్ధి తేడా - 5.9.
- న్యూమన్ పరిశోధనలో సమరూప కవలలు వేర్వేరుగా పెరిగినపుడు ప్రజ్ఞా సూచిలో తేడా - 8.2
- తనకు ఎటువంటి శిశువునిచ్చినా ఆశిశువును దొంగగా లేదా రౌడిగా లేదా మంచి వ్యక్తిగా తీర్చిదిద్ద గలనని పేర్కొన్నది - వాట్సన్
- పెంపుడు శిశువులపై పరిశోధనలు చేసినది - స్కోడక్
- స్కోడక్ పరిశోధనలో పెంపుడు శిశువుల అసలు తల్లుల సరాసరి ప్రజ్ఞాసూచి - 87.7
- స్కోడక్ పరిశోధనలో పెంపుడు శిశువుల సరాసరి ప్రజ్ఞాసూచి - 116.
- క్వాకిటల్ సంస్కృతిలో లక్షణాలు - దౌర్జన్య స్వభావం, ఘర్షణ.
- హోపి సంస్కృతిలో లక్షణాలు - సహకార స్వభావం, సౌమ్యస్వభావం

**గమనిక :**

- భౌతిక వికాసంలో ప్రముఖస్థానం ఆక్రమించునది - అనువంశకత
- ప్రజ్ఞలో ప్రముఖస్థానం ఆక్రమించునది - అనువంశకత
- మూర్తిమత్వ వికాసం, ఉద్వేగ వికాసం, సాంఘిక వికాసం మొదలైన వాటిలో ప్రముఖస్థానాన్ని ఆక్రమించునది - పరిసరాలు

## 3. వ్యక్తి వికాసదశలు

- వ్యక్తి వికాసంను పది దశలుగా విభజించినది - ఎలిజబెత్ హార్‌లాక్

**నవజాత శిశువు :**

- జననం నుంచి 2 వారాలు వరకు ఉంటుంది.
- జనన పూర్వ పరిసరానికి, జననాంతర పరిసరానికి మధ్య ఏర్పడిన పరిస్థితిలో సర్దుబాటు చేసుకోవాలి.

**శైశవదశ :**

- 2 వారాలు నుండి 2 సం॥ల వరకు ఉంటుంది
- ఏకాంతర క్రీడ ఈ దశలో ఉంటుంది.
- హత్తుకునే ప్రవర్తన ఈ దశలో ఉంటుంది.
- పెరుగుదల అత్యంత వేగంగా జరుగుతుంది.
- ఎక్కువ రోగాలు వస్తాయి.
- శిశుమరణాలు ఎక్కువ.
- క్లిష్టమైనదశ.
- ఈ దశలోవారికి సరైన సంరక్షణ అవసరం
- దంతాలు రావడం 6 నుండి 8 నెలల మధ్య జరుగుతుంది. క్రింద కొరికే పన్ను వస్తుంది 2సం॥లు పూర్తి అయ్యేసరికి 16 పళ్ళు వస్తాయి.
- జ్ఞానేంద్రియ వికాసం ఎక్కువగా జరుగుతుంది.
- రంగుల భేదాన్ని గుర్తించడం, వినికిడి జ్ఞానం - 2 నెలలు నుంచి ప్రారంభమౌతుంది.
- శిశువు మొదట వెల్లకిలా పడుకోవడం, తరువాత బోర్లాపడటం, దోగాడటం, ఆధారం పట్టుకొని నిలబటం, మొదలైన చలన కౌశలాలు గమనించవచ్చు.
- పాలబుగ్గలు ఏర్పడతాయి
- "మొక్కైవంగనిది మ్రానై వంగునా !" అనేది ఈ దశకు సంబంధించినది.
- ఈ దశలో పెరుగుదల శిరోభాగంలో ఎక్కువగా వుంటుంది - సాంఘిక ప్రవర్తన కనపడదు
- శారీరక మార్పులు అనుపాతంగా జరుగుతాయి.

**పూర్వ బాల్యదశ :**

- 3సం॥ నుండి 5సం॥ మధ్య ఉంటుంది.
- పాఠశాల పూర్వదశ - అభ్యసించేందుకు సిద్ధమయ్యే వయస్సు
- అన్వేషించే వయస్సు,
- ప్రమాదవయస్సు
- తోటిపిల్లలతో ఆడుకోవడం
- ఈ దశలో పిల్లలు చాలా చురుగ్గా వుంటారు.
- పెద్దలను అనుకరించడం ప్రారంభమౌతుంది.
- విజ్ఞాన తృష్ణ ఈ దశలో ఉంటుంది.
- "ఆత్మభావన" ప్రారంభమవుతుంది. ఇది సాంఘిక వికాసానికి మొదటి మెట్టు.
- చిలిపి చేష్టలు చేయడం, వస్తువులను పాడుచేయడం, ఇసుకలో బొమ్మరిల్లు కట్టుకోవడం వంటి సహజాత కార్యక్రమాలు ఈ దశలో ఉంటాయి.
- ఈ చర్యలు సాంఘిక వికాసానికి పునాది వేస్తాయి .
- సమాంతర క్రీడ ఈ దశలో ఉంటుంది.
- పాలబుగ్గలు తగ్గిపోతాయి.
- ప్రశ్నించే వయస్సు.

"పరిపక్వత అనేది జన్యుప్రభావాల సంకలనం. స్వీయ పరిమితితో కూడిన జీవిత వలయంలో ఇది కార్యక్రమయుతంగా పని చేస్తుంది." - గెస్సల్.

- సాంఘిక క్రీడ.
- 5సం॥ పూర్తయ్యే నాటికి పాలదంతాలు ఊడిపోవడం మొదలవుతుంది.
- పిల్లలు అనేక పనులు తమంతట తాముచేయాలని చూస్తారు.
- పరుగెత్తడం, దూకడం, ఎగరడం మొదలైన నైపుణ్యాలను గమనించవచ్చు
- స్నేహితులతో జట్లుకట్టుకోవడం లాంటి సాంఘిక చర్యలు ఈ దశలో ప్రారంభమౌతాయి.
- చొరవ చూపటం - తప్పు చేసాననే భావన ఈ దశలో ఉంటుంది.

**ఉత్తర బాల్యదశ :**

- 6-10 సంవత్సరాలు మధ్య ఉంటుంది.
- పాఠశాల దశ.
- ముఠాదశ.
- శాశ్వత దంతాలు ఏర్పడతాయి.
- అనుకరణ ఎక్కువగా వుంటుంది.
- సాంఘిక ప్రవర్తన పెరుగుదల చెందుతుంది.
- కొన్ని అభిరుచులు పెంపొందించుకోవడం జరుగుతుంది.
- రాయడం, పాటలను, పద్యాలను పాడటం, రంగులు వేయడం, తోటపని చేయడం మొ॥నైపుణ్యాలు కనిపిస్తాయి.
- ఈ దశలో పెరుగుదల ఇంతకు పూర్వపు దశలతో పోల్చి చూస్తే అంతవేగంగా జరగదు.
- బరువు కూడా అంతవేగంగా పెరగదు.
- స్వయం పోషకకౌశలాలు, సాంఘిక కౌశలాలు, పాఠశాల కౌశలాలు వికాసం చెందుతాయి.
- 6-9 సం॥ల వరకు బాషా వికాసంలో చెప్పుకోదగ్గ పెరుగుదల కనిపిస్తుంది.
- భావాలను వ్యక్తం చేసే నైపుణ్యం, పదజాలాన్ని పెంచుకోవడం ఈ దశలో జరుగుతుంది.
- బడాయిలు చెప్పుకోవడం, ఇతరులను వెక్కిరించడం, విమర్శించడం మొదలైన చేష్టలు ఈ దశలో గమనించవచ్చు.

**యవ్వనారంభ దశ :**

- అనేక శారీరక మార్పులు అకస్మాత్తుగా జరుగుతాయి
- ప్యూబర్టీ అంటారు - ప్యూబర్టీ అనే పదం "ప్యూబర్టస్" అనే లాటిన్ పదం నుండి పుట్టింది.
- ఇది నూతన పరిణతి
- ఈ దశ ఆడపిల్లలో 11 సం॥ల వయస్సులోను, మగపిల్లలో 12 సం॥లలోను ప్రారంభమగును.
  1. యవ్వనారంభ పూర్వదశ : యవ్వనారంభాన్ని సూచించే గౌణలైంగిక లక్షణాలు కనిపిస్తాయి. ఇది అపరిపక్వదశ, పునరుత్పాదన దశ ఇంకా ప్రారంభం కాదు.
  2. యవ్వనారంభ దశ : పరిపక్వదశ. స్త్రీలలో పిండోత్పత్తి, పురుషులలో శుక్రకణోత్పత్తి ప్రారంభమౌతుంది. శరీర లక్షణాలలో మార్పులు జరుగుతాయి.
  3. యవ్వనారంభ ఉత్తర దశ : పునరుత్పాదక అవయవాలు పరిపక్వత పొందుతాయి. లైంగిక అవయవాల వికాసం పూర్తవుతుంది.
- సృష్టికార్యానికి స్త్రీ పురుషులను అనురక్తులుగా చేసేందుకు ఉపయోగపడేవి - గౌణలైంగిక లక్షణాలు.
- హస్తమైథునం ఈ దశలో గమనించవచ్చు.
- తీవ్రమైన మానసిక ఒత్తిడి ఈ దశలో వుంటుంది.
- అనేక పనులు చేయాలనీ, సాధించాలని ఈ దశలోని వారు అనుకుంటారు.

"పరిపక్వత అంటే జీవి జన్యు పటిష్టాన్ని తెలుపుతుంది. ఇది ముందుగా నిర్ణయించిన ప్రణాళికాయుతంగా జరుగుతుంది." - క్రైగ్..

**పూర్వకౌమార దశ :**

- దీన్నే టీనేజ్ అని కూడా అంటారు.
- ఇది 13-17 సం॥వరకు ఉంటుంది.
- ఈ దశలో ఇతరులు చెప్పే ప్రతి విషయాన్ని, చేసే పనిని విమర్శిస్తారు. అనగా వీరిలో విరోధ స్వభావం వుంటుంది.
- తల్లిదండ్రుల మీద అతి తీవ్రమైన నిరసన భావాలుంటాయి.
- సంఘాన్ని విమర్శిస్తారు.
- విశ్రాంతి సమయాన్ని ఒంటరిగా గడపడానికి ప్రయత్నం చేస్తారు.
- పగటి కలలు కంటూ ఏదో ఒక విషయంపైన కుతుహలం చూపుతారు.
- లైంగిక విషయాలు గురించి ఆలోచించడం జరుగుతుంది.
- లైంగిక విషయాలును తెలుసుకోవాలనే ఆత్రుత ఎక్కువగా వుంటుంది.
- ఉద్వేగ అస్థిరత ఎక్కువగా వుంటుంది.
- ఉద్వేగ అస్థిరత నుండి స్థిరత్వంలోనికి మారును.
- ఈ దశలో నైతిక దృక్పథం మూర్తదశ నుండి అమూర్త దశకు చేరుతుంది.
- ఒత్తిడి వయస్సు అంటారు.
- సందిగ్ధ వయస్సు.
- శరీరంలో వచ్చే మార్పుల బాహ్య పరిస్థితుల పట్ల తీవ్రమైన వత్తిడికి గురవుతారు.

**ఉత్తర కౌమార దశ :**

- 17,18 సం॥ నుండి 21 సం॥ వరకు ఉంటుంది.
- సాంఘిక ప్రవర్తనలో ఎక్కువ మార్పులు వస్తాయి.
- భిన్నలైంగిక వ్యక్తులను ఆకర్షించడానికి చేసే ప్రయత్నాలు ఎక్కువగా వుంటాయి.
- విందులు, వినోదాలు మీద ఎక్కువ అసక్తి వుంటుంది
- వ్యక్తి నిలకడగా వ్యవహరిస్తాడు
- విషయాలను సరిగా అవగాహన చేసుకుంటారు.
- సాంఘిక కార్యక్రమాలలో పాల్గొనడం, భిన్న లింగవ్యక్తుల సహచర్యలు, ఇత్యాదివిషయాలలో నిలకడగా
- ప్రవర్తించడం జరుగుతుంది.

**వయోజన దశ :**

- 21-40 సం॥ మధ్య ఉంటుంది.
- వ్యక్తి తనకున్న సామర్థ్యాలన్నింటిలోను పరిపూర్ణత పొందుతాడు.
- ప్రపంచంలో అనుభవాలను పొంది ఒక పరిపూర్ణతను పొందుతారు.
- శారీరక, మానసిక పెరుగుదల నిలిచిపోతుంది.

**మధ్య వయస్సు:**

- 40-60సం॥లు మధ్య ఉంటుంది.
- వ్యక్తులలోని శక్తులు తగ్గుముఖంపడతాయి.
- పునరుత్పాదక శక్తి ఆగిపోతుంది.

- స్త్రీలలో ఋతక్రమం 40-45 సం॥ల మధ్య ఆగిపోతుంది.
- ఇది సర్దుబాటు దశ
- కొంతమందిలో ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతుంది.
- ఆరోగ్యం కొంతవరకు కుంటి పడుతుంది.

**వృద్ధాప్యం :**

- నిష్క్రమణ వయస్సు
- శారీరక శక్తులు క్షీణిస్తాయి
- చర్మం ముడతలు పడుతుంది
- జ్ఞాపకశక్తి మందగిస్తుంది
- కొంతమంది వృద్ధుల్లో పనిచేయడం తగ్గిపోయి 'సెనైలిటి'కి దారితీస్తుంది.

## 4. వికాసాంశాలు

- భౌతిక , మానసిక, ఉద్వేగ, సాంఘిక, నైతిక వికాసాలను, వికాసాంశాలు అందురు.
- వికాంసాంశాల విభజన కృత్రిమమైనది మాత్రమే
- ఒక వికాసం లో పెరుగుదల ఇంకొక వికాసంలో పెరుగుదలలకు దోహదం చేయవచ్చు లేదా ఆటంకం కలుగచేయవచ్చు.

**భౌతిక వికాసం :**

- జ్ఞానేంద్రియ వికాసం, నాడీవ్యవస్థ, శరీరావయవాలలో జరిగే మార్పులు, చలన వికాసం భౌతికవికాసంలో భాగం.
- భౌతికఅభివృద్ధి అత్యంత చురుగ్గా జరిగేదశ - శైశవదశ
- భౌతికాభివృద్ధి ఎక్కువగా జరుగుదశ - యవ్వనారంభ దశ
- భౌతికాభివృద్ధి చాలా తక్కువగా జరుగుదశ - వయోజన దశ, వృద్ధాప్యం,
- పునరుత్పాదక అవయవాలు పెరుగుదల - కౌమారదశ, దీని వల్ల అన్యలైంగిక శక్తి ఏర్పడుతుంది.
- 3 సం॥లకు శిశువు తనకు, తానే మెట్లెక్కడం, దిగడం చేస్తాడు.
- భౌతిక వికాసంకు అనుగుణంగా పాఠశాలలో వ్యాయామ విద్యను ఏర్పాటు చేయాలి.

**మానసిక వికాసం :**

- భాషా వికాసం, ప్రజ్ఞా వికాసం, చింతన, అవధానం, సమస్యాపరిష్కారం, వివేచనం మానసిక వికాసంలో భాగం.
- ప్రజ్ఞ అనేది పుట్టినప్పుడే నిర్ణయమై వుంటుంది.
- భాషవల్ల శిశువు తన కోరికలను వ్యక్త పరిచి, అవసరాలను తీర్చుకుంటాడు అని పేర్కొన్నది - హోలిడే.
- పిల్లలలో భాషా వికాసం నాలుగు దశలుగా జరుగుతుంది.

<u>బాషా వికాసదశలు</u> - 1. పూర్వ భాషా దశ 2. ముద్దుపలుకు దశ 3. శబ్దానుకరణ దశ 4. శబ్దగ్రాహ్యక దశ. పూర్వభాషా దశ:-ఇందులో శిశువు తన కిష్టమొచ్చిన రీతిలో శబ్దాలు చేస్తాడు. ఇది 4 నెలల నుంచి 12 నెలల మధ్య జరగవచ్చు.

ముద్దుపలుకులదశ :-శిశువు తన తల్లిదండ్రులను, ఇతర వ్యక్తులను గమనించి కొన్ని శబ్దాలను చేస్తాడు. ఇది 4 నెలల నుంచి 12 నెలల మధ్య జరగవచ్చు.

శబ్దానుకరణ దశ :- 1సంవత్సరం నుంచి 1 1/2 సంవత్సరం వరకు అనుకరణ ద్వారా, నిబంధనం ద్వారా శిశువులో భాషావృద్ధి జరుగుతుంది.

శబ్దగ్రాహ్యక దశ:-5సం॥ నుంచి 10,12 సంవత్సరాల వరకు శబ్దాలను గ్రహించి వాటికి ప్రతిస్పందించడం జరుగుతుంది.

- శిశువుకు సంభాషణ సంసిద్ధత ఏర్పడటానికి సుమారు 1 1/2 సంవత్సరం పడుతుంది.

- వయస్సు పెరిగే కొద్దీ పిల్లలలో పదజాలం పెరుగుతూ వుంటుంది - సీషోర్
- 10సం॥ నాటికి సుమారు 34,300 పదాలేర్పడతాయి.
- ఉత్తర బాల్యదశలో ఏర్పడే పదజాలలు - ఇతరులను గౌరవించే పదజాలం, సంఖ్యా పదజాలం, ధనానికి సంబంధించిన పదజాలం, నాణేల విలువలు మొదలైనవి, కాలానికి సంబంధించిన పదజాలం మొదలైనవి.

**ఉద్వేగ వికాసం :**

- ఉద్వేగమంటే జీవి శరీరం, మనస్సు చలించే స్థితి.
- ఉద్వేగ వికాసం మీద పరిశోధనలు చేసినది - బ్రిడ్జస్
- మొట్టమొదట ఏర్పడే భావోద్వేగం - ఉత్తేజం
- 3 నెలలు వయస్సులో ఉత్తేజంతో పాటు ఏర్పడే ఉద్వేగాలు - విచారం, ఆహ్లాదం.
- 6 నెలలు వయస్సులో విచారం విభజన చెంది ఏర్పడే ఉద్వేగాలు - కోపం, విసుగు, భయం.
- అసూయ శిశువులో ఎంత వయసుకు ఏర్పడుతుంది - 1సం॥
- ఆహ్లాదము విభజన చెంది ఏర్పడే ఉద్వేగాలు - ఉప్పొంగటం, వాత్సల్యం
- భయాన్ని నాలుగు రకాలుగా వర్గీకరించినది - లోటన్
  అవి : - 1. కొన్ని వస్తువులకు సంబంధించిన భయాలు 2. ప్రత్యక్ష అనుకరణ ద్వారా భయం ఏర్పడుట
  3. బాధాకరమైన అనుభవాల ద్వారా భయాలు ఏర్పడటం. 4. వయస్సు తో పాటు ఏర్పడే భయాలు.
- ప్రాక్ పాఠశాల వయసున్న పిల్లలకు పరిసరాలలో యేయే సన్నివేశాలు కోపాన్ని కలిగిస్తాయో పరిశీలన ద్వారా వ్యక్త పరిచినది - రికెట్స్
- అసూయ అనేది విచారకరమైన భావోద్రేకం
- సహోదర స్పర్థ అసూయకు కారణమౌతుంది.
- తల్లి శిక్షణావిధానం, పిల్లల పట్ల తల్లి వైఖరి అసూయ మీద ప్రభావం చూపుతుందని పేర్కొన్నది - సీవెల్
- వ్యాకులత అనేది జరగబోయే కుంఠనం వల్ల జరుగుతుంది.
- నిద్ర, జీర్ణశక్తి తగ్గిపోవుటకు కారణమైన ఉద్వేగం - వ్యాకులత

**సాంఘిక వికాసం :**

- పాఠశాల పూర్వపు శిశువు లో ఒంటరి ఆటలు (ఏకాంతర క్రీడ) పట్ల ఆసక్తి వుంటుంది.
- ఏకాంతర క్రీడ 2 సం॥ వరకు వుంటుంది.
- 2 సం॥ల తరువాత పిల్లలు సమాంతర క్రీడల్లో పాల్గొంటారు.
- సమాంతర క్రీడలో పిల్లలు ఒకరిని అనుసరించి మరొకరు ఆడుకొంటారు.
- 3,4 సంవత్సరాల వయస్సు వచ్చేటప్పటికి పిల్లలు సాంఘిక క్రీడలలో పాల్గొంటారు.
- సాంఘిక వికాసం పెంపొందించడానికి సహపాఠ్యకార్యక్రమాలు, బాలభటులు, గర్ల్‌గైడ్స్, ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్.లును నిర్వహించాలి.

## 5. నైతిక వికాస దశలు

- హర్వార్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన మనోవిజ్ఞాన శాస్త్రవేత్త లారెన్స్ కోల్‌బర్గ్ నైతిక వికాస సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు.
- ప్రతివ్యక్తి నైతికత్వం అతని సంజ్ఞానాత్మక వికాసం, సామాజిక అనుభవాలపై ఆధారపడి వుంటుంది.
- నైతిక వికాసంలో కోల్‌బర్గ్ మూడు స్థాయిలను చెప్పాడు.
- నైతిక వికాసం చాలా మందకొడిగా జరుగుతుంది.

**పూర్వసాంప్రదాయ స్థాయి :**

- ఈ దశలో  శిశువు ఏది మంచి ఏది చెడు, ఏది తప్పు, ఏది ఒప్పు అనేది వాటి పరిణామాల ను బట్టి ఆలోచిస్తాడు.

- నైతిక న్యాయం స్వీయకేంద్రీకృతంగా వుంటుంది.

**సాంప్రదాయ స్థాయి :-**

- ఇది కౌమారదశ వచ్చేటప్పటికి ఏర్పడుతుంది.
- ఇక్కడ కుటుంబంలోని, సమాజం లోని ఇతర వ్యక్తులు దేనిని ఆశిస్తారు అనేది మంచి, చెడును నిర్ణయిస్తుంది.
- ఇక్కడ మంచి ప్రవర్తన అంటే ఇతరులను సంతోష పెట్టేది, ఇతరులకు సహాయపడేది.
- ఇక్కడ సరియైన ప్రవర్తన అంటే ఎవరి బాధ్యతను వారు నిర్వర్తించడం, అధికారాన్ని గౌరవించడం, సాంఘిక క్రమబద్ధత నెలకొల్పడం.
- సాంప్రదాయమైన నైతిక విలువ ఏర్పడుతుంది.
- సంఘంలోని సభ్యులంతా ఒక నియమం అనుకున్నపుడు, దానిని అనుసరించాలని అనుకుంటారు.
- సంఘంలోని వ్యక్తులు ప్రమాణాలుగా అంగీకరించిన వాటిని వీరు అనుసరిస్తారు.
- నైతిక న్యాయం స్వీయాకేంద్రీకృతం కోల్పోతుంది.
- ఈ దశలో నైతిక నమ్మకాలు నమ్యతగా ఉండాలి. అంటే నైతిక ప్రమాణాలను మార్పు చేయడం.
- నైతిక దృక్పథం మూర్తదశ నుంచి అమూర్తదశకు మారుతుంది.

**ఉత్తర సాంప్రదాయ దశ :**

- ఈ దశ లో వ్యక్తులు విశ్వవ్యాప్తమైన నైతిక విలువలు అనుసరించాలిని అనుకొంటారు.
- వీరి ప్రకారం విశ్వజనీనమైన నియమాలు అంటే న్యాయం, సమానత్వం, మానవులను గౌరవించడం మొదలైనవి వుంటాయి.
- ఇతరుల కోసం, సంప్రదాయాలకోసం లేదా సామాజిక నియమాలు, కట్టుబాట్ల కోసం నిర్ణయాలు తీసుకోవడం జరగదు.
- తాను నిర్ధారించుకున్న నైతిక నియమాల ప్రకారం నడుచుకుంటాడు.

గమనిక :

- పూర్వ బాల్యదశలో నైతికాభివృద్ధి మందికొడిగా జరుగుటకు కారణం - ప్రజ్ఞావికాసం
- పూర్వబాల్య దశలో వారు ఏది తప్పు, ఏది ఒప్పు అనేది నిర్ణయించలేక పోవడానికి కారణం - వీరిలో ప్రజ్ఞావికాసం పూర్తికాకపోవడం.
- పూర్వబాల్యదశలో నేర్చకున్న విషయాలు త్వరగా మరచిపోవడానికి కారణం - ధారణ చాలా తక్కువగా వుండటం.
- పిల్లలు కొన్ని నియమాలు యాంత్రికంగా శిరసావహించుదశ - పూర్వబాల్యదశ.
- ఉత్తర బాల్య దశలోని శిశువుకు కొన్ని సమయాలలోఅబద్ధం చెప్పడం అనేది ఎంత మాత్రం తప్పకాదు.
- నైతికాభివృద్ధి పూర్తిగా జరగాలంటే మూడు విషయాలు జరగాలి.
  1. ప్రత్యేకమైన నైతిక భావలను తొలగించి, సామాన్య నైతిక భావనలను ఏర్పాటు చేసుకోవడం.
  2. నైతిక నియమావాళి ఏర్పాటు చేసుకోవడం.
  3. తమ ప్రవర్తనపై అదుపు ఏర్పరచుకోవడం.

## 6. సంజ్ఞానాత్మక వికాసం

- వ్యక్తి తన గురించి, పరిసరాలను గురించి తెలుసుకోవడం, అవగాహన చేసుకోవడంను సంజ్ఞానాత్మకత అంటారు.
- పరిసరాలలో ఉన్న వస్తువులతో సర్దుబాటు చేసుకోవడం కోసం పిల్లలు, పెద్దలు ఉపయోగించుకొనే సంజ్ఞానాత్మక నిర్మితులను లేదా ప్రవర్తనా నమూనాలను స్కిమోటాలంటారు.
- సంజ్ఞానాత్మక ప్రకార్యాల కింద స్కిమోటాలు వుంటాయి.
- అప్పడే పుట్టిన శిశువులో స్కిమోట కింద - అసంకల్పిత ప్రతీకార చర్యలు వుంటాయి. ఉదా:- పట్టుకొనే అసంకల్పిత ప్రతికారచర్య, చూసే ప్రతిచర్య

- స్కిమోటలో మార్పులు జరగడానికి కారణం - వ్యవస్థీకరణ, అనుకూలత
- సంజ్ఞానాత్మక వికాసం అంటే వ్యక్తి ప్రజ్ఞలో వికాసం జరగడం.
- పియాజే సంజ్ఞానాత్మక వికాశదశలు - నాలుగు
- సంజ్ఞానాత్మక వికాసం వయసు పై ఆధారపడదు గాని దశపై ఆధరాపడుతుందని పియాజే చెప్పారు.

**సంవేదన - చాలక దశ :**

- దీనినే ఇంద్రియ చాలకదశ అంటారు.
- పుట్టినపుడు నుంచి 2సం॥ వరకు జరుగుతుంది.
- శిశువు తనకు యితర వ్యక్తులకు మధ్య తారతమ్యం తెలుసుకుంటాడు.
- ప్రపంచంలోని వస్తువులను గురించి అవగహన చేసుకుంటాడు.
- వస్తువులను అందుకోవడం, పట్టుకోవడం చేస్తాడు.
- మొదట శిశువుకు వస్తువు శాశ్వతమైనదని తెలియదు.
- ఈ దశలోనే వస్తుస్థిరత్వ భావన ఏర్పడుతుంది.
- శిశువులో అనుకరణ ప్రారంభమవుతుంది.
- శిశువులో అహం 10 నెలలప్పటికి ఏర్పడుతుంది.
- 4,8 నెలలు మధ్య శిశువు ఒక గిలకను ఆడించి శబ్దంను వింటాడు.
- 8,12 నెలల మధ్య తల్లి చేసిన శబ్దాలను అనుకరిస్తాడు.
- 12,18 నెలల మధ్య ఆట వస్తువులను కిందపడేసి ఆనందిస్తాడు.

**పూర్వప్రచాలక దశ :**

- దీనినే ప్రాక్ ప్రచాలక దశ అని కూడా అంటారు.
- ఈ దశ 2సం॥ నుండి 7 సం॥ మధ్య వుంటుంది.
- శిశువు బాషనుపయోగించడం నేర్చుకొని పరిసరాల గురించి అవగాహన ఏర్పరచుకుంటాడు.
- స్వీయకేంద్రీకృత ఆలోచనలు, స్వార్థ కేంద్రీకృత ఆలోచనాలు వుంటాయి.
- ప్రాణం లేని వస్తువులకు ప్రాణం ఆపాదిస్తారు.
- బొమ్మలకు స్నానం చేయడం, సీసాతో పాలు త్రాగించడానికి ప్రయత్నం చేయడం, జోలపాడి నిద్రపుచ్చడం గమనించవచ్చు.
- సూర్యుడు, చంద్రుడు ప్రాణం గలవని భావిస్తారు.
- శిశువుకు పూర్వక్రమాయుత తెలియదు.
- ఏకమితి ఈ దశ యొక్క ముఖ్య లక్షణం.

**మూర్త ప్రచాలక దశ :**

- ఈ దశ 7 నుండి 12 సం॥ల మధ్య వుంటుంది.
- వాస్తవిక, తర్కంతో కూడిన ఆలోచనలు ప్రారంభమౌతాయి.
- వీరి ఆలోచనలు మూర్త విషయాలకే పరిమితం.
- ఏదైన విషయాన్ని కంటితో చూస్తేగాని అవగహన చేసుకోలేరు.
- ఈ దశలో పదిలపరుచుకునే భావన ఏర్పడుతుంది.
- పూర్వక్రమానుయుత భావన ఏర్పడుతుంది.
- వర్గీకరణ శక్తి, విశ్లేషణ శక్తి అభివృద్ధి చెందుతాయి.

- ఈ దశలో భావనల కన్సర్వేషన్ క్రింది విధంగా జరుగుతుంది.
  సంఖ్యలకు సంబంధించినది - 6 సం॥లకు
  బరువుకు సంబంధించినది - 9 సం॥లకు
  కాలానికి సంబంధించినది - 9 సం॥లకు

**అమూర్త ప్రచాలక దశ :**
- దీనినే నియత ప్రచాలక దశ అని కూడా అంటారు.
- ఈ దశ 12 సం॥ నుండి మొదలవుతుంది.
- ఈ దశలో చింతనం అమూర్త విషయాల పట్ల కూడా జరుగుతుంది.
- ప్రకల్పన - నిగమనాత్మక - వివేచనం జరుగుతుంది.
- శాస్త్రీయ చింతనకు సంబంధించినది.
- ఈ దశలో శిశువు కొన్ని ప్రకల్పనలు పేర్కొని వాటిని నిరూపించడానికి లేదా తిరస్కరించడానికి ఆధారాలు సేకరిస్తాడు.
- శిశువుకు కార్యకారక సంబంధం గురించి ఆలోచన జరుగుతుంది.
- ఒక సమస్యకు అనేక పరిష్కారాలుంటాయని తెలుసుకుంటాడు.
- విభిన్న ఆలోచన వుంటుంది.

గమనిక :
- ఒక వస్తువు ఆకారం మారినా, పరిస్థితి మారినా దాని గుణాలు మారకపోవడాన్ని పూర్వక్రమాయుత అంటారు. దీనినే కన్సర్వేషన్ అని, బహుళనిత్యత్వ భావన అని కూడా అంటారు.
- ఏకమితి అంటే శిశువు ఒకే విషయాన్ని గమనించడం.

## 7. వికాస నియమాలు

<u>క్రమానుగత నియమం</u> :- ప్రతీ జీవిలో ఒక నిర్థిష్టమైన క్రమంలో వికాసం సంభవిస్తుందని ఈ నియమం తెలుపుతుంది.

ఉదా:- శిశువులో మొదట బంగరటం తరువాత కూర్చోటం, ఆధారం పట్టుకొని నిలబడటం క్రమంగా జరుగుతాయి.

విద్యా ప్రాముఖ్యత :- 1. అక్షరమాల నేర్పిన తరువాత గుణింతాలు నేర్పడం
2. అంకెలను నేర్చుకున్న తరువాత చతుర్విద ప్రక్రియలను నేర్చుకోవడం
3. వృత్తం గీయడం నేర్పిన తరువాత చతురస్రం గీయడం నేర్పడం

<u>సంచిత నియమం</u> :- వికాసం అవిచ్ఛన్నంగా జరిగే సంచిత ప్రక్రియ. శారీరక మార్పులైనా, మానసిక మార్పులైనా ఒక్కసారిగా సంభవించక గతంలో ఏర్పడిన మార్పుల ఆధారంగా కొత్త మార్పుల చేర్పుతో జరుగుతుంది. ఉదా:- పళ్ళు రావడం

విద్యా ప్రాముఖ్యత :- 1. అక్షరమాలను ఆధారంగా చేసుకొని గుణింతాలను నేర్చుకొనుట
2. అంకెలను ఆధారంగా చతుర్విద ప్రక్రియలను నేర్చుకోవడం

<u>సులభం నుంచి జటిల నియమం</u> :- నిలబడడం, నడవడం లాంటి తేలిక పనులనుంచి మెట్లెక్కడం, సైకిల్ తొక్కడం వంటి కఠినమైన పనులు చేయడం సాధ్యమవుతుంది.

విద్యా ప్రాముఖ్యత :- 1. మూడవ తరగతిలో ఒక పాఠం యొక్క ప్రాథమిక అంశాలను బోధించి ఐదవ తరగతిలో ఆ అంశానికి సంబంధించిన పూర్తి వివరాలను బోధించడం.

<u>సాధారణ నుండి నిర్దిష్ట నియమం</u> :- వయసుతో పాటు సంభవించే అసూయ, కోపం, భయం లాంటి నిర్దిష్ట ఉద్వేగాలు అభివృద్ధి చెందే ముందు నవజాత శిశువలో సర్వసాధారణ ఉద్రిక్తత అనే ఒకే ఒక ఉద్వేగ రీతి ఉంటుంది.

విద్యా ప్రాముఖ్యత :- 1. ప్రాథమిక స్థాయిలో సాంఘిక అధ్యయనం ను ఉన్నత దశలో ప్రత్యేక శాస్త్రాలుగా బోధించడం
2. ఆడవాళ్ళందరిని అమ్మ అనుకొని వయసు పెరిగే కొద్ది ఆడవాళ్ళలో తమ తల్లిని గుర్తించడం

శిరః పాదాభిముఖ నియమం :- వికాసం తలనుంచి ఆరంభమై కింది శరీర భాగాలకు విస్తరిస్తుందని ఈ నియమం తెలుపుతుంది. ఉదా : - గర్భస్థ శిశువులో తల ఏర్పడిన తరువాతనే ఇతర అంగాలు ఏర్పడు-తాయి.
సమీప దూరస్థ నియమం :- వికాసం దేహ మధ్యస్థ భాగాన ఆరంభమై వెలుపల దూరంగా ఉన్న భాగాలకు విస్తరిస్తుందని ఈ నియమం తెలుపుతుంది. ఉదా :- శైశవ దశలో ఏదైన ఒక వస్తువును అందుకొనేందుకు భుజాలు, మోచేతులు ఉపయోగించిన తరువాతనే మణికట్టును చేతి వేళ్ళను ఉపయోగిస్తారు.
ఏకీకృ నియమం :- వికాసాంశాలన్ని కలిసి ఒకేసారి అభివృద్ధి చెందుతాయిని ఈ నియమం తెలుపుతుంది.
విద్యా ప్రాముఖ్యత :- పాఠశాలలో బోధనాభ్యసన కృత్యాలు ఈ నియమాన్ని సంతృప్తి పరిచేవిధంగా ఉండాలి.

## శాస్త్రవేత్తలు - దేశాలు

| శాస్త్రవేత్త | దేశం | శాస్త్రవేత్త | దేశం |
|---|---|---|---|
| సోక్రటీస్ | గ్రీస్ | విల్‌హెల్మ్ ఉంట్ | జర్మనీ |
| ప్లాటో | గ్రీస్ | స్టాన్లీ హాల్ | అమెరికా |
| అరిస్టాటిల్ | గ్రీస్ | ఆల్‌ఫ్రెడ్ బినే | ఫ్రాన్స్ |
| రూసో | గ్రీస్ | విలియం జేమ్స్ | అమెరికా |
| పెస్టాలజీ | స్విట్జర్లాండ్ | ఇవాన్ పావ్‌లోవ్ | రష్యా |
| ఫ్రోబెల్ | జర్మనీ | బి.ఎఫ్. స్కిన్నర్ | అమెరికా |
| మాంటిస్సోరి | ఇటలీ | జె.బి.వాట్సన్ | అమెరికా |
| హెర్బార్ట్ | జర్మనీ | ఇ.ఎల్.థార్న్‌డైక్ | అమెరికా |
| జాన్.యస్.డ్యూయీ | అమెరికా | సిగ్మండ్ ఫ్రాయిడ్ | ఆస్ట్రియా |
| సర్‌ఫ్రాన్సిస్ గాల్టన్ | బ్రిటన్ | సి.ఎల్. హాల్ | బ్రిటన్ |
| వర్ధిమర్ | జర్మనీ | స్టెర్న్ | జర్మనీ |
| కోఫ్‌కా | జర్మనీ | టెర్మన్ | అమెరికా |
| కోహిలర్ | జర్మనీ | విలియం జేమ్స్ | అమెరికా |
| మెక్‌డోగల్ | బ్రిటన్ | ఎబ్బింగాన్ | జర్మనీ |
| థర్‌స్టన్ | అమెరికా | బార్ట్‌లెట్ | బ్రిటన్ |
| హెర్మన్ రోషాక్ | స్విట్జర్లాండ్ | స్పియర్‌మెన్ | బ్రిటన్ |

# III

# అభ్యసనం

డి.యస్.సి. సైకాలజీ విభాగంలో ఈ పాఠ్యాంశానికి సంబంధించి 9 నుండి 10 ప్రశ్నలు వస్తున్నాయి. ఈ పాఠ్యాంశంను 9 అంశాలుగా విభజించి వివరించడం జరిగింది.

1. అభ్యసనం - లక్షణాలు
2. అభ్యసనాన్ని నిర్ణయించే కారకాలు
3. అభ్యసన సిద్ధాంతాలు
4. అభ్యసన వక్రరేఖలు
5. అభ్యసనా బదలాయింపు - రకాలు
6. అభ్యసనా బదలాయింపు - సిద్ధాంతాలు
7. భావన
8. స్మృతి
9. విస్మృతి

## 1. అభ్యసనం లక్షణాలు

- అభ్యసనం సార్వత్రికమై, ప్రతిజీవిలో జరుగుతుంది.
- జీవిత పర్యంతం జరిగే ప్రక్రియ
- అభ్యసనం ఒక ప్రక్రియ, ఫలితంకాదు.
- అభ్యసన ఫలితం ప్రవర్తనలో సంభవించే మార్పు.
- ఈ ప్రవర్తన లో మార్పు శాశ్వతమైనది.
- అభ్యసనం అనుభవంద్వారా, ఆచరణ ద్వారా, శిక్షణ ద్వారా వస్తుంది.
- ఇది ప్రయోజనాత్మకమైంది.
- ఇది గమ్యనిర్దేశికమైంది.
- అభ్యసన ఫలితం మంచి లేదా చెడ్డ కావచ్చు
- ప్రవర్తనలో అన్ని విషయాలను అభ్యసనం ప్రభావితం చేస్తుంది.
- అభ్యసనం బదలాయించబడే ప్రక్రియ.
- అభ్యసనం సంచిత స్వభావం గలది.
- అభ్యసనం శారీరక పెరుగుదల, మానసిక పరిణతిపై ఆధారపడి వుంటుంది.
- అభ్యసన రేటు, అభ్యసన వేగం అందరిలోను ఒకేలాగ, ఒకరిలోనైనా అన్ని దశలలో ఒకే విధంగా ఉండదు.
- సహజప్రక్రియలు అయిన పరిపక్వత, పెరుగుదల వలన వచ్చిన మార్పులు అభ్యసనం లో భాగం కాదు.

## 2. అభ్యసనాన్ని నిర్ణయించే కారకాలు

- అభ్యసనాన్ని నిర్ణయించే కారకాలు మూడు అవి సంసిద్ధత, పరిపక్వత, ప్రేరణ,

సంసిద్ధత :

- అభ్యసనం లో ముఖ్యపాత్ర వహించే అంశం - సంసిద్ధత.
- హెర్బర్ట్ తయారు చేసిన బోధన పద్ధతిలో మొదటి దశ - విద్యార్థుల్ని సంసిద్ధం చేయడం.

పరిపక్వత:

- పరిపక్వతను అనుసరించి అభ్యసనం జరుగుతుంది.
- విద్యార్థి పరిపక్వతను దృష్టిలో పెట్టుకునే బోధనా కార్యక్రమాలను ఏర్పాటుచేయాలి.
- శిశువుకు 5 సం॥రాలు వచ్చినపుడే పాఠశాలలో చేర్చడం అనేది ఏ అభ్యసన కారకానికి సంబంధించినది - పరిపక్వత.
- పాఠశాల పూర్వ విద్యలో కొన్ని పాటలు, ఆటలు మాత్రమే ప్రవేశపెట్టడం అనేది పరిపక్వతకు సంబంధించినది.
- మాంటిస్సోరీ, కిండర్ గార్డెన్ పద్ధతులు పరిపక్వత కారకాన్ని సమర్థిస్తున్నాయి.
- ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు మూర్తచింతనకు సంబంధించిన కార్యక్రమాలు ఏర్పాటు చేయటం పరిపక్వత కారకాన్ని సమర్థిస్తున్నాయి.
- ఉన్నత స్థాయిలో విద్యార్థులకు అమూర్తచింతనకు సంబంధించిన కార్యక్రమాలను కూడా జోడించవచ్చు అనేది పరిపక్వత కారకాన్ని సమర్థిస్తున్నాయి.

ప్రేరణ:

- అభ్యసనానికి రాచబాట - ప్రేరణ
- వ్యక్తి తన కృత్య నిర్వహణలో చూపించే శక్తి, ఉత్సాహంను పెంపొందించేది - ప్రేరణ
- ప్రేరణ అనేది వ్యక్తి అవసరాలతో ముడిపడి వుంటుంది.

- అవసరాలు రెండు రకాలు 1. ప్రాథమిక అవసరాలు 2. గౌణ అవసరాలు.
- ప్రాథమిక అవసరాలంటే వ్యక్తి మనుగడకు అవసరమైన ఆహారం, నీరు, నిద్ర, వ్యాయామం మొదలైనవి.
- గౌణ అవసరాలంటే సాంఘికావసరం, గౌరవ అవసరం.
  ఉదా: రక్షణావసరం, సాంఘికావసరం, గౌరవ అవసరం.
- అభ్యసనంలో ప్రేరణా ప్రభావాన్ని గురించి పేర్కొన్నది - హర్‌లాక్
- హర్ లాక్ నాలుగు ఎలుకుల సమూహాలపై ప్రయోగం చేసారు.
- హర్‌లాక్ ప్రయోగంలో

| | | |
|---|---|---|
| 1 వ సమూహం ఎలుకలు | - | ఆకలి, దప్పిక కలిగి వుంటాయి. |
| 2 వ సమూహం ఎలుకలు | - | ఆకలి మాత్రమే వుంటుంది. |
| 3 వ సమూహం ఎలుకలు | - | దప్పిక మాత్రమే వుంటుంది. |
| 4 వ సమూహం ఎలుకలు | - | ఆకలి, దప్పిక కలిగి ఉండవు. |

## 3. అభ్యసన సిద్ధాంతాలు

- అభ్యసనం ఎలా సంభవిస్తుందో పేర్కొన్న సిద్ధాంతాలను అభ్యసన సిద్ధాంతాలు అంటారు.
- అభ్యసనం సిద్ధాంతాలు రెండు రకాలు 1. సంసర్గ వాద సిద్ధాంతాలు. 2. సంజ్ఞానాత్మక సిద్ధాంతాలు.
- ఉద్దీపన, ప్రతిస్పందనల మధ్య లేదా గత, ప్రస్తుత అనుభవాల మధ్య సంసర్గం ద్వారా అభ్యసనం జరుగుతుందని తెలిపే సిద్ధాంతాలను సంసర్గవాద సిద్ధాంతాలు అంటారు.
- సంసర్గవాద సిద్ధాంతాలు - నిబంధన సిద్ధాంతాలు, యత్న - దోష పద్ధతి, నిబందనోద్ధిత అభ్యసనం, గత్రి, హోల్ సిద్ధాంతాలు.
- వ్యక్తి యొక్క సంజ్ఞానాత్మకత పై ఆధారపడి అభ్యసనం జరిగే సిద్ధాంతాలను సంజ్ఞానాత్మక సిద్ధాంతాలు అంటారు.
- సంజ్ఞానాత్మక సిద్ధాంతాలు - అంతర్‌దృష్టి అభ్యసనం, క్షేత్ర సిద్ధాంతం, సాంకేతిక సిద్ధాంతం

అభ్యసన సిద్ధాంతాలు

- సంసర్గ వాద సిద్ధాంతాలు
  - నిబంధన సిద్ధాంతాలు
    - శాస్త్రీయ నిబంధనం
    - కార్య సాధక నిబంధనం
  - యత్నదోష పద్ధతి
  - నిబంధనోద్ధిత అభ్యసనం
  - గత్రి, హోల్ సిద్ధాంతాలు
- సంజ్ఞానాత్మక సిద్ధాంతాలు
  - అంతర్‌దృష్టి అభ్యసనం
  - క్షేత్ర సిద్ధాంతం
  - సాంకేతిక సిద్ధాంతం

- పరిశీలన అభ్యసనం
- శిక్షణా సిద్ధాంతం.

**నిబంధనం :**

- "ఒక ఉద్దీపనకు, వస్తువుకు లేదా పరిస్థితికి అంతకు ముందు లేనటువంటి ఒక స్వభావ సిద్ధంకాని ప్రతిస్పందనను కల్పించడాన్ని నిబంధనం అంటారు"- డ్రెవర్
- నిబంధనం అనే ప్రక్రియను ప్రవేశపెట్టినది - ఇవాన్ పావ్‌లోవ్ (రష్యా)
- ఇవాన్ పావ్‌లోవ్ జంతు శరీర ధర్మ శాస్త్రవేత్త

- జీవి ప్రవర్తనకు దోహదం చేసే మార్పులను కలిగించే ఏ విషయాన్నైనా ఉద్దీపన అంటారు.
- ఉద్దీపన కు ఇచ్చే ప్రతిచర్యను ప్రతిస్పందన అంటారు.
- నిబంధనం రెండు రకాలు . అవి 1. శాస్త్రీయ నిబంధనం 2. కార్యసాధక నిబంధనం.

శాస్త్రీయ నిబంధనం :

- శాస్త్రీయ నిబంధనం ను మొట్టమొదట జంతు శరీరధర్మ శాస్త్రంలో ఇవాన్ పావ్‌లోవ్ ప్రతిపాదించెను.
- నిబంధిత ప్రతిక్రియా చర్యను నిరూపించుటకు పావ్‌లోవ్ చేసిన ప్రయోగాల ఫలితమే - శాస్త్రీయ నిబంధనం.
- శాస్త్రీయ నిబంధనం ను ఫిజియాలజీ నుంచి సైకాలజీకి అన్వయించినది - వాట్సన్
- పావ్‌లోవ్ కుక్కల మీద ప్రయోగం చేసి శాస్త్రీయ నిబంధనంను ప్రవేశ పెట్టెను.
- సహజ ఉద్దీపనకు బదులుగా ఒక అసహజ ఉద్దీపనను ఉపయోగించి అదే సహజ ప్రతిస్పందనను తెప్పించి అభ్యసన ప్రతిస్పందనగా మలిచి ప్రవర్తనలో మార్పు తీసుకువచ్చే ప్రక్రియను "శాస్త్రీయ నిబంధనం" అంటారు.
- ఒక సారి ఒక సన్నివేశాన్ని అనుభవించిన వ్యక్తి రెండవసారి ఆ సన్నివేశం పూర్తిగా అనుభవం లోకి రాకముందే మొదటిసారిలాగ ప్రతిస్పందన చూపితే దాన్ని "శాస్త్రీయ నిబంధనం" అంటారు.

పావ్‌లోవ్ ప్రయోగం :

- కుక్క పై ప్రయోగం చేసెను.
- ఈ ప్రయోగం మూడు దశలుగా వుంటుంది.

| | | | |
|---|---|---|---|
| ఆహారం<br>(సహజ ఉద్దీపన) | | లాలాజలం స్రవించడం<br>(సహజ ప్రతిస్పందన) | 1వ దశ<br>నిబంధన ప్రక్రియకు ముందు |
| గంట<br>(అసహజ ఉద్దీపన) | ఆహారం<br>(సహజ ఉద్దీపన) | లాలాజలం స్రవించడం<br>(సహజ ప్రతిస్పందన) | 2వ దశ<br>నిబంధన ప్రక్రియ జరిగేటపుడు |
| గంట<br>అసహజ ఉద్దీపన) | ఆహారం పెట్టకపోయిన<br>అభ్యసనం | లాలాజలం స్రవించడం<br>(అసహజ ప్రతిస్పందన) | 3వ దశ<br>నిబంధన జరిగిన తరువాత |

పై ప్రయోగంలో...

- సహజ ఉద్దీపన (నిర్నిబంధిత ఉద్దీపన) - ఆహారం
- సహజ ప్రతిస్పందన (నిర్నిబంధిత ప్రతిస్పందన) - ఆహారంనకు లాలాజలం స్రవించడం
- అసహజ ఉద్దీపన (నిబంధిత లేదా కృత్రిమ ఉద్దీపన) - గంట
- అసహజ ప్రతిస్పందన (నిబంధిత లేదా కృత్రిమ ప్రతిస్పందన)- గంటకు లాలాజలం స్రవించడం.
- శాస్త్రీయ నిబంధన సిద్ధాంతంను నిబంధిత ప్రతిస్పందన సిద్ధాంతం అని కూడా అంటారు.
- శాస్త్రీయ నిబంధన సిద్ధాంతం ఉద్దీపనకు ఎక్కువగా ప్రాముఖ్యత నిస్తుంది. కావున దీనిని S-TYPE THEORY అందురు.
- శాస్త్రీయ నిబంధనం లో ప్రతిచర్యను రూపొందించేది - నిర్నింబంధిత ఉద్దీపన (ఆహారం)
- శాస్త్రీయ నిబంధనం లో కుక్క దేనికి ప్రతిస్పందిస్తుంది - నిబంధిత ఉద్దీపన (గంట)

**శాస్త్రీయ నిబంధనం - నియమాలు :**

పునర్బలన నియమం :- సహజ ఉద్దీపనకు, అసహజ ఉద్దీపనను జోడించడం వల్ల నిబందనం ఏర్పడుతుంది. ఈ జోడించడం ఎంత ఎక్కువగా వుంటే అంత బలంగా నిబంధిత ప్రతిస్పందన ఏర్పడుతుంది. దీనినే పునర్బలనం అంటారు.

విరమణ :- ప్రయోగాత్మకంగా ఒకసారి నిబంధనం జరిగిన తరువాత అసహజ ఉద్దీపన ఇచ్చి, సహజ ఉద్దీపన యివ్వడం మానిస్తే క్రమేణా నిబంధనం నశించడాన్ని విరమణ లేదా విలుప్తీకరణ అంటారు.

అయత్నసిద్ధస్వాస్త్యం :- ప్రయోగత్మకంగా నిబంధనం విరమణ చేసినప్పటికి ఒక్కొక్కసారి నిబంధన చర్య ఉన్నట్లుండి బల్పడటాన్ని అయత్న సిద్ధ స్వాస్త్యం అందురు.

విచక్షణ :- ఒక ప్రత్యేకమైన ఉద్దీపనకు మాత్రమే నిబంధనం జరిగితే దానిని విచక్షణ అందురు.

సామాన్యీకరణం :- ఒక సారి ఒక ఉద్దీపనకు నిబంధనం జరిగినపుడు అదే ఉద్దీపనను పోలిన ఉద్దీపనలకు కూడా నిబంధనం విస్తరించడం జరిగితే దానిని సామాన్యీకరణం అంటారు.

ఉన్నత క్రమనిబంధనం :- ఒక గంట శబ్దానికి లాలాజలం ఊరటం అనే ప్రక్రియను నిబంధనం చేసిన తరువాత గంటతో పాటు ఒక దీపాన్ని జతపరచినపుడు ఆదీపానికి కూడా లాలాజలం ఊరడాన్ని ఉన్నత క్రమనిబంధనం అందురు.

నిబంధిత ఉద్దీపన, నిర్నిబంధిత ఉద్దీపన ల మధ్య గల సంబంధం ; వీటి వలనే అభ్యసనం జరుగుతుందని శాస్త్రీయ నిబంధనం పేర్కొంటుంది. ఈ రెండింటి మధ్యకాలం 0.5 సెకెండ్స్ ఉండాలి.

**కార్యసాధక నిబంధనం :**

- దీనిని ప్రతిపాదించినది - బి.ఎఫ్.స్కిన్నర్
- దీనిని పరికరాత్మక లేదా యాంత్రిక నిబంధన సిద్దాంతం అని కూడా అందురు.
- స్కిన్నర్ ఈ సిద్ధాంతం ను ప్రతిస్పందన ఆధారంగా రూపొందించెను.
- స్కిన్నర్ ప్రతిస్పందనలను రెండు రకాలుగా పేర్కొన్నారు అవి :
  1. రాబట్టిన ప్రతిస్పందనలు - ఇవి ఉద్దీపనలకు ప్రతిచర్యగా వచ్చేవి
  2. బయటకు వదిలిన ప్రతిస్పందనలు - ఇది ఉద్దీపనలు లేకపోయిన వచ్చే ప్రతిచర్యలు (నిరుద్దీపన ప్రతిచర్యలు)
- స్కిన్నర్ ప్రకారం కార్యసాధక నిబంధనం ఏర్పడుటకు కారణమైన ప్రతిస్పందనలు - బయటకు వదిలిన ప్రతిప్పందనలు.

స్కిన్నర్ ప్రయోగం :- పావురాలు, ఎలుకలు పై ప్రయోగం చేసారు.

- మీట - నిబంధిత ఉద్దీపన
- మీటనొక్కడం - నిబంధిత ప్రతిస్పందన (యాదృచ్ఛికంగా జరుగుతుంది)
- ఆహారం - సహజ ఉద్దీపన
- ఆహారం తినడం - సహజ ప్రతిస్పందన

- స్కిన్నర్ ప్రయోగంలో ముందుగా మీటనొక్కడం అనే ప్రతిస్పందనను ఎలుక లేదా పావురం వదిలినపుడే ఆహారం అనే ఉద్దీపన యివ్వడం జరుగుతుంది.
- ఈ సిద్ధాంతంలో ముందుగా ప్రతిస్పందన వదలబడుతుంది. కావున దీనిని R-TYPE THEORY అందురు.

**కార్యక్రమయుత బోధన :**

- కార్యసాధక నిబంధన సిద్దాంతం ఆధారంగా విద్యారంగంలో వచ్చిన నూతన బోధన విధానం - కార్యక్రమయుత బోధన.
- కార్యక్రమయుత బోధన అనేది ఒక స్వీయ బోధన విధానం.

- కార్యక్రమయుత బోధన లో ఉపయోగించు యంత్రం - బోధనా యంత్రం
- బోధనాయంత్రంను కనుగొన్నది - ప్రెస్సి.
- బోధనా యంత్రంను అభివృద్ది పరిచినది - స్కిన్నర్.

శాస్త్రీయ - కార్యసాధన నిబంధనల మధ్య భేదాలు :

| శాస్త్రీయ నిబంధనం | కార్యసాధక నిబంధనం. |
|---|---|
| 1. ఉద్దీపన ముందుగా యివ్వబడుతుంది. | 1. ప్రతిస్పందన ముందుగా వదలబడుతుంది. |
| 2. S-TYPE THEORY | 2. R - TYPE THEORY |
| 3. సహజ ఉద్దీపన, అసహజ ఉద్దీపనల మధ్య నిబంధిత ప్రతిస్పందనను ఏర్పరుస్తుంది. | 3. ప్రతిస్పందన అనునది పునర్బలనంతో జతపరచబడుతుంది. |
| 4. ప్రతిస్పందనను రూపొందించేది సహజ ఉద్దీపన | 4. ప్రతిస్పందన యాధృచ్ఛికంగా జరుగుతుంది. |
| 5. ఇది ఉద్దీపన, ప్రతిస్పందనల సంబంధిత, సామీప్యత సూత్రంపై ఆధారపడి వుంటుంది. | 5. ఫలిత సూత్రంపై ఆధారపడి వుంటుంది. |
| 6. ప్రతిస్పందనలు అంతర్గతమైనవి (నిర్గమాలు) | 6. ప్రతిస్పందనలు బహిర్గతమైనవి (ఉద్గమాలు) |
| 7. ప్రతిస్పందన ఏర్పడినా, ఏర్పడకపోయినా పునర్బలనం యివ్వడం జరుగుతుంది. | 7. ప్రతిస్పందనలు ఏర్పడినపుడే పునర్బలనం యివ్వడం జరుగుతుంది. |

నిబంధిత అభ్యసనం :
- పావ్‌లోవ్ శాస్త్రీయ నిబంధిత ప్రతిచర్యను మనస్తత్వ శాస్త్రానికి అన్వయించి వాట్సన్ నిబంధిత అభ్యసనంను రూపొందించాడు.
- వాట్సన్ ఆల్‌బర్ట్ అనే 11నెలలు శిశువుపై ప్రయోగం చేసి నిబంధిత అభ్యసనం ను రూపొందించాడు.

యత్న - దోష పద్ధతి :
- దీనిని ప్రతిపాదించినది - ఎడ్వర్డ్ లీ. థార్న్‌డైక్.
- ఇది సంసర్గవాదం లేదా సంధానవాదం యొక్క ప్రధాన సృష్టి.
- దీనినే ఉద్దీపన - ప్రతిస్పందన సిద్ధాంతం అంటారు.
- S - R సైకాలజీ అందురు.
- దీనినే కనక్షనలిజం అందురు.
- ఈ సిద్ధాంతం ప్రకారం అభ్యసనం అనేది ఒక సంధానం ద్వారా జరుగుతుంది.

థార్న్‌డైక్ ప్రయోగం :- ఈయన పిల్లి పై ప్రయోగం చేసెను.

థార్న్‌డైక్ ప్రయోగంలో ఉత్సుకత (అవసరం), గమ్యం చేరే యత్నం, చేరే దారిలో ఆటంకాలు, త్వరితగతిన వ్యర్థ కదలికలు, ఒక్కసారిగా యాధృచ్ఛిక విజయం సాధించడం దాని ఆధారంగా విజయానికి తోడ్పడని వ్యర్థ కదలికలను విసర్జించి, విజయవంతమైన చర్యలను (ప్రతిస్పందనలు) ఎంపిక చేసుకోవడం జరుగుతుంది. ఇలా అనేక ప్రయత్నాలలో దోషాలు తగ్గి అభ్యసనం సాధ్యపడటం జరుగుతుంది. కావున దీనిని ' విజయపథ వరణరీతి అభ్యసనం' అంటారు.

- థార్న్‌డైక్ ప్రయోగం వల్ల క్రొత్త విషయం నేర్చుకోవడం ఒక్కసారిగా కష్టసాధ్యమని, నాలుగైదు ప్రయత్నాలు చేయాలని థారన్‌డైక్ పేర్కొనెను.
- చలన కౌశలాలు అన్నీ కూడా యత్నదోష పద్ధతి ఆధారంగా నేర్చుకోవటం జరుగుతుంది. ఉదా:- సైకిల్ తొక్కడం, ఈతకొట్టడం, టైప్‌రైటింగ్, మొదట పలకపై వ్రాయడం.

అభ్యసన నియమాలు :

- వీటిని ప్రతిపాదించినది - థారన్ డైక్
- అభ్యసన ప్రధాన నియమాలు మూడు

1. ఫలిత నియమం:
  - ఈ నియమం ప్రకారం అభ్యసనం ఫలితాన్ని బట్టి ఉంటుంది.
  - ఒక ఉద్దీపనకు, ప్రతిస్పందనకు మధ్య సంధానం ఏర్పడినపుడు సంతృప్తికరమైన పరిస్థితి నెలకొన్నపుడు ఆ సంధానం పటిష్టమౌతుంది.
  - ఫలిత నియమం ప్రకారం తరగతి గదిలో ఏర్పరిచే అనుభవాలు సంతృప్తికరంగా ఉండాలి.
  - విద్యార్థుల అవసరాలకు తగినట్లు బోధనాంశాలను సవరించాలి.
  - విజయంతో కూడిన నియోజనాలు యివ్వాలి.
  - బహుమతులు, ప్రసంశలు ఏర్పాటు చేయాలి.
  - బోధిస్తున్న అంశంపై విద్యార్థి సంశయం అడిగినపుడు ప్రోత్సాహకంగా స్పందించి ఉపాధ్యాయుడు పొగడ్తతో కూడిన సమాధానం చెప్పాలి.
2. సంసిద్ధత నియమం :-
  - థారన్ డైక్ ప్రతిపాదించిన అత్యంత ఆమోదయోగ్యమైన సూత్రం ఇది.
  - ఏవైనా భౌతిక మానసిక చర్యలు జరపాలంటే అవి నిర్వర్తించేందుకు కనీసంగా అవసరమైన స్థాయిలో శారీరక, మానసిక పెరుగుదల ఉండాలని ఈ నియమం పేర్కొంటుంది.
  - తెలిసిన విషయాల నుండి తెలియని విషయాలకు బోధన చేయడం అనేది ఈ నియమం పేర్కొంటుంది.
3. అభ్యాసనియమం :
  - ఈ నియమంలో రెండు సూత్రాలు ఇమిడి వున్నాయి.
  1. ఉపయోగత నియమం - ఒక విషయాన్ని పదే పదే ఉపయోగించినపుడు అభ్యసనం పటిష్టమౌతుంది.
  2. నిరుపయోగ నియమం - ఒక విషయాన్ని ఉపయోగించకుండా ఉన్నపుడు అది నిరుపయోగమవుతుంది.
  - నిరుపయోగ నియమం చలనకౌశలాలకు వర్తించదు.
  - అభ్యాసనియమం డ్రిల్లును, ఇంటి పనిని ప్రోత్సహిస్తుంది.
  - ఇది పునఃస్మరణను సమర్థిస్తుంది.
  - సమర్థవంతమైన అభ్యసనం నకు అమితింగా దోహదం చేసేది - పునఃస్మరణ.

అంతర్‌దృష్టి సిద్ధాంతం :

- ఈ సిద్ధాంతంను గెస్టాల్ట్ వాదులు (సంజ్ఞానాత్మకవాదులు) ప్రవేశపెట్టారు.
- గెస్టాల్ట్ వాదులు - మాక్స్ వర్థిమిర్, కర్ట్ కోఫ్కా, డబ్ల్యూ. జి.కోయిలర్
- గెస్టాల్ట్‌వాదులు జర్మనీ కి చెందినవారు.

- గెస్టాల్ట్ అనే జర్మన్ భాషా పదానికి అర్థము - సమగ్రాకృతి లేదా వ్యవస్థీకృత మొత్తము
- ఒక అంశము లోని విడివిడిభాగాలు జ్ఞానం కంటే ఆ అంశాన్ని మొత్తంగా అధ్యయనం చేస్తేనే సమగ్రజ్ఞానం సంభం అనేది గెస్టాల్ట్ వాదుల భావన.
- గెస్టాల్ట్ వాదులు ప్రధానంగా అధ్యయనం చేసిన రంగాలు - అవధానం, ప్రత్యక్షం, అభ్యసనం ఎక్కువగా
- అంతర్ దృష్టి అభ్యసన సిద్ధాంతాన్ని రూపొందించిది - గెస్టాల్ట్‌వాది అయిన కోయిలర్
- కోయిలర్ యత్న - దోష పద్ధతిలోని లోపాలు ఆధారంగా అంతర్ దృష్టి అభ్యసన సిద్ధాంతంను ప్రతిపాదించెను.
- యత్నదోష పద్ధతిపై కోయిలర్ చేసిన విమర్శలు : 1 .సమస్యా కఠిన స్థాయి. 2. అంశాల పరిజ్ఞానలేమి 3. అంశాల సమన్వయ అవకాశలేమి
- కోయిలర్ తన ప్రయోగంలో ఉపయోగించిన జంతువు - చింపాంజీ (సుల్తానా)
- కోయిలర్ చింపాంజీలను ఎన్నుకొనుటకు కారణం - మెదడు నిర్మాణములోను, పరిమాణంలోను మానవుడిని పోలి వుండుటవలన మరియు మానవుని తరువాత తెలివైన జంతువు చింపాంజీ.
- కోయిలర్ తన ప్రయోగాలను 1914లో టెనరిఫ్ దీవులలో నిర్వహించెను.
- కోయిలర్ తన ప్రయోగ ఫలితాలను వివరించు గ్రంథం - మెంటాలటీ ఆఫ్ ఏప్స్.

కోయిలర్ ప్రయోగంలో మొదట చిన్న కర్రతో ప్రయత్నించడం - విఫలమవడం, తరువాత పెద్ద కర్రతో ప్రయత్నించడం విఫలమవడం, తరువాత పరిస్థితి సంపూర్ణంగా, సమగ్రంగా ఆలోచిస్తూ కర్రలతో ఆడుకోవడం, యాదృచ్ఛికంగా ఆ రెండు కర్రలు కలిసి పెద్ద కర్రగా మారడం, అప్పుడు వెంటనే చింపాంజీ, ఆ పెద్ద కర్రతో అరటిపండ్లును తీయవచ్చు అనే ఆలోచన కలగడం (ప్రత్యక్ష పునర్వ్యవస్థీకరణ) జరిగింది.

- ఇలా సమస్యకు పరిష్కారం ఉన్నట్లుండి మెరుపులాగ వచ్చే దానినే అంతర్‌దృష్టి అభ్యసనం అందురు.
- ఈ సిద్ధాంతం ప్రకారం అభ్యసనానికి కారణం - మెదడులో మెరుపులా జనించిన పరిష్కారమార్గం.

  అంతర్ దృష్టి అభ్యసన ముఖ్య లక్షణాలను పేర్కొన్నది - యర్క్స్
  1. ఎదురైన సమస్యను, సమస్యా సన్నివేశాన్ని సంపూర్ణంగా, నిశితంగా పరిశీలించాడు.
  2. మనసంతటిని లగ్నం చేసి అవధానం చేయడం, సమస్యలోని జఠిలత గూర్చి ఆలోచిచడం, కాసేపు విరమణ యివ్వడం.
  3. అవసరమైన ప్రతిస్పందనలు సరిగా లేకపోతే ప్రత్యమ్నాయ ప్రయత్నాలు చేయడం.
  4. గమ్యం వైపు చూపు సాగించి తీక్షణంగా యోచన చేయడం.
  5. హఠాత్తుగా ప్రత్యక్షంగా సరైన ప్రతిస్పందన యివ్వడం.
  6. మళ్ళీ అదే ప్రతిస్పందనను యిచ్చేందుకు సిద్ధం కావడం.
- ప్రాజెక్ట్ పద్ధతిలోను, సమస్య పద్ధతిలోను అంతర్‌దృష్టి అభ్యసనం ఉపయోగపడుతుంది.
- అంతర్‌దృష్టి సిద్ధాంతం ప్రకారం అభ్యసనం అనేది ఎప్పుడు జరుగుతుంది అంటే - అర్థసహితంగా (Meaningful) బోధించేటప్పుడు.
- అర్థవంతమైన బోధన, అర్థవంతమైన అభ్యసనం.
- విద్యార్థులకు విషయాలను బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు వ్యవస్థాపనం మీద దృష్టికేంద్రీకరించాలని పేర్కొన్న సిద్ధాంతం - అంతర్‌దృష్టి సిద్ధాంతం.

**పరిశీలనాభ్యసనం :**

- ఒక వ్యక్తినిగాని, ఒక పరిస్థితిని గాని అనుకరించడవలన, పరిశీలించడం వలన జరిగే అభ్యసనాన్ని అనుకరణఅభ్యసనం లేదా పరిశీలన అభ్యసనంఅందురు.
- ఈ సిద్ధాంతం ప్రకారం పిల్లలు, పెద్దలను పాత్ర క్రీడ ద్వారా అనుకరిస్తారు.

- ఈ సిద్ధాంతం సాంఘికీకరణలో ప్రముఖపాత్ర వహిస్తుంది.
- ఈ సిద్ధాంతం ను ప్రతిపాదించినది - బండూర (కెనడా)
- బండూర ప్రకారం పిల్లలకు సరైన నమూనాలుండాలి.
- దీని ప్రకారం ఉపాధ్యాయుడు కూడా విద్యార్థులకు ఆదర్శప్రాయుడుగా ఉండాలి.
- పరిశీలన అభ్యసన విధానాన్ని తెలియజేసిన ఆద్యులు - మిల్లర్, డిల్లార్డ్
- మిల్లర్, డిల్లార్డ్ రచించిన పుస్తకం - సామాజిక అనుకరణ అభ్యసనం
- బండూర గ్రంథం - Social Learning & Personality Development, Psychological Modeling

**బ్రూనర్ శిక్షణా సిద్ధాంతం :**


- ఏ అంశం మూల సూత్రాలైన ఏ వయస్సులో వారికైనా ఏదో ఒక రూపంలో బోధించవచ్చు అనే ప్రాథమిక సూత్రం ఆధారంగా జెరోమ్ బ్రూనర్ అనే మనస్తత్వవేత్త ప్రతిపాదించిన సూత్రమే - బ్రూనర్ బోధనా సిద్ధాంతం.
- ఈ సిద్ధాంతం లోని ప్రధానాంశాలు - విద్యార్థి ఆసక్తి, కుతుహాలం,
- ఈ సిద్ధాంతం ప్రకారం ఉపాధ్యాయుడు పర్యవేక్షిస్తు, సలహా పూర్వకమైన పాత్రను మాత్రమే స్వీకరించాలి.
- విద్యార్థికి స్వీయ అభ్యసనంకి ఎక్కువ ప్రాముఖ్యాన్ని కల్పించాలి.
- స్వీయాభ్యసనం, పర్యవేక్షితాభ్యసనం కూడా ఉంటుంది.

## 4. అభ్యసన వక్రరేఖలు


ఇవి ప్రదానంగా మూడు రకాలు.

- ఒక నిర్దిష్ట సన్నివేశంలో అభ్యసనం ఏవిధంగా జరుగుతుందో రేఖాపటంలో చూపడాన్ని అభ్యసన వక్రరేఖ అంటారు.

1. కుంభాకార వక్రరేఖ : ఈ రేఖ మొదట అభ్యసనం చాలా వేగంగా వుండి, సమయం గడిచే కొలది అభ్యసనం వేగం తగ్గడం చూపిస్తుంది.
   - అభ్యసనాంశము తేలికగా వుండి అటువంటి అభ్యసనాంశాలతో అభ్యాసకునికి పూర్వ పరిచయం వుంటే అభ్యసనరేఖ కుంభాకారంగా వుంటుంది.
   - కుంభాకార వక్రరేఖ అవరోహణ వక్రరేఖ అని కూడా అందురు.





2. పుటాకార వక్రరేఖ : ఈ రేఖ అభ్యసనం తొలుత నెమ్మదిగా జరుగుతున్నట్లు సమయం గడిచిన కొలది దాని ప్రగతి అంతకంతకూ ఎక్కువ జరుగుతున్నట్లు చూపుతున్నది.
   - అభ్యసనాంశం కొత్తదైనప్పుడు లేక ప్రారంభంలో కష్టతరమైనప్పుడు అభ్యసన వక్రరేఖ పుటాకారంగా ఉంటుంది.
   - పుటాకార వక్రరేఖకు ఆరోహణ వక్రరేఖ అని కూడా అందురు.




3. మిశ్రమ వక్రరేఖ (పుటాకార - కుంభాకార వక్రరేఖ) :
   పై రెండు వక్రరేఖ లక్షణాలు కలిగి ఉంటుంది.

లాక్షనిక అభ్యసన వక్రరేఖ :




ఎ - ప్రారంభ స్ఫూర్తి
బి- చాంచల్య దశ
సి- పీఠభూమి దశ
డి- పీఠభూమి తరువాత స్ఫూర్తి
ఇ- శారీరక ధర్మ హద్దు

ఎ. ప్రారంభ స్ఫూర్తి : అభ్యసనం చాలా వేగంగా జరుగుతుంది.
బి. చాంచల్య దశ : అభ్యసన వేగంలో హెచ్చుతగ్గులు లేదా ఒడుదుడుకులు వస్తాయి.
సి. పీఠభూమి దశ : ఇది అభ్యసన ప్రక్రియలో కీలకమైన దశ.

- ఈ దశలో అభ్యసనం స్తంభించి ఎటువంటి పురోగమం లేకుండా నిలిచిపోతుంది.
- ఈ దశలో అభ్యసనం నిలిచిపోవుటకు కారణాలు -లోపభూయిష్టమైన అధ్యయన పద్ధతులు, కష్టమైన అభ్యసనాంశం, అలసట చెందడం, అభ్యసనా శక్తి లేకపోవడం.
- అభ్యసనలో ఈ దశను తొలగించుటకు మార్గాలు - సమర్ధవంతమైన బోధనా పద్ధతులను అనుసరించడం, ఆశక్తిని రేకెత్తించడం.
- ఈ దశలో అభ్యసన వక్రరేఖ x- అక్షానికి సమాంతరంగా ఉంటుంది.

డి. పీఠభూమి తరువాత స్ఫూర్తి - పీఠభూమి దశను అధిగమించి ఈ దశలో అభ్యసనం పుంజుకుంటుంది.
ఇ. శారీరక ధర్మ హద్దు (ద్వితీయ స్ఫూర్తి) - ఈ దశ చేరిన తరువాత వ్యక్తి ఎంత ప్రయత్నించిన అభ్యసనాన్ని మెరుగుపర్చుకోలేడు

## 5. అభ్యసన బదలాయింపు - రకాలు

- అభ్యసన బదలాయింపంటే ఒక స్థితిలో జరిగిన అభ్యసనం, పూర్తిగాగానీ, పాక్షికంగాగానీ ఇతర పరిస్థితులకు అనుప్రయుక్తంకావడం - గారెట్
- అభ్యసన బదలాయింపులో నాలుగు రకాలున్నాయి - అవి

1. అనుకూల బదలాయింపు :- ఒక రంగంలో నేర్చుకున్న నైపుణ్యం ఇంకొక రంగంలో తోడ్పడటాన్ని అనుకూల బదలాయింపు అందురు.

ఉదా: కారు నడపడంలో యిచ్చిన శిక్షణ ట్రాక్టర్ నడపడంలో సహాయ పడటం, టైపు కొట్టడం వచ్చిన వ్యక్తి కంప్యూటర్ సులభంగా నేర్చుకోవడం. హిందీ బాగా వచ్చిన వ్యక్తి సంస్కృతాన్ని సులభంగా నేర్చుకోవడం.

2. వ్యతిరేక బదలాయింపు :- ఒక వ్యక్తికి ఒక రంగంలో యిచ్చిన శిక్షణ ఇంకొక రంగంలో అభ్యసనానికి ఆటంకం కలిగించడాన్ని వ్యతిరేక బదలాయింపు అంటారు.
ఉదా:- తెలుగు లేదా హిందీ నేర్చుకున్న వాళ్ళు ఇంగ్లీషు నేర్చుకోవడం చాలా కష్టం.
House అనే ఇంగ్లీష్ పదానికి బహువచనం Houses అని నేర్చుకున్న విద్యార్థి.
Mouse అనే పదానికి బహువచనం Mice బదులు Mouses అని పలకడం.

3. శూన్య బదలాయింపు :- ఇక్కడ ఎటువంటి బదలాయింపు జరగదు.
ఉదా: ఆటలలో ప్రతిభ చూపడం, పాఠ్యాంశాలలో ప్రతిభ చూపడం.

4. ద్విపార్శ్వ బదలాయింపు :- ఒక వైపు చేతితో నేర్చుకున్న విషయం లేదా కౌశలాన్ని ఇంకొక చేతితో చేయడానికి దోహదం చేయడాన్ని ద్విపార్శ్వ బదలాయింపు అంటారు.

ఉదా : ఒక చేతితో బాణాలు వేయడం బాగా వస్తే రెండో చేతితో కూడా బాణాలు వేయడం.
ఏకపార్శ్వ బదలాయింపు : కుడిచేతితో చేసిన పనిని, కుడికాలితో కూడా చేయడాన్ని ఏకపార్శ్వ బదలాయింపు అందురు.
ఉదా : కుడి చేతితో చేసిన పనిని, కుడికాలు తో కూడా చేయడం.

## 6. అభ్యసన బదలాయింపు - సిద్ధాంతాలు

1. విద్యుక్త క్రమశిక్షణా సిద్ధాంతం : ఇది చాలా పురాతన సిద్ధాంతం. దీని ప్రకారం మనస్సులో కొన్ని విభాగాలుంటాయి. అవి :

| | | |
|---|---|---|
| వివేచనం | పరిశీలన | ఏకాగ్రత |
| తర్కం | సైన్స్ | లెక్కలు |

2. సమరూప మూలకాల సిద్ధాంతం : ఇ.ఎల్. థార్న్‌డైక్

- రెండు విషయాల మధ్య సారుప్యం వుంటే బదలాయింపు జరుగుతుంది.
- విషయంలో సారూప్యం, వైఖరిలో సారూప్యం, పద్ధతిలో సారూప్యం కావచ్చును.
- గణితశాస్త్ర నైపుణ్యం సక్రమంగా వుంటే దీన్ని యాంత్రిక, సాంకేతిక విద్యలకు బదలాయింపు చెయవచ్చు.
- భాషా సూత్రాలలో సారూప్యం వల్ల శిక్షణ బదలాయింపు జరుగుతుంది.

3. సామాన్యీకరణ సిద్ధాంతం : చార్లెస్ జడ్
- సామాన్యీకరణ వల్ల అభ్యసన బదలాయింపు సక్రమంగా జరుగుతుంది.
- జెడ్ తన ప్రయోగంలో రెండు సమూహాలు తీసుకున్నాడు - అందులో ప్రయోగ సమూహానికి పరావర్తన సిద్ధాంతం గురించి వివరించాడు.
- ఈ సిద్ధాంతం ప్రకారం విద్యార్థులకు సూత్రాలు నేర్పించడం, సిద్ధాంతాలు నేర్పించడం చేయాలి.
  ఉదా : ఒక మోటరు కారు ఇంజన్‌ను బాగు చేయగలిగిన మెకానిక్, మోటరు బోటును బాగుచేయగలుగుతాడు.

4. ఆదర్శాల సిద్ధాంతం : బాగ్లే
- దీనికి సామాన్యీకరణ సిద్ధాంతానికి పోలికలు ఉన్నాయి.
- దీని ప్రకారం ఒక విషయం ప్రాముఖ్యాన్ని, ప్రాధాన్యతను గుర్తించడం వల్ల ఒక వైఖరి విధానం రూపొందించబడుతుంది. ఆ వైఖరి విధానం అభ్యసన బదలాయింపుకు మూలమవుతుంది.
  ఉదా : ఇంటిలో పరిశుభ్రతను పాటించే వ్యక్తి ఆఫీసులో కూడా పరిశుభ్రత పాటిస్తాడు.

5. ట్రాన్స్‌పోజిషన్ సిద్ధాంతం : గెస్టాల్టు వాదులు
- ఈ సిద్ధాంతం ప్రకారం వ్యవస్థానికి సమస్తానికి మధ్య వుండే సంబంధాన్ని కొత్త పరిస్థితులలో కూడా అవలంబించి బదలాయింపు చేయడం జరుగుతుంది.
- గెస్టాల్ట్ వాదులు సూత్రాలుగాక సంబంధాలను ముఖ్యంగా పరిగణిస్తారు.
- బట్టీ అభ్యసనం కాకుండా విద్యార్థులు అర్థ సహితంగా నేర్చుకోనేటట్లు చూసినచో వారిలో అంతర్‌దృష్టి ఏర్పడుతుంది.

## 7. భావన

- వివిధ వస్తువులు మధ్య సంబంధాన్ని, పరిస్థితులకు, సంఘటనలకు మధ్య గల సంబంధాన్ని ప్రతీకల ద్వారా తెలపేదాన్ని భావన అందురు.
- మూర్త భావనలు - ఉదా: కుక్క, పుస్తకం, పర్వతం, (కంటికి కనిపించేవి)
  అమూర్త భావనలు - ఉదా : దేశభక్తి, పాపం, న్యాయం (కంటికి కనిపించనివి)
- భావనలు ఏర్పడడానికి గతానుభావాలు దోహదం చేస్తాయి.
- పిల్లలు పెరిగె కొద్ది భావనలు అనేక రకాలైన అర్థాలతో కూడిన మాటల ద్వారా ఏర్పడతాయి.
- భావనా వికాసం ముఖ్యంగా రెండు పద్ధతులలో జరుగుతుంది.
  1. అమూర్తీకరణ - ఇందులో ఒక వస్తువు, ఒక సంఘటనకు సంబంధించిన వివిధ విషయాలను విశదపరచడం జరుగుతుంది ఉదా:- ఏనుగును చూసి దాని గురించి చెప్పడం.
  2. సామాన్యీకరణ - ఆకాశంలో ఎగిరేవన్నీ పక్షులని పేర్కొంటారు. కాని ఆకాశంలో ఎగిరేవన్ని పక్షులు కావు. గబ్బిలాలు పక్షులు కాకపోయినా ఎగురుతాయి.
- భావనా వికాసానికి మూడు ముఖ్య కారణాలు పేర్కొనవచ్చును.
  1. ప్రజ్ఞ - భావనా వికాసానికి ప్రజ్ఞ చాలా ముఖ్యం
  2. జ్ఞానేంద్రియ లోపం - దీని వలన భావనా వికాసం కుంటిపడుతుంది.
  3. మూర్తానుభావాలు - పిల్లలలో మొట్టమొదట ఏర్పడే భావనా వికాసం అతని మూర్తానుభావాల మీద ఆధారపడి

వుంటుంది. ఆ తరువాత విద్య వల్ల, చలన చిత్రాలు చూడడం వల్ల వివిధానుభావాలు వల్ల భావనా వికాసం పెంపొంది అమూర్త భావనలు కూడా ఏర్పడతాయి.

- పిల్లల వయస్సు, ప్రజ్ఞ, వాళ్లకిచ్చిన అవకాశాలు మొదలయిన వాటి ప్రభావం వారి భావనల మీద పడుతుంది.

**భావనలు - రకాలు :**

1. సంఖ్యాభావనలు : టెర్మన్, మెర్రిల్ ప్రకారం సంఖ్య భావనలు క్రింది విధంగా ఉంటాయి.

| | | |
|---|---|---|
| 4సం॥ల | - | రెండు వస్తువులు |
| 5సం॥ల | - | నాలుగు వస్తువులు |
| 6 సం॥ల | - | పన్నెండు వస్తువులు లెక్కించే సామర్థ్యం వస్తుంది. |

- సంఖ్యాభావనలు పెంపొందిచడంలో అభ్యసనం, శిక్షణ కల్పించే అవకాశాలు మొదలయిన వాటి ప్రభావముంటుంది.
- మగపిల్లల కంటే ఆడపిల్లలలో సాధారణంగా సంఖ్యాభావనా వికాసం ఎక్కువగా వుంటుంది.

2. కాలానికి సంబంధించిన భావనలు :

- కాలం అనేది అమూర్తభావన.
- పిల్లలలోకాలానికి సంబంధించిన భావన, సంఖ్యా భావన వికాసం మీద చాలా వరకు ఆధారపడి వుంటుంది.
- 5సం॥ల తరువాత పిల్లలకు కాలానికి సంబంధించిన భావనలు కొంతవరకు ఏర్పడతాయి.

3. ప్రాదేశిక భావనలు :

- కౌమారదశ వచ్చేటప్పటికి గాని, వ్యక్తులు రెండు వస్తువులు మధ్య దూరాన్ని సరిగా అంచనావేయలేరు.
- ఈ భావనలు చాలా వరకు శిక్షణ, గత అనుభవాలు, అందుబాటులో వుంటే అవకాశాలు మొ॥ వాటి మీద ఆధారపడివుంటాయి.
- 5సం॥లకు గాని పిల్లలకు కుడి, ఎడమల తేడా తెలియదు.
- తూర్పు, పడమరల మొదలయిన దిశలను గుర్తించడం ప్రాథమిక పాఠశాల వయస్సులో అభివృద్ధి చెందుతుంది.

4. జీవితం - మరణం పట్ల భావనలు :

| | | | |
|---|---|---|---|
| పియాజే ప్రకారం : | 4-6 సం॥ | - | ప్రాణం ఉన్నవాటికి, లేనివాటికి తేడా తెలియదు. ఎటువంటి చలనం వున్న వస్తువైన ప్రాణం వున్నది గాను అనుకొంటాడు. |
| | 6-7 సం॥ | - | కదలిక ఉన్నవాటికి మాత్రమే ప్రాణం ఆపాదిస్తారు. |
| | 8-10సం॥ | - | స్వయం చలనానికి, ఇతరుల సహాయంతో చలించడానికి మధ్య బేధాన్ని గుర్తిస్తారు. |
| | 11 - సం॥ | - | జంతువులకు, వృక్షాలకు మాత్రమే ప్రాణం వున్నట్లు గ్రహిస్తారు. |

5. ఆత్మభావన : అనగా నేనేమిటి అనే భావన.

- ఆత్మభావన సక్రమంగా వున్న వ్యక్తులలో వ్యాకులత తక్కువగా వుంటుంది. సర్దుబాటు సామర్థ్యం ఎక్కువ.
- ఇతరులతో సరియైన సంబంధాలను వ్యక్తి ఏర్పరచుకుంటారు.
- వీరిలో నిజాయితీ కూడా ఎక్కువ.
- ఇది అన్నింటి కంటే ముందుగా ఏర్పడుతుంది.

6. బరువుకు సంబంధించిన భావన : ఇది చిన్న పిల్లలలో తక్కువ. 9 సం॥లకు ఏర్పడుతుంది.

7. కారణీయతకు సంబంధించిన భావన :

- ఇది అనుభవం, అభ్యసనం వల్ల ఏర్పడుతుంది.
- 8,9 సం॥లకు వచ్చేసరికి కార్యకారణ సంబంధాన్ని సరిగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తారు.
  ఉదా: 8 సం॥ల వచ్చే సరికి శిశుజననంలో తల్లిపాత్రను అర్థం చేసుకుంటారు.

8. ధనానికి సంబంధించిన భావన :
- ఇది 8 సం॥ల వయస్సు వచ్చేటప్పటికి ఏర్పడుతుంది.
- 4,5 సం॥లకే పిల్లలకు డబ్బుతో వస్తువులను కొనవచ్చునని తెలుసుకొంటారు.
- 6,7 సం॥లకు అర్ధరూపాయి కంటే రూపాయి విలువైనదనే భావనను పెంపొందించుకుంటారు.
- ధనానికి సంబంధించిన భావనను పెంపొందించుకోవడంలో అభ్యసనం తగిన పాత్ర వహిస్తుంది.

9. అందానికి సంబంధించిన భావన : ఇది చాలా క్లిష్టమైన భావన
- ఈ భావన వికాసం సంస్కృత మీద ఆధారపడి వుంటుంది.
- అందాన్ని అంచనా వేయడం సామూహిక ప్రమాణాలను బట్టి ఆధారపడి వుంటుంది.
- భావనోద్భవం సరళం నుంచి సంక్లిష్టతకు, మూర్త నుంచి అమూర్తానికి వెళ్తుంది.

## 8. స్మృతి

- గతంలో నేర్చుకొన్న విషయాలను జ్ఞప్తికి తెచ్చుకోవడాన్నే స్మృతి అంటారు.
- స్మృతి గురించి మొదట ప్రయోగాలు చేసిన మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞుడు - ఎబ్బింగ్‌హాస్ (జర్మనీ)
- ఎబ్బింగ్ హాస్ స్మృతి మీద చేసిన ప్రయోగాలలో అర్ధరహిత అక్షరాలను మొదటిసారిగా ఉపయోగించాడు.
- ఎబ్బింగ్ హాస్ 1885 లో "ఆన్ మెమరి" అనే గ్రంధం ను రచించెను.
- ఎబ్బింగ్ హాస్ స్మృతి లో మూడు దశలున్నాయని పేర్కొన్నారు.
  1. ఒక అనుభవం లేదా ఉద్దీపన మెదడు మీద ముద్రించబడటం.
  2. నాడీ వ్యవస్థపై ఈ అనుభవాలు తెచ్చేమార్పులు.
  3. ఈ మార్పులు ప్రవర్తనపై తెచ్చే మార్పులు.
- స్మృతి చిహ్నాలను న్యూరోగ్రామ్స్ లేదా ఎనోగ్రామ్స్ అందురు.

స్మృతి అంశాలు :
- స్మృతి లోని అంశాలు అయిదు. అవి.

1. అభ్యసనం :
   - స్మృతి అనేది అభ్యసనానికి పునాది మెట్టు.
   - స్మృతి లేనిదే అభ్యసనం జరుగదు.
   - స్మృతి మొదటి మెట్టు - అభ్యసనం.
2. ధారణ :
   - ఏ విషయాన్ని అయిన గుర్తించుకోవడమంటే ఆ విషయం మనమనసులో కొంతకాలం నిలిచి ఉండటాన్ని 'ధారణ' అంటారు..
   - ధారణ వక్రరేఖకు ను రూపొందించినది - ఎబ్బింగ్ హాస్.
   - ధారణను తెలుసుకోవడానికి మూడు పద్ధతులను ఉపయోగిస్తారు. అవి 1. పునఃస్మరణ 2. గుర్తింపు 3. పునరభ్యసనం.
3. పునఃస్మరణ :
   - ఏ విషయమైనా గుర్తికి తెచ్చుకోవడాన్ని పునఃస్మరణ అందురు.
   - పునఃస్మరణ రెండు రకాలు 1. అశాబ్దిక పునఃస్మరణ 2. శాబ్దిక పునఃస్మరణ
   - జంతువులలో, అక్షర జ్ఞానం లేని వారిని ధారణ ను పరీక్షించడానికి అశాబ్దిక పునఃస్మరణ పద్ధతిని ఉపయోగిస్తారు.
   - అశాబ్దిక పునఃస్మరణ పద్ధతిలో విలంబిత ప్రతిచర్య ముఖ్యమైనది.
   - విలంభిత ప్రతిచర్యను పరీక్షించడానికి ఉపయోగించే పరికరం, విలంబిత ప్రతిచర్య పరికరంను ప్రతిపాదించినది - హంటర్స్.

- అక్షర రూపాలలోను, అంకెల రూపాలలోను ఉన్న సంకేతాలను పునఃస్మరణ చేయుటకు ఉపయోగించే పద్ధతులను శాబ్దిక పునఃస్మరణ పద్ధతి అందురు.
- శాబ్దిక పునఃస్మరణ పద్ధతులు :- స్మృతి విస్తృతి, ద్వంద్వ సంసర్గలు, కథనాలు, ఆకృతుల పునరుత్పాదనం, శబ్ద ప్రమాణం.
- ఒకసారి చూసిన, విన్న లేదా తాకిన విషయాన్ని వెంటనే తిరిగి జ్ఞప్తికి తెచ్చుకోవడం, అదే విషయాన్ని తప్పులు లేకుండా చెప్పడాన్ని స్మృతి విస్తృతి అంటారు.
- స్మృతి విస్తృతిని ప్రయోగశాలలో కనుక్కోవడానికి ఉపయోగించే పరికరం - టాచిస్టోస్కోప్
- టాచిస్టోస్కోప్‌ను కనుగొన్నది - విలియం హామిల్టన్.
- అర్థరహిత అక్షరాలను పునఃస్మరణ చేసుకోవడానికి ఉపయోగించే పరికరం - స్మృతి పేటిక (MEMORY DRUM)
- కథనాల పై ప్రయోగం చేసినది - బార్ట్‌లెట్.
- ఆకృతుల పునరుత్పాదనం గూర్చి పేర్కొన్నది - బార్ట్‌లెట్.
- ఒక విషయం జరిగిన తరువాత ఆ విషయం గురించి కొంతకాలం తరువాత చెప్పమన్నపుడు పరిస్థితులలో మార్పు వలన స్మృతి సక్రమంగా జరగపోవడం ను శబ్దప్రమాణం అందురు.

4. <u>గుర్తింపు</u> :
- పునఃస్మరణ కంటే గుర్తింపు తేలిక
- గుర్తింపు : $\frac{\text{ఒప్పులు - తప్పులు}}{\text{మొత్తం}} \times 100$
- గుర్తింపు సరిగా జరగకపోవడానికి కారణం - డెజావూ
- డెజావూ అనగా మిధ్యాయ పరిచయం.
- డెజావూ అనునది ఫ్రెంచ్ భాషా పదం.
- మిధ్యాపరిచయం అనగా ప్రస్తుతం చూసినది, ఎప్పడో చూసినట్లు అనుకోవడం.
- మిధ్యా పరిచయ భావన కలగడానికి కారణం - ఇప్పడు చూస్తున్న దానికి, మనం ఇది వరకు చూసినదానికి పోలికలు వుండటం.
- ఒక్కొక్కసారి స్మృతి విరూపన వల్ల కూడా డెజావూ కలగవచ్చు.

5. <u>పునరభ్యసనం</u> :
- నేర్చుకున్న ఒక విషయాన్ని మరల నేర్చుకోవడాన్ని 'పునరభ్యసనం' అందురు.
- పునరభ్యసనం ను పొదుపు పద్ధతి అనికూడా అందురు.
- పొదుపు పద్ధతిని ప్రతిపాదించినది - ఎబ్బింగ్ హాస్
- పొదుపు గణననకు సూత్రం : $100 \left( \frac{\text{అసలు ప్రయత్నాలు - పునరభ్యసన ప్రయత్నాలు}}{\text{అసలు ప్రయత్నాలు}} \right)$

స్మృతి - రకాలు :
- రెడిన్టెగ్రేటివ్ స్మృతి : సంకేతాలు, ఉద్దీపనలు ద్వారా గల విషయాలును జ్ఞప్తికి తెచ్చుకొనే ప్రక్రియను రెడిన్టెగ్రేటివ్‌స్మృతి అందురు.
- మనోరుగ్మతలను చికిత్స చేయడంలో మనో విశ్లేషణావాదులు రెడిన్టెగ్రేటివ్ స్మృతిని ఉపయోగిస్తారు.

బట్టీ స్మృతి : ఒక విషయాన్ని యధాతథంగా, అర్థంతో సంబంధం లేకుండా నేర్చుకోవడమే బట్టీ స్మృతి.
తార్కిక స్మృతి : ఒక విషయాన్ని పూర్తిగా అవగాహన చేసుకొని, తార్కికంగా ఆలోచన చేసి నేర్చుకోవడమే తార్కికస్మృతి.
స్వల్పకాలిక స్మృతి : దీనినే తక్షణ స్మృతి అంటారు. దీనిని ప్రవేశ పెట్టినది - విలియం జేమ్స్. నేర్చుకున్న విషయం కొద్దికాలము

గుర్తుఉంటమే స్వల్పకాలిక స్మృతి.

దీర్ఘకాలికస్మృతి : దీనినే శాశ్వత స్మృతి అంటారు. నేర్చుకున్న విషయాన్ని ఎక్కువకాలం గుర్తించుకోవడమే దీర్ఘకాలిక స్మృతి.
ఉదా :- కొన్ని చేదు అనుభవాలు, చిన్ననాటి అనుభవాలు.

నిష్క్రియాత్మక స్మృతి : ప్రయత్నం లేకుండా నేర్చుకున్న విషయాలు జ్ఞప్తి రావడమే నిష్క్రియాత్మక స్మృతి.
ఉదా : బాల్య మిత్రుడు ఒకడు కనిపించినపుడు బాల్యానికి సంబంధించిన అంశాలన్ని గుర్తుకు రావడం.

క్రియాత్మక స్మృతి : వ్యక్తి ప్రయత్నం తో విషయాన్ని జ్ఞాపకం చేసుకోవడమే క్రియాత్మక స్మృతి. దీనినే యత్నపూర్వక స్మృతి అందురు. ఉదా : పరీక్షలలో ప్రశ్నలకు సమాధానం ప్రయత్నం చేసి జ్ఞాపకం తెచ్చుకొని రాయటం.

సంసర్గ స్మృతి : ఒక విషయాన్ని నేర్చుకొని దానిని ఇతర అంశాలతో సంధానం చేస్తూ నేర్చుకుంటే దానిని సంసర్గస్మృతి అందురు. ఉదా :- బల్బును చూడగానే ఎడిసన్ గుర్తుకురావడం.

స్మృతిని పెంపొందించే పద్ధతులు : 1. ప్రేరణ 2. అభిరుచి, అవధానం 3. తక్కువ భావోద్రేకత 4. భావాల సంసర్గం. 5. వైషమ్యం 6. అతి అభ్యసనం 7. వల్లెవేయడం 8. కొండగుర్తులు.

## 9. విస్మృతి

- విస్మృతి అంటే మరచి పోవడం.
- చలన కౌశలాలకు సంబంధించి ఏమి నేర్చుకొన్నా వాటిని మరచిపోవడం జరగదు.
- మనం నేర్చుకున్న దాన్ని పునఃస్మరించలేక పోవడాన్ని లేదా గుర్తించలేకపోవడమే విస్మృతి.
- విస్మృతి పై ప్రయోగాలు చేసినది - ఎబ్బింగ్ హాస్.
- ఎబ్బింగ్ హాస్ వివరణ....

| నిమిషాలు / రోజులు | విస్మృతి శాతం |
|---|---|
| 20 ని॥ | 47 % |
| 50 ని॥ | 50 % |
| 1 రో॥ | 66 % |
| 2 రో॥ | 72 % |
| 6 రో॥ | 75 % |
| 31 రో॥ | 79 % లేదా 80 % |

విస్మృతి కారకాలు :

1. అనుపయోగం వల్ల స్మృతి క్షయం 2. అవరోధాలు 3. దమనం 4. అపసామాన్య విస్మృతి 5. కన్సాలిడేషన్ 6. వేర్పాటు.

- నేర్చుకున్న ఒక విషయాన్ని కొంతకాలం పాటు ఉపయోగించకపోవడం వలన విస్మృతి సంభవించడాన్ని అనుపయెగం వల్ల స్మృతి క్షయం అందురు.
- నేర్చుకున్న ఒక విషయాన్ని కొంతకాల ం పాటు ఉపయోగించకపోవడం వలన విస్మృతి సంభవించడాన్ని అనుపయోగం వల్ల స్మృతి క్షయం అందురు.
- చలన కౌసలాల విషయంలో అనుపయోగం వల్ల స్మృతి క్షయం జరగదు.
- అవరోధాలనే జోక్య ప్రభావం అందురు.
- జోక్య ప్రభావాలు రెండు రకాలు : 1. పురోగామి అవరోధం. 2. తిరోగామి అవరోధం.
- పాత అభ్యసనం కొత్త అభ్యసనాన్ని ఆటంక పరచడాన్ని పురోగామి అవరోధం అంటారు.
- కొత్త అభ్యసనం, పాత అభ్యసనాన్ని ఆటంక పరచడాన్ని తిరోగామి అవరోధం అందురు.
- దమనం అనగా కావాలని మరిచిపోవడం

- దమనం ఒక క్రియాత్మక విస్మృతి
- దమనం ఎక్కువయినపుడు ఆ విషయాలు, సంఘటనలు చేతన మనస్సులోకి వచ్చి కలల ద్వారా, మానసిక రుగ్మతల ద్వారా బయటపడతాయి.
- మనోవిశ్లేషణవాదులు దమనం చేయబడ్డ విషయాలను, సంఘటనల గూర్చి కలల విశ్లేషణ ద్వారా తెలుసుకుంటారు.
- స్వేచ్ఛా సంసర్గం ద్వారా దమనం చేయబడ్డ విషయాలు, సంఘటనలు వెలికి తీయడం జరుగుతుంది.
- అమ్నేషియా అనగా స్మృతి నాశనం లేదా స్మృతి కోల్పోవడం.
- నేర్చుకున్న మొదట నిమిషంలోనే స్మృతి నిర్మాణం జరుగుతుంది. దీనినే ' కన్సాలిడేషన్ ' అందురు.
- కన్సాలిడేషన్ ను ప్రయోగ పూర్వకంగా నిరూపించినది - డంకన్
- మామూలు విషయాలు కంటే భిన్నంగా ఉన్న విషయాలు ఎక్కువగా గుర్తుండటాన్ని వేర్పాటు అందురు. దీనినే వాన్ రెస్టార్ఫ్ ప్రభావం అందురు.
- అపసామాన్య విస్మృతిలో ఏ విషయం జ్ఞాపకం ఉండదు.

## సిద్ధాంతాలు - శాస్త్రవేత్తలు

| సిద్ధాంతం | శాస్త్రవేత్త | సిద్ధాంతం | శాస్త్రవేత్త |
|---|---|---|---|
| సంరచనాత్మక వాదం | విల్‌హెల్మ్ ఊంట్ | బహుకారక సిద్ధాంతం | ఎడ్వర్డ్.ఎల్.థార్న్‌డైక్ |
| కార్యకరణ వాదం | విలియం జేమ్స్ | సామూహిక కారక సిద్ధాంతం | లూయీ.ఎల్.థర్‌స్టన్ |
| ప్రవర్తనా వాదం | జె.బి. వాట్సన్ | ప్రజ్ఞా స్వరూప నమూనా | గిల్‌ఫర్డ్ |
| మనోవిశ్లేషణావాదం | సిగ్మండ్ ఫ్రాయిడ్ | మానసిక వయస్సు భావన | బినే |
| గెస్టాల్ట్ వాదం | వర్థిమర్, కోఫ్కా, కోహిలర్ | ప్రజ్ఞాలబ్ధి భావన | బినే |
| ప్రయోజనతావాదం | విలియం మెక్ డోగల్ | ప్రజ్ఞాలబ్ధి సిద్ధాంతం | టెర్మన్ |
| క్షేత్ర సిద్ధాంతం | లెవిన్ | మనోలైంగిక వికాసదశలు | సింగ్మండ్ ఫ్రాయిడ్ |
| సహజాత సిద్ధాంతం | విలియం మెక్‌డోగల్ | మనో-సాంఘిక వికాసదశలు | ఎరిక్‌సన్ |
| వైయుక్తిక మనోవిజ్ఞాన శాస్త్రం | అడ్లర్ | సిరామరకల పరీక్ష | హెర్మన్ రోషాక్ |
| విశ్లేషణాత్మక మనోవిజ్ఞానశాస్త్రం | యూంగ్ | ఇతివృత్తగ్రాహ్యక పరీక్ష (TAT) | ముర్రే, మార్గన్ |
| సంజ్ఞానాత్మక వాదం | పియాజె | చిల్డ్రన్ ఎప్పర్ సెప్షన్ టెస్ట్(CAT) | లియోపోల్డ్ బెల్లాక్ |
| సంసర్గ వాదం | జాన్‌లాక్ | పదసంసర్గ పరీక్ష | కెంట్, రొసనాఫ్ |
| నైతిక వికాసదశలు | కోల్‌బర్గ్ | సాంఘిక మితి | జాకబ్.ఎల్. మొరీనో |
| శాస్త్రీయ నిబంధనం | ఇవాన్ పావ్‌లోవ్ | నిర్దేశిక కౌన్సిలింగ్ | విలియంసన్, డార్లీ |
| కార్యసాధక నిబంధనం | బి.ఎఫ్.స్కిన్నర్ | అనిర్దేశిక కౌన్సిలింగ్ | కార్ల్‌రోజర్స్ |
| యత్నదోష పద్ధతి | థార్న్‌డైక్ | శ్రేష్ఠగ్రాహణ కౌన్సిలింగ్ | ఎఫ్.సి. థార్న్ |
| అంతర్‌దృష్టి అభ్యసనం | కోహిలర్ | అగమన పద్ధతి | సర్‌ఫ్రాన్సిస్ బేకన్ |

# IV

## అభ్యాసకులు - ప్రత్యేక అవసరాలు

డి.యస్.సి. సైకాలజీ విభాగంలో ఈ పాఠ్యాంశానికి సంబంధించి 1 నుండి 2 ప్రశ్నలు వస్తున్నాయి. ఈ పాఠ్యాంశం నుండి ప్రధానంగా వ్యాధుల పై ప్రశ్నలను అడగడం జరుగుతుంది. తదానుగుణంగా ఈ పాఠ్యాంశంను వివరించడం జరిగింది.

- శారీరక లోపాలు - దృష్టిలోపం, వినికిడి లోపం, సంభాషణ లోపాలు
- మానసిక లోపాలు - బుద్ధి మాంద్యత
- సామాన్య జనాభాలో శారీరక, మానసిక లోపాలు కలిగిన శిశువులు శాతం 10% - 15%
- ఇటార్ట్ అనే శాస్త్రవేత్త ఏ శిశువు పై 5 సం॥ పరిశీలించాడు. - విక్టర్ ( ఈ శిశువు అడవిలో పెరిగాడు)
- ప్రత్యేకమైన శిశువులను డన్ అనే శాస్త్రవేత్త ఎన్ని రకాలుగా విభజించాడు -12.
- మన దేశంలో సుమారు 2 కోట్ల మంది పాఠశాలలకు వెళ్లే శిశువులను ప్రత్యేకమైన శిశువులుగా పరిగణించవచ్చు.

1. ప్రతిభావంతులైన పిల్లలు :
- వీరి IQ 140 కంటే ఎక్కువగా వుంటుంది.
- "ఎవరు నిష్పాదన అత్యంత విలువైన మానవ చర్యలలో చాలా వరకు చెప్పకోదగిందిగా వుంటుందో అతడు ప్రతిభావంతుడైన శిశువు" - విట్టి
- "ప్రతిభ అనేది నిజాలను, భావాలను, సంబంధాలను సమర్థవంతంగా ఉపయోగించగల అత్యధికమైన సమర్థత" - కిర్క్
- ప్రతిభావంతులను గుర్తించుటకు ఉపయోగించు పద్ధతులు :- 1. మానసిక పరీక్షలు 2. సహజ సామర్థ్య పరీక్షలు 3. ఉపాధ్యాయుల రిపోర్టు 4. తల్లిదండ్రుల రిపోర్టు.
- కరోల్ ప్రకారం తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను గుర్తించకపోవడానికి కారణాలు :- 1. పక్షపాతం 2. అసమగ్రపరిశీలన 3. పోల్చడానికి సరియైన ప్రమాణాలు లేకపోవడం.
- ప్రతిభావంతులైన శిశువులకు విద్య గరుపుటకు ఏర్పాట్లు :
  1. సంపన్న వంతమైన కార్యక్రమాలు 2. సంపన్నవంతమైన పాఠ్యప్రణాళిక 3. ప్రత్యేకమైన తరగతులు
  4. ప్రత్యేకమైన పాఠశాలలు
- ప్రతిభావంతులైన పిల్లలకు మూడు రకాలైన విద్యా సర్దుబాట్లు చేయవచ్చు.
  1. ప్రత్యేకీకరించడం 2. సంపన్నవంతం చేయడం. 3. త్వరణం.
- ప్రతిభావంతులైన శిశువులకు కల్పించే ప్రత్యేకమైన సౌకర్యాలు గురించి పేర్కొన్నది - కిర్క్
- "తల్లిదండ్రుల ప్రకారం ప్రజ్ఞావంతులైన శిశువులు త్వరగా అవగాహన చేసికొంటారు." - టెర్మన్, ఓడన్.

౨. మందకొడిగా అభ్యసించే వారు, తక్కువ సాధనగలవారు :
- వీరికి కొద్దిగా బుద్ధి మాంద్యత వుంటుంది.
- మందకొడిగా అభ్యసించే వారి కేంద్రనాడీ మండలం పుట్టుక ముందుగాని, పుట్టేటప్పడు గాని పుట్టిన తరువాతగాని దెబ్బతిని వుండవచ్చు.
- అమెరికన్ అసోసియన్ ఆన్ మెంటల్ డెఫీషియాన్సీ ప్రకారం మానసిక మాంద్యత అంటే సరాసరి ప్రజ్ఞకంటే తక్కువ ప్రజ్ఞ వుండటం, అనుగుణ్యతా ప్రవర్తన లోపంగా వుండటం మొ॥
- పై నిర్వచనం ప్రకారం బుద్ధి మాంద్యత వున్న వారి ప్రజ్ఞా లబ్ది 67, అంతకంటే తక్కువగా ఉంటుంది.
  బుద్ధి మాంద్యత లో నాలుగు స్థాయిలు గుర్తించింది.

| | | | |
|---|---|---|---|
| స్వల్పబుద్ధి మాంద్యత | - | 52 -67 ప్రజ్ఞాలబ్ధి | - సాధారణ జనాభాలో 2% |
| కొద్దిపాటి బుద్ధి మాంద్యత | - | 36-51 ప్రజ్ఞాలబ్ధి | - సాధారణ జనాభాలో 1% |
| తీవ్రమైన బుద్ధిమాంద్యత | - | 25-35 ప్రజ్ఞా లబ్ధి | |
| అత్యధిక బుద్ధిమాంద్యత | - | 19 కంటే తక్కువ | |

- స్వల్ప బుద్ధిమాంద్యత : ఈ శిశువు సాధారణ పాఠశాలలో చెప్పే విషయాలను గ్రహించలేకపోతాడు. ఇతనికి మూడు విషయాల్లో శక్తి సామర్థ్యాలుంటాయి.
  1. విద్యా సంబంధిత విషయాలలో కొద్దిపాటి విద్యార్హత వుండటం.
  2. సాంఘిక సర్దుబాటు అలవర్చుకొనేందుకు తగిన శక్తి సామార్థ్యాలు వుండటం.
  3. తగిన ఔద్యోగిక విద్యను పొంది పాక్షికంగా లేదా పూర్తిగా తన కాళ్లమీద నిలబడగల శక్తి వుండటం.
- కొద్దిపాటి బుద్ధి మాంద్యత - లక్షణాలు - పైవాటికి తోడు
  1. మానసిక వికాసం సాధారణ శిశువుల కంటే సగం లేదా 3/4 వరకు ఉంటుంది.
  2. సాధారణ శిశువుతో పోల్చినపుడు పాఠశాల పురోభివృద్ధి సగం లేదా 3/4 వంతు ఉంటుంది.
  3. చదవగల శక్తి 9సంవత్సరాలపుడు వస్తుంది.
  4. 9-12 సం॥ మధ్య మామూలు లెక్కలు అర్థం చేసుకోగలుగుతాడు. 16 సంవత్సరాలప్పటికి 2 లేదా 3 వతరగుతుల స్థాయికి వస్తాడు.
  5. పదపరిజ్ఞానం, భాష పరిమితంగా వుంటుంది.
  6. వీరు నైపుణ్యం లేని, పాక్షిక నైపుణ్యం గల పనులు చేయగలుగుతారు.
  7. వీరు మామూలు పాఠశాల కార్యక్రమాలను అవగాహన చేసుకోలేరు. వీరికి క్రింది సామర్థ్యాలుంటాయి.
  1. తమ పనులు తాముచేసుకోగల నైపుణ్యం వుంటుంది.
  2. కుటుంబంలో ఇతరులతో, ఇరుగుపొరుగు వారితో సాంఘిక సర్దుబాటు చేసుకోగల శక్తి వుంటుంది.
  3. పర్యవేక్షణలో ఏదైన వృత్తి చేయగలుగుతారు.
  4. భుజించడం, దుస్తులు ధరించడం, మరుగుదొడ్లును పయోగించడం, పరిశుభ్రంగా వుండటం మొ॥నేర్పు వుంటుంది.
  5. యాంత్రికంగా చేసే పనులను ఇంట్లో, పాఠశాలలో, వృత్తిలో చేయగలుగుతారు.
  6. బట్టీ అభ్యసనం చేయగలుగుతారు.

తక్కువ సాధన గలవారు :

- సాధనలో వెనుకబడిన శిశువులంటే వారి విద్యా సాధన, వారి సామర్థ్యత కన్నా తక్కువగా ఉంటుంది. అనగా ప్రజ్ఞేతర విషయాలు దీనికి కారణమవుతాయి.
- సమాజంలో వెనుకబడిన వర్గాలలోని శిశువులు సాధనలో వెనుకబడడం ఎక్కువగా ఉంటుంది. వారిలో ప్రేరణ తక్కువ, సృజనాత్మకత తక్కువ.
- గోవన్ ప్రకారం సాధనలో వెనుకబడడానికి కింది కారణాలు ఉంటాయి.
  - సరియైన విద్య, ఔద్యోగిక విషయాలు లేకుండడం
  - నాడీ రుగ్మతకు చెందిన ప్రవృత్తులు వుండడం.
  - కాలాన్ని సద్వినియోగం చేసుకోకపోవడం
  - ప్రభావం చూపే తల్లిదండ్రులలో బాధ్యత, ఆత్మవిశ్వాసం లోపించడం.
- తల్లిదండ్రులు తమ పిల్లల శక్తి సామర్థ్యాలకతీతంగా శక్తిసామర్థ్యాలను ఆశించడం.
- కిర్క్ తను రచించిన "Educating the exceptional Children" అనే పుస్తకంలో సాధన తక్కువ గలశిశువులకు సూచనలు చేసాడు.
- సాధన తక్కువగల శిశువులకు ముఖ్యంగా మూడు కారకాలను పేర్కొనవచ్చు.
  1. వ్యక్తిగత కారకాలు :- జబ్బు పడడం, ప్రేరణ లోపించడం, తక్కువ ఆత్మభావన
  2. పరిసర కారకాలు :- గృహ వాతావరణం సరిగా లేకపోవడం, నియంతృత్వం చూపే తల్లిదండ్రులు, సరియైన బోధన పద్ధతులు లేకపోవడం, పాఠశాల ప్రణాళికలో లోపాలుండటం.

3. ఉద్యోగకారకాలు :- పాఠశాలలో ఋణాత్మక వైఖరి వుండటం, ఉపాధ్యాయులంటే ఇష్టం లేకుండటం.
- ఒక్కోక్క సారి శిశువులో సాధన చేయలేకపోవడం అనే సిండ్రోమ్ వుంటుంది. అటువంటి శిశువులు తాము పాఠశాలల్లో సాధించకూడదనుకుంటారు.

3. అభ్యసనా సామర్థ్యం లోపించిన పిల్లలు :
- ప్రతితరగతిలో కూడా నూటికి 20 మంది పిల్లలు తక్కువ మార్కులు తెచ్చుకొంటారు.
- ఒక శిశువు సరిగా మార్కులు తెచ్చుకోలేదంటే ఆ శిశువు అభ్యసన సమస్యతో సతమతమవుతున్నట్టే.
- నిష్పాదనలో వెనుకబడటానికి కారణాలు - నాలుగు
  1. భౌతిక సమస్యలు - దృష్టికి, వినికిడికి సంబంధించిన సమస్యలు.
  2. ప్రజ్ఞా సంబంధిత కారణాలు
  3. అభ్యసన సామర్థ్య రాహిత్యం - ఒక్కోసారి ప్రజ్ఞావంతులైన , వారి మెదడులోని కొన్ని ప్రాంతాలు సరిగా వికాసం చెందక పిల్లలు చదవడం, రాయడం, భాషణ చేయడం మొ॥ నైపుణ్యాలలో వెనకబడి వుంటారు. అటువంటి లోపాన్ని డిస్‌లెక్సియా అంటారు.
- ప్రతి 1000 పాఠశాల పిల్లలోను 100 మంది డిస్‌లెక్సియాతో సతమతమవుతుంటారు.

4. ఉద్వేగ అవ్యస్థలు :
- అభ్యసన సమర్థత లోపాలకు కారణం - మెదడులోని కొన్ని ప్రాంతాలు సరిగా అభివృద్ధి చెందకపోవడం, మెదడులోని భాగాలన్ని సరిగా వున్నా పనిచేయడంలో లోపాలుండటం. వీరిలో అమూర్త సామర్థ్యం కుంటుబడిపోతుంది.
- డెస్‌లెక్సియా ను గుర్తించడం :
  1. ఉపాధ్యాయుని రిపోర్టు, 2. శిశువు సమస్యలను చూపడం 3. శిశువును పరీక్షించడం.
- పఠన కౌశలాన్ని పరీక్షించేందుకు ఉపయోగించే పరీక్ష - స్కోనల్ పఠన పరీక్ష
- దేని ద్వారా డెస్‌లెక్సియా గల పిల్లల ఆత్మగౌరవం పెంపొందించవచ్చు - తర్పీదు
- డెస్‌లెక్సియా పిల్లలకు ప్రత్యేక నివారణ సౌకర్యాలను ఏర్పరచినదేశం - బ్రిటన్.

5. దృష్టి లోపం గల పిల్లలు :

వీరు రెండు రకాలు
  1. పూర్తి దృష్టిలోపం గలవారు :- వీరి దృష్టి 2/200. బ్రెయిలి లిపిని ఉపయోగించి వీరికి విద్యను ఏర్పాటు చేస్తారు.
  2. పాక్షికంగా దృష్టిలోపం గలవారు :- వీరి దృష్టి 20/200.
- ఒక శిశువుకు సంపూర్ణ దృష్టి లోపం వున్నట్లు గుర్తించడానికి 1 సం॥ పడుతుంది.
- దృష్టి లోపాన్ని గుర్తించడానికి జరుపు పరీక్షలలో ఒకటి - స్నెలెన్స్ పరీక్ష. ఇది దూరదృష్టికి సంబంధించినది. పాఠశాలకు అవసరమైన దగ్గర దృష్టికి ఉపయోగపడదు.
- పాఠశాలలో ఉపయోగపడే దృష్టి పరీక్షలు - మాసాచూట్స్ దృష్టి పరీక్ష, కిస్టన్ టెలిబైనాక్యులర్ పరీక్ష, ఆర్థోలేటర్ పరీక్ష.
- కెర్బి ప్రకారం పాక్షికంగా దృష్టి లోపం గల పిల్లలకు కింది లోపాలు ఉంటాయి.
  1. వక్రీభవన దోషాలు - దీని కింద (హ్రాస్వ దృష్టి Mypoia) దూరదృష్టి ( Hyperopia )మొ॥వుంటాయి. ఈ లోపాలు సుమారు 50% పాక్షిక దృష్టి లోపం గల పిల్లలకు కలుగుతాయి.
  2. కండరాలు పనిచేయడంలో లోపాలు - స్ట్రాబిస్‌మస్ లేదా మెల్లకన్ను
  3. వికాసానికి సంబందించిన దృష్టి లోపం - కాటరాక్ట్ (కంటిమసక) ఆల్బినిజం
- ఒక రకమైన రంగులోపించడం.

- పాక్షిక దృష్టిలోపంగల పిల్లలకు, సాధారణమైన పిల్లలకు ఎక్కువ తేడా కనబడదు. - లోవెన్‌ఫెల్డ్
- సాధారణ శిశువులకు, దృష్టి లోపం గల పిల్లలకు మధ్య ప్రజ్ఞలో తేడాలు లేవు అని చెప్పినది - మైయిర్స్
  దీనికి వ్యతిరేకంగా పింటర్న్ ప్రజ్ఞలో వారి మధ్య తేడాలను గుర్తించాడు.
- లివింగ్‌స్టన్ ప్రకారం పాక్షిక దృష్టిలోపం గల పిల్లల ప్రజ్ఞాలబ్ది - 98.6
- వివేచనం, భాషా వికాసం మొదలైన వాటిలో సాధారణ శిశువుకు, దృష్టిలోపం గల శిశువుకు తేడాలు లేవు.
- పాక్షిక దృష్టిలోపం గల పిల్లల పఠన వేగం నిమిషానికి 100 పదాలు, సాధారణ దృష్టి గల పిల్లల పఠనవేగం నిమిషానికి 200 పదాలు అని చెప్పినది - నోలన్

విద్యా కార్యక్రమాలు - పాక్షిక దృష్టి లోపం గల పిల్లలు :

- ఇంగ్లాండ్‌లో 1908 సం॥లో పాక్షిక దృష్టిలోపం గల పిల్లలకు ప్రత్యేక తరగుతులు ఏర్పాటు చేసారు.
  అట్లాంటి మొట్టమొదటి తరగతి బౌండరీలైన్ అనే ప్రదేశంలో ఏర్పాటుయింది. ఇది ఇంగ్లాండ్‌లో వుంది.
- అమెరికా లోని బోస్టన్ లో 1913 సం॥లో ప్రత్యేక క్లాసు ఏర్పాటయింది. దీన పేరు సెమిబ్లైండ్ క్లాస్ తరువాత సైట్‌సేవింగ్ క్లాస్ అని మార్చారు. దీనికి మిస్ హెలెన్ స్మిత్ ఉపాధ్యాయినిగా వ్యవహిరించారు.
  మొదట ఆరుగురు విద్యార్థులు మాత్రమే చేరారు.
  తరువాత యిటువంటి తరగతులు - క్లీవ్‌లాండ్, ఒహియాలలో నెలకొల్పారు.
- పాక్షిక దృష్టిలోపంగల పిల్లలకు నెలకొల్పిన ప్రత్యేక పాఠశాలలో కింది కార్యక్రమాలను ఏర్పాటుచేసారు.
  వాటిని నాలుగు రకాలుగా విభజించవచ్చు.
  1. ప్రత్యేకమైన తరగతి : బోస్టన్ లో ఏర్పరిచిన మొట్టమొదటి తరగతి ప్రత్యేకమైనటువంటిది. ఇది ఇప్పడు అంగీకరించడం లేదు.
  2. సహకార ప్రణాళక : ఇందులో పిల్లలు కొన్ని విషయాలు బోధించడానికి మాత్రమే ప్రత్యేక తరగతిలో ఉంచుతారు.
  3. ప్రత్యేక ఉపాధ్యాయునిపర్యవేక్షణ పద్ధతి
  4. వనరుల కేంద్రం : ఇప్పడు ఈ పద్దతి చాలా ప్రాచుర్యం పొందింది.
- దృష్టిలోపం గల పిల్లల తరగతి గదులలో బ్లాక్‌బోర్డుకు బదులు బూడిద రంగు లేదా ఆకుపచ్చ రంగు బల్లలుండాలి.
  దీని వలన నీడలు పడడటం తగ్గిపోయి సరిగా చూడడానికి తోడ్పడుతుంది.
- పాక్షిక దృష్టిలోపంగల పిల్లలకు ఇచ్చే పుస్తకాలలో పెద్ద అచ్చులు (18 నుంచి 24 పాయింట్లు వరకు) వుండాలి.

5. వినికిడి లోపాలు గలవారు :

- "బధిరులు అంటే పుట్టికతో సంపూర్ణంగాగాని లేదా పాక్షికంగా గాని వినికిడి కోల్పోయి, భాషణనెలకొల్పుకోలేక పోయేవారు" - వైట్‌హౌస్ సమావేశం
- వినికిడి లోపంలో గల స్థాయిలు - రెండు
  1. వినికిడి లోపం ఎక్కువ గలవారు - 60-70 డెసిబెల్స్ లోపం వున్నవారు.
  2. వినికిడి లోపం చాలా ఎక్కువ గలవారు - 70-75 డెసిబెల్స్ లోపం వున్నవారు.
- రెండవ తెగకు చెందినవారికి వినికిడి యంత్రాలు పనిచేయవు. వీరు భాష నేర్చుకోవడం చాలా కష్టం. ప్రత్యేక శిక్షణనిస్తే తప్ప వీళ్లలో వాక్కు వికాసం చెందదు.
- క్రింది పద్ధతుల ద్వారా వినికిడి లోపం వారిని గుర్తించవచ్చు.
  1. అధిక సంక్లిష్ట రిజష్టరు : ఇక్కడ తల్లికి ఒక ప్రశ్నావళి యిచ్చి శిశువు వినికిడిలోపం వల్ల సంభవించే సంక్లిష్ట కారకాలను పేర్కొంటారు.
  2. స్క్రీనింగ్ పద్ధతులు : ఇక్కడ వివిధరకాల శబ్దాలకు శిశువు ప్రతిస్పందనలను, అసంకల్పిత ప్రతీకారచర్యలను పరిశీలించి నమోదు చేస్తారు.

3. విషయాగతమైన మాపనాలు : ఇక్కడ ఇంపిడెన్సీ, ఆడియోమెట్రి, బ్రెయిన్‌స్టెమ్ ఆడిటరి ,ఇవోక్‌డ్ రెస్పాన్స్ మొదలైన సాధనాల ద్వారా పిల్లలవినికిడి శక్తిని పరీక్షిస్తారు.

- వినికిడి యంత్రాలలో ట్రాన్సిస్టర్స్ ఉపయోగించడం వల్ల వాటి పరిమాణం చాలా తగ్గిపోయింది.
- వినికిడి తర్ఫీదులో ముఖ్యోద్దేశం తొలిదశ లోనే శిశువు శబ్దాలకు విచక్షణ చూపగలగడం.
- సంభాషణ తర్ఫీదులో మొట్టమొదట చేయవలసిన పని - శిశువుభాషణలో ఎలాంటి దోషాలు చేస్తున్నాడో తెలుసుకోవడం.
- వినికిడి లోపించిన వారి విద్యకు సంబంధించి గుర్తు పెట్టుకోవలసిన వ్యక్తులు - బోనెట్, పెరేరి.
- పెదవుల అధ్యయనం (పఠనం) గురించి చాలా పరిశోధనలు చేసినది - పెరేరి.
- వినికిడి లోపించిన వారికి రెండు రకాల పద్ధతులు ఉపయోగిస్తారు. 1. ఓరల్ పద్ధతి 2. మాన్యువల్ పద్ధతి.
- క్విగ్లే, ఫిసినా అనే శాస్త్రజ్ఞులు 120 మంది రెసిడెన్సియల్ పాఠశాలల్లోని పిల్లలను, 120 మంది పగటి పాఠశాలల్లోని పిల్లలతో పోల్చిచూసారు. పగటి పూట మాత్రమే పాఠశాలకు హాజరయ్యే పిల్లలు భాషణలో, పఠనంలో శ్రేష్ఠులుగా వున్నారు.
- వినికిడి లోపించిన పిల్లల విద్యా బోధనను మూడు ముఖ్యాంశాలుగా విభజించవచ్చు.

1. ఓష్ఠ్య పఠనం (శైశవ దశ నుండి ) 2. శ్రవణ పఠనం 3. వాక్కు శిక్షణ (శైశవ దశ నుండి)

6. శల్యలోపం గల పిల్లలు :

దీనికింద కుంటివారు, అనాకృతి కలవారు, భౌతిక అంగవైకల్యం గలవారు వస్తారు. ఉదా: పోలియో, మస్తిష్కపక్షపాతం

- "మస్తిష్క పక్షవాతం అంటే కేంద్ర నాడీవ్యవస్థ లోపం వల్ల గాని లేదా వ్యాధి వల్ల సంభవించే అసాధారణ కండరాల మార్పు లేదా కదలిక లేదా చలన కార్యం" - ఫే
- ఎవరిలో కన్ను, చేయి సమన్వయం చాలా హీనంగా ఉంటుంది - మస్తిస్క పక్షవాతం కలవారు.
- మస్తిస్క పక్షవాతం నాలుగు రకాలుగా ఉంటుంది.

1. ఎథెటోసిస్ : ఇటువంటి పిల్లల్లో చేతులు, కాళ్లు, భుజాలు, నోరు మొదలగు వివిధ శరీర భాగాల్లో నిరంతరం అసంకల్పిత చలనం ఉంటుంది.
2. గతలోపం(అటీక్షియ) : వీళ్లకు సమావస్థవుండదు. ఈ శక్తిని కోల్పోయినందువల్ల వీళ్ళ ప్రతి కదలిక అపసవ్యంగా వుండి ప్రాదేశిక సంబంధాలు చాలా హీనంగా వుంటాయి.
3. స్పాస్టిసిటి : వీళ్లకు కండరాలు చాచే అసంకల్పిత ప్రతీకార చర్య వుంటుంది. అనగా చేతిని ఒక వైపుకు చాచాలంటే వేరొకవైపుకు పోతుందన్నమాట.
4. అనమ్యత (రిజిడిటి) : ఈ తెగవాళ్లు కండరాలు బిగుసుకొని వుండడం వల్ల అవయవాలను కదల్చలేకపోతారు. అనగా కాళ్లు, చేతులు నొక్కుకొని పోయినట్లు ఉంటాయన్నమాట.

- మస్తిష్క పక్షవాతం గల వారికి దృష్టి, శ్రవణ లోపాలు కూడా సంభవించవచ్చునని చెప్పినది - కార్ట్‌వెల్
- మస్తష్క పక్షవాత పిల్లలో 75% బుద్దిలో వెనుకబడి వుంటారని, 50% తీవ్ర బుద్ది లోపం లేదా మానసిక లోపాలున్న వారై వుంటారని కనుగొన్నది - హాప్‌మన్
- భుజం, చేతులు, అరచేతుల లోని కండరాల పక్షవాతం వల్ల ఏర్పడు స్థితి - మస్తష్క పక్షవాతం.
- మస్తిష్క పక్షవాతంనకు ముఖ్యకారణం - శిశుజనన సమయంలో ముఖ్యంగా నెల తక్కువ పిల్లల్లో నాడీమండలంనకు గాయం కలగడం.
- ప్రత్యేక విద్యా సౌకర్యాలను పేర్కొన్నది - మెక్కి(అంగవైకల్యం గలవారికి)
- స్కూల్ ఫర్ క్రిపిల్డ్ - అంగవైకల్యం గలవారికి
- అంగవైకల్యం అనేది మూర్తిమత్వంపై కూడా ప్రభావం చూపి మూర్తిమత్వం కుంటిపడేట్లు చేస్తుంది.-క్రేమరర్
- వికలాంగ పిల్లలకు సాంఘిక సంబంధాల్లో తగినంత భద్రత వుండదని నిరూపించినవారు - స్ట్రాక్, క్రూక్ షాంక్‌లు.

# V

# వైయక్తిక భేదాలు - ప్రజ్ఞ

డి.యస్.సి. సైకాలజీ విభాగంలో ఈ పాఠ్యాంశానికి సంబంధించి 6 నుండి 7 ప్రశ్నలు వస్తున్నాయి. ఈ పాఠ్యాంశంను 8 అంశాలుగా విభజించి వివరించడం జరిగింది.

1. **వైయక్తిక భేదాలు**
2. **ప్రజ్ఞ - లక్షణాలు**
3. **ప్రజ్ఞ - సిద్ధాంతాలు**
4. **ప్రజ్ఞాలబ్ధి**
5. **ప్రజ్ఞా పరీక్షలు**
6. **సహజ సామర్థ్యాలు**
7. **అభిరుచులు - వైఖరులు**
8. **సృజనాత్మకత**

## 1. వైయక్తిక భేదాలు

- ఒక వ్యక్తిని ఇతరుల నుంచి వేరుచేసి, ప్రత్యేకించి చూపగల లక్షణాలను వైయక్తిక భేదాలు అందురు.
- వైయక్తిక భేదాలు రెండు రకాలు అవి :- 1. అంతరవ్యక్తిగత బేధాలు 2. వ్యక్తి అంతరభేదాలు
- వివిధ వ్యక్తుల ప్రవర్తనా తీరులలో కనిపించు భేదాలను అంతరవ్యక్తిగత భేదాలు అంటారు.
  ఉదా:- రాముడు, సీత లలో ప్రజ్ఞ విషయంలో ఉన్నతేడాలు
- వివిధ వ్యక్తుల సామర్థ్యాలలో, అభిరుచులలో, ఆసక్తులలో గల వైవిధ్యాలు అంతర వ్యక్తి భేదాలు అంటారు.
- ఒకే వ్యక్తి ప్రవర్తనలో వివిధ సన్నివేశాలలో ద్యోతకమయ్యే వ్యత్యాసాలను వ్యక్తి అంతర విభేదాలు అందురు.
- వ్యక్తిల్లో భిన్నత్వాన్ని తెలుసుకోవడానికి శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించిన వారిలో అగ్రగణ్యుడు - సర్ ఫ్రాన్సిస్ గాల్టన్.
- మానవ శాస్త్ర పరిశోధనాశాలను స్థాపించినది - గాల్టన్
- వైయక్తిక భేదాలకు సంబంధించిన మొదటి శాస్త్రీయ రచన - Inquiry into human faculty and its development.
- గాల్టన్ వలన ప్రభావితుడైన అమెరికా శాస్త్రజ్ఞుడు - జె.మెకిన్ కాటిల్
- జె. మెకిన్ కాటిల్ రచించిన గ్రంధం - Mental test and measurment
- వైయక్తిక భేదాలు ఏర్పడటానికి ముఖ్యకారకాలు - అనువంశికత, పరిసరాలు.
- వైయక్తిక భేదాలుకు అనుగుణంగా విద్యను జరపడానికి మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన పథకం - APPEP
- APPEP ఆరు అభ్యసనా సూత్రాలు
  1. ఉపాధ్యాయులు రూపొందించిన అభ్యసన ప్రక్రియలు కల్పించడం.
  2. క్రియలు, అన్వేషణలు, ప్రయోగాలు ద్వారా అభ్యసనాన్ని అభివృద్ధి పరచడం.
  3. వ్యక్తిగత, జట్టు, పూర్తి తరగతి పనిని అభివృద్ధి పరచడం.
  4. వైయక్తిక భేదాలకు అనుగుణంగా అభ్యసనాన్ని కల్పించడం
  5. స్థానిక పరిసరాలను - వనరులను వినియోగించుకోవడం
  6. ఆసక్తికరమైన తరగతి గదిని రూపొందించడం.
- పిల్లల మానసిక అవసరాలు అయిన ప్రేమ, విజయసాధనావసరాలను తీర్చు APPEP సూత్రం - 6వ సూత్రం.
- వైయుక్తిక భేదాలను నిర్ణయించే అతిముఖ్యమైన అంశాలు :
  1. ప్రజ్ఞ 2. సహజసామర్థ్యాలు 3. వైఖరులు 4. అభిరుచులు 5. సృజనాత్మకత.

## 2. ప్రజ్ఞ - లక్షణాలు

- ప్రజ్ఞ వ్యక్తి సహజ అంతర్గత శక్తి.
- ప్రజ్ఞ వ్యక్తులందరిలో ఒకేలా ఉండదు.
- జ్ఞాన, ప్రావీణ్యత, స్మృతి, నైపుణ్యం ప్రజ్ఞ లో భాగాలు కావు.
- ప్రజ్ఞ ప్రక్రియ సంక్లిష్టమైన సమస్య సాధనకు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొవటానికి సహకరిస్తుంది.
- ప్రజ్ఞను అనువంశికత ఎక్కువగా ప్రభావితం చేస్తుంది.
- ప్రజ్ఞ వల్లనే విషయ అభ్యసన, నూతన పరిస్థితులకు సర్దుబాటు జరుగుతుంది.
- ప్రజ్ఞాభివృద్ధి కౌమరదశ వరకు కొనసాగుతుంది.
- ప్రజ్ఞ మాపనం చేసే ప్రక్రియ. దీనిని నిర్దిష్టంగా కొలవవచ్చు.
- జాతి, మత, లింగబేధాలు ప్రజ్ఞకు లేవు.
- ప్రజ్ఞా వల్ల జ్ఞాన సముపార్జన జరుగుతుంది.
- జ్ఞానం సహాయంతో ప్రజ్ఞను మెరుగుపరుచుకోలేం

- సృజనాత్మకత గల వారందరికి ఎంతో కొంత ప్రజ్ఞ వుంటుంది.
- అమూర్త ఆలోచనకు కావలసిన సామర్థ్యం
- ప్రజ్ఞ పుట్టినపుడే నిర్ణయించబడుతుంది.
- హేతుబద్ధంగా ఆలోచించడానికి కావలసిన సామర్థ్యం.

## 3. ప్రజ్ఞ - సిద్ధాంతాలు

**ఏకకారక సిద్ధాంతం :**

- బినే, టర్మన్, స్టెర్న్‌లు ప్రతిపాదించారు.
- దీని ప్రకారం ప్రజ్ఞ అనేది ఒకే అంశపై ఆధారపడి వుంటుంది.
- ఒక రంగంలో ప్రావీణ్యం ఉన్నట్లయితే మిగిలిన అన్ని రంగాలలో అదే విధమైన ప్రావీణ్యం ఉంటుందని ఈ సిద్దాంతం తెలుపుతుంది.

**ద్వికారక సిద్ధాంతం:**

- చార్లెస్ స్పియర్‌మెన్ దీనిని ప్రతిపాదించారు.
- దీని ప్రకారం ప్రజ్ఞ అనేది రెండు కారకాలు పై ఆధారపడి వుంటుంది.
- వ్యక్తుల్లోని సామర్థ్యాలలో సంబంధాలను కనిపెట్టినది - స్పియర్‌మన్
- సామర్థ్యాల మధ్య సహసంబంధాలను కారక విశ్లేషణ పద్ధతి ద్వారా స్పియర్‌మన్ కనుగొన్నారు.
- ఒక వ్యక్తి అన్ని సామర్థ్యాలలో గల కారకాన్ని సామాన్య కారకం లేదా జి-ఫేక్టర్ అందురు.
- ఒక ప్రత్యేక సామర్థ్యానికి సంబంధించిన కారకాన్ని నిర్దిష్టకారకం లేదా ఎస్- ఫేక్టర్ అందురు.
- ప్రత్యేక కారకం అనునది ఒక అభిరుచి.
- గణితంలో వ్యక్తి ప్రతిభ అతని సాధారణ ప్రజ్ఞ (జి), తీవ్రమైన గణిత అభిరుచులపై (ఎస్) ఆధారపడి వుంటుంది.

| G-FACTOR | S-FACTOR |
|---|---|
| 1. అన్ని సామర్థ్యాలలో కేంద్రీకృతమై వుంటుంది. | 1. ఒక సామర్థ్యానికే పరిమితమై వుంటుంది. |
| 2. వ్యక్తిలో ఇవి స్థిరంగా వుంటుంది. | 2. సామర్థ్యాన్ని బట్టి మారుతూవుంటుంది. |
| 3. అన్ని విషయాల్లో సమానంగా వుంటుంది. | 3. ఒకే వ్యక్తిలో కృత్యాన్ని బట్టి, కాలాన్ని బట్టి మారుతూ వుంటుంది. |
| 4. వ్యక్తికి, వ్యక్తికి మధ్య తేడా వుంటుంది. | 4. వ్యక్తికి, వ్యక్తికి మధ్య భిన్నంగా ఉంటుంది. |
| 5. ప్రజ్ఞా పరీక్షలు మాపనం చేసేది 'జి' కారకాన్నే | 5. నిర్దిష్ఠ పరీక్షలు 'ఎస్' కారకాన్ని మాపనం చేస్తాయి. |
| 6. అభ్యసన, అభ్యాసాలు దీనిపై ప్రభావం చూపవు | 6. అభ్యసన, అభ్యాసాలు దీనిపై ప్రభావం చూపుతాయి. |
| 7. పరిసరాల ప్రభావం దీనిపై వుండదు. | 7. పరిసరాల ప్రభావం దీనిపై ఉంటుంది. |
| 8. అనువంశకత దీనిని నిర్ణయిస్తుంది. | 8. అనువంశికత దీనిపై ప్రభావం చూపదు. |
| 9. ప్రతిప్రత్యేక ప్రజ్ఞతోను సాధారణ ప్రజ్ఞను తెలుసుకోవచ్చు | 9. అంతర్గతంగా ఉండే ఈ కారకాన్ని అభ్యసనం ద్వారా పెంపుచేసుకోవచ్చు. |

**బహుకారక సిద్ధాంతం :**

- దీనిని ప్రతిపాదించినది - ఇ.ఎల్.థార్న్‌డైక్
- ప్రజ్ఞకు నాలుగు గుణాలుంటాయని పేర్కొన్నది - థార్న్‌డైక్
  1. అంతస్తు లేదా స్థాయి 2. వ్యాప్తి లేదా విస్తరణ 3. వైశాల్యం 4. నిష్పాదన వేగం
- థార్న్‌డైక్ ఒక కృత్యంలో పై నాలుగు కారకాలు కలిపి పనిచేస్తాయని పేర్కొన్నాడు.

- అన్ని కారకాల సముదాయమే ప్రజ్ఞ అని థార్న్‌డైక్ పేర్కొన్నారు.
- థార్న్‌డైక్ మానసిక సామర్థ్యాలను మాపనం చేయడానికి - CAVD అనే ప్రజ్ఞ పరీక్షను తయారు చేసాడు.
  C - వాక్యపూరణం
  A - గణితం
  V - పదజాలం
  D - నిర్దేశాలు
- పాఠశాల కార్యక్రమాలు ప్రజ్ఞలోని గుణాలను పెంపొందించే విధంగా ఉండాలని సూచించినది - థార్న్‌డైక్

**సామూహిక కారక సిద్ధాంతం :**
- దీనిని ప్రతిపాదించినది - లూయీ .ఎల్. థర్‌స్టన్
- Primary Mental Abilities అనే గ్రంధంలో ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు.
- ఈయన మానవునిలో 7 రకాల ప్రాథమిక మానసిక సామర్థ్యాలు ఉన్నట్లు కనుగొన్నారు.
  1. శాబ్దిక సామర్ధ్యం - V
  2. స్మృతి - M
  3. తార్కిక సామర్ధ్యం - R
  4. సంఖ్యాక సామర్ధ్యం - N
  5. ప్రాదేశిక సామర్ధ్యం - S
  6. ప్రత్యక్షాత్మక సామర్ధ్యం - P
  7. పదధారాళత - W
- ఈ సిద్ధాంతం ఆధారంగా థర్‌స్టన్ తయారుచేసిన ప్రజ్ఞా మాపని - థర్‌స్టన్ ప్రాదమిక సామర్థ్యాల పరీక్ష
- థర్‌స్టన్ ప్రతిపాదించిన ఈ మూల సూత్రాలను తరువాత వచ్చే సహజ సామర్థ్యాల పరీక్షలకు ఆధారమైంది.

**ప్రజ్ఞా స్వరూప సిద్ధాంతం :**
- దీనిని ప్రతిపాదించినది - గిల్‌ఫర్డ్
- ఈయన 'అంశవిశ్లేషణ' పద్ధతి ద్వారా ప్రజ్ఞలోని అంశాలను మూడుగా పేర్కొన్నారు.
  1. విషయాలు 2. ప్రచాలకాలు 3. ఉత్పన్నాలు
- విషయాలు - $4+1$ చిత్రాలు, ధ్వనులు, చిహ్నాలు, మాటలు, ప్రవర్తన
- ప్రచాలకాలు - 5 , మూల్యాంకనం, సమైక్య ఆలోచన, విభిన్న ఆలోచన, స్మృతి, సంజ్ఞానం.
- ఉత్పన్నాలు - 6, అంతర్భావాలు, యూనిట్లు, వర్గాలు, సంబంధాలు, రూపాంతరాలు, పద్ధతులు
  (కోడ్ ; "అ-యు-వ-స-రూ-ప")
- గిల్‌ఫర్డ్ ప్రజ్ఞ $4x5x6=120$ కారకాల సమూహం

**ప్రజ్ఞ - రకాలు :**
- ప్రజ్ఞను మూడు రకాలుగా పేర్కొన్నది - థార్న్‌డైక్
  1. అమూర్త ప్రజ్ఞ :- అక్షరాలు, అంకెలు, చిహ్నాలు, చిత్రాలు, మాటలు, సంఖ్యలు, పదాలను అర్థం చేసుకోవడం, వాటి ద్వారా అర్థాలను తెలియజేయడానికి అవసరమయ్యే శక్తిని అమూర్త ప్రజ్ఞ అందురు.
  2. యాంత్రిక ప్రజ్ఞ:- భౌతికంగా కనిపించే వస్తువులను నిర్వహించే సామర్థ్యాన్ని యాంత్రిక ప్రజ్ఞ అందురు.
  3. సాంఘిక ప్రజ్ఞ:- మానవ సంబంధాల తో తెలివిగా ప్రవర్తించే సామర్ధ్యం.

## 4. ప్రజ్ఞాలబ్ధి

- వ్యక్తుల తెలివితేటలు కొలవడానికి మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు వాడే కొలమానాన్ని ప్రజ్ఞాలబ్ధి సూచి అంటారు.
- ప్రజ్ఞాలబ్ధి మానసిక వయస్సుకు, వాస్తవిక వయసుకు గల సంబంధాన్ని తెలుపుతుంది.
- ప్రజ్ఞాలబ్ధి పిల్లవాని మానసిక స్థాయిని అంచనావేస్తుంది.
- ప్రజ్ఞాలబ్ధి భావనను తొలిసారిగా ప్రతిపాదించినది - స్టెర్న్
- తొలిసారిగా ప్రజ్ఞాలబ్ధి భావనను 'స్టాన్‌ఫర్డ్-బినే ' పరీక్షలలో ఉపయోగించడం జరిగింది.
- ప్రజ్ఞాలబ్ధి (I.Q.) = $\frac{\text{మానసిక వయస్సు (MA)}}{\text{శారీరక వయస్సు (CA)}} \times 100$
- మానసిక వయస్సు అనుభావనను ప్రతిపాదించినది - బినే
- మానసిక వయస్సును ప్రజ్ఞా పరీక్షలు ద్వారా నిర్ణయిస్తారు.
- శారీరక వయస్సును పుట్టిన తేదిని బట్టి నిర్ణయిస్తారు. ప్రజ్ఞాలబ్ధి స్థిరంగా వుంటుంది.

**ప్రజ్ఞాలబ్ధి పరిమితులు :**

- ప్రజ్ఞాలబ్ధి ఒక వ్యక్తి ప్రజ్ఞకు ప్రమాణం కాదు.
- ఏదైనా ఒక పరీక్ష నిర్వహించి సూచించిన ప్రజ్ఞాలబ్ధి పూర్తిగా విశ్వసనీయం కాదు.
- ఏ ఒక్క వ్యక్తి పూర్తిగా ప్రజ్ఞావి హీనంగా ఉండడు. కాని ప్రజ్ఞా లబ్ధి సూచి శూన్య స్థానంతో ఆరంభమవుతుంది.
- వయోజనులు ప్రజ్ఞాలబ్ధి వివాదస్పదమైనది, ఊహాస్పదమైనది.
- గారట్ ప్రకారం పరసరాలలో మార్పు వ్యక్తి ప్రజ్ఞా లబ్ధిని ప్రభావితం చేస్తుంది.

**ప్రజ్ఞాలబ్ధి విభాజనం :** టెర్మన్ - మెర్రిల్ లు 2-18 సం॥ వయోపరిమితి వారిని పరిశీలించి క్రింది విభాజనాన్ని ప్రతిపాదించాడు.

- ఉపాధ్యాయులకు అధిక ప్రజ్ఞా వంతులు సమస్యగా కనిపిస్తారు.
- భారతదేశంలో అత్యంత ప్రాముఖ్యమైన మానవవనరుల క్రింద అధిక ప్రజ్ఞావంతులు వస్తారు.

| ప్రజ్ఞాలబ్ధి | వ్యక్తుల రకం | జనంలో శాతం |
|---|---|---|
| 20 కంటే తక్కువ | మూఢులు (Idiots) | 2.5% |
| 20-50 | బుద్ధిహీనులు (Imbeciles) | |
| 50-70 | అల్పబుద్ధులు (Morons) | 5.00% |
| 70-90 | తెలివితక్కువ (Dulls) | 19.0% |
| 90-110 | సగటు ప్రజ్ఞావంతులు | 48.0% |
| 110-130 | ఉన్నత ప్రజ్ఞావంతులు | 21.0% |
| 130-140 | | 3.10% |
| 140-150 | అత్యున్నత ప్రజ్ఞావంతులు | 0.20% |
| 150-160 | | 0.20% |
| 160 కంటే ఎక్కువ | ప్రతిభావంతులు | 0.03% |

## 5. ప్రజ్ఞా పరీక్షలు

- ప్రజ్ఞామాపన ఉద్యమానికి ఆద్యుడు- ఆల్ఫ్రెడ్ బినే.
- 1904 లో ఫ్రాన్స్ లోని పబ్లిక్ పాఠశాలలపై వేసిన కమీషన్‌లో సభ్యుడు - ఆల్ఫ్రెడ్ బినే.
- బినే పరీక్షలు విద్యా సాధన మీద కాక మానసిక సామార్ధాలను కొలిచే విధంగా వుండేవి.
- పాఠశాల విద్యార్థులలో వైయక్తిక భేదాలు కనుక్కోవడానికి బినే ఎవరి సహాయం తీసుకున్నాడు - సైమన్
- 1905 లో 30 చిన్న పరీక్షలతో "బినే - సైమన్" ప్రజ్ఞా మాపనిని రూపొందించెను. (ఇదే మొదటి ప్రజ్ఞామాపని.)
- 1908 లో 50 అంశాలతో 3నుంచి 13సం॥ వయస్సు వారికి సరిపోయే విధంగా 'సైమన్-బినే' ప్రజ్ఞామాపనిగా రూపాంతరం చెందింది.
- 1916 లో అమెరికా స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన ఎమ్.టర్మన్ అతని అనుచరలు తయారుచేసిన ప్రజ్ఞామాపని
- స్టాన్‌ఫర్డ్. బినే ప్రజ్ఞామాపని.
- ఇది 3 నుంచి 14సం॥వారి కోసం ఉద్దేశించినది.
- 1973లో మెర్రిల్, టర్మన్ లు కలసి 2-18 సం॥ల వయస్సులు కలవారికి ఉపయోగపడే విధంగా ఫారం ఎల్, ఫారం యం. అని రెండు నమూనాలను తయారుచేసారు.

ప్రజ్ఞాపరీక్షలు - రకాలు :

- " విషయాంశాలు " ఆధారంగా ప్రజ్ఞా పరీక్షలు రకాలు 1. శాబ్దిక పరీక్షలు 2. అశాబ్దిక పరీక్షలు
- శాబ్దిక పరీక్షలు - అక్షరజ్ఞానం కల్గిన వారికి వీటిని ఉపయోగిస్తారు.
- అశాబ్దిక పరీక్షలు - అక్షర జ్ఞానం లేనివారికి వీటిని ఉపయెగిస్తారు.
- 'సంఖ్య' ను బట్టి ప్రజ్ఞా పరీక్షలు రెండు రకాలు 1. వ్యక్తిగత పరీక్షలు 2. సామూహిక పరీక్షలు
- "ప్రతిస్పందించేతీరు" ఆధారంగా ప్రజ్ఞా పరీక్షలు రెండు రకాలు 1. పేపర్ - పెన్సిల్ టెస్ట్స్ 2. నిష్పాదన పరీక్షలు
- పేపర్ - పెన్సిల్ టెస్ట్స్ - ఇవి ప్రతిస్పందనలను పెన్సిల్ తో పేపర్‌పై వ్రాయగలిగేవి.
- నిష్పాదన పరీక్షలు - ఈ రకం ప్రజ్ఞా పరీక్షలలో ప్రశ్నాంశాలకు కొన్ని కౌశలాలు లేదా పనుల ద్వారా ప్రదర్శించవలసి వుంటుంది.
- "కాలం" ను ఆధారంగా ప్రజ్ఞా పరీక్షలు రెండు రకాలు 1. వేగ పరీక్షలు 2. శక్తి పరీక్షలు.
- వేగ పరీక్షలు - నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి.
- శక్తి పరీక్షలు - కాలంతో సంబంధ లేకుండగా పూర్తి చేయవలసి వుంటుంది.

| ప్రజ్ఞా పరీక్షలు | శాబ్దిక | అశాబ్దిక | పేపర్-పెన్సిల్ | నిష్పాదన | వేగ | శక్తి | వ్యక్తిగత | సామూహిక |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. ఆర్మీఆల్ఫా | ✓ | | ✓ | | ✓ | | | ✓ |
| 2. వెష్లర్ శాబ్దిక | ✓ | | ✓ | | ✓ | | | ✓ |
| 3. ఆర్మీ జనరల్ క్లాసిఫికేషన్ | ✓ | | ✓ | | ✓ | | | ✓ |
| 4. ఆర్మీ బీటా | | ✓ | ✓ | | ✓ | | | ✓ |
| 5. ఆర్.పి.ఎమ్. | | ✓ | ✓ | | | ✓ | | ✓ |
| 6. బాటియా మాపనం | | ✓ | | ✓ | | ✓ | ✓ | |
| 7. వెష్లర్ బాలల పరీక్ష | | ✓ | | ✓ | | ✓ | ✓ | |
| 8. పింట్నర్ - పాటర్‌సన్ | | | | | | | ✓ | |
| 9. బినే సైమన్ | | | | ✓ | | | | |
| 10. డ్రా - ఎ - మాన్ టెస్ట్ | | ✓ | | ✓ | | | | |

"రాజకీయ స్వేచ్ఛ అన్నది జాతికి ప్రాణవాయువు." - అరబింద్ ఘోష్.

| ప్రజ్ఞా పరీక్షలు | శాబ్దిక | అశాబ్దిక | పేపర్-పెన్సిల్ | నిష్పాదన | వేగ | శక్తి | వ్యక్తిగత | సామూహిక |
|---|---|---|---|---|---|---|---|---|
| 11. కోహ్ బ్లాక్ డిజైన్ | | | | ✓ | | | | |
| 12. అలెగ్జాండర్ పాస్‌లాంగ్ | | | | ✓ | | | | |
| 13. చిత్ర పూరణ పరీక్ష | | | | ✓ | | | | |
| 14. సిగ్విన్ పార్మ్‌బోర్డ్ | | | | ✓ | | | | |
| 15. కాటిల్ - కల్చర్ ఫేర్ | | | | ✓ | ✓ | | | |

**ప్రజ్ఞా పరీక్ష మాలలు :**

- వీటిలో రెండు గాని అంతకంటె ఎక్కువగాని ప్రజ్ఞా పరీక్షలు వుంటాయి.
- వెష్లర్ అడల్ట్ ఇంటిలిజెన్స్ స్కేల్ (WAIS), వెష్లర్ ఇంటిలిజెన్స్ స్కేల్ ఫర్ చిల్డ్రన్ (WISC)లు ప్రజ్ఞా పరీఓ మాలలు.
- సిద్ధాంత రీత్య ద్వికారక సిద్ధాంతాన్ని ఆమోదించి, ప్రజ్ఞా పరీక్షలను తయారుచేసినది - విష్క్ (WISC)

- వెష్లర్ మాపనులు
  - WAIS - Wechsler Adult Intelligence Sclae
  - Wachsher intelligence sclae for children
- వెష్లర్‌మాపనాలు రెండింటిలోను రెండు విభాగాలున్నాయి.
  1. శాబ్దిక అంశాలు 2. నిష్పాదక అంశాలు
- సిద్ధాంతరీత్య ద్వికారక సిద్ధాంతాన్ని ఆమోదించి, సామాన్య కారకాన్ని పరీక్షించడానికి అనువైన అంశాలను ఎన్నుకొని పరీక్షలను ప్రామాణీకరిచాడు. - వెష్లర్

విస్క్ - wachsher intelligence sclae for children :

- 5-15 సం॥ పిల్లలకు సంబంధించినది.

ఇందులో రెండు విభాగాలున్నాయి
- శాబ్దిక రూపం
- నిష్పాదన రూపం

- శాబ్దిక ఉపపరీక్షలు :
  1. సమాచారం : ఇందులో పిల్లల నుంచి సేకరించే సమాచారం కోసం ప్రశ్నలుంటాయి.
  2. అవబోధం : పిల్లలకున్న పదజాల పరిజ్ఞానానికి సంబంధించిన ప్రశ్నలుంటాయి. పిల్లలు యిచ్చే సమాచారమే కాక తమ భావాలను, ఆలోచనా పరిధి ఉద్వేగ భావాలను తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తారు.
  3. అంకగణితం : నిత్యజీవిత వ్యవహారంనకు సంబంధించిన నోటి లెక్కలు వుంటాయి.
  4. సాదృశ్యాలు : సాదృశ్యం వున్న కొన్ని జతలు పదాలుంటాయి.
  5. పదజాలం : కొన్ని పదాలు కష్టతరాన్ని బట్టి పేర్చబడి వుంటాయి.
- నిష్పాదన పరీక్షలు :
  1. చిత్ర పూరణ పరీక్ష : పిల్లలు చిత్తరువులో లోపించిన భాగాన్ని గుర్తించాలి.
  2. బ్లాక్ డిజైన్ పరీక్ష : ఇందులో తొమ్మిది వివిధ రంగుల్లో వున్న సమఘనాలుంటాయి.
  3. చిత్రసమీకరణ పరీక్ష : ఈ పరీక్షలో బొమ్మలుంటాయి. వాటిని వరుస క్రమంలో పేర్చి కథను రూపొందించాలి.
  4. వస్తు సమాఖ్య : ఈ పరీక్షలో 4 ఫార్మ్ బోర్డులుంటాయి. ఇవి చిన్నచిన్న ముక్కలుగా వుంటాయి. వీటిని పేర్చితే నాలుగు

ఆకారాలు వస్తాయి.

5. చిహ్న పరీక్ష : దీర్ఘచతురస్రంలో కొన్ని చిహ్నాలు వుంటాయి. ఆ చిహ్నాలలో కొన్ని గుర్తులుంటాయి.

## 6. సహజ సామర్థ్యాలు

- ప్రజ్ఞతో పాటు వ్యక్తి లోని ప్రత్యేక కారకాన్నే సహజ సామర్థ్యం అందురు.
- ఒక వ్యక్తి లో నిర్దిష్టమైన జ్ఞానం, నైపుణ్యం లేదా నిర్వచింపదగిన ప్రతిస్పందనల సముదాయమే - సహజసామర్థ్యం.
- సాధారణ విషయాలలో ఒక వ్యక్తి సాఫల్యం "ప్రజ్ఞ" పై ఆధారపడి వుంటుంది.
- వృత్తి సంబంధమైన విషయాలలో వ్యక్తి సాఫల్యం "సహజ సామర్థ్యం" పై ఆధారపడి వుంటుంది.
- ఒక వ్యక్తి ప్రజ్ఞా విశేషాలను బట్టి ఆ వ్యక్తి అనేక రంగాలలో రాణిస్తాడని చెప్పవచ్చు. కాని సహజ సామర్థ్యాలను బట్టి వ్యక్తి ప్రత్యేకంగా ఒక రంగంలో రాణిస్తాడనేది తెలుస్తుంది.
- ఇవి మూడు రకాలు :

1. విద్యా విషయక సహజ సామర్థ్యాలు : సైనిక పాఠశాలలో ప్రవేశం కోసం జరిగే పరీక్షలలోను, రక్షణశాఖలోను, విద్యా సంస్థల ప్రవేశాలలోను సహజ సామర్థ్య పరీక్షలనుపయోగిస్తున్నారు.

- జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (NCERT) వారు గణిత శాస్త్ర విభాగాల్లో, అనేక బాషల్లో సహజ సామర్థ్యాల పరీక్షలను రూపొందించి వున్నారు. ఉదా: మెట్రోపాలిటన్ రెడినెస్ టెస్ట్, డిఫెరెన్సియల్ ఆప్టిట్యూడ్ టెస్ట్

2. వృత్తి సంబంధ సహజ సామర్థ్యాలు :

ఎ) యాంత్రిక సహజ సామర్థ్యాలు : అంగుళీ నైపుణ్య పరీక్ష (Finger Dixterity Test) (Tweezer Dixterity test - శ్రవణ నైపుణ్య పరీక్ష, మినెసోటా మానిప్యులేషన్ టెస్ట్)

బి) గుమస్తాగిరి సహజ సామర్థ్యాల పరీక్ష - మిన్నెసోటా క్లరికల్ టెస్ట్, జనరల్ క్లెరికల్ టెస్ట్

సి) టీచింగ్ అప్టిట్యూడ్ టెస్ట్ "Teachers are born not made"-

డి) Flying Aptitude Test - వైమానికి దళానికి సంబంధించినది

3. కళా సంబంధ సహజ సామర్థ్యాలు :

- సంగీత సామర్థ్యాల వైవిధ్యాలను వ్యక్తులలో మాపనం చేయడానికి అతిముఖ్యమైన పరీక్ష - సీషోర్ మెషర్స్ ఆఫ్ మ్యూజికల్ టాలెంట్స్. ఇందులో 6 అంశాలుంటాయి.

  1. స్వరస్థాయి విఛక్షణ 2. స్వర తీవ్రత విచక్షణ 3. కాల విచక్షణ 4. ధ్వని రూప విఛక్షణ 5. లయనిర్ధారణ 6. స్వరస్మృతి
- చిత్ర లేఖన సామర్థ్య పరీక్ష : మెయిర్ - సీషోర్ ఆర్ట్ జడ్జ్‌మెంట్ టెస్ట్
- సహజ సామర్థ్య పరీక్షమాలలో ముఖ్యమైనది - DAT (Differential Aptitude Test) - డిఫెరెన్షియల్ ఆప్టిట్యూడ్ టెస్ట్

దీనిని థర్‌స్టన్ ప్రాథమిక శక్తుల ప్రజ్ఞ సిద్ధాంతం ఆధారంగా - జార్జ్ కె. బెన్నెట్ అతని అనుచరులు తయారు చేసారు.

1. శాబ్దిక వివేచనం 2. సంఖ్యా సామర్థ్యం 3. అమూర్త వివేచనం 4. ప్రాదేశిక సంబంధాలు
5. యాంత్రిక వివేచనం 6. గుమస్తా సామర్థ్యం పరీక్ష 7. పదనిర్మాణం.

- DAT ను ఎక్కువగా విద్యా, వృత్తి సంబంధిత విషయాల్లో మార్గదర్శకత్వం కోసం ఉపయోగిస్తారు.

## 7. అభిరుచులు - వైఖరులు

అభిరుచులు ;

- జె.పి.చాప్లిన్ తను రచించిన డిక్షనరీ ఆఫ్ సైకాలజీ అభిరుచులను మూడు రకాలుగా నిర్వచించాడు.

1. ఒక విషయం వైపు లేదా ఒక వ్యక్తి వైపు లేదా ఒక వస్తువు వ్యక్తి అవధానాన్ని ఎక్కువకాలం నిలిపే ఒక వైఖరిని అభిరుచి అంటారు.

2. ఒక విషయం లేదా ఒక కృత్యం ఒక వ్యక్తికి అతి ముఖ్యమనిపించే ఒక అనుభూతి అన్నాడు.
3. ఒక వ్యక్తి ప్రవర్తనను ఒక వైపుకు లేదా ఒక గమ్యానికి నడిపించే ప్రేరణ స్థితిని అభిరుచి అన్నాడు.

- సహజ సామర్థ్యంతో పాటుగా అభిరుచి వుంటేనే ఆ విషయంలో అభివృద్ధి సాధించగలడు.
- అభిరుచులను ప్రత్యేకంగా గుర్తించడానికి జి.స్టాన్లీహాల్ మొదటి సారిగా పిల్లల రిక్రియేషన్‌కు సంబంధించిన అభిరుచుల ప్రశ్నావళిని తయారుచేసాడు.
- విద్యార్థులలో అభిరుచులను మాపనం చేయడానికి 4 పద్ధతులను ఉపయోగిస్తుంటారు.
  1. ప్రకటిత అభిరుచి 2. వ్యక్త అభిరుచి 3. పరీక్షల ద్వారా 4. అభిరుచి శోధకలు ద్వారా
- అభిరుచి మీద రూపొందించిన పరిశోధకలలో ముఖ్యమైనది - స్ట్రాంగ్ ఔద్యోగిక అభిరుచి మాపని. దీనిని స్ట్రాంగ్ అనే పరిశోధకుడు అమెరికా లోని స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో రూపొందించాడు.

వైఖరులు - లక్షణాలు :

- ఇది వ్యక్తి ప్రత్యేకమైన ప్రతిస్పందనా విధానం
- ఇవి అనువంశికంగా ఏర్పడవు.
- స్వతంత్రంగా ఉండవు
- ఉద్వేగాలతో కలసిపనిచేస్తాయి.
- వీటిని వ్యక్తి బాహ్య ప్రవర్తన ద్వారా తెలుసుకోవచ్చు
- ఇవి సాంఘిక మనోవిజ్ఞానానికి సంబంధించిన అంశాలు.
- కులాలు, మతాలు, వివాహం, కుటుంబ సంబంధాలు మొదలైన సాంఘిసంస్థల వైఖరులకు పునాదిరాళ్ళు.

వైఖరి మాపనలు :

| | | |
|---|---|---|
| - ఈక్విలీ అపియరింగ్ ఇంటర్‌వల్ స్కేల్ | - | థర్‌స్టన్ |
| - క్యుములేటివ్ స్కేల్ | - | గట్‌మన్ |
| - రేటింగ్ స్కేల్ | - | లైకర్ట్ |
| - సాంఘిక అంతరాలు మాపని | - | బోగార్డస్ |
| - వైఖరి మాపనాలలో ముఖ్యమైనది | - | లైకర్ట్ రేటింగ్ స్కేల్. |

## 8. సృజనాత్మకత

- ఆలోచనలును రెండు రకాలుగా విభజించినది - గిల్‌ఫర్డ్.
- 1. సమైక్య ఆలోచన : ఏదైనా ఒక విషయం గూర్చి ఉన్నది ఉన్నట్లుగా ఆలోచించడాన్ని సమైక్య ఆలోచన అంటారు.
  2. విభిన్న ఆలోచన : ఒక సమస్యకు అనేక పరిష్కార మార్గాలను సూచించే ఆలోచననే విభిన్న ఆలోచనఅంటారు.
- సమైక్య ఆలోచన కలిగిన వారిలో ప్రజ్ఞ అధికంగా వుంటుంది.
- విభిన్న ఆలోచన కలిగిన వారిలో సృజనాత్మకత అధికంగా వుంటుంది.

సృజనాత్మకత - లక్షణాలు:

- సృజనాత్మకత సార్వజనీనమైనంది.
- శిక్షణ, విద్య వల్ల సృజనాత్మకత ఇంకా బాగా వికసిస్తుంది.
- సృజనాత్మకత వల్ల నూతన విషయాలు జనిస్తాయి.
- సృజనాత్మకత ఆలోచనకు అంతం లేదు.
- సృజనాత్మకత వ్యక్తీకరణ విస్తృతమైంది.

- సృజనాత్మకత వ్యక్తీకరణ వ్యక్తికి సంతృప్తిని, ఆత్మస్థైర్యాన్ని కలగచేస్తుంది.

**సృజనాత్మకత - దశలు:**

- సృజనాత్మక ప్రక్రియలో నాలుగు దశలను పేర్కొన్నది - వల్లాస్

1. సన్నాహం :
   - వ్యక్తి అవసరమైన విషయ సామగ్రిని సేకరించి, సమైక్యపరచి అన్ని అంశాలను పరిశీలించి, అవరసరమైన సన్నాహ దశ.
   - ఈ దశ నిర్వహించడానికి ఎక్కువ సమయం పడుతుంది.
   - ఈ దశ లో కొన్ని భావనలు ఉత్పన్నమవుతాయి. కాని అది పరిష్కారానికి దారి తీయవు.
   - ఈ దశలో నిరాశకు గురికావచ్చు.
2. భావోత్పత్తి :
   - ఇది విశ్రాంతి దశ
   - లక్ష్య సాధనకు సంబంధించిన ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడు.
   - నూతన పరిజ్ఞానాన్ని పొందడు.
   - తనకు ఇష్టమైన రీతిలో నచ్చిన పనులు చేస్తూ కాలం గడుపుతున్నా అచేతన ప్రవర్తన సమస్యాపరిష్కారం వైపు పని చేస్తూ వ్యక్తి స్ఫూర్తికి కారణమవుతుంది.
   - నూతన ఆలోచనలు, భావాలు మనస్సులో ఉత్పన్నమవుతాయి.
   - ఈ దశలో భావనలు గుప్తస్థితిలో వుంటాయి.
   - దీనినే భావనోత్పత్తి లేదా గుప్త స్థితి అందురు.
   - ఈదశలో సృజనాత్మక భావనలు ఉత్పన్నమవుతాయి.
3. ప్రకాశం :
   - ఈ దశలో వ్యక్తికి సమస్యా పరిష్కారం వెంటనే మెరుపులా తడుతుంది.
   - దీనినే అంతర్‌దృష్టి లేదా ఉచ్ఛ్వాసస్థితి అందురు.
   - ఈ దశలో సమస్యా పరిష్కారం లభ్యమవుతుంది.
4. నిరూపణ :
   - లభించిన పరిష్కారం సరిగా ఉందో, లేదో ఈ దశలో చూస్తారు.
   - లభించిన పరిష్కారం మార్పులను చేర్చి ఈ దశలో చివరి రూపం ఇవ్వడం జరుగుతుంది.

**సృజనాత్మక పరీక్షలు :**

సృజనాత్మక పరీక్షలను రూపొందించినది - టోర్రన్స్

| | శాబ్దిక పరీక్షలు | అశాబ్దిక పరీక్షలు |
|---|---|---|
| $A^3$ : | A- అసాధారణ ఉపయోగాల పరీక్ష | V- వ్యవస్థల అర్థాల పరీక్ష |
| | A- అసాధ్యాల పరీక్ష | G- గీతల అర్థాల పరీక్ష |
| | A- అభివృద్ధి పరీక్ష | S- సర్కిల్స్ పరీక్ష |
| $P^2$ : | P- పర్యావసానాల పరీక్ష | |
| | P- పోలికల పరీక్ష | |
| | U- ఉత్పత్తుల పరీక్ష | |
| | S- సమస్యా పరిష్కార పరీక్ష | |

# VI

# మూర్తిమత్వం

డి.యస్.సి. సైకాలజీ విభాగంలో ఈ పాఠ్యాంశానికి సంబంధించి 6 నుండి 8 ప్రశ్నలు వస్తున్నాయి. ఈ పాఠ్యాంశంను 9 అంశాలుగా విభజించి వివరించడం జరిగింది.

1. మూర్తిమత్వం - నిర్వచనాలు
2. మూర్తమత్వం - లక్షణాలు
3. మూర్తిమత్వం - సిద్ధాంతాలు
4. మూర్తిమత్వం - అంచనా వేసే పద్ధతులు
5. మూర్తిమత్వం - కారకాలు
6. మానసిక ఆరోగ్యం
7. సర్దుబాటు - విషమయోజనం
8. రక్షణ తంత్రాలు
9. సంఘర్షణలు

- మూర్తిమత్వం అనే పదం పర్సొనలైట్ అనే ఫ్రెంచ్ పదము నుండి పర్సోనా అనే లాటిన్ పదము నుండి ఉద్భవించింది
- పర్సోనా అనగా ముసుగు అని అర్థం.

## 1. మూర్తిమత్వం - నిర్వచనాలు

- వాట్సన్ : దీర్ఘకాలిక వాస్తవ పరిశీలనలో వ్యక్తమయ్యే లక్షణాల సముదాయం
- హిల్‌గార్డ్ : వ్యక్తి లక్షణ సమగ్రరూపాన్ని, అతని ప్రవర్తనా విధాన్ని సూచించి అది వ్యక్తి తన పరిసరాలతో సర్దుబాటు చేసుకునే విధానం.
- కాంటర్ - వ్యక్తి ప్రతిచర్యల మొత్తం, చేసే కృత్యాల మొత్తం.
- రెమండ్. బి. కాటిల్ - ఒక సన్నివేశంలో వ్యక్తి ప్రవర్తించే తీరు.
- విల్‌బర్డ్ జేమ్స్ - వ్యక్తి పరిసరాలతో ప్రతిచర్యను పొందినపుడు ప్రస్ఫుటమయ్యే అతని శాశ్వత మానసిక లక్షణాలు.
- ఆల్‌పోర్ట్ - పరిసరాలతో సర్దుబాటు చేసుకునే శారీరక, మానసిక రీతులు (ఇది సమగ్ర నిర్వచనం)
- ఐసంక్ : ఒక వ్యక్తి యొక్క సమగ్ర లక్షణాల సముదాయం
- లెవెన్ : మూర్తిమత్వం ఒక సమగ్ర వ్యవస్థ (లేక) సంపూర్ణ వ్యవస్థ
- డేషియల్ : సాంఘిక సర్దుబాటులో లక్షణాల సముదాయం.
- మూర్తిమత్వ మూలకాలను 8 రకాలుగా పేర్కొన్నది - పీటర్ సాండిఫర్డ్
  1. భౌతిక లేదా శారీరక లక్షణాలు - ఎత్తు, జుట్టురంగు, చర్మం రంగు, ఆరోగ్యం, అందం.
  2. శరీర నిర్మాణ లక్షణాలు : జీవనక్రియలు, రక్తం వర్గం, రక్తంలోని ఖనిజాలనిష్పత్తి, అంతఃస్రావసమతౌల్యం
  3. బౌద్ధిక సామర్ధ్యాలు - ప్రజ్ఞ, విద్యా సాధన.
  4. సహజ సామర్థ్యాలు - సంగీత, చిత్రలేఖన, నాట్య, గణిత, భాషా
  5. కౌశలాలు - సులభంగా, నిర్దిష్టంగాను చేయగలిగే క్రియలు, ఆటలాడటం, గీయడం, రాయడం.
  6. అలవాట్లు - వ్యక్తి తన దైనందిన జీవితంలో చేసే ఆర్జిత ప్రతిస్పందనలు.
  7. శక్తులు - సంవేదనలు, వివేచన, విషయ నిర్ణయం, ధారణ శక్తి, భాషాశక్తి, పరిశీలన, స్మృతి, అవధానం
  8. లక్షణాంశాలు : సౌమ్యం, దౌర్జన్యశీలం, సరళం, కోపశీలత, మందకొడి స్వభావం.

## 2. మూర్తిమత్వ లక్షణాలు

1. మూర్తిమత్వం ప్రత్యేకమైనది. సమరూప కవలల్లో కూడా ఒకే విధంగా ఉండదు.
2. ఇది అనేక లక్షణాల సముదాయం కాదు. అన్ని అంశాల సమగ్రరూపం.
3. దీనిని వివరించవచ్చు, అంచనా వేయవచ్చు.
4. వంశపారంపర్య లక్షణాలు, పరిసరాలపై ఆధారపడి వుంటుంది.
5. దీనిని లక్షణాంశాలు ద్వారా అంచనా వేయవచ్చు.
6. ఇది స్థిరంగా ఉంటుంది, కాని స్తబ్దంగా వుండదు (గతిశీలమైనది)
7. ఇది అభ్యసన, అనుభావాల ద్వారా ఏర్పడుతుంది.
8. మూర్తిమత్వంలో ముఖ్య అంశం - స్వీయ చేతనత్వం.

## 3. మూర్తిమత్వం - సిద్ధాంతాలు

1. రూప సిద్ధాంతాలు - వ్యక్తిరూపరేఖలు గురించి వివరించేది
2. లక్షణాంశ సిద్ధాంతాలు - వ్యక్తి లక్షణాలను అనుసరించే వివరించేది
3. మనోవిశ్లేషణ సిద్ధాంతం(నిర్మితీయ సిద్ధాంతం)

రూపసిద్ధాంతాలు :

1. హిపోక్రాటిస్ వర్గీకరణ : రసాలు - చిత్తవృత్తులకు 4 రకాలుగా సంబంధం వుంటుందని పేర్కొన్నాడు.

ఎ. ఔత్సాహికుడు - రక్తం, సంతోషంగా, ఆశాజీవి, త్వరగా సర్దుబాటు, ప్రతీ విషయం తేలికగా తీసుకొనే స్వభావం, ఉద్వేగ, శారీరకంగా బలంగా వుంటారు.

బి. పైత్య ప్రవృత్తిగలవారు : పైత్యరసం - కోపశీలుడు, చిరాకు స్వభావం, ఉద్వేగ అస్థిరత ఎక్కువ, శారీరకంగా బలంగా, ఉద్వేగ పరంగా బలహీనంగా వుంటారు.

సి. శ్లేష్మప్రవృత్తిగలవారు : శ్లేష్మరసం - నెమ్మదస్తులు, నిదానంగా, సోమరిగా వుంటారు, సంఘంతో సంబంధంలేనివారు, ఏకాకులు, ఉద్వేగ పరంగా, బలంగా, శారీరకంగా బలహీనంగా వుంటారు.

డి. విషణ్ణువు : నల్లని పైత్యరసం - విచారంగా, మందకొడిగా, నిరాశవాదులు, శరీరంగా, ఉద్వేగ పరంగా బలహీనంగా వుంటారు.

2. ఎర్నెస్ట్ క్రెష్మర్ వర్గీకరణ : ఈయన పిచ్చివాళ్లను పరిశీలించి శరీర నిర్మాణం, ఆధారంగా మూర్తిమత్వాన్ని వివరించేను. మూడు రకములుగా వర్గీకరించెను.

ఎ. పీవరకాయులు : పొట్టిగా, లావుగా - ఉల్లాసం, ఉద్వేగస్థిరత్వం ఎక్కువ, కలుపుగోరులు, ప్రతివిషయాన్ని తేలిగ్గా తీసుకుంటారు. మేధావులు, బహిర్వర్తునులు.

బి. క్రీడాకాయులు : శరీరధారుద్యం అనుపాతం - ఆశావాదులు, ఉభయవర్తునులు.

సి. ప్రాంశుకాయులు : సన్నగా, పొడువుగా - అంతర్వర్తునులు, ఆదర్శజీవులు, భావవాదుల, ఖచ్చితత్వాన్ని పాటించేవారు, సిగ్గు ఎక్కువ.

3. షెల్డన్ వర్గీకరణ : యువతియువకుల పోటోలను పరిశీలించి వారి "శరీర ఆకృతిని" బట్టి మూర్తిమత్వాన్ని వివరించారు.

1. స్థూలకాయులు :- ఉల్లాసప్రియులు, సంతోషప్రియులు, సాంఘిక పరిపక్వత చెందినవారు, బహిర్వర్తునులు.
2. మధ్యమకాయులు : - శరీరధారుద్యం కలవారు, ఆరోగ్యవంతులు, స్వయం ప్రతిపాదన గలవారు, కష్టసుఖాలను సమంగా ఎదుర్కొన్నవారు, సాహసాలు చేయడానికి ఇష్టపడతారు.
3. లంబకృశకాయులు :- సున్నిత స్వభావులు, సాంఘిక సంబంధాలు ఇష్టపడరు, అంతర్ముఖునులు నిరాశావాదులు, ముభావంగా వుంటారు.

పై వర్గీకరణ ఆధారంగా లాల్‌బహుదూర్ శాస్త్రి, గాంధీజీ మూర్తిమత్వం - 1.1.7

4. యాంగ్ వర్గీకరణ : ఈయన మానసిక గుణాలు లేదా సాంఘిక కార్యక్రమాలలో పాల్గొనే అభిరుచి ఆధారంగా రెండు రకాలుగా విభజించాడు.

ఎ. బహిర్వర్తునలు - సంఘజీవులు, ఉల్లాస ప్రియులు, వదరుబోతులు, జీవితాన్ని వినోదంగా గడుపుతారు, చింతన సామర్థ్యం తక్కువ, చొరవ చూపిస్తారు. సాహసాలు ఇష్టపడతారు, తొందర స్వభావం కలవారు, చురుకుగా వుంటారు, మాటకారులు, నాయకత్వ లక్షణాలు కలిగిన వారు, మార్పును తేలికగా అంగీకరిస్తారు, ఆతృత ఎక్కువ. రాజకీయనాయకులు, సంఘసేవకులు, నటులు, వ్యాపారస్తులు, క్రీడాకారులు ఈ రకానికి చెందినవారు. ఆశవాదులు.

బి. అంతర్వర్తునులు : ముభావంగా, ఉపసంహరణ ధోరణితో తమలో తామే ఆలోచించుకుంటూ ఏకాకులుగా ఉండటం ఇష్టపడతారు, ఇతరులతో కలవరు, మితభాషులు, శాంతి స్వభావులు, నిశబ్దంగా ఉంటారు, స్థిరమైన ఆలోచన కలవారు, నిరాసవాదులు, ఊహాశక్తికలవారు, కళలు సాహిత్యంలో ప్రావీణ్యం చూపిస్తారు, పుస్తక పఠనం ఇష్టపడతారు, తమ బాధలను ఇతరులకు వ్యక్తపరచరు. తత్వవేత్తలు, రచయితలు, శాస్త్రవేత్తలు ఈ రకానికి చెందినవారు.

ఉభయ వర్తనులు : - ఈయన విలువలను ఆధారంగా వర్గీకరించారు.

**5. స్పాంగ్లర్ వర్గీకరణ :**

ఎ) సైద్ధాంతిక విలువ - ఆదర్శాలను సూత్రాలను ఏర్పరచుకొని నిర్దిష్ట పద్ధతిలో ప్రవర్తిస్తారు. మేధావులు, రచయితలు, శాస్త్రవేత్తలు ఈ రకానికి చెందినవారు ఉదా: అబ్దుల్ కలాం.

బి) ఆర్థిక విలువలు కలవారు : - ప్రతి పనిని లాభనష్టాలతో, ధనం దృష్టితో చూస్తారు. ఉదా : బిల్‌గేట్స్

సి) సాంఘిక విలువలు కలవారు : ఉద్యమాలు నడపడం, సంఘసేవలలో ఆసక్తిచూపడం, నాయకత్వం వహించడం చేస్తారు. ఉదా : గాంధీజి

డి) రాజకీయ విలువలు కలవారు : తనచుట్టూ ఉన్నవారిని ఒప్పించగలరు, సమస్యలను పరిష్కరించగలరు, సృష్టించగలరు. ఉదా : ఎన్.టి. రామారావు

ఇ) మత విలువలు కలవారు : మతసూత్రాలను ఆధారంగా జీవిస్తారు ఉదా : కె.ఎ.పాల్

ఎఫ్) సౌందర్యోపాసన విలువలు కలవారు : అందానికి ప్రాముఖ్యత ఇస్తారు. వ్యక్తిగత, గృహ అలంకరణకు, పారిశుద్ధ్యానికి పాకులాడుతారు. లలిత కళలన్న చేతిపనులన్నా యిష్టపడతారు.

**లక్షణాంశ సిద్ధాంతాలు :**

- వ్యక్తిలోని దాదాపు శాశ్వతంగా ఉండే గుణాన్ని లక్షణాంశం అందురు.
  ఉదా : వదరుబోతుతనం, మౌన స్వభావం, దౌర్జన్య స్వభావం

1. ఆల్‌పోర్టు వర్గీకరణ : ఒక వ్యక్తి మూర్తిమత్వాన్ని అంచనావేయడానికి అతని లక్షణాంశలు తెలుసుకోవడం అవసరం - ఆల్‌పోర్టు

   ఎ. వ్యక్తిగత లక్షణాంశాలు (కేంద్ర లక్షణాంశాలు) - ఒక వ్యక్తి తదితర వ్యక్తుల నుంచి వేరుచేసే ప్రత్యేక లక్షణాంశాలు. ఉదా : హాస్యం, వీటిని పరిశీలన ద్వారా వ్యక్తిగత రికార్డులద్వారా అధ్యయనం చేస్తారు.

   బి. సామాన్య లక్షణాంశాలు (ప్రాథమిక లక్షణాంశాలు) - అందరి వ్యక్తులలోను ఎంతోకొంత ఉండే గుణాలు ఉదా : దయ, జాలి, వీటిని మూర్తిమత్వ పరీక్షల ద్వారా మాపనం చేస్తారు.

2. రెమండ్ బి. కాటిల్ వర్గీకరణ : ఈయన లక్షణాలను వివరించే పట్టికను తయారుచేసే కారక విశ్లేషణ పద్ధతిని ఉపయోగించి లక్షణాంశాలను రెండు రకాలుగా వివరించాడు.

   - ఈయన 17,953 ప్రవర్తన లక్షణాలను క్రోడీకరించి, సారుప్య పదాలను తీసివేసి 171 లక్షణాలను ప్రాథమిక లక్షణాలుగా గుర్తించారు.
   - ప్రాథమిక లక్షణాంశాలు కొన్నింటికి మధ్య సహసంబంధం ఎక్కువగాను, కొన్నింటి మధ్య తక్కువగాను వుంది. వీటిని 35 ప్రత్యేకమైన సమూహాలుగా గుర్తించడం జరిగింది. ఇవి ఉపరితల లక్షణాంశాలు.
   - ఉపరితల లక్షణాంశాలు ప్రత్యేకంగా పరిశీలించగలిగిన ప్రవర్తనా గుణాలు
   - ఉపరితల లక్షణాంశాలలో స్థిరత్వం లేదు.
   - ఉపరితల లక్షణాంశాలను విశ్లేషించి పరస్పర సంబంధమున్న పదాలను తీసివేయగా వున్న లక్షణాలను 16 మూల లక్షణాంశాలు అంటారు.
   - మూల లక్షణాంశాలు స్థిరంగా ఉంటాయి.
   - ఉపరితల లక్షణాంశాలు, మూల లక్షణాంశాల పై ఆధారపడి వుంటుంది.
   - మూల లక్షణాంశాలు, ఉపరితల లక్షణాంశాల ద్వారా వ్యక్తపరచడం జరుగుతుంది.
   - సాధారణ పరీక్షలు, ప్రశ్నావకులు, నిర్ధారణ మాపనలు ద్వారా ఉపరితల లక్షణాలను గుర్తించి, ఆ తరువాత కారకవిశ్లేషణ పద్ధతుల ద్వారా మూల లక్షణాంశాలను గుర్తిస్తారు.
   - మూల లక్షణాంశాలు మాత్రమే వ్యక్తి మూర్తిమత్వానికి తోడ్పడతాయి అని చెప్పింది - కాటిల్.

- మూర్తిమత్వం ఏర్పడటానికి మూలలక్షణాంశాలు మూల కారణం
- కాటిల్ వర్గీకరణ లో రకాలు - 2 అవి 1. ఉపరితల లక్షణాంశాలు - ధైర్యం, పట్టుదల (బాహ్యలక్షణాలు)
  2. మూల లక్షణాంశాలు - విశ్వాస భావన

3. ఐసెంక్ వర్గీకరణ :
- ఈయన కారల్ విశ్లేషణ పద్ధతి ప్రకారం రెండు మూల లక్షణాంశాలు : అంతర్వర్తనం - బహిర్వర్తనం, రెండు మూల విశేషకాలు : సుస్థిరం - అస్థిరంను గుర్తించెను.

నిర్మితి సిద్ధాంతాలు :
- వ్యక్తి సమగ్ర రూపాన్ని, అతని ప్రవర్తనా ప్రకార్యాలను వివరించే ధోరణే - నిర్మితి సిద్ధాంతాలు.

1. మనో విశ్లేషణ సిద్ధాంతం :
- దీనిని రూపొందించినది - సిగ్మండ్ ఫ్రాయిడ్ (ఆస్ట్రియా).
- ఫ్రాయిడ్ వైద్యశాస్త్ర పట్టభద్రుడు.
- ఫ్రాయిడ్ మనోరోగ చికిత్స గురువు - చార్కాట్ (పారిస్)
- హిస్టీరియా రుగ్మతకు గాఢమైన కారణాలను అన్వేషించి, చివరికి మనోవిశ్లేషణ సిద్ధాంతంను రూపొందించాడు.
- మనో విశ్లేషణ సిద్ధాంతం మానసిక వ్యాధులకు చికిత్స చేసే ఒక పద్ధతే కాదు, మూర్తిమత్వాన్ని వివరించే ఒక సిద్ధాంతం.
- మనోవిశ్లేషణ సిద్ధాంతం అచేతన ప్రేరణ ద్వారా ప్రవర్తనను, తద్వారా మూర్తిమత్వాన్ని వివరించడానికి ప్రయత్నిస్తుంది.
- మనో విశ్లేషణ సిద్ధాంతంలో 3 అంశాలున్నాయి

| 1. మూర్తి మత్వనిర్మాణంలో | 2. మూర్తిమత్వ గతిశీలతలో | 3. మనోలైంగిక వికాసంలో |
|---|---|---|
| అచిత్తు అహం అధ్యహం | చేతనం ఉపచేతనం అచేతనం | 5దశలు |

- అచిత్తు : ఇది పుట్టుకతో వచ్చే సహజ సిద్ధమైన గుణాలు, సహజాతాలు, జంతు వాంఛలు, దౌర్జన్య స్వభావి.
  ఇది వినాశకారి, మొరటైనది, విచక్షణ లేనిది, ఇది ఆనంద సూత్రాన్ని పాటిస్తుంది.
  ఇది అచేతన వ్యవస్థలో వుంటుంది.
  ఇది మనసులో మెదిలే భావన వెంటనే తీర్చడానికి తొందరపెడుతుంది.
  ఇది మనిషి సహజ ప్రవృత్తి (నైతిక విలువలు పాటించదు.)
- అహం : అనుభవాల ద్వారా, శిక్షణ ద్వారా అచిత్తులోని భాగం అహంగా రూపొందుతుంది.
  ఇది కోరికలను పరిస్థితులకు అనుగుణంగా సాధిస్తుంది.
  ఇది వ్యక్తి ఉనికి ని రూపొందిస్తుంది. ఇది చేతనావ్యవస్థ లో వుంటుంది.
  వాస్తవిక సూత్రాన్ని పాటిస్తుంది.
  నైతిక, అనైతిక విషయాలను ఆలోచిస్తుంది.
  అనైతిక ఆలోచనలను కట్టడి చేస్తుంది.
- ఆధ్యహం : ఇది ఈగోను పర్యవేక్షస్తుంది. నీతిని బోధిస్తుంది. అచిత్తును విమర్శిస్తుంది. ఇది వ్యక్తి అంతరాత్మ.
  శిశువు తల్లిదండ్రులతో, గురువులతో, స్నేహితులతో, పాఠశాలల్లో సమాజంలో జరిపే చర్యల వలన ఇది వికసిస్తుంది.
  ఇది ఆదర్శ సూత్రాన్ని పాటిస్తుంది. ఇది పూర్తిగా నైతికతకు సంభందించినది.
  అచిత్తు, అధ్యహంల మధ్య సయోధ్య కుదిర్చేది : అహం.
  మంచి, చెడ్డలను గుర్తించి సాంఘిక ఆచారాలను పాటించేలా చేస్తుంది.

- పరీక్షలో విద్యార్థిని అధిక మార్కులు కోసం ప్రక్కవాని నుంచి చూసి రాయమనేది ఇడ్ అయితే, అలాకూడదు అని నిర్ణయించేది ఇగో, తప్పుచేయవద్దని హెచ్చరించేది సూపర్ ఇగో.
- చేతనం : వ్యక్తి చైతన్యవంతుడుగా ఉన్నప్పుడు తన జ్ఞానేంద్రియాల ద్వారా స్వీకరించే అనుభవాలన్నింటినీ చేతనం అంటారు.
  వర్తమాన అనుభవాలు చేతనావస్థలో వుంటాయి.
  తక్షణం మనం గుర్తుకు తెచ్చుకునే విషయాలు ఈ చేతనం వల్ల జరుగుతాయి.
  మన కళ్ళు ఎదుట జరిగే విషయాలను గుర్తించడం.
- ఉపచేతనం : ఇది మనస్సులో కొంచెం లోతులో వుంటుంది.
  అవసరమున్నపుడల్లా అనుభవాలు లేదా విషయాలను గుర్తుకు తెచ్చుకొనే భాగం
  కొద్దికాలం క్రితం చదివిన పాఠాలు ఉపచేతనంలో వుంటాయి.

అచేతనం : ఇక్కడ ఉన్న విషయాలు ఎంత ప్రయత్నించినా జ్ఞప్తికి రావు.

మనోలైంగి వికాస దశలు :

- ఫ్రాయిడ్ ప్రకారం ప్రతిశిశువులో కొంతమెతాదులో లైంగిక శక్తివుంటుంది. దానినే LIbido(లిబిడో) అందురు.
- లిబిడో మనో లైంగిక దశలు ద్వారా క్రమంగా ఆయా కేంద్రాల ద్వారా అభివ్యక్తమవుతూ లైంగిక సహజత్వాన్ని తృప్తిపరుస్తూ వికసిస్తుంది.
- ఫ్రాయిడ్ ప్రకారం ఒక్కొక్క దశలో శరీరంలోని ఒక్కొక్క కేంద్రం, కామోద్దీపన కేంద్రంగా పనిచేస్తుంది.

1. మౌఖిక దశ : ఇది శిశువు 1 సం॥లో వుంటుంది.
   నోరు కామోద్దీపన కేంద్రంగా పనిచేస్తుంది.
   తల్లిపాలు తాగుతున్నప్పుడు లైంగిక సహజాతం, సంతృప్తి చెందుతుంది.
   ఈ దశలో స్థిరీభవనం పొందినవారికి దనదాహం, ప్రేమదాహం, అధికారదాహం, నిరాశావాదులు, వివాదస్వభావులు, ద్వేషభావం, గోళ్లుకొరకటం, వేళ్లు చీకటం, అతిగా తినడం, అన్ని అతిగా ప్రదర్శించడం చేస్తారు.
2. ఆసన దశ : ఇది 2-3 సం॥ వయస్సులో వుంటుంది.
   పాయువు కామోద్దీపన కేంద్రంగా పనిచేస్తుంది.
   మలవిసర్జన కార్యాల ద్వారా లైంగిక సహజాతం సంతృప్తి చెందుతుంది.
   ఈ దశలో స్థిరీభవనం చెందిన వారు ఉదార స్వభావులుగా, దానధర్మాలు చేసేవారుగా, ప్రేమానురాగాలు అందించేవారుగా, సహకారిగా, మొండివారిగా, క్రమాన్ని కాలాన్ని పాటించనివారిగా, స్వార్థపరులుగా, పిసినార్లుగా వుంటారు. (ప్రామాణీకతను పాటించారు)
3. శిశ్నదశ : ఇది శిశువు పూర్వ - బాల్య దశలో జరుగుతుంది.
   జననేంద్రియాలు కామోద్దీపన కేంద్రంగా ప్రాముఖ్యత వహిస్తాయి.
   ఈ దశలో మగపిల్లలు తల్లిప్రేమ, అనురాగాలు పొందాలను కోవడాన్ని ఇడిపస్ కాంప్లెక్స్ అంటారు.
   వీరికి తండ్రి ప్రత్యర్థి. ఆడపిల్లలు తండ్రి ప్రేమాను రాగాలను పొందాలను కోవడాన్ని ఎలక్ట్రా కాంప్లెక్స్ అంటారు.
4. గుప్తదశ : ఇది యవ్వనారంభ, పూర్వకౌమార వయస్సులో వుంటుంది. మగపిల్లలు తల్లిప్రేమాభిమానాలను, పొందడానికి తండ్రిలోని లక్షణాలను అవలంభించడం ప్రారంభిస్తారు.

అమ్మాయిలు తండ్రి ప్రేమాభిమానాలను పొందడానికి తల్లిలో గల లక్షణాలనుఅవలంబించడం ప్రారంభిస్తారు.

పై చర్యలో పిల్లలు తాదాత్మీకరణం, అంతరీకరణం అనే మానసిక తంత్రం ద్వారా అలవరచుకొంటారని ఫ్రాయిడ్ పేర్కొన్నాడు.

5. జననాంగాలదశ : ఇది ఉత్తర కౌమార, తొలి వయోజన వయస్సులో వుంటుంది. ఈ దశ ప్రారంభంలో సజాతి లైంగిక అభిమానం వుంటుంది. మెల్లగా విజాతి లైంగిక అభిమానం కనబడుతుంది.

- వ్యక్తి మూర్తిమత్వ నిర్మాణం - వికాసం లో శైశవ, బాల్య దశలకు ఫ్రాయిడ్ ఎక్కువగా ప్రాముఖ్యత యిచ్చెను.
- పిల్లలలోని దౌర్జన్య శీలం, లైంగిక వాంఛలు ప్రకృతి సిద్ధమనీ ఫ్రాయిడ్ పేర్కొనెను.

2. మనో - సాంఘిక వికాస సిద్ధాంతం : (అహం కేంద్రీకృత సిద్ధాంతం)

- దీనిని ప్రతిపాదించినది - ఎరిక్ ఎరిక్సన్
- ఈయన ఫ్రాయిడ్ మనో విశ్లేషణ వాదాన్ని అనుసరించాడు.
- ఈయన ఫ్రాయిడ్ ప్రతిపాదించిన మనోలైంగిక వికాస దశలను వ్యతిరేకించి మనో-సాంఘిక వికాస దశలను ప్రతిపాదించెను.
- మనో సాంఘిక - వికాస సిద్ధాంతంలో కీలకాంశాలు :
  - వ్యక్తి అహం సృజనాత్మకమైనది
  - వ్యక్తి అహం సాంఘిక అంశాల ప్రభావానికి లోనవుతూ, క్రమానుగతంగా 8 సాంఘిక వికాస దశల గుండా పయనిస్తూ వికసిస్తుంది.
  - వ్యక్తి అహం ప్రతిసాంఘిక దశలో క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటుంది. ఆ క్లిష్ట పరిస్థితిని పరిష్కరించుకోవడం వలన తన నాణ్యతను పెంచుకుంటుంది.

| మనోసాంఘిక - వికాస దశలు | వయోపరిమితులు | మనో-సాంఘిక క్లిష్టపరిస్థితులు |
|---|---|---|
| 1. పూర్వశైశవం | మొదటి సం॥ | నమ్మకం - అపనమ్మకం |
| 2. ఉత్తర శైశవం | 1-3సం॥ | స్వయం ప్రతిపత్తి - సందేహం |
| 3. క్రీడా దశ | 3-5 సం॥ | చొరవచూపడం-తప్పుచేసాననేభావన |
| 4. పాఠశాల దశ | 6-12సం॥ | శ్రమించడం - న్యూనత |
| 5. కౌమారం | 12-20సం॥ | పాత్ర గుర్తింపు - పాత్ర సందిగ్ధం |
| 6. పూర్వవయోజనదశ | 20-30 సం॥ | సన్నిహితం - ఏకాంతం |
| 7. మధ్యవయోజన దశ | 30-60 సం॥ | ఉత్పాదకం - స్తబ్దత |
| 8. పరిపక్వదశ | 60 స॥ పైబడి | సమర్ధత / సమగ్రత - నిరాశ |

- ఎరిక్సన్ ప్రకారం మధ్యవయోజన దశవారి వల్లనే సమాజం జీవించగలుగుతుంది. సమాజంలో విలువలు పరిరక్షింపబడతాయని. నూతన విలువలు సమాజంలో ఉద్యమిస్తాయని పేర్కొన్నారు.
- సాంఘిక పరిస్థితలలో వ్యక్తి జరిపే చర్యా ప్రతిచర్యలు అతని అహం నాణ్యతను పెంచుతాయనీ, అదే మూర్తిమత్వ వికాసం అని ఎరిక్సన్ పేర్కొన్నారు.

## 4. మూర్తిమత్వాన్ని అంచనావేసే పద్ధతులు

- మూర్తిమత్వాన్ని అంచనా వేసే పద్ధతులను ముఖ్యంగా మూడు రకాలుగా వర్గీకరించారు.
  1. వ్యక్తి ప్రధాన పద్ధతులు - వ్యక్తి అధ్యయనం, పరిపృచ్ఛ, స్వీయచరిత్ర, ప్రశ్నావళి
  2. విషయగత పద్ధతులు - మూర్తిమత్వశోధికలు, నిర్ధారణ మాపనలు, శోధన సూచికలు, జీవితచరిత్ర, సన్నివేశ పరీక్ష (స్థితి పరీక్ష) సంఘటనా రచన పద్ధతి, సాంఘికమితి.
  3. ప్రక్షేపక పద్ధతులు - సిరామరకల పరీక్ష, థీమాటిక్ ఎప్పర్‌సెప్షన్ పరీక్ష, చిల్డ్రన్ ఎప్పర్‌సెప్షన్ పరీక్ష, పద సంసర్గ పరీక్ష, వాక్యపూరణ పరీక్ష, మనో ప్రక్షేపక నాటిక, క్రీడా పద్ధతి.

1. వ్యక్తిగత పద్ధతులు : వీటిలో వ్యక్తినుండి సమాచారాన్ని రాబట్టి అతని మూర్తిమత్వాన్ని అంచనా వేయడంజరుగుతుంది.

ఎ. వ్యక్తి అధ్యయన పద్ధతి : సమస్యా పూరిత వ్యక్తి నుండి ఆ సమస్యకు గల కారణాలను రాబట్టి మూర్తిమత్వాన్ని అంచనా వేస్తారు.

బి. ఇంటర్వ్యూ : ఇది ముఖాముఖీగా జరిగే చర్య. వ్యక్తిని ప్రత్యక్షంగా, మౌఖికంగా ప్రశ్నించడం ద్వారా సమాచారాన్ని రాబడతారు.

సి. ప్రశ్నావళి : మూర్తిమత్వాన్ని అంచనా వేయడానికి తరుచుగా ఉపయోగించే పద్ధతి ఇది. ప్రశ్నావళి రెండు రకాలు :

1. నిర్దిష్ట ప్రశ్నావళి 2. స్వేచ్ఛాపూరిత ప్రశ్నావళి

ఒకే సారి ఎక్కువమంది మూర్తిమత్వాన్ని ఈ పద్ధతి ద్వారా అంచనా వేయవచ్చు.

డి. స్వీయచరిత్ర ; ఎవరి చరిత్రను వారు రాసుకోవడాన్ని స్వీయచరిత్ర అంటారు.

2. విషయాగత పద్ధతులు : వ్యక్తికి తెలిసిన ఇతర వ్యక్తులనుండి సమాచారం సేకరించి ఆ వ్యక్తి మూర్తిమత్వాన్ని అంచనా వేస్తారు.

ఎ. మూర్తిమత్వ శోధికలు : ఇవి ప్రశ్నావళుల రూపంలో ఉంటాయి. ఉన్న విషయాన్ని యథాతదంగా ప్రకటిస్తాయి.
ఉదా : ది బెల్ ఎడ్జస్ట్‌మెంట్ ఇన్వెంటరీ, మిన్నెసోట మల్టిఫేసిక్ పర్సనాలిటీ ఇన్వెంటరీ

- మిన్నెసోట మల్టిఫేసిక్ పర్సనాలిటీ ఇన్వెంటరీని రూపొందించినది - హథవే, మెకిన్లి. ఇందులో 550 ప్రవచనాలు వుంటాయి.

బి. శోధనా సూచికలు : తరగతి గదిలో విద్యార్థుల మూర్తిమత్వాన్ని వీటిని ఉపయోగిస్తారు.

సి. నిర్ధారణ మాపనలు : వ్యక్తి లక్షణాంశాలు తెలుసుకోవడానికి ఉపయోగపడతాయి.

నిర్ధారణ మాపనలు రెండు రకాలు - 1. స్వీయ నిర్ధారణ మాపనలు, 2. ఇతరులు నిర్ధారణ చేయడం

నిర్ధారణ మాపనిలోని దోషాలు :

1) హాలోప్రభావం (పరివేషదోషం) - ఒక వ్యక్తిని చూడడం తోటే ఒక నిర్ణయానికి రావడాన్ని హాలో ప్రభావం అంటారు. (వ్యక్తి గురించి పూర్వం ఏర్పడిన అభిప్రాయాన్ని దృష్టి లో వుంచికొని మాపనం చేయడం.)

2) కేంద్రీయ ప్రవృత్తి దోషం - మాపనం చేసే వ్యక్తి అధికంగా సగటు మార్కును గుర్తించడం.

3) ఔదార్య దోషం-ఉదారంగా ఎక్కువ స్థాయిలో గుర్తించడం. వాడుకలో వున్న నిర్ధారణ మాపనలు - ది వినిలాండ్ సోషల్ మెచ్యూరిటీ స్కేల్, బివిటిన్ బర్నస్ సైకియాట్రిక్ రేటింగ్ స్కేల్, ది ఫెల్స్ పేరెంట్ బిహేవియర్ స్కేల్

డి. సన్నివేశ పరీక్ష : ఒక సన్నివేశంలో వ్యక్తి ప్రవర్తించే తీరు ఆధారంగా వ్యక్తి మూర్తిమత్వాన్ని అధ్యయనం చేస్తారు. ఇది వర్తమాన కాలానికి సంభవించినది. ఉదా : పరీక్ష రాస్తుండగా ఒక విద్యార్థి ప్రవర్తనను ఉపాధ్యాయుడు పరిశీలించుట

ఇ. సంఘటనా రచనా పద్ధతి : దీనినే ఉపఖ్యానిక పద్ధతి అని ఎనడోటికల్ రికార్డు అని అందురు. వ్యక్తి గత జీవితం నుండి కొన్ని సంఘటనలు తీసుకొని అతని మూర్తిమత్వాన్ని అంచనా వేస్తారు.

ఎఫ్. జీవిత చరిత్ర : ఒక వ్యక్తి చరిత్రను వేరొక వ్యక్తి వ్రాయడాన్ని జీవితచరిత్ర అంటారు.

జి. సాంఘికమితి : దీనిని ప్రతిపాదించినది జాకబ్. ఎల్. మెరీనో. సాంఘిక సంబంధాలను గుర్తించడానికి ఈ పద్ధతి తోడ్పడుతుంది. ఈ పద్ధతిలో ఎక్కువమంది ఇష్టపడే వ్యక్తిని స్టార్ అని, ఎక్కువ మంది ఇష్టపడని వ్యక్తిని ఐసోలేట్ (ఏకాకి) అని అంటారు.

3. ప్రక్షేపణ పరీక్షలు :

- ప్రక్షేపణ మనేది ఒక రక్షణ తంత్రం.
- ఇందులో వ్యక్తి తనకు తెలియకుండా తనలోని లక్షణాంశాలను, అవసరాలను, ఘర్షణలను ఇతర వ్యక్తులకు లేదా వస్తువు గాని ఆపాదించడం జరుగుతుంది.
- ఈ ప్రక్షేపణ పరీక్షలో ఒక అస్పష్టమైన ఉద్దీపన వుంటుంది.
- వ్యక్తి ఈ అస్పష్టమైన ఉద్దీపనకు ప్రతిస్పందించి, మూర్తిమత్వ అంతర్గత లక్షణాంశాలను తనకు తెలియకుండానే వ్యక్తపరుస్తాడు.

ఎ. సిరామరకల పరీక్ష :

- ఇది ప్రక్షేపణ పరీక్షలలో ఎక్కువగా వాడుకలో ఉంది.
- దీనిని తయారు చేసినది హెర్మన్‌రోషాక్ (స్విట్జర్లాండ్).
- ఇందులో 10 సిరామరకలున్న కార్డులు ఉంటాయి. (5 నలుపు, 2 నలుపు ఎరుపు, మూడు పంచరంగులు).
- ఈ పద్ధతిలో మూర్తిమత్వానికి అంచనా వేసే విషయాలు 4. అవి :

| 1. స్థానం | 2. విషయం | 3. నిర్ణయాలు | 4. మౌలికాలు |
|---|---|---|---|
| W - పూర్తి బొమ్మ | H -మానవ రూపం | F -ఆకారం | స్వతంత్ర్య అభిప్రాయాలు |
| D - పెద్దభాగం | A - జంతురూపం | C - రంగు | సామాన్యంగా చెప్పే అభిప్రాయలు |
| d - చిన్నభాగం | Hd -మానవ భాగం | K - తేలిక రంగుగల ప్రదేశాలు | |
| s - ఖాళీ భాగం | Ad - జంతుభాగం | M - కదలికలు | |
| | N - ప్రకృతి ఆకారాలు | | |
| | O - ప్రాణరహితమైనది. | | |

బి. ఇతి వృత్త గ్రాహ్యక పరీక్ష : దీనిని ముర్రే, మార్గన్ లు రూపొందించారు. థీమా అనగా కథ, ఎప్పర్ సెప్షన్ అనగా సూక్ష్మంగా గ్రహించడం. ఇందులో 30+1 చతురస్రాకార కార్డు లుంటాయి. (10 కార్డులు పురుషులకు, 10 స్త్రీలకు, 10+1 స్త్రీ, పురుషులకు యిద్దరికి వాడుతారు) వీటి మీద నిజజీవితంలోని సంఘటనలో ఇద్దరు లేదా ముగ్గురు వ్యక్తుల అస్పష్టచిత్రాలు ఉంటాయి. ఈ పరీక్షను విశ్లేషించడంలో నాయకుడు, కథాసారాంశం, పరిణామం మొదలగు విషయాలను పరిశీలిస్తారు. ఇది పెద్దవారికి పెట్టే పరీక్ష.

సి. చిల్డ్రన్స్ ఎప్పర్ సెప్షన్ టెస్ట్ : దీనిని రూపొందించినది - లియోపోల్డ్ బెల్లాక్

- దీనిలో జంతువులకు, పక్షులుకు సంభంధించి చిత్రాలు ఉంటాయి.
- పద సంసర్గ పరీక్షను రూపొందించినది - కెంట్, రోసనాఫ్ - సాంఘిక సంబంధాలు తెలుసుకోవటానికి ఉపయోగపడుతుంది.

డి. పదసంసర్గ పరీక్ష : దీనిని కెంట్ మరియు రొసనాఫ్‌లు రూపొందించారు.

ఇ. మనో ప్రక్షేపక నాటిక : మానసిక స్థిరత్వం లోపించిన వారికి దీనిని నిర్వహిస్తారు.

ఎఫ్. క్రీడాపద్ధతి : పిల్లలు ఆటబొమ్మలతో ఆడుకుంటున్నపుడు వారి మూర్తిమత్వాన్ని ఈ పద్దతి ద్వారా అంచనా వేస్తారు.

## 5. మూర్తిమత్వం - కారకాలు

- ఇవి రెండు రకాలు 1. శారీరక కారకాలు 2. సాంఘిక సాంస్కృతిక కారకాలు.
- శారీరక కారకాలలో ముఖ్యమైనవి - ఎ. నాడీ వ్యవస్థ, బి. అంతస్రావక గ్రంధులు
- నాడీ మండల వ్యవస్థలో ముఖ్యమైనది మూడు భాగాలున్నాయి. అవి 1. కేంద్రీయ నాడీ వ్యవస్థ భాగాలు 2. పరిధీయ నాడీ వ్యవస్థ 3. స్వయం చోదిత నాడీవ్యవస్థ
- కేంద్రీయ నాడీ వ్యవస్థ భాగాలు - మెదడు, కశేరు నాడీ దండం (వెన్నుపాము)
- మెదడును మూడు భాగాలుగా విభజించారు 1. ముందు మెదడు 2. మధ్యమెదడు 3. వెనుక మెదడు
- ముందు మెదడును మస్తిష్కం అంటారు. ఇది రెండు సమ అర్ధభాగాలుగా వుంది. వీటిని మస్తిష్క గోళార్థాలు అని అంటారు.
- మస్తిష్క గోళార్థాలలో వెలుపలి భాగం బూడిద రంగులో, లోపలి భాగం తెలుపురంగులో వుంటుంది.
- మస్తిష్క గోళార్థాలోని వెలుపలి మస్తిష్క వల్కలం ఉంటుంది.
- మస్తిష్క వల్కలంలో వివిధ సమాచారాలను గ్రహించి విశ్లేషించే జ్ఞానకేంద్రాలు వుంటాయి.
- అనుభూతులను ఇముడ్చుకొనే శక్తి మస్తిష్క వల్కలంకి వుంది.
- వ్యక్తి ఆలోచన శక్తి, వివేచనాశక్తి, తెలివితేటలు మస్తిష్క వల్క నిర్మాణం, పని తీరుపై ఆధారపడి వుంటుంది.
- మస్తిష్కం దిగువ నుండే మెదడు భాగాన్ని ద్వారగోర్థం అంటారు.
- ద్వారగోర్థం వ్యక్తి ఉద్వేగాలైన కోపం, బాధ, ఆనందం, దుఃఖం, సంతోషం లాంటి భావావేశాలను నియంత్రించే కేంద్రాలున్నాయి.
- ముందుమెదడు ను మధ్య మెదడుతో కలిపేది - ద్వారగోర్థం
- ద్వారగోర్థం లో హైపోథాలమస్, పీయూష గ్రంధి వుంటాయి.
- వ్యక్తి శరీరం ఉష్ణాన్ని, దాహాన్ని, ఆకలిని నియంత్రించే కేంద్రాలు హైపోథాలమస్‌లో వుంటాయి.
- వ్యక్తి కండర వ్యవస్థను నియంత్రించేది - మధ్య మెదడు
- మధ్య మెదడు పని తీరు మీద వ్యక్తి చాలకకౌశలాలు ఆధారపడి వుంటాయి.
- థార్న్‌డైక్ పేర్కొన్న యాంత్రిక ప్రజ్ఞకు మూలం - మధ్యమెదడు
- వెనుక మెదడులో అనుమస్తిష్కం, మెదడుకాండం అనే రెండు భాగాలున్నాయి.
- వ్యక్తి శరీరాన్ని సమతాస్థితి లో ఉంచడానికి దోహదం చేసేది - అనుమస్తిష్కం
- మెదడు కాండంలోని మజ్జాముఖం అనేది వ్యక్తి శ్వాసక్రియ, హృదయ స్పందన, రక్తపీడనం, శరీర ఉష్ణోగ్రత, లాలాజల స్రావకం, జీర్ణక్రియ మొ॥ అసంకల్పిత చర్యలను తన అధీనంలో ఉంచుకొంటుంది.
- మెదడు నుంచి ఉద్భవించే 12 జతల నాడులను కపాలనాడులనీ, వెన్నుపాము నుంచి ఉద్భవించే 31జతలు నాడులను వెన్నునాడులనీ అందురు.
- నాడీకణంలో మూడు భాగాలుంటాయి. అవి : కణదేహం, డెండ్రైటులు, తంత్రికాక్షం
- తంత్రికాక్షాలకు ఉండే తొడుగులను మైలిన్ తొడుగులు అందరు.
- మైలిన్ తొడుగు తంత్రికాక్షాల ద్వారా ప్రసరించే విద్యుత్ ప్రచోదనాలు బయటికి పోకుండా కాపాడుతుంది. ప్రచోదనాలను అతివేగంగా ప్రయాణింపజేస్తాయి.
- తొడుగులచే కప్పబడిన తంత్రికాక్షలను నాడులు అందురు.
- నాడులు మూడు రకాలు : అవి 1. జ్ఞాన నాడులు 2. చాలకనాడులు. 3. మిశ్రమ నాడులు
- వ్యక్తిశరీరం లోపల, వెలుపల జరిగే మార్పులను గ్రాహకాలనే ప్రత్యేక కణాలు ద్వారా గ్రహించబడిన సమాచారాలను

తక్కువస్థాయి విద్యుత్ ప్రచోదనాలుగా మార్చి మెదడుకుగాని, వెన్నుపాముకుగాని చేరవేసే నాడులను జ్ఞాననాడులు అంటారు.

- మెదడుగాని, వెన్నుపాముగాని ఉత్పత్తి చేసే ప్రతిచర్యలను తక్కువస్థాయి విద్యుత్ ప్రచోదనాల రూపంలో అతి త్వరగా కండరాలకు, గ్రంధులకు చేర్చేవాటిని చాలకనాడులు అంటారు.
- వ్యక్తి దృశ్య / శ్రవణ విచ్ఛక్షణావేగం, వివిధ ఉద్దీపనలకు చేసే ప్రతిచర్యావేగం, కండర బలం, చలన వేగాలలో బలం మొ॥ నాడుల పనితీరుపై ఆధారపడి వుంటాయి.
- వ్యక్తి బాధాకరమైన లేదా అపాయకరమైన ఉద్దీపనల నుంచి కాపాడేవి- అసంకల్పిత ప్రతీకార చర్యలు (ప్రతిక్రియచర్యలు)
- అసంకల్పిత ప్రతీకార చర్యలు మెదడుతో సంబంధ లేకుండా స్వయం చోదిత నాడీ వ్యవస్థ ఆధీనంలో వుంటాయి.
- స్వయంచోదిత నాడీవ్యవస్థలో రెండు ఉపభాగాలున్నాయి. అవి 1. సహానువర్తి నాడీ వ్యవస్థ 2. సహానువర్తి పరనాడీ వ్యవస్థ.
- శరీరాంగాలు పనుల వేగాన్ని తగ్గించేది - సహానువర్తి పరనాడీ వ్యవస్థ.
- స్వయం చోదిత నాడీవ్యవస్థ జరిపే ప్రతిచర్యల రెండు రకాలు అవి 1. నిబంధన రహిత ప్రతిచర్యలు

2.నిబంధన సహిత ప్రతి చర్యలు

- నిబంధన రహిత ప్రతి చర్యలు పుట్టుకతో వస్తాయి.
- నిబంధన సహిత ప్రతిచర్యలు అభ్యసిస్తే వస్తాయి.(ఇవి ఒక పనిని అనేక సార్లు చేయడం ద్వారా ఏర్పడేవి)
- ఇవాన్ పావ్‌లోవ్ ప్రయోగాలు ఇచ్చిన నియమాలు నిబంధన సహిత ప్రతిచర్యలు ఫలితాలు
- నాడీకణాలకు విభజన చెందేశక్తి ఉండదు. జీవి పిండదశలో మాత్రమే సమవిభజన ద్వారా ఒక ప్రత్యేకతను సంతరించు-కొంటుంది. ఆ తరువాత విభజన చెందే శక్తి కోల్పోతుంది.
- దెబ్బతిన్న నాడీకణలకు విభజన చెందేశక్తి ఉండదు. జీవి పిండదశలో మాత్రమే సమవిభజన ద్వారా ఒక ప్రత్యేకతను సంతరించుకొంటుంది. ఆ తరువాత విభజన చెందే శక్తి కోల్పోతుంది.
- దెబ్బతిన్న నాడీకణాలకు బదులు కొత్త నాడీకణాలు ఏర్పడవు. కాబట్టి నష్టం నాడీ మండాలనికి ఏర్పడితే ఆ నష్టం శాశ్వతం.
- శరీరంలో మూడు ముఖ్యమైన భాగాల సమన్వయమే వ్యక్తి ప్రవర్తను రూపొందిస్తుంది. అవి
  1. గ్రాహకాలు 2. సంధానకాలు 3. ప్రభావకాలు
- గ్రాహకాలు - వ్యక్తి శరీరంలోపల, వెలుపల జరిగే మార్పులను గ్రహించేది
  సంధానకాలు - గ్రహించిన సమాచారంను జ్ఞాన నాడుల ద్వారా మెదడుకు లేదా వెన్నుపాముకు చేర్చి, అక్కడ విశ్లేషణ చెందిన సమాచారంను చాలకాడుల ద్వారా కండరాలకు లేదా గ్రంధులకు చేర్చబడేవి.
  ప్రభావకాలు - మెదడు లేదా వెన్నుపాము ఇచ్చే సంకేతాలాధారంగా ప్రతిస్పందించేవి.
- రసాయిన స్రావకాలను విడుదల చేసే విధానాన్ని బట్టి గ్రంధులు రెండు రకాలు అవి : 1. నాళసహిత గ్రంధులు
  2. నాళ రహిత గ్రంధులు (అంతస్రావ గ్రంధులు)
- నాళసహితగ్రంధులు : ఇవి తమ స్రావకాలను నేరుగా రక్తంలోకి ప్రవించవు. ఉదాహరణకు లాలాజల గ్రంధులు, జఠర గ్రంధులు, కాలేయం, మూత్రపిండాలు, స్వేద గ్రంధులు, జననాంగ గ్రంధులు.
- నాళరహిత గ్రంధులు : వీటికి నాళాలు వుండవు.
  - ఇవి విడుదల చేసే రసాయిన పదార్థాలను హార్మోనులు అంటారు.
  - హార్మోనులు ప్రత్యక్షంగా రక్తంలోకి విడుదల అవుతాయి.
  - హార్మోనులు జీవక్రియల స్థాయిని హెచ్చువేయడంగాని, తగ్గించటం గాని చేస్తాయి.
- నాళరహిత గ్రంధులలో ముఖ్యమైనవి - పీయూషగ్రంధి, అవటు గ్రంధి (థైరాయిడ్ గ్రంధి), పార్శ్వ అవటు గ్రంధి, క్లోమం, అధివృక్క గ్రంధి, ముష్కం, స్త్రీబీజకోసం.

- పీయూష గ్రంధి : ఇది బఠాణిగింజ పరిమాణంలో ఉంటుంది.
  ఇది మెదడుతో వుంటుంది.
  మిగతా అంతస్రావ గ్రంధులను నియంత్రిస్తుంది.
  ఇది వ్యక్తి కండరాలు, లైంగిక అవయవాలు, మానసిక వికాసం పై ప్రభావం చూపుతుంది.
  ఇది స్రవించే పెరుగుదల హార్మోను పిన్నవయసులో తగినంత స్రవించపోతే మరుగుజ్జుతనం, ఎక్కువగా స్రవిస్తే అతి దీర్ఘకాయత్వం వస్తుంది.
  ఈ గ్రంధి స్రవించే హార్మోనుల కారణంగా వ్యక్తి చతురుడుగా, సాత్విక స్వభావుడుగా, మానసిక స్థిరత్వం గలవాడుగా వుంటాడు.
- అవటుగ్రంధి : ఇది మెడలో వాయునాళానికి దగ్గరగా వుంటుంది.
  ఇది థైరాక్సిన్ అనే హార్మోను స్రవిస్తుంది.
  ఈ హార్మోన్ ఉత్పత్తికి అయోడిన్ అవసరం
  అయోడిన్ లోపంతో అవటుగ్రంధి పరిమాణం వృద్ధిచెంది, వాచి సామాన్య గాయిటర్ అనే లక్షణం కనబడుతుంది.
  థైరాక్సిన్ స్రావకం వ్యక్తి యవ్వనదశలో లోపించినపుడు క్రెటివిజమ్ అనే స్థితి ఏర్పడుతుంది. దీని వలన మెదడు వికసించదు.
  థైరాక్సిన్ స్రావకం వ్యక్తి యవ్వనదశలో ఏర్పడితే మిక్సోడిమా అనే స్థితి ఏర్పడతుంది.
  థైరాక్సిన్ స్రావకం తీవ్రంగా ఉండే వ్యక్తి ప్రభావశీలిగా అత్యాశాపరుడుగా కనబడతాడు.
- పార్శ్వఅవటు గ్రంధి : ఇది అవటు గ్రంధికి దగ్గరగా వుంటుంది.
  ఇది పారాథార్మోన్‌ను స్రవిస్తుంది.
  ఇది తక్కువైతే ఎముకలలో గట్టితనం ఏర్పడకపోవడం, ఎక్కువైతే కండరాలు ఉత్తేజపడి సంకోచ స్థితిలో ఉండటం జరుగుతుంది. దీనినే టిటాని స్థితి అంటారు.
- అధివృక్కగ్రంధి : ఇవి మూత్రపిండాలపై టోపిలా వుంటాయి.
  ఈ గ్రంధులు స్రవించే హార్మోనులలో ఎడ్రినాలిన్ ఒకటి.
  ఎడ్రినాలిన్ స్రావకం ఎక్కువైతే త్వరగా జననేంద్రియ వికాసం, అమ్మాయిలకు మీసాలు రావడం, పురుషుల వలే స్వరం బొంగురు కావడం జరుగుతుంది.
  దీనిని Fight or fight hormone అని కూడా అందురు.
- ముష్కాలు : ఇవి పురుషలైంగిక హార్మోనులను స్రవిస్తాయి. అవి టెస్టోస్టిరాన్లు, అండ్రోజనులు.
  ఇవి, ప్రాథమిక, గౌణలైంగిక లక్షణాలను ఉత్పత్తి చేస్తాయి.
  టెస్టోస్టిరాన్లు విడుదల కాకపోతే మగలక్షణాలు వృద్ధికావు. ఈ పరిస్థితిని నపుంసకత్వం అంటారు.
- స్త్రీ బీజకోశాలు : - ఇవి స్త్రీలైంగిక హార్మోనులను స్రవిస్తాయి. అవి ఈస్ట్రోజనులు, ప్రొజెస్టిరాన్,
  - ఇవి ప్రాథమిక గౌణలైంగిక లక్షణాలు కనబరుస్తాయి.
- క్లోమం (మిశ్రమ గ్రంధి) : దీనిలో కొంతభాగం నాళాలుగల గ్రంధి కొంతభాగాన్ని లాంగర్ హన్స్ పుటిక అనే నాళరహితంగా వుంటుంది.
  - లాంగర్ హన్స్ పుటిక స్రావకం రక్తంలో గ్లూకోజ్‌ను నియంత్రిస్తుంది.
- వ్యక్తి మూర్తిమత్వ నిర్మాణం పై ప్రభావం చూపే సాంఘిక, సాంస్కృతిక కారకాలు - కుటుంబం, పాఠశాల, సమాజం.

- వ్యక్తి నవజాత శిశువుగా ఉన్నపుడు అతని మొదటి పరిసరం - తల్లి సహచర్యం.
- కుటుంబం తరువాత వ్యక్తి మూర్తిమత్వం పై ప్రభావం చూపేది - పాఠశాల.

## 6. మానసిక ఆరోగ్యం

- మానసిక ఆరోగ్యానికి నిర్వచనాన్ని ఇచ్చినది - బెర్నార్డ్
- దెయ్యాలు, భూతాలు అనే నమ్మకాన్ని ఖండించి చికిత్సలో మానవతా దృక్పధంను ప్రవేశపెట్టినది - పీనల్
- మానసిక ఆరోగ్య ఉద్యమానికి మూలపురుషుడు - క్లిఫర్డ్ బీర్స్
- మానసిక చికిత్సాలయంలోని దారుణ పరిస్థితులను వర్ణిస్తూ ప్రచురించిన గ్రంధం - A Mind that found itself (1908).
- బీర్స్ కృషి ఫలితంగా 1909 లో స్థాపితమైన సంస్థ - National Committee for Mental Health.
- 1948లో ప్రపంచ మానసిక ఆరోగ్య ఫెడరేషన్ స్థాపించడం జరిగింది
- WHO, UNICEF లు మానసిక ఆరోగ్యం గురించి కృషిచేస్తున్నాయి.
- మానసిక ఆరోగ్యం లో మూడు అంశాలున్నాయి. 1. ధనాత్మక అంశం 2. నిరోధించే అంశం 3. రోగచికిత్స అంశం.
- ధనాత్మక అంశంలో అంటే సక్రమమైన మానసిక ఆరోగ్యం నెలకొల్పేందుకు కావలసిన పరిస్థితులు నెలకొల్పడం.
- నిరోధించే అంశం అంటే మానసికానరోగ్యాన్ని అరికట్టిదానిని జరుగకుండా చూడటం.
- మానసిక అనారోగ్యానికి రెండు కారణాలు వుంటాయి. అవి
  ఎ. ప్రోత్సాహించే కారణాలు - సక్రమమైన వ్యక్తిత్వం లోపించడం, భద్రత లోపించడం
  బి. పోగుచేసే కారణాలు - ఒక ప్రేమించే వ్యక్తిత్వం కోల్పోవడం, ఆర్థికంగా దెబ్బతినడం
- రోగనివారణ అనగా విషమ యోజనం ఏర్పడినపుడు సక్రమైన పద్ధతుల ద్వారా దాన్ని బాగుచేయడం.
- సక్రమమైన మానసిక ఆరోగ్యం గల వ్యక్తి లక్షణాలు - 1. సరైన శారీరకారోగ్యం 2. బావోద్రేక సమతౌల్యత 3. ఆరోగ్యవంతమైన ఆత్మభావన 4. మూర్తిమత్వ సంధానం 5.అనుగుణ్యత 6. ఆరోగ్యవంతమైన వ్యక్తిగత సంబంధాలు 7. ఆరోగ్యవంతమైన విషయనిష్టత 8. సామాజిక పరిపక్వత.

## 7. సర్దుబాటు - విషమయోజనం

**సర్దుబాటు :**

- సర్దుబాటు అంటే వ్యక్తి అవసరాలకు, వాటిని తృప్తి పరచడానికి మధ్య సమతుల్యత కలిగి ఉండటం.
- సర్దుబాటు అనేది జీవితాంతం జరిగే ప్రక్రియ
- అవసరాలు రెండు విధాలు - 1. ప్రాథమిక అవసరాలు - ఆహారం, నీరు, నిద్ర, విశ్రాంతి,
  2. గౌణ అవసరాలు - రక్షణ అవసరాలు, మమతానురాగాలు, గౌరవ అవసరాలు
- అవసరాలు వ్యక్తిలో ఉత్సుకతను కలిగిస్తాయి.
- ఉత్సుకత వల్ల వ్యక్తిలో చలనం కలుగుతుంది.
- ఉత్సుకత అనేది గమ్యం చేరడానికి తోడ్పడుతుంది
  అవసరాలు -------- ఉత్సుకత ----------------చలనం ---------------- గమ్యం చేరడం
  ఈ మొత్తం ప్రక్రియను ప్రేరణ వలయం అంటారు.
- చాప్లిన్ రచించిన డిక్షనీరీ ఆఫ్ సైకాలజీలో సర్దుబాటును రెండు రకాలుగా నిర్వచించారు.
  ఎ. ఆటంకాల నదిగమించి అవసరాలు తీర్చుకోవడానికి జీవికనబరచే కృత్యాలలో వైవిధ్యం
  బి. భౌతిక, సాంఘిక పరిసరాలతో సుహృద్భావం ఏర్పరచుకోవడానికి జీవి కనబరచే కృత్యాలలో వైవిధ్యం.

**విషమయోజం :**

- సర్దుబాటు సరిగా లేనపుడు విషమయోజనానికి దారి తీస్తుంది.
- విషమయోజనం గల వ్యక్తుల్లో అవధానంలోపిస్తుంది. న్యూనతాభావాలు ఏర్పడతాయి. విశ్రాంతి ఉండదు. నిద్రలేకపోవడం, గోళ్లు కొరుక్కోవడం, మొ॥ లక్షణాలు వుంటాయి.
- విద్యార్థులకు శిక్ష, బహుమతుల ద్వారా సక్రమమైన ప్రవర్తనను నెలకొల్పుకొనేటట్లు చూడాలి
- ప్రవర్తనా సమస్యలు గల శిశువులను సమగ్ర అధ్యయనం ద్వారా పరిశీలించి తగు నివారణ చర్యలను తీసుకోవాలి.

## 8. రక్షణ తంత్రాలు

- ఇవి అచేతన ప్రేరణా సిద్ధాంతంనకు సంబంధించినవి.
- వ్యక్తులు కుంఠనం వల్ల ఏర్పడిన వ్యాకుల్యతను తగ్గించుకునేందుకు ఉపయోగించే పద్ధతులను రక్షణతంత్రాలు అంటారు.
- ఇవి అచేతన ప్రక్రియలు.
- వీటిని ప్రతిపాదించిన సిగ్మండ్ ఫ్రాయిడ్
- ఇవి వ్యక్తి అహాంను రక్షించి ఉపశమనం కలిగిస్తాయి.

1. ఉదాత్తీకరణం : తీరని కోర్కెలను ప్రత్యామ్నాయ కార్యాకలాపాల ద్వారా తీర్చుకోవడాన్ని ఉదాత్తీకరణం అందురు. సహజంగా ఉండే ప్రచోదనాలను అణచివేసి సమాజాంగీకార లక్ష్యం వైపు మరలించటం జరుగును. ఉదా: ప్రేమలో విఫలం అయిన వ్యక్తి పాటలు పాడి సంతోషపడటం.
2. నిరాకరించుట : ఇది చాలా పురాతనమైన రక్షణ తంత్రం. ఇందులో వ్యక్తి సహించలేని వాస్తవాన్ని అది వాస్తవం కాదని నిరాకరిస్తాడు ఉదా : ఒక వ్యక్తికి తాను అమితంగా ఇష్టపడే స్నేహితుడు చనిపోయాడని చేప్తే ఆ వార్త వినలేక ఉట్టిదేనని కొట్టిపారేస్తాడు.
3. ప్రతిచర్యను రూపొందించుట : అభిలషణీయం కాని ఇతర వ్యక్తి ఉద్దేశాన్ని, అలవాట్లను, వైఖర్లును ఎదుర్కోవడానికి వ్యక్తి ఆడేనాటకం ఇది. ఉదా: ఎదుటి వ్యక్తిని అతని మార్గంలోనే వెళ్ళి మన మార్గం లోనికి తీసుకురావడం.
4. ఉపసంహరణం : వ్యక్తి తనకు వ్యతిరేక ఫలితం వస్తుందన భావించేటప్పుడు ఆ పనికి దూరంగా ఉండటాన్ని ఉపసంహరణ అందురు. ఉదా: పరీక్షకు సరిగా చదవని విద్యార్థి పరీక్ష రాయకుండా తప్పించుకోవడం
5. హేతువాద వితరణ : దీన్ని సమర్ధించి చెప్పకోవడమని పేర్కొంటారు. మనం చేసే పనులను సహేతుకంగా సమర్థించుకోవడం. నక్క ద్రాక్షపళ్లు కథ దీనికి ఉదాహరణ. అంటే అందని పండ్లు పుల్లన. వ్యక్తి తాను చేసిన న్యాయబద్ధం కాని పనులకు సమాజం ఆమోదించే ధోరణిలో కారాణాలు చెప్పడం. తెలివితేటలు తక్కువగా ఉన్న విద్యార్థి ఈ పోటీ ప్రపంచంలో చదవడం ఇష్టంలేదని చెప్పడం.
6. విస్థాపనం : ఒక వ్యక్తి తన కోపతాపాలను, కుంఠనాలను ఇతర వ్యక్తులపై చూపించడాన్ని విస్థాపనం అంటారు. ఉదా: అధికారి చేత చీవాట్లు తిన్న ఉద్యోగి గృహంలో తన భార్యపై కోపాన్ని చూపించడం విస్థాపనం కింద వస్తుంది. అత్త మీద కోపం దుత్త మీద చూపించడం దీని కిందకే వస్తుంది.
7. ప్రక్షేపణం : ఇక్కడ ఒక వ్యక్తి తనలోని ప్రేరణ, సంఘర్షణలను, ఉద్వేగాలను ఇతర వ్యక్తులకు ఆపాదిస్తాడు. ఉదా : ఒక వ్యక్తి అవినీతిపరుడైతే అతను ప్రపంచంలోనివారంతా అవినీతి పరులని పేర్కొంటాడు. ఆడలేక మద్దెల ఓడె అనే సామెత దీనికి సంబంధించినది. అధ్యాపకులు పాక్షిక బుద్దే తాను తప్పడానికి కారణమని చెప్పడం. వ్యక్తి లోపాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఎదుటివాని లోపాలను భూతద్దంలో చూపించడం.
8. దమనం : విచారకరమైన విషయాలను, అనంగీకారమైన విషయాలను, వ్యాకులతతో కూడిన విషయాలను వ్యక్తి

అచేతన మనస్సులోకి పంపి ఉపశమనం పొందడాన్ని దమనంగా చెప్పవచ్చు. అలా అచేతనం లోకి పంపబడ్డ విషయాలు చేతనంలోకి రావాలనుకుంటాయి. ఇవి కలల ద్వారా మానసిక వ్యాధుల ద్వారా బయల్పడుతాయి.

9. స్వైర్యకల్పన : పగటి కలలు కనడం ఒక రక్షణ తంత్రం. ఇక్కడ వ్యక్తి ఊహాలోకంలో విహరిస్తాడు. ఇది ఎక్కువగా ఉపయోగించనపుడు అనర్ధదాయకమవుతుంది.

10. పరిహారం : ఒక విషయంలో రాణించలేని వ్యక్తి ప్రత్యామ్నాయాన్ని ఎంచుకోవడం. ఉదా: చదువులో రాణించలేని విద్యార్ధి ఆటలలో ఉన్నత స్థానమాక్రమించుకొని పరిహారం చేసుకుంటాడు. కోడిరామూర్తి అనే ప్రపంచ ప్రసిద్ధమల్లయోధుడు చిన్నతనంలో అమిత బలహీనంగా ఉండేవాడు. అతను పరిహారం ద్వారా సుప్రసిద్ధ మల్లయోధుడైనాడు. పేదరికంలో ఉన్న నిరక్షరాస్యుడైన తండ్రి తమ పిల్లలకు ఉన్నతమైన చదువులు చెప్పించడానికి ప్రయత్నించడం.

11. ప్రతిగమనం : ఒక్కొక్కసారి కుంఠనం చెందిన వ్యక్తులు పెద్దవారైన చిన్న పిల్లలాగా ప్రవరిస్తారు. 20 సంవత్సరాల వ్యక్తి రెండు సంవత్సరాల బాలుడిలాగా ప్రవర్తించడం. దీన్ని ప్రతిగమనమంటారు. నూతన వధువు తరుచూ పుట్టింటికి రావడం దీనికిందకు వస్తుంది.

12. తాదాత్మీకరణం : తాను సాధించలేని పనిని తనవారు సాధించినపుడు తానే సాధించినట్లు సంతృప్తి చెందడాన్ని తాదాత్మీకరణం అంటారు. ఉదా : ఒక తండ్రి తాను అధికారి కాలేకపోయినా తన కుమారుడుగాని, కుమార్తెగాని దాన్ని సాధిస్తే, తానే దాన్ని సాధించినట్లు సంతృప్తి చెందడం.

## 9. సంఘర్షణలు

- "రెండు విరుద్ధ కోరికల మధ్య ఏర్పడే తన్యత వల్ల కలిగే భాదాకర ఉద్వేగ స్థితే సంఘర్షణ" - డగ్లస్, హలెండ్
- సంఘర్షణ రకాలు : కర్ట్ లెవిన్ ప్రకారం సంఘర్షణ నాలుగు రకాలు

1. ఉపగమ - ఉపగమ సంఘర్షణ : రెండు ఆకర్షణీయమనైన లక్ష్యాలమధ్య ఎన్నిక జరగవలసివచ్చినప్పుడు ఉపగమ - ఉపగమ సంఘర్షణ ఏర్పడుతుంది. పరీక్షలలో రెండు తెలిసిన జవాబులు ఈ విధమైన సంఘర్షణకు గురిచేస్తుంది.

   తెలిసిన జవాబు + + తెలిసిన జవాబు

2. పరిహార - పరిహార సంఘర్షణ : రెండు ఆకర్షణీయం కాని లక్ష్యాల మధ్య ఎన్నిక తప్పని సరి అవుతుంది. పరీక్షలో రెండూ తెలియని జవాబుల మధ్య ఏదో ఒకటి తప్పనిసరిగా రాయవలసిన వచ్చినప్పుడు ఈ సంఘర్షణ కలుగుతుంది.

   తెలియని జవాబు - - తెలియని జవాబు

3. ఉపగమ - పరిహార సంఘర్షణ : ఒక ఆకర్షణీయమైన, ఇంకొక ఆకర్షనీయంకాని లక్ష్యాల మధ్య ఎన్నిక జరగాల్సి ఉంటుంది. పిల్లవాడు చెట్టు ఎక్కి పండు కోయాలనుకుంటాడు. అదే సమయంలో చెట్టు ఎక్కితే పడతామోనని భయం ఉంటుంది. ఇది ఉపగమ పరిహార సంఘర్షణ.

   చెట్టు మీద పండు కావాలి + - కింద పడతాననే భయం

4. ద్విఉపగమ - పరిహార సంఘర్షణ : రెండు లేదా అనేక లక్ష్యాలమధ్య అనుకూల, ప్రతికూల విషయాలుండటం. దూర ప్రదేశంలో ఎక్కువ వేనంతో మంచి ఉద్యోగం లేదా దగ్గరలో తక్కువ వేతనంతో ఉద్యోగం.

   వేతనం ఎక్కువ + - వేతనం తక్కువ
   దూరం - + దగ్గర

# VII

# మార్గదర్శకత్వం - మంత్రణం

డి.యస్.సి. సైకాలజీ విభాగంలో ఈ పాఠ్యాంశానికి సంబంధించి 1 నుండి 2 ప్రశ్నలు వస్తున్నాయి. ఈ పాఠ్యాంశంను 2 అంశాలుగా విభజించి వివరించడం జరిగింది.

1. మార్గదర్శకత్వం
2. మంత్రణం

## 1. మార్గదర్శకత్వం

- వ్యక్తితాను ఎదుర్కొన్న సమస్యలను తనకుతాను సాధించలేక కుంఠనానికి లోనయ్యే సమయంలో మార్గదర్శకత్వం కావాలి.
- వ్యక్తికి దిశా నిర్దేశకం చెప్పేది - మార్గదర్శకత్వం
- వ్యక్తి తన ప్రజ్ఞను, శక్తి సామర్థ్యాలను, మూర్తిమత్వాంశాలను, భావోద్వేకాలను మొ॥ సరిగా అర్థం చేసుకొని వాటిని సక్రమంగా వినియోగించుకోవడానికి మార్గదర్శకత్వం తోడ్పడుతుంది.
- మార్గదర్శకత్వమనేది సరియైన నిర్ణయాలు తీసుకోవడానికి, సర్దుబాటు సక్రమంగా చేసుకోవడానికి దోహదం చేసే చర్య.
- మార్శదర్శకత్వం వ్యక్తికి తనకై తాను "సమస్యా పరిష్కార మార్గం" తెలుసుకోవడానికి దోహదం చేస్తుంది.
- వ్యక్తిని "ఆత్మనిర్దేశకుడుగా" తయారుచేయునది - మార్గదర్శకత్వం.
- మార్గదర్శకత్వమంటే వ్యక్తి తనను తాను, తన ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి తోడ్పడే చర్య - షెర్జర్, స్టోన్.

**మార్గదర్శకత్వం - నమూనాలు :**

- మార్గదర్శకత్వము లో మూడు నమూనాలను పేర్కొన్నది - ఆల్‌పోర్ట్
  1. మనిషి ప్రతిస్పందించే జీవి. ఈ నమూనా ప్రకారం మనిషి ప్రవర్తనను S-R బంధం ద్వారా విశదపరచవచ్చు. ప్రకృతి వాదం, ప్రవర్తనావాదం ఈ నమూనా కింద వస్తాయి.
  2. రెండో నమూనా ఏమంటే మనిషిలో చాలా లోతైన ప్రతిస్పందన వుంటుంది. దీనికింద మనోవిశ్లేషణ వాదం వస్తుంది.
  3. మూడో నమూనా ప్రకారం మనిషి ఇంకా తయారువుతునే వుంటాడు. మాస్లో, రోజర్స్ తదితరులు ఈ తెగ కింద వస్తారు. ఈ అభిప్రాయం ప్రకారం సాంస్కృతిక, సాంఘిక, మతపరమైన విషయాలకు ప్రాముఖ్యత నివ్వాలి" వ్యక్తి సమర్థతకు ప్రాముఖ్యతనివ్వాలి.

**మార్గదర్శకత్వం - రకాలు :**

1. విద్యావిషయక మార్గదర్శకత్వం : దీని ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థుల అభిరుచులకు, ప్రజ్ఞకు, సామార్థ్యాలకు సరిపోయే కోర్సులను, పాఠశాలను ఎన్నుకోవడంలో సహాయపడటం.
   విద్యామార్గదర్శకత్వ మంటే వ్యక్తి జ్ఞానాభివృద్ధికి దోహదం చేసే చేతనాత్మక ప్రయత్నం ఇది బోధన లేదా అభ్యసనానికి సంబంధించినది - బ్రెవర్
2. ఔద్యోగిక మార్గదర్శకత్వం : ఔద్యోగిక మార్గదర్శకత్వమనే చర్య వ్యక్తి ఉద్యోగం ఎన్నుకోవడానికి, దానికి సిద్ధమవడానికి, దానిలో ప్రవేశించి పురోగమించడానికి దోహదపడుతుంది - అమెరికాలోని జాతీయ ఔద్యోగిక మార్గదర్శకత్వ సంఘం
   - వ్యక్తిలో ఉద్యోగ సంతృప్తి లోపించినపుడు.
   - వ్యక్తి ఉద్యోగంలో ఎక్కువగా నిలకడగా పనిచేయలేకపోయినపుడు
   - సంస్థలోని ఇతర వ్యక్తులతో సరైన సంబంధాలు నెలకొల్పలేకపోయినపుడు
   - విధి నిర్వహణలో సంఘర్షణకు లోనైనపుడు ఔద్యోగిమార్గదర్శకత్వం అవసరమౌతుంది.
3. వ్యక్తిగత మార్గదర్శకత్వం :
   - వ్యక్తిగత సమస్యలైన చదువు మీద దృష్టి నిలవకపోవడం, మానసిక ప్రశాంతత లోపించడం, పాఠశాలపై ఏకాగ్రత చూపలేకపోవడం మొదలైనవి.
   - కుటుంబ సమస్యలైన ఆర్థిక సమస్యలు మొదలైనవి
   - వైవాహిక సమస్యలైన సహధర్మచారులను ఎన్నుకోవడం, వివాహ జీవితం అన్యోన్యంగా జరపడం మొ॥నవి పై సమస్యలకు వ్యక్తిగత మార్గదర్శకత్వం అవసరమౌతుంది.

- వ్యక్తి కుంఠనానికి లోనయ్యేటప్పుడు అతనికి అవసరమయ్యేది మార్గదర్శకత్వం మూర్తిమత్వ సమస్యలతో సతమతమయ్యేటప్పుడు అతనికి అవసరమయ్యేది - మంత్రణం.

**2. మంత్రణం**

- మంత్రణం అనేది మార్గదర్శకత్వంలో ఒక సలహా ప్రక్రియ.
- సలహాలకు ప్రాధాన్యతనిచ్చే మార్గదర్శికత్వానికి మంత్రణం అని పేరు.
- వ్యక్తి బాధ్యతతో వ్యవహరించే తన సమస్యకు పరిష్కారాన్ని తాను ఏర్పరచుకున్నందుకు కౌన్సిలింగ్ దోహదం చేస్తుంది.
- కౌన్సిలింగ్ లో మూర్తిమత్వంలో కొంతమార్పు కల్పించి, వ్యక్తి లో సక్రమమైన సర్దుబాటు సాధ్యపడేటట్లు చేస్తారు.
- ఒక వ్యక్తి మూర్తిమత్వం సమస్యలతో వచ్చినపుడు ఆ వ్యక్తి మూర్తిమత్వంలో కొంతమార్పు కలిగేటట్లు చేసి అతను ఘర్షణలు లేకుండా, తన్యతలు లేకుండా, సక్రమమైన సర్దుబాటు పొందేటట్టు చూడటం కౌన్సిలింగ్‌లో చేయవలసిన పని.
- కౌన్సిలింగ్‌పై మనోవిశ్లేషణం ప్రభావం పడి మూర్తిమత్వం పునర్వ్యవస్థీకరణ సాధించడానికి ప్రయత్నించడం జరుగుతుంది.
- పెపిన్స్కీ అండ్ పెపిన్స్కీ ప్రకారం కౌన్సిలింగ్ మూడు విషయాలుంటాయి.
  1. కౌన్సిలీ, కౌన్సలర్ మధ్య జరిగే వ్యతిచర్య
  2. అది ఒక వ్యక్తి సంబంధమైన పరిస్థితిలో జరుగుతుంది.
  3. అది కౌన్సిలీ ప్రవర్తనలో మార్పుకు దారి తీస్తుంది.
- కౌన్సిలింగ్ చేసే విధానాలు : మూడు

  1. నిర్దేశిక కౌన్సిలింగ్ :
  - సమస్యా కేంద్రీకృత మంత్రణం
  - దీనిలో కౌన్సిలర్ ప్రముఖ స్థానం ఆక్రమిస్తాడు.
  - కౌన్సిలింగ్ చేసేటప్పుడు కౌన్సిలర్ తన అభిప్రాయాలను, ఆలోచనలను, సలహాలమ స్వేచ్ఛగా బహిర్గతం చేస్తాడు.
  - ఇక్కడ సహాయార్థి (కౌన్సిలీ) కి స్వేచ్ఛగా తన సమస్యలను చర్చించే అవకాశం వుండదు.
  - దీనిని ప్రవేశ పెట్టినది - విలియం సన్, డార్లీ
  - ఇది కౌన్సిలర్ నిర్దేశిమైన కౌన్సిలింగ్
  - సమస్యకు ఎక్కువగా ప్రాముఖ్యత యివ్వబడుతుంది.
  - కౌన్సిలర్ నిర్దేశిమైన కౌన్సిలింగ్
- సమస్యకు ఎక్కువగా ప్రాముఖ్యత యివ్వబడుతుంది.
- కౌన్సిలర్ కు శ్రేష్టమైన తర్ఫీదు, అనుభవం కలిగి వుంటుంది.
- తగువైన దృక్పథం లేదా కౌన్సిలీ తన సమస్యకు పరిష్కారం కనుకోకలేకపోతాడు.
- సమస్యా పరిష్కారం ద్వారా కౌన్సిలింగ్ ఉద్దేశం నెరవేరుతుంది.
- పరిష్కారం ద్వారా కౌన్సిలింగ్ ఉద్దేశం నెరవేరుతుంది.

2. అనిర్దేశిక కౌన్సిలింగ్ :

- దీనిని ప్రవేశపెట్టినది - కార్ల్‌రోజర్స్
- ఈ విధానంలో కౌన్సిలీ ప్రముఖ స్థానమాక్రమిస్తాడు.
- మంత్రణం కోసం వచ్చిన వ్యక్తికి తన సమస్యను పరిష్కరించుకోవడనాకి అవసరమైన ప్రజ్ఞ, ఆలోచన, శక్తి, సామర్థ్యాలు వుంటాయని తన సమస్యను తానే పరిష్కారం చేసుకుంటాడని కౌన్సిలర్ భావిస్తాడు.

- దీనిని సహాయార్థి కేంద్రీకృత కౌన్సిలింగ్ అంటారు.
- కౌన్సిలీ ఒక నిర్దేశకుడు గా మాత్రం వ్యవహారిస్తాడు.
- కౌన్సిలీ నిర్ణయం తానే స్వతహాగా తీసుకొని తన సమస్యను తానే పరిష్కరించుకుంటాడు.
- ఇక్కడ కౌన్సిలర్ ఒక నిర్దేశకుడు గా మాత్రం వ్యవహారిస్తాడు.
- అవకాశమిస్తే కౌన్సిలీ తన సమస్యకు తానే పరిష్కారం కనుక్కొనగలుగుతాడు.
- ఇక్కడ కౌన్సిలీకి స్వతంత్రంగా వ్యవహారించడానికి పరిస్థితులు కల్పించాలి.

3. శ్రేష్ఠగ్రహణ కౌన్సిలింగ్ :

- దీనినే మిశ్రమ లేదా దార్శనిక కౌన్సిలింగ్ అని కూడా అందురు.
- దీనిని ప్రతిపాదించినది - ఎఫ్.సి.థార్న్
- ఈ రకం కౌన్సిలింగ్‌లో వివిధ రకాలైన మంత్రణాల నుంచి మంచి విషయాలను గ్రహించి వాటిని అమలు చేస్తారు.
- గ్రహించిన విషయాలు మంత్రాణార్థి మూర్తిమత్వాన్ని బట్టి అతని సమస్యను గ్రహిస్తారు.
- ఈ విధానం విషయాలు మంత్రాణార్థి మూర్తిమత్వాన్ని బట్టి అతని సమస్యను గ్రహిస్తారు.
  కౌన్సిలింగ్ కు ఉపయోగించే సాధనాలు - పరిపృచ్ఛ, మనోవైజ్ఞానికి పరీక్షలు, నిర్ధారణమాపనలు.
- "సమస్యలతో సతమతమవుతున్న వ్యక్తికి, అనుభవం శిక్షణ గల వ్యక్తికి మధ్య జరిగే ప్రతిచర్యే కౌన్సిలింగ్" - మెకన్లీ

## గ్రంధాలు - శాస్త్రవేత్తలు

| గ్రంధం పేరు | శాస్త్రవేత్త పేరు | గ్రంధం పేరు | శాస్త్రవేత్త పేరు |
|---|---|---|---|
| డి అనియో, పార్వతురాలియా, ఎథిక్స్, పాలిటిక్స్ | అరిస్టాటిల్ | Democracy and Education | జాన్.యస్.డ్యూయి |
| ఎమిలీ, సోషల్ కాంట్రాక్ట్ | రూసో | ఇంక్వయిరీ ఇన్ టు ది హ్యూమన్ ఫాకల్టీ అండ్ ఇట్స్ డెవలప్‌మెంట్ | గాల్టన్ |
| An evening of a Hermit | పెస్టాలజీ | మెంటల్ టెస్ట్ అండ్ మెజర్‌మెంట్ | జె.మెకిన్ కాటిల్ |
| మనోవిజ్ఞాన సూత్రాలు | విలియం జేమ్స్ | మెజర్‌మెంట్ ఆఫ్ ఇంటలిజెన్స్ | ఎడ్వర్డ్.ఎల్.థార్న్‌డైక్ |
| Behaviour : An Introduction to comparative Psychology | జె.బి. వాట్సన్ | A mind that found itself | క్లిపర్డ్ బీర్స్ |
| ఇంటర్ ప్రిటేషన్ ఆఫ్ డ్రీమ్స్ | సిగ్మండ్ ఫ్రాయిడ్ | ఎబిలిటీస్ ఆఫ్ మెన్ | స్పియర్‌మెన్ |
| The Psychology of Learning and Instruction | డిస్సికో, క్రాఫర్డ్ | ప్రాథమిక మానసిక సామర్థ్యాలు | థర్‌స్టన్ |
| ఆన్ మెమొరి | ఎబ్బింగాన్ | డిక్షనరీ ఆఫ్ సైకాలజీ | జె-పి. చాప్లిన్ |
| | | The content of children mind | స్టాన్లీ హాల్ |
| | | హెరిడిటరి జీనియస్ | గాల్టన్. |

# VIII

# సాంఖ్యక శాస్త్రం

డి.యస్.సి. సైకాలజీ విభాగంలో ఈ పాఠ్యాంశానికి సంబంధించి 4 నుండి 5 ప్రశ్నలు వస్తున్నాయి. ఈ పాఠ్యాంశంను 7 అంశాలుగా విభజించి వివరించడం జరిగింది.

1. పరిచయం
2. విద్యా పరిశోధనలు - రకాలు
3. సాంఖ్యక శాస్త్రం
4. కేంద్రీయ ప్రవృత్తి మానాలు
5. చరశీలతా మానాలు
6. సహసంబంధం
7. రేఖాపటాలు

## 1. పరిచయం

- పరిశీలనలలో తార్కిక పద్ధతులను ఉపయోగించడాన్ని శాస్త్రీయ పద్ధతి అంటారు.
- గ్రీకుదేశస్తుడు అరిస్టాటిల్ తన తార్కిక పద్ధతి ద్వారా శాస్త్రీయపద్ధతి వ్యవస్థాపనకు నాంది పలికారు.
- శాస్త్రీయ పద్ధతుల్లో రెండు పద్ధతులు వున్నాయి. అవి 1. నిగమన 2. ఆగమన
- నిమగన పద్ధతిలో సాధారణీకరణం నుండి ప్రత్యేకీకరణంనకు వెళ్తారు. ఉదా : త్రిభుజం లో మూడు కోణాల మొత్తం $180^0$ అనే ఒక సాధారణీకరణను తీసుకుని, దానిని నిరూపించుటకు అనేక రకాలైన త్రిభుజాలను తీసుకోవడం. (మార్పుకు వీలుంటుంది)
- అనేక ఉదాహరణలు గమనించి వాటి ఆధారంగా సాధారణీకరణం నిర్మించే విధానాన్ని ఆగమనాత్మక పద్ధతి అందురు. ఉదా : అనేకరములైన త్రిభుజాలు పరిశీలించి చివరకు ఏ త్రిభుజంలో మూడు కోణాల మొత్తం $180^0$ అని సాధారణీకరించడం (మార్పుకు వీలుండదు)
- ఆగమన, నిగమన, పద్ధతులను సమన్వయంచేసినది - చార్లెస్ డార్విన్
- ఆగమనాత్మక పద్ధతిని ప్రతిపాదించినది - సర్ ఫ్రాన్సిస్ బేకన్
- ప్రయోగాత్మక విజ్ఞానానికి దోహదం చేసిన పద్ధతి - అగమనాత్మక పద్ధతి
- డార్విన్ ప్రకారం ముందు అగమన పద్ధతి, తరువాత నిగమన పద్ధతులను ఉపయోగించాలి.
- శాస్త్రీయ పద్ధతి యొక్క సోపానాలు - 1. సమస్యను గుర్తించడం 2. సమస్యను నిర్వచించడం.
  3. పరికల్పనను రూపొందించడం 4. దత్తాంశాలను సేకరించడం 5. సాంఖ్యకంగా వాటిని విశ్లేషించడం.
  6. నిర్ధారణకు రావడం 7. పరికల్పనలను ఆమోదించడం లేదా తిరస్కరించడం.
- శాస్త్రీయ పద్ధతినే పరిశోధన అని కూడా అంటారు.
- మనోవిజ్ఞాన శాస్త్రంలో విషయ సేకరణకు ఉపయోగించు పద్ధతి - శాస్త్రీయ పద్ధతి లేదా పరిశోధన

## 2. విద్యా పరిశోధన - రకాలు

- జాన్ డబ్ల్యూ బెస్ట్ విద్యా విషయక పరిశోధనలను మూడు రకాలుగా వివరించాడు.
  1. చారిత్రక పరిశోధన 2. వర్ణనాత్మక పరిశోధన 3. ప్రయోగాత్మక పరిశోధన
- చారిత్రక పరిశోధన - ఇది గతించిన వాస్తవాలను అన్వేషించడంలో ఉపయోగపడుతుంది.
- చారిత్రక పరిశోధనలో దత్తాంశాలను సేకరణకు రెండు విధానాలు గుర్తించవచ్చు.
  1. ప్రాథమిక మూలాలు 2. గౌణ మూలాలు
- ప్రాథమిక మూలాలు అంటే ఆయా చారిత్రక వాస్తవాలకు నేరుగా సంబంధమున్న వస్తువులు, వ్యక్తి లేదా వ్యక్తులు వారి, స్వీయానుభవాలు, అప్పటి అవశేషాలు, చిత్ర పటాలు, రచనలు, కళాఖండాలు, భవనాలు మొదలగునవి.
- ఒక ప్రత్యక్ష సాక్షి లేదా వ్యాఖ్యాత యొక్క కథనాన్ని మరొకరు నమోదు చేస్తే లభించే దత్తాంశాలను గౌణమూలాలుఅందురు.
- ఇప్పటి స్థితి ఏమిటో వర్ణించి, వాఖ్యానించే పరిశోధననే వర్ణనాత్మక పరిశోధన అందురు.
- వర్ణనాత్మక పరిశోధనలో రకాలు 1. కేస్ స్టడీ 2. సర్వే పద్ధతి ఇది వర్తమాన కాలానికి చెందినది.
- జాగ్రత్తగా నియంత్రించిన పరిస్థితుల్లో ఏమి జరుగుతుందో అనే పరిశీలించే ఫలితాలను విశ్లేషణ పూర్వకంగా వర్ణించడాన్ని ప్రయోగాత్మక పద్ధతి అంటారు. అత్యంత విశ్వసనీయమైనది, సప్రమాణత కలది, ప్రయోగాత్మక పద్ధతి.
- ప్రయోగాత్మక పరిశోధన జాన్ స్టూవర్ట్ మిల్ ప్రతిపాదించిన ఏకచర నియమం మీద ఆధారపడి వుంటుంది.
- ఏ రెండు స్థితులైన అన్ని విధాలా ఒకటిగా ఉండే, అందులో ఒకదానికి మూలకం కలపడం వలన గాని, తీసివేయడం వలన గాని, కలపడం వలన గాని జరిగిందని చెప్పడాన్ని ఏకచర నియమం అందురు.

**చర్యాత్మక పరిశోధన :**

- నిత్య జీవితంలో సమస్యల గురించిన అన్వేషణయే చర్యాత్మక పరిశోధన.
- ఉపాధ్యాయులు, పర్యవేక్షకులు, పరిపాలకులు మొదలైన వారు తాము చేస్తున్న పనిని తామే పరీక్షించుకోవడానికి ఉపయోగించు పద్ధతి - చర్యాత్మక పరిశోధన (కార్యాత్మక పరిశోధన).
- Action Reasearch అను పుస్తకాన్ని రచించినది - స్టీఫెన్ కొరె.
- Action Reasearch కు నిర్వచనాన్ని ఇచ్చినది - స్టీఫెన్ కొరె.
- చర్యాత్మక పరిశోధనలో ముఖ్యాంశాలను పేర్కొన్నది - స్పిప్పిన్ కెమ్మిస్.
- చర్యాత్మక పరిశోధన సర్పిలను రూపొందించింది - స్పిప్పిన్ కెమ్మిస్.

**మౌలిక పరిశోధన, చర్యాత్మక పరిశోధనల మధ్య భేదాలు :**

| మౌలిక పరిశోధన | చర్యాత్మక పరిశోధన |
|---|---|
| 1. జ్ఞానాంశాలను పరిశీలిస్తారు. | 1. ప్రత్యక్షంగా ఉన్న సమస్యల మీద కేంద్రీకరిస్తారు. |
| 2. సూత్రాలు, సిద్ధాంతాలు రూపొందించడం జరుగుతుంది. | 2. సూత్రాలు, సిద్ధాంతాలు రూపొందించబడవు. |
| 3. ఫలితాలు ఉపయోగపడవచ్చు లేదా ఉపయోగ పడకపోవచ్చు. | 3. ఫలితాలు స్థానిక ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగపడతాయి. |
| 4. సాధారణీకరించడం జరుగుతుంది. | 4. సాధారణీకరించడం జరగదు. |
| 5. అన్వేషణా పద్ధతులు చాలా తీవ్రస్థాయిలో ఉంటాయి. | 5. అన్వేషణా పద్ధతులు చాలా సమ్మతగా ఉంటాయి. |
| 6. పద్ధతులను, పరికల్పనలను మార్చుకోవడానికి వీలులేదు. | 6. పద్ధతులను, పరికల్పనలను మార్చుకోవచ్చు. |
| 7. ప్రతిచయనాలను (Action) జాగ్రత్తగా ఎంచుకుంటారు. | 7. తరగతి గదిలోని విద్యార్థులే ప్రతిచయనాలుగా ఉంటారు. |

## 3. సాంఖ్యక శాస్త్రం

- శాస్త్రీయ పద్ధతులను ఉపయోగించి ఏదైనా విషయానికి సంబంధించిన దత్తాంశాలను సేకరించి, వర్గీకరించి, సంక్షిప్త వివరణతో విశ్లేషణ చేసి రాబట్టిన ఫలితాలను ఉపయోగించి ఖచ్చితమైన నిర్ణయాలను సాధించడమే సాంఖ్యకశాస్త్రం పని.
- "స్టాటస్టిక్స్" అన్న పదం "స్టాటస్" అనే లాటిన్ పదం నుంచి, "స్టాటిస్టా" అనే ఇటాలియన్ పదం నుంచి, "స్టాటిస్టిక్" అనే గ్రీకు పదం నుంచి ఉత్పన్నమైనది. ఈ పదాలకు "రాజ్యం" అని అర్థం.
- సాంఖ్యకశాస్త్ర పితామహుడు - సర్ రొనాల్డ్ ఎ. ఫిషర్.
- సేకరించిన సమాచారాన్ని పట్టిక రూపంలోగాని, చిత్రరూపంలోగాని ప్రదర్శించడాన్ని దత్తాంశ ప్రదర్శన అందురు.
- సేకరించిన దత్తాంశాలను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి
  1. దత్తాంశంలోని గణాంకాలు పౌనఃపున్య విభజన పట్టిక రూపంలో కాక విడివిడిగా ఉంటే అట్టి దత్తాంశాన్ని అవర్గీకృత దత్తాంశం అందురు.
  2. దత్తాంశంలోని గణాంకాలను పౌనఃపున్య విభజన పట్టిక రూపంలో అమరిస్తే అట్టి దత్తాంశాన్ని వర్గీకృత దత్తాంశం అంటారు.
- దత్తాంశంలోని సంఖ్య దత్తసంఖ్యల స్వభావాన్ని బట్టి సంఖ్యలను రెండు రకాలైన శ్రేణులుగా విభజించారు. అవి :
  1. పూర్ణసంఖ్యలలో మాత్రం చెప్పగల సంఖ్యలను విరళ శ్రేణులు అంటారు. ( ఒక దత్తాంశంలోని చరరాశులు కొన్ని నిశ్చిత సంఖ్యలను మాత్రమే తీసుకోగలిగితే అలాంటి చలరాశులతో ఏర్పడే శ్రేణులను విరళశ్రేణులు అంటారు.
     ఉదా : 72, 61, 53, ........

2. ఒక సాంత్యతరేఖ మీద సంఖ్యాక్రమాన్ని ఏ అంతస్తుకైనా విభాగించగలిగినపుడు అందలి స్టక్కీ పరంపరను అవిరళ శ్రేణులు అంటారు. ఉదా : 130.5, 130.7, .........

- గణాంకాల్ని క్రమపరచడానికి ఉపయోగించు పద్ధతులలో కోటీకరిండం ఒకటి.
- దత్తాంశ నిర్వహణలో రెండు ప్రాథమిక విధానాలు ఉన్నాయి. అవి
  1. వరుస క్రమంలో పేర్చడం : పెద్ద విలువలను మొదటఇ తరువాత చిన్నవిలువలను వరుసగా పేర్చడం
  2. గణన చిహ్న పద్ధతి : గణనలో ప్రతిగణాంకాన్ని ఎంతమంది సాధించారో లెక్కించి వాటిని సంఖ్యారూపంలో రాస్తే దాన్ని ఆ గణాంక పౌనఃపున్యం అంటారు.
- పౌనఃపున్య పట్టిక తయారుచేయడంలో మొదటి సోపానం - వ్యాప్తిని కనుక్కోవడం
- వ్యాప్తిని ఆధారంగా తరగతి అంతరాల సంఖ్యను నిర్ణయిస్తారు.
- ఆరోహణ క్రమంలో తరగతి అంతరాలు ఉంటే రేఖా చిత్రాలు గీయడం సులభమవుతుంది.
- సాంఖ్యకీయ శాస్త్రంలో అతి ముఖ్యమైన పద్ధతులు మూడు. అవి :
  1. కేంద్రీయ ప్రవత్తి మానాలు 2. చరశీలతా మానాలు (విచలనాలు) 3. సహసంబంధ గుణకం

## 4. కేంద్రీయ ప్రవృత్తి మానాలు

- స్కేలు మధ్య భాగంలో ఏదో ఒక విలువ వద్ద ఎక్కువ గణాంకాలు కేంద్రీకృతమవడాన్ని కేంద్రీయ ప్రవృత్తి అంటారు. దాన్ని గుర్తించే ప్రక్రియను కేంద్రీయ ప్రవృత్తిమానం అంటారు.
- ముఖ్యమైన కేంద్రీయ ప్రవృత్తి మానాలు మూడు - అవి : 1. అంకమధ్యమం 2. మాధ్యమికం 3. బాహుళకం
- కేంద్రీయ ప్రవృత్తి మానాలు గణాంకాల సమూహానికి ప్రాతినిధ్యం వహిస్తాయి.

అంకమధ్యమం :

- సేకరించిన గణాంకాలన్నిటిని కూడి, వాటి సంఖ్యతో భాగించగా వచ్చే ఫలితాన్ని అంకమధ్యమం అంటారు.
- అవర్గీకృత దత్తాంశాలను అంకమధ్యమం కనుగొనుటకు సూత్రం :

$M = \frac{\Sigma x}{N}$ ; M - అంకమధ్యమం $\Sigma x$ - గణాంకాలమొత్తం, N - గణాంకాల సంఖ్య.

- వర్గీకృత దత్తాంశాలకు అంకమధ్యమం కనుగొనుటకు సూత్రం :

1. ప్రత్యక్ష పద్ధతి (దీర్ఘ పద్ధతి) లో $M = \frac{\Sigma f x}{N}$ f - పౌనఃపున్యం, x - తరగతిఅంతర మధ్య బిందువు

2. సంక్షిప్త పద్ధతి (కల్పిత మధ్యమం పద్ధతి) లో $M = A.M + Ci$

A,M - కల్పిత మధ్యమం, Ci - సవరణాంశం $Ci = \left[\frac{\Sigma f x^1}{N}\right] x\, i$

$X^1$ - ప్రతి తరగతి అంతరం కల్పిత మధ్యమానికి ఎన్ని తరగతుల దూరంలో ఉందో తెలియజేస్తుంది.

i - తరగతి అంతరం.

అంకమధ్యమం - సుగుణాలు :

- అన్ని కేంద్రీయ మాపనాలలో అంకమధ్యమం ఖచ్ఛితమైన విలువ.
- దీన్ని గణించడం సులభం.

- ఇది బీజగణిత పద్ధతులకు అనువైనది.
- దీనిని గణించడానికి దత్తాంశంలోని ప్రతి గణాంకాన్ని తీసుకోవాల్సి ఉంటుంది.
- ఇది పోల్చడానికి అనువైనది.

అంకమధ్యమం - దోషాలు :

- దత్తాంశంలోని అతి గరిష్ట, అతి కనిష్ట విలువలుంటే అంకమధ్యమం తన ఖచ్చితత్వాన్ని కోల్పోతుంది.
- సజాతీయత లేని సంకీర్ణ సమూహాల అంకమధ్యమం ఖచ్చితమైన పూర్తి అర్ధమివ్వదు.
- దత్తాంశంలోని అన్ని విలువలు తెలిస్తేగాని అంకమధ్యమాన్ని గణించలేము.

మాధ్యమిక లేదా మధ్యగతం :

- మాధ్యమిక అంటే మధ్యవిలువ అని అర్ధం.
- దత్తాంశంలోని గణాంకాలన్ని వాటి ప్రమాణాల క్రమంలో అమరిస్తే అప్పుడు మధ్యస్థానంలో ఉండే గణాంకం మాధ్యమికం అవుతుంది.
- దత్తాంశంలోని 50% గణాంకాలు మాధ్యమిక భాగాన, మరో 50% గణాంకాలు మాధ్యమిక కిందభాగాన ఉంటాయి.
- మాధ్యమికను "Mdn" తో సూచిస్తారు.
- అవర్గీకృత దత్తాంశాలకు మాధ్యమికను కనుగొనుటకు సూత్రాలు :

బేసి సంఖ్య అయితే - $Mdn = \frac{N+1}{2}$ వ విలువ.

సరిసంఖ్య అయితే - $Mdn = \frac{\frac{N}{2} + \left[\frac{N}{2}+1\right]}{2}$ వ విలువ.

- వర్గీకృత దత్తాంశాలకు మధ్యగతంను కనుగొనుటకు సూత్రం $Mdn = L + \left[\frac{\frac{N}{2} - Cum\ F}{fm}\right] X\ i$

| | | |
|---|---|---|
| L | - | మాధ్యమిక తరగతి దిగువ హద్దు |
| Cum.F | - | మాధ్యమిక తరగతికి ముందున్న తరగతి సంచిత పౌనఃపున్యం |
| fm | - | మాధ్యమిక తరగతి పౌనఃపున్యం |
| i | - | తరగతి అంతరం |

మధ్యగతం - గుణాలు :

- దత్తాంశంలోని అతి కనిష్ట, అతి గరిష్ట గణాల ప్రభావం మాధ్యమికం మీద ఉండదు.
- గ్రాఫిక్ పద్ధతిలో కూడా మాధ్యమికను పొందవచ్చు.
- విలువల పరిమాణంపైనే కాక విలువల సంఖ్యపై ఆధారపడిఉంటుంది.

మధ్యగతం దోషాలు - లోపాలు :

- బీజగణిత పద్ధతులకు అనువైనది.
- దత్తాంశంలోని గణాంకాల సంఖ్య తక్కువగా ఉన్నపుడు ఇది అర్ధవంతంగా ఉండదు.
- సరిసంఖ్య విలువలు కలిగిన దత్తాంశానికి మాధ్యమిక ఖచ్చితమైన విలువ కాదు.

బాహుళకం :

- దత్తాంశంలోని గరిష్ఠ పౌనఃపున్య విలువను బాహుళకం అంటారు.
- దత్తాంశంలోని గుణాంకాలను ఆరోహణ క్రమంలో పేర్చి ఏ గణాంకం హెచ్చుసార్లు వచ్చిందో దానినే బాహుళకం అందురు.

- అవర్గీకృత దత్తాంశం నుంచి పొందే బాహుళకాన్ని అపరిష్కృత బాహుళకం అందురు.
- దత్తాంశంలోని ఒకటి కంటే ఎక్కువ గణాంకాల పౌనఃపున్యం అధికంగా లేదా సమానంగా వుంటే అటువంటి విలువను బహుబాహుళకం అంటారు.
- దత్తాంశంలోని రెండు గణాంకాల పౌనఃపుణ్యాలు సమానంగా వుంటే అట్టి విలువను ద్విబాహుళకం అని, మూడు గణాంకాల పౌనఃపున్యాలు సమానంగా ఉంటే అట్టి విలువను త్రిబాహుళకం అంటారు.
- వర్గీకృత దత్తాంశాల నుంచి బాహుళకాన్ని సాధించడానికి సూత్రం : బాహుళకం ; (3మధ్యగతం) - (2 అంకమధ్యమం).

బాహుళకం - సుగుణాలు :

- అంత్య విలువపై ఆధారపడి ఉండదు.

బాహుళకం - దోషాలు :

- దీనిని బీజగణితంలో ఉపయోగించలేము.
- దత్తాంశంలో ఎక్కువ గణనలు వుండాలి. లేకపోతే బాహుళకం సరైన కేంద్రీయ మాపనం కాదు.

**5. చరశీలతామాపనాలు**

- రెండు లేక మూడు దత్తాంశం సమూహాల కేంద్రీయ ప్రవృత్తి మాపనాలు సమానంగా ఉండి దత్తాంశ స్వరూపాలు సమానంగా లేకపోవడానికి కారణం - కేంద్రీయ ప్రవృత్తి మానాల చుట్టూ దత్తాంశంలోని గణనలు దగ్గరగా లేదా దూరంగా విస్తరించబడి వుండటమే.
- గణనలు వాటి కేంద్రీయ ప్రవృత్తి చుట్టూ ఏవిధంగా పంపిణీ చేయబడి ఉన్నాయో లేదా విస్తరించి ఉన్నాయో తెలిపే మాపనాన్ని చరశీలతా మాపనం అందురు.
- చరశీలతా మాపనాలు నాలుగు : అవి

  1. వ్యాప్తి 2. సగటు విచలనం 3. చతుర్థాంశక విచలనం 4. ప్రామాణిక విచలనం

వ్యాప్తి : దత్తాంశంలోని గరిష్ఠ, కనిష్ఠ గణాంకాల అంతరాన్ని వ్యాప్తి అంటారు.

వ్యాప్తి - ఉపయోగాలు :

- దత్తాంశంలోని అధికగణన, అల్పగణన లేదా సంపూర్ణ విస్తరణ గురించి తెలుసుకోవలసి వచ్చినపుడు ఉపయోగపడుతుంది.
- దత్తాంశానికి పౌనఃపున్య విభజన పట్టిక తయారు చేసుకోవలసి వచ్చినపుడు ఉపయోగపడుతుంది.
- అతిక్లుప్త చరశీలతామానం కావలసివచ్చినపుడు ఉపయోగపడుతుంది.

వ్యాప్తి - దోషాలు :

- దత్తాంశంలోని గణాంకాలు తక్కువైనపుడు, విభిన్న మాపన పరిమాణాలున్నపుడు వ్యాప్తి అంత విశ్వసనీయమైనది కాదు. వ్యాప్తి మధ్యలో ఉండే గణాంకాలను పొందదు.

సగటు విచలనం : అంకమధ్యమం నుంచి దత్తాంశంలోని వివిధ గణాంకాలకు గల విచలనాల సగటును సగటు విచలనం (అంకమధ్యమ విచలనం) అంటారు.

- అవర్గీకృత దత్తాంశాల సగటు విచలనం (M.D.) = $\frac{\Sigma |x^1|}{N}$

  $X^1$ - అంకమధ్యమం నుంచి గణాల విచలనం

  $X^1$ కి రెండు వైపులా వున్న నిలువ గీతలు విచలన మొత్తాన్ని గణించేటప్పుడు చిహ్నాలను గుర్తించవలసిన అవసరం లేదని సూచిస్తాయి.
- వర్గీకృత దత్తాంశంలో మధ్యమ విచలనం (M.D.) = $\frac{\Sigma f |x-M|}{N}$

  M - అంకమధ్యమం, x - తరగతి మధ్య విలువ, f - తరగతి పౌనఃపున్యాలు

- సగటు విచలనాన్ని, సాధారణంగా విచలనం అధికంగా ఉండి ప్రామాణిక విచలనం ప్రభావితం అవుతున్నపుడు ఉపయోగించాలి.

**చతుర్థాంశక విచలనం :**

- పౌనఃపున్య విభాగంలో ఏ బిందువు కింద 25% గణనలుంటాయో ఆ బిందువును మొదటి చతుర్థాంశకం అంటారు. పౌనఃపున్య విభాజనంలోని ఏ బిందువు కింద 75% గణనలుంటాయో ఆ బిందువును తృతీయ చతుర్థాంశకం అంటారు.
- తృతీయ, ప్రథమ చతుర్థాంశకాల మధ్యగల అంతరంలోని అర్థభాగానికి సంబంధించిన విచలనాన్ని చతుర్థాంశక విచలనం అందురు.
- చతుర్థాంశక విచలనాన్ని Q తో సూచిస్తారు.

$$Q = \frac{Q_3 - Q_1}{2}$$

$$Q_3 = l_3 + \left[\frac{\frac{3N}{4} - \text{Cum } F_3}{fm_3}\right] X\ i$$

$$Q_1 = l_1 + \left[\frac{\frac{N}{4} - \text{Cum } F_1}{fm_1}\right] X\ i$$

**పై సూత్ర వివరణ :**

$l_3$ - తృతీయ చతుర్థాంశక తరగతి అంతరం దిగువ పరిమితి

Cum $F_3$ - తృతీయ చతుర్థాంశక తరగతి ముందున్న తరగతిలోని సంచిత పౌనఃపున్యం

Cum $F_1$ - ప్రథమ చతుర్థాంశక తరగతి ముందున్న తరగతిలో సంచిత పౌనఃపున్యం

$f_3$ - తృతీయ చతుర్థాంశక తరగతిలోని పౌనఃపున్యం

$f_1$ - ప్రథమచతుర్థాంశక తరగతిలోని పౌనఃపున్యం

- మాధ్యమిక లేదా మధ్యగతం కేంద్రీయ ప్రవృత్తిమానం అయినపుడు చతుర్థాంశక విచలనాన్ని గణించాలి.
- దత్తాంశంలోని అత్యధిక, అత్యల్ప గణనలు ఉండి అవి ప్రమాణిక విచలనాన్ని ప్రభావితం చేస్తున్నపుడు Q ని గణించాలి.

**ప్రామాణిక విచలనం :**

- ఇది అత్యంత స్థిరమైన చరశీలతామానం
- దత్తాంశంలోని గణాంకాల నుంచి అంకమాధ్యమాన్ని తీసివేసి వచ్చిన విచలనాలకు వర్గాలను కనుగొని, ఆ వర్గాల మొత్తాన్ని పౌనఃపున్యాల మొత్తంతో భాగించాలి. వచ్చిన భాగఫలితం వర్గమూలమే ప్రామాణిక విచలనం.
- గణాంకాల అంకమధ్యమ విచలనాల వర్గాల మొత్తానికి వర్గమూలాన్నే ప్రామాణిక విచలనం అంటారు. అందుకే దీనిని ఆంగ్లంలో "Root mean sqare deviation" అంటారు.
- ప్రామాణిక విచలనాన్ని సూచించడానికి SD అనే అక్షరాలు లేదా గ్రీకు అక్షరమైన $\sigma$ (సిగ్మా) ను ఉపయోగిస్తారు.

అవర్గీకృత దత్తాంశాల ప్రామాణిక విచలనం $\sigma = \sqrt{\frac{\sum {x^1}^2}{N}}$ $(x^1 = X\text{-}M)$

వర్గీకృత దత్తాంశాల ప్రామాణిక విచలనం $\sigma = i\sqrt{\frac{\Sigma fx^{1^2}}{N} - \left(\frac{\Sigma fx^1}{N}\right)^2}$ ($x^1$ = X-M)

- సహసంబంధ గుణకం కావలసి వచ్చినపుడు ఉపయోగపడు చరశీలతామానం - S.D.

## 6. సహసంబంధం

- రెండు చరాల మధ్య సంబంధాన్ని సహ సంబంధం అంటారు.
- ఒక చరరాశి ప్రవర్తన తెలిసినట్లయితే రెండవ చరరాశి ప్రవర్తనను అంచనావేయడాన్ని ప్రాగుప్తీకరణించడం అంటారు.
- ఒక చరరాశి లోని హెచ్చుతగ్గులు రెండవ చరరాశి మీద ఎంత ప్రభావాన్ని చూపుతాయి. వాటి మధ్యగల సంబంధ గాఢతను సూచించే సంఖ్య పరిమాణాన్ని సహ సంబంధ గుణకం అంటారు.

సహసంబంధం లో రకాలు : ఇవి మూడు రకాలు

1, ఒక చరం రాశి విలువ పెరుగుతుంటే రెండవ చరం విలువ కూడా పెరిగితే ఆ చరాల మధ్య సంబంధాన్ని ధనాత్మక సహసంబంధం అంటారు.
2. ఒక చరం విలువ పెరుగుతూ ఉంటే రెండవ చరం విలువ తగ్గుతూ ఉన్నట్లయితే ఆ రెండు చరాల మధ్య ఉండే సంబంధాన్ని ఋణాత్మక సహసంబంధం అంటారు.
3. ఒక చరం విలువ పెరిగినా, తగ్గినా రెండవ చరం విలువలో మార్పు లేకపోతే దానిని శూన్య సహసంబంధం అంటారు.

- రెండు చరరాశులు ఏ ప్రమాణంలో ఒకదానితో ఇంకొకటి సంబంధాన్ని కలిగి ఉంటాయో తెలియచేసే సంఖ్యాకాన్ని సహసంబంధ గుణకం అంటారు.
- రెండు చరరాశుల దత్తాంశాలు వర్గీకృతంగా ఉన్నపుడు అనగా అవిరళశ్రేణికి చెందినవయినపుడు పియర్‌సన్ ప్రోడక్ట్ మొమెంట్ పద్ధతి ఉపయోగించి సహసంబంధం గుణకాన్ని కనుక్కోవాలి. దీన్ని r అనే ఆంగ్ల అక్షరంతో సూచిస్తారు.
- రెండు రాశుల దత్తాంశాలు అవర్గీకృతంగా ఉన్నపుడు పియర్‌మన్ కోటి క్రమ పద్ధతి ఉపయోగించి కోటి క్రమ సహసంబంధ గుణకాన్ని గణించడానికి సూత్రం

$$p = 1 - \left[\frac{6\Sigma D^2}{N(N^2-1)}\right]$$

p - సహసంబంధ గుణకం, D - జత పరిచిన x, y శ్రేణుల గణనల మధ్య తేడా $ED^2$ - ర్యాంక్ తేడాల వర్గాల మొత్తం, N - మొత్తం x, y శ్రేణుల జతల సంఖ్య.

సహసంబంధ గుణకాన్ని వ్యాఖ్యానించడం :

| | సహసంబంధ గుణక పరిమాణం | వ్యాఖ్యానం |
|---|---|---|
| 1. | +0.90 నుంచి + 1.00 | అత్యధిక ధనాత్మక సంబంధం |
| 2. | +0.70 నుంచి + 0.90 | అధిక ధనాత్మక సంబంధం |
| 3. | +0.40 నుంచి + 0.70 | మధ్యమశ్రేణి ధనాత్మక సంబంధం |
| 4. | +0.20 నుంచి + 0.40 | అల్ప ధనాత్మక సంబంధం |
| 5. | +0.20 కన్నా తక్కువ | అత్యల్ప ఋణాత్మక సంబంధం |
| 6. | 0.00 | శూన్య సంబంధం |
| 7. | -0.20 కన్నా తక్కువ | అత్యల్ప ఋణాత్మక సంబంధం |
| 8. | -0.20 నుంచి - 0.40 | అల్ప ఋణాత్మక సంబంధం |

9. -0.40 నుంచి - 0.70 మధ్యమశ్రేణి రుణాత్మక సంబంధం
10. -0.70 నుంచి - 0.90 అధిక రుణాత్మక సంబంధం
11. -0.90 నుంచి - 1.00 అత్యధిక రుణాత్మక సంబంధం

## 7. రేఖాపటాలు

- దత్తాంశాల స్వరూపాన్ని దృశ్యరూపంలో వివరించడానికి రేఖా పటాలు ఉపయోగపడుతాయి.

1. సోపాన చిత్రం: పౌనఃపున్య విభాజనాన్ని రేఖాపటం ద్వారా చూపే విధానమే విధానమే సోపాన చిత్రం.
   - దీనిని నిర్మించుటకు x-అక్షంపై తరగతి అంతరం దిగువ హద్దులు, y-అక్షంపై పౌనఃపున్యాలు గుర్తిస్తాయి.
   - ఇందులో చిత్రాలు దీర్ఘచతురస్రాకారంగా వుంటాయి. స్తంభాకృతి రేఖల మధ్య ఖాళీ స్థలం ఉండరాదు.
2. పౌనఃపున్య బహుభుజి (Frequency Polygon) : తరగతి అంతరాల మధ్య బిందువులను x-అక్షం మీద, తరగతి అంతరాల పౌనఃపున్యాలను y-అక్షంకపై మీద బిందువులుగా గుర్తించి, ఆ బిందువులను సరళరేఖ రూపంలో కలుపగా వచ్చే రేఖా పటాన్ని పౌనఃపున్యాన్ని బహుభుజి అంటారు.
   - విభిన్న సమూహాల నిష్పాదనలను దృశ్యరూపంలో ఒకే పటంలో చూపించాలంటే పౌనఃపున్య బహుభుజి ఎంతో ఉపయోగంగా ఉంటుంది.
3. పౌనఃపున్య వక్రరేఖ ;
   - సవరించు పౌనఃపున్యం - ప్రతి తరగతి అంతరం లోని పౌనఃపున్యానికి పైకి, కింది ఉన్న తరగతి అంతరంలోని పౌనఃపున్యాలను కలిపి 3 తో భాగించగా వచ్చేది.
   - పౌనఃపున్య బహుభుజిలను హెచ్చుతగ్గులను క్రమపరుచుటకు సవరించిన పౌనఃపున్యాలను తీసుకొంటారు.
   - పౌనఃపున్య వక్రరేఖను నిర్మించుటకు x-అక్షం మీద తరగతి అంతరాల మధ్య బిందువులు, y-అక్షం మీద క్రమము చేసి పౌనఃపున్యాలు గుర్తిస్తారు.
4. సంచిత పౌనఃపున్య రేఖాపటం :
   - దీనిని నిర్మించుటకు x-అక్షం పై తరగతి అంతరాల గరిష్ట పరిమితులు, y-అక్షంపై సంచిత పౌనఃపున్యాలను గుర్తిస్తారు.
5. సంచిత శాత వక్రం (ఒగైవ్) :
   - దీనిని నిర్మించుటకు x-అక్షం పై తరగతి అంతరాల గరిష్ట పరిమితులు, y-అక్షంపై సంచితశాత పౌనఃపున్యాలు గుర్తిస్తారు.
   - సంచిత శాత పౌనఃపున్యం = $\frac{\text{సంచిత పౌనఃపున్యం}}{N} \times 100$
   - ఒగైవ్ వక్రరేఖ ద్వారా రెండు సమూహాల నిష్పాదనను పోల్చవచ్చు.
   - దీని సహాయంతో మాధ్యమికను, చతుర్థాంశకాన్ని, శతాంశకాలను గణించవచ్చు, పోల్చవచ్చు.
6. బార్ పటం (కమ్మీల పటం) : రెండు లేదా ఎక్కువ సమూహాలను ఏదో ఒక లక్షణంతో పోల్చి చూడడానికి బార్ పటం ఉపయోగిస్తారు.
   - బార్ పటాల మధ్య ఖాళీస్థలం తప్పనిసరిగా ఉండాలి.
7. వలయ పటం : ఒకమొత్తంలోని అనుపాతాలను స్పష్టంగా పటంలో చూపించడానికి వలయ పటం ఉపయోగపడుతుంది.
   - దత్తాంశలోని గణనల అనుపాతాలను ఒక వృత్తంలో విభజించి చూపితే ఆ పటాన్ని వలయ పటం అంటారు (Pie Diagram).
   - వలయంలో అనుపాత డిగ్రీ కనుగొనుటకు సూత్రం : $\frac{360}{100} \times X\,\%$

సామాన్య విభాజనం :

- ఫ్రెంచి గణితశాస్త్రజ్ఞుడు అబ్రహాం డిమోవియర్, యాధృచ్ఛిక క్రీడలను పరిశీలించి అవి ఒక ప్రత్యేకమైన రీతిలో సంభవించడం గమనించి, ఆయా సంఘటనల సంభావ్యత వివరించే ఒక గణిత సూత్రం రూపొందించాడు.
- సామాన్య సంభావ్యత వక్రాన్ని ప్రతిపాదించినది - గాస్. అందువల్ల దీన్ని గాసియన్ వక్రం అని కూడా అంటారు.

సామాన్య విభజన వక్రరేఖ లక్షణాలు :

- గంట ఆకారంలో వుంటుంది.
- ఊర్ధ్వ రేఖకు కుడి ఎడమలు పరిపూర్ణ సౌష్టవం కలిగి వుంటుంది.
- ఇందు అంకమధ్యమం = మాధ్యమికం = బాహుళకం.
- పై మూడు కేంద్రీయ ప్రవృత్తి మానాలు వక్ర ఊర్ధ్వరేఖపైన వుంటాయి.
- దత్తాంశంలోని ఎక్కువ శాతం గణనలు వక్రరేఖ మధ్య భాగంలో అంటే అంకమధ్యమానికి దగ్గరగా గుమిగూడి వుంటాయి.
- వక్రం ఊర్ధ్వ రేఖకు ఇరువైపులా సమాన సంఖ్యలో గణనలుంటాయి. అమటే ద్విపార్శ్వ సౌష్టవముంటుంది.
- వక్రం చివరలు ఆధారరేఖను స్పృశించవు.
- $Q_3$ - Mdn = Mdn = $Q_1$ (తృతీయ చతుర్ధాంశకం - మధ్యగతం - ప్రథమ చతుర్థాంశకం).
- సామాన్య విభాజన వక్రరేఖ విస్తారం దాదాపు 6 ప్రామాణిక విచనాలకు సమానమవుతుంది.

| | | | |
|---|---|---|---|
| - Mean + 1 S.D. | - | మధ్య 34.13% దత్తాంశాలు | ± 68.26% |
| Mean - 2 S.D. | - | మధ్య 34.13% దత్తాంశాలు | |
| - Mean + 2 S.D. | - | మధ్య 47.72% దత్తాంశాలు | ± 95.44% |
| Mean - 2 S.D. | - | మధ్య 47.72% దత్తాంశాలు | |
| - Mean + 3 S.D. | - | మధ్య 49.865% దత్తాంశాలు | ± 99.73% |
| Mean - 3 S.D. | - | మధ్య 49.865% దత్తాంశాలు | విస్తరించి ఉంటాయి. |

గమనిక : 0.27% దత్తాంశంలో గణనలు అంకమధ్యమం ± 3 ప్రామాణిక విచలనాల వరకు గల అవధులను దాటి వుంటాయి. (10,000 కి 27 గణనలు మాత్రమే)

- సామాన్య విభజన వక్రరేఖలల్లో రెండు రకాల1న వైపరీత్యాలు కనిపిస్తాయి. అవి 1. వైషమ్యం 2. కకుదత.

1. వైషమ్యం :పౌనఃపున్య విభాజనం నుంచి పొందిన దత్తాంశాల రేఖాస్వరూపానికి సామాన్యవిభాజనవక్రానికి మధ్యగల విచలనాన్ని వైషమ్యం అంటారు.

- సామాన్యవిభాజన వక్రంలో అంకమధ్యమం,మద్యగతం ఒకదానితో ఒకటి కలిసి వుంటాయి.ఈరెండు వేరు అయినప్పుడు విభజనం వైష్యమ్యం పొందిందని అర్థం.
- వైషమ్యాలు రెండు రకాలు : ధనాత్మకం, రుణాత్మకం.
- విభాజనం లోని దత్తాంశం వక్రం ఎడమవైపున కేంద్రీకృతమై, క్రమంగా కుడివైపుకు పోతూ వుంటే అటువంటి విభాజనం ధనాత్మక వైషమ్యం కలిగిఉంటుంది.
- ధనాత్మక వైషమ్యంలో దత్తాంశ మాధ్యమికకు కుడివైపున అంకమధ్యమం వుంటుంది.
- విభాజనంలో దత్తాంశాలు మాపని గరిష్ఠ పరిమితికి దగ్గరగా కేంద్రీకృతమై వుండి, రేఖాపటంలో కుడివైపున గుమికూడి ఎడమవైపుకు క్రమంగా తగ్గుతూ పోతే అటువంటి విభాజనాన్ని రుణాత్మక వైషమ్యం కలిగిఉందని చెప్పవచ్చు.
- రుణాత్మక వైషమ్యంలో దత్తాంశం మధ్యగతంనకు ఎడమవైపున అంకమధ్యమం ఉంటుంది.
- వైషమ్యంనకు సూత్రం (Skewness) = $\left[\frac{P_{90} + P_{10}}{2}\right] - P_{50}$

2. <u>కకుదత</u> : సామాన్య విభజనం రేఖా స్వరూపం గంట ఆకారంలో వుంటుంది. అయితే కొన్ని పౌనఃపున్య విభాజన వక్రాలు సామాన్య విభాజన వక్రం కంటే భిన్నంగా ఎత్తైన శిఖరంగా గాని, చదునైన శిఖరంగా గాని కనిపిస్తాయి. ఇలాంటి విభాజన శిఖర స్వరూపాన్ని కకుదత అంటారు.

- కకుదత మూడు రకాలు : 1. ఉత్తుంగ కకుదత 2, మధ్యమ కకుదత 3, సమతల కకుకదత.
- కకుదతకు సూత్రం Ku = $\frac{Q}{P_{90}-P_{10}}$

<u>ప్రతిచయనం - గ్రహణం</u> :

- జనాభాకు ప్రాతినిధ్య వహించే ప్రతిచయనాన్ని తీసుకుని, ఆ ప్రతిచయనం నుంచి సేకరించిన అభిప్రాయాలను విశ్లేషించి, మొత్తం జనాభాకు అన్వయించడాన్ని త్రిచయన అధ్యయనం అంటారు.
- ప్రతిచయన గ్రహణ విధానాన్ని విజ్ఞానశాస్త్రంలో ఒక మహత్తరమైన అంశంగా భావించినది - డబ్ల్యు. జాస్టమ్.

<u>ప్రతిచయన గ్రహణ విధానాలు - వర్గీకరణ</u> :

| <u>యాధృచ్ఛిక ప్రతిచయన గ్రహణం</u> | <u>యాధృచ్ఛిక కాని ప్రతిచయన గ్రహణం</u> |
|---|---|
| 1. లాటరీ పద్ధతి | 1, ప్రాయోజిత ప్రతిచయనం |
| 2. యాధృచ్ఛిక సంఖ్యల పట్టీ ఉపయోగపద్ధతి | 2. కోటా ప్రతిచయనం |
| 3. వ్యవస్థీకృత యాధృచ్ఛిక ప్రతిచయన పద్ధతి | 3. సౌలభ్య ప్రతిచయనం |
| 4. స్తరిత యాధృచ్ఛిక ప్రతిచయన గ్రహణ పద్ధతి | 4. బహుళ దశ ప్రతిచయనం |
| 5. సముదాయ ప్రతిచయనం | |

- జనాభాలోని ప్రతి అంశం ప్రతిచయనంలో ప్రతిబింబించడానికి సమాన అవకాశం వుంటుంది అని యాధృచ్ఛిక ప్రతిచయనాన్ని ఎన్నుకనే పద్ధతిని యాధృచ్ఛిక ప్రతిచయనం అంటారని పార్టన్ నిర్వచించారు.
- జనాభా సజాతీయతను కలిగి ఉండక వివిధ వర్గాలుగా విభాజితమై ఉన్నప్పుడు స్తరిత యాధృచ్ఛిక ప్రతిచయన పద్ధతిని ఉపయోగిస్తారు.
- ఎక్కువ ప్రజాభిప్రాయ సేకరణకు ఉపయోగించు పద్ధతి - కోటా ప్రతిచయన పద్ధతి.

<u>గమనిక</u> : తరగతిలో విద్యార్థుల నిష్పాదనను - అంకమధ్యమం ద్వారా తరగతి సాధన సరాసరి కంటే ఎక్కువ వుందా లేక తక్కువ వుందా అనేది - మధ్యగతం ద్వారా తరగతిలో ఎక్కువ మంది సాధించిన గణాంకాన్ని - బాహుళకం ద్వారా తెలుసుకోవచ్చు.

- NPC (Normal Probability Curve) లో వైషమ్యం - 0
- NPC లో కకుదత - 0.263.
- NPC ఊర్ధ్వరేఖకు ఇరువైపులా విస్తరించి ఉంటుంది.
- NPC విసృతిని ప్రామాణిక విచలనాల్లో కొలుస్తారు.
- NPC లోని S.D. లో Q.D. 2/3 వ వంతు (లేదా) 0.66 ఉంటుంది.
- NPC లోని S.D. లో M.D. 4/5 వ వంతు (లేదా) 0.8 ఉంటుంది.

**పదము - భాష - అర్థం**

| పదము | మూల పదాలు | మూలభాష | అర్థాలు |
|---|---|---|---|
| సైకాలజీ | సైకె, లోగోస్ | గ్రీకు | సైకె - ఆత్మ, లోగోస్-అధ్యయనం |
| పర్సనాలటీ | పర్సోనా | లాటిన్ | ముసుగు |
| డెజావు | డెజావు | ఫ్రెంచ్ | మిధ్యాపరిచయం |
| ఇంట్రోస్పెక్షన్ | ఇంట్రో,స్పియరో | లాటిన్ | ఇంట్రో-లోపలికి,<br>స్పియర్-తొంగిచూడటం |
| ప్యూబర్టీ | ప్యూబర్టస్ | లాటిన్ | నూతనపరిణతి |
| అడలసెన్స్ | అడోల్సియర్ | లాటిన్ | పరిపక్వతకు రావడం |
| ఎమోషన్ | ఎమోవియర్ | లాటిన్ | కలియబెట్టడం |
| డిస్లెక్సియా | డిస్లెక్సియా | గ్రీకు | పదాలను సరిగా<br>ఉపయోగించలేకపోవడం. |
| స్టాటస్టిక్స్ | స్టాటస్ | లాటిన్ | రాజ్యం |
| | స్టాటిస్టా | ఇటాలియన్ | రాజ్యం |
| | స్టాటిస్టిక్ | గ్రీకు | రాజ్యం |

# స్కూల్ అసిస్టెంట్ - అదనపు అంశాలు

స్కూల్ అసిస్టెంట్ కు ప్రిపేర్ అయ్యేవారు ముందు వివరించిన పాఠ్యాంశాలతో పాటు ఈ అనుబంధంలో ఇవ్వబడిన అంశాలను కూడా అధ్యయనం చేయవలసి ఉంటుంది.

1. తరగతి గది నిర్వహణ - ప్రేరణ
2. తరగతి గది నిర్వహణ - సామూహిక గతిశీలత
3. ప్రత్యక్షం
4. అభ్యసనం - రకాలు
5. ఆలోచన

## 1. తరగతి గది నిర్వహణ - ప్రేరణ

- శరీరావసరాల నుంచి ఏర్పడి, ఏదైనా గమ్యంవైపుకు ఉద్దేశించిన ప్రవర్తనను ప్రేరణ అంటారు.
- ప్రేరణ లేనిది అభ్యసనం జరగదు.
- Motivation అనే ఆంగ్లపదం "Movere" అనే లాటిన్ పదంనుండి ఉద్భవించింది.
- "Movere" అనగా కదలిక అని అర్థం.
- వ్యక్తి అవసరాలు, అభిరుచులు, సహజాతాలు, ప్రోత్సాహకాలు మొదలైన కారకాలు వ్యక్తిలో చర్యను ఉద్దీపింపచేసి ప్రేరణను కలుగచేస్తాయి.
- ప్రేరణ అనేది "గమ్యనిర్దేశిక చర్య" - మేయర్.
- "ప్రేరణ వ్యక్తి అవసరాలను అనుసరించి ఉంటుంది." - మాస్లో.

**ప్రేరణ - రకాలు :**

- ప్రేరణ రెండు రకాలు అవి : 1. అంతర్గత ప్రేరణ
  2. బాహ్య ప్రేరణ

1. **అంతర్గత ప్రేరణ :**
   - ఒక పని చేయాలంటే ఎవరి బలవంతం లేకుండా చేయడాన్ని అమతర్గత ప్రేరణ అని అందురు.
   - విద్యార్థి తనంతటతానే పాఠశాలకు వెళ్ళడం అంతర్గత ప్రేరణ గా చెప్పవచ్చు.
   - బహుమతులుగాని, ఇతరుల మెప్పు పొందడానికి కూడా చేసే పనులు కూడా చేసే పనులు కూడా అంతర్గత ప్రేరణకు ఉదాహరణలు.
   - వ్యక్తి తనంతట తానే స్వయంగా నేర్చుకోవాలనే కోరిక కలగటం, గౌరవం లేదా కీర్తి పొందాలనే తపన, తన అభిరుచికి అనుగుణంగా శారీరక అవసరాలు, సంతృప్తి కోసం చేసే పనులు మొ॥అంతర్గత ప్రేరణలు.
2. **బహిర్గత ప్రేరణ ;**
   - విద్యార్థి అవసరాలకు గాని, అభిరుచులకు గాని సంబంధం లేకుండా ఒక పని చేయడానికి సహకరించే ప్రతీ కారకాన్ని బహిర్గత ప్రేరణ లేదా కృత్రిమ ప్రేరణ అంటారు.
     ఉదా : విద్యార్థిని పొగడటం ద్వారా, అభినందించడం ద్వారా, గౌరవించడం ద్వారా అతన్ని లక్ష్య సాధనకు ప్రేరేపించడం.
   - ఒకరు నిర్దేశించిన గమ్యం, భయపెట్టి చేయించడం బహిర్గత ప్రేరణ కింద చెప్పవచ్చు.

**మాస్లో అవసరాల అనుక్రమణిక సిద్ధాంతం :**

- మాస్లో అయిదు అవసరాలను పేర్కొని వాటిని రెండు వర్గాలుగా చేసారు.
- A. నిమ్నక్రమ అవసరాలు : శారీరక అవసరాలు, రక్షణ అవసరాలు.
  B. ఉన్నత క్రమ అవసరాలు : ప్రేమ సంబంధిత అవసరాలు, గుర్తింపు, గౌరవ అవసరాలు, ఆత్మ ప్రస్తావన అవసరాలు.

1. **శారీరక అవసరాలు :** గాలి, నీరు, ఆహారం, దప్పిక, నిద్ర, లైంగిక ఉత్సుకత, మాతృ ఉత్సుకత.
2. **రక్షణ అవసరాలు :** భద్రత, గృహం, ఇతరులతో కలసి ఉండటం, పెద్దలు తోడు కావాలనుకోవడం
3. **ప్రేమ సంబంధిత అవసరాలు :** ఇతరుల ప్రేమ, మమత, అనురాగం కావాలనుకోవడం, స్నేహం, వ్యక్తిగత సంబంధాలు.
4. **గుర్తింపు, గౌరవ అవసరాలు :** ఇతరులు గుర్తించాలనుకోవడం, గౌరవించాలనుకోవడం, పరువు ప్రతిష్టలు సంపాదించాలనుకోవడం, సమాజంలో సమాజిక అంతస్థు ఉండాలనుకోవడం.
5. **ఆత్మ ప్రస్తావన :** అన్ని విషయాలలో ఆత్మసాఫల్యం సాధించాలనుకోవడం.

**గమనిక :**

- పొగడ్త - నింద రెండూ కూడా సమర్థవంమైన ప్రోత్సాహకాలే అని ఎలిజబెత్ హార్లాక్ తాను నిర్వహించిన పరిశోధనల

ద్వారా తెలిపింది.

- పొగడ్త, నిందలలో ఏది ఎక్కువగా ప్రభావం చూపిస్తుందనేది విద్యార్థుల మూర్తిమత్వంపై ఆధారపడి ఉంటుంది.

## 2. తరగతి గది నిర్వహణ - సమూహ గతిశీలత

- "సమూహం లో ఒక కావ్యం నిమిత్తమై కొందరు వ్యక్తులు సమగ్రత తో కొన్ని విలువలకు కట్టుబడి ప్రవర్తించడం."
  - షరీఫ్ అండ్ షరీఫ్.

<u>సమూహ లక్షణాలు</u> :

- సభ్యులకు ఏకాభిప్రాయం ఉంటుంది.
- సభ్యుల మధ్య కొంత బంధం ఉంటుంది.
- సహకార గుణం ఉంటుంది.
- అభిరుచులు కలుస్తాయి.
- కొన్ని నియమాలు పాటిస్తూ ఉంటారు.
- ఒకే విధమైన నమ్మకాలు, విలువలు ఉంటాయి.
- అందరిలో 'మన' అనే భావన ఉంటుంది.

<u>సమూహాలు - రకాలు</u> :

- వ్యవస్థీకృత సమూహం : కొన్ని నియమాలు పాటిస్తారు.
- అవ్యవస్థీకృత సమూహం : సమూహంలో నిర్ధిష్టమైన నియమాలుండవు.
- నియత సమూహం ; కొన్ని నియమాలు పాటించడం జరుగుతుంది.
- అనియత సమూహం : నిర్ధిష్టమైన నియమాలు ఉండవు.
- గుంపు : ఎప్పటికప్పుడు ఏర్పడే సమూహం, నిర్ధిష్ట నియమాలు ఉండవు.
- క్లబ్ : కొద్దికాలం లేదా కొన్ని సంవత్సరాల కలిసి ఉండే సమూహం. నిర్ధిష్ట నియమాలు ఉంటాయి.
  ఉదా : బడి, పరిశ్రమ, లయన్స్‌క్లబ్.
- సంఘం : సుదీర్ఘకాలం, అనేక సంవత్సరాలు కలిసి ఉండే సమూహం. నిర్ధిష్ట నియమాలు జీవితాంతం పాటిస్తూ ఉంటారు. సభ్యులు మధ్య గట్టి సంబంధాలు వుంటాయి.
  ఉదా : ఒక ప్రదేశంలో దీర్ఘకాలంగా నివసించే వ్యక్తులు.

<u>సమూహిక గతి శాస్త్రం</u> : వ్యక్తి సమూహం పైన ఉపయోగించిన శక్తులను, సమూహం వ్యక్తిపైన ఉపయోగించిన శక్తులను గురించి అధ్యయనం చేసే దానిని సామూహిక గతిశాస్త్రం అంటారు.

- డైనమిక్స్ అనే పదం భౌతిక శాస్త్రానికి సంబంధించినది.
- డైనమిక్స్ అనే ఆంగ్లపదం Dynamique అనే ఫ్రెంచ్ పదంనుండి, Dynamikos అనే గ్రీకు పదం నుండి తీసుకోబడింది. దీని అర్థం శక్తి.
- కొన్ని లక్ష్యాల సాధనకు కొందరు వ్యక్తులు కలిసి పని చేయడం వల్ల సమూహం ఏర్పడుతుంది. దీనిని సమూహ నిర్మాణం అంటారు.
- 'సమూహంలో జరిగే మార్పులనే సమూహగతి శాస్త్రం అంటారు.' - క్రెచ్, క్రచ్‌పీల్డ్.
- "సమూహాల స్వభావాన్ని, అభివృద్ధి సూత్రాలని, పరస్పర సంబంధాలని ఇతర సమూహాలతో, పెద్దసంస్థల సంబంధాలని అంచనావేసే శాస్త్రమే సమూహ గతిశాస్త్రం." - కార్టరైట్.డి, జాండర్.ఎ.

<u>తరగతి నాయకత్వం</u> :

- "సమూహ నిర్వహణలో ప్రభావితం చేసే మార్పులను తానుకొచ్చేవాడే నాయకుడు." - కెటిల్.

- "ఇతరులు తనను అనుసరించేలా చేసే కార్యసిద్ధి కలవాడే నాయకుడు." - కౌలీ.
- సమూహ సభ్యుల మధ్య పరస్పర సంబంధాలు కలిగించే చొరవ తీసుకొనేవాడే నాయకుడు." - బెక్.

నాయకత్వం - రకాలు :

- సాంఘిక మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు నాయకులను మూడురకాలుగా వర్గీకరించారు.

1. సహభాగి నాయకత్వం :
   - ఈ నాయకులు ప్రజాస్వామికంగా ఉంటుంది.
   - వీరు అనుచరులతో కలిసి పోతుంటారు.
   - సభ్యుల భావాలను తెలుసుకుంటారు.
   - పరస్పర సంప్రదింపుల ద్వారా, అభిప్రాయసేకరన ద్వారా నిర్ణయాలు తీసుకుంటారు.
   - సభ్యులు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను తెలియపరుస్తారు.
   - సభ్యుల నుంచి సహకారం ఉంటుంది.
   - అందరు విద్యార్థులు పాల్గొనే సంఘసేవా కార్యక్రమం, స్కౌట్సు, గైడ్స్, ఆటలు మొదలైన కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఒక ప్రజాస్వామిక నాయకునిగా పాల్గొంటాడు.
   - తరగతిలో ఇది అన్ని విధాల ఆమోదయోగ్యమైన నాయకత్వం.
2. నిర్దేశిత నాయకత్వం :
   - ఈ రకం నాయకులు తమ ఆదేశాలను బలవంతంగా పాటింపచేస్తారు.
   - సభ్యులు తనను అనుసరించేలా చూస్తారు.
   - అనేక కఠిన నిబంధనలు విధిస్తారు.
   - ఇతరులతో చర్చించినా నిర్ణయాలు తామే తీసుకుంటారు.
   - తమ నిర్ణయాలు ఆమోదయోగ్యమైనవి కాకున్నా వాటిని వారు మార్చరు.
   - సభ్యులు నాయకుని ఆదేశాల కోసం ఎదురు చూస్తుంటారు.
   - పాఠశాలలో నిర్దేశిత నాయకుడైన ఉపాధ్యాయుడు విద్యార్థులలో భయాన్ని పెంచుతాడు.
   - విద్యార్థులు అయిష్టత తో ఆజ్ఞలను పాటిస్తుంటారు.
   - ఈ నాయకత్వం ఆమోదయోగ్యమైనది కాదు.
3. అనుజ్ఞ నాయకత్వం :
   - ఈ నాయకుడు సభ్యులలో ఒకరిగా మెలుగుతాడు.
   - కోరిన మీదట మాత్రమే సలహాలిస్తుంటాడు.
   - సమూహంలో నామమాత్ర నాయకునిగా ఉంటాడు.
   - సభ్యులకు వారి భావాలను వ్యక్తపరచడానికి పూర్తి స్వేచ్ఛవుంటుంది.
   - నిర్ణయాలు తీసుకోవడం లో సభ్యులకు పూర్తి స్వేచ్ఛ వుంటుంది.
   - నాయకుడు ప్రేక్షకుడిలా ఉంటాడు.
   - తరగతిలో ఇలాంటి నాయకత్వం లో విద్యార్థులు ఉదాసీనంగా ఉంటారు.
   - సమయం వృథా అవుతుంది.
   - క్రమశిక్షణ లోపిస్తుంది.
   - ఇలాంటి నాయకత్వం తరగతిలో ఆమోదయోగ్యమైనది కాదు.

గమనిక :

- తరగతిలో ఉపాధ్యాయుడు విద్యార్థుల పరస్పర చర్యను అంచనావేయడానికి ఫ్లాండర్ పరస్పర విశ్లేషణ పద్ధతిని

ఉపయోగించడం జరిగింది.

- ఈ పద్ధతిలో తరగతి గది చర్యలను 10 రకాలుగా చెప్పారు.
- 10 లో 1 నుండి 7 వరకు ఉపాధ్యాయచర్యలు, 8,9 విద్యార్థి సంభాషణ, 10 నిశ్శబ్దం.
- ఉపాధ్యాయ చర్యలు : 1. సంవేదనలను అంగీకరించడం 2. పొగడటం లేదా ప్రోత్సాహించడం 3. విద్యార్థుల అభిప్రాయాలను అంగీకరించడం 4. ప్రశ్నలు అడగడం 5, ఉపన్యసించడం 6. నిర్దేశాలను ఇవ్వడం 7. విమర్శించడం.
- విద్యార్థి సంభాషణ : 8. విద్యార్థి సంభాషణ / ప్రతిస్పందన 9. విద్యార్థి సంభాషణ, ఉపదేశం.

## 3. ప్రత్యక్షం


- అవధాన, యోజన శక్తుల సముదాయాన్ని 'ప్రత్యక్షం' అని అంటారు.
- "ప్రపంచం మన కళ్ళకు ఎలా కనబడుతుందో, చెవులకు ఏ రీతిగా వినబడుతుందో, స్పర్శ ద్వారా చర్మానికి ఎలా తెలుస్తుందో, నాలుకకు ఎలా దుఃఖిస్తుందో, ముక్కుకు ఎలా వాసన వస్తుందో ఆ విధానంలో సంభవించిన గ్రహణ శక్తిని ప్రత్యక్షం" అని అంటారు. - క్లిఫర్డ్ మోర్గన్, జాన్ వీజ్, రిచర్డ్.ఎ.కింగ్.
- జ్ఞానేంద్రియాల పరిసరాల జ్ఞానాన్ని మనకు ఆపాదించే ప్రధాన అవయవాలు సంవేదనలకు అర్థాన్ని ఆపాదించడమే ప్రత్యక్షం.
- సంవేదనలను అర్థం చేసుకున్న ప్రక్రియ "ప్రత్యక్షం".

**ప్రత్యక్షం - లక్షణాలు :**

- ఇది గత అనుభవాల ఫలితం పై ఆధారపడి ఉంటుంది.
- ప్రత్యక్షం అనేది ఒక సంశ్లేషణ, విశ్లేషణలలో కూడిన ప్రక్రియ.
- ప్రత్యాక్షానికి నిశిత పరిశీలన చాలా అవసరం.
- జ్ఞానేంద్రియాల సహాయంతో దీన్ని ఆరంభిస్తారు.
- సంవేదనలపై ఆధారపడిన ప్రక్రియ.
- అంతర్గత, బహిర్గత ప్రేరకాలతో ప్రభావితం అయ్యే ప్రక్రియ.
- ప్రతిమలను ఉపయోగిస్తుంది.
- జ్ఞానేంద్రియాల ద్వారా పరిసరాల జ్ఞానాన్ని పొందడానికి ప్రత్యక్షమున్న మన పరిసరాల గురించి తెలిపే గ్రాహక నాడీ ప్రక్రియ ప్రత్యక్షం.
- ప్రకృతిలోని ఏ వస్తువుకైనా, వ్యవస్థీకృత మొత్తంగా ప్రత్యక్షించే ధోరణిని గెస్టాల్టు దృక్పథం అంటారు.

**ప్రత్యక్ష - నియమాలు :**

1. అవిరళ నియమం : దీనినే సాంతత్య నియమం అంటారు. కొన్ని ఉద్దీపనలను అవిరళంగా అమరిస్తే ప్రత్యక్ష వ్యవస్థాపనం ఏర్పడుతుంది.




2. సామీప్య నియమం : ఒక దానికొకటి దగ్గరగా ఉన్న అంశాలకు ఒక సమూహంగా ఏర్పరచడమే సామీప్య నియమం.

|| || || ||


] [ ] [ ] [ ] [ ]

3. సామ్యనియమం : ఒకేవిధంగా ఉండే అంశాలు ఒక సమూహముగా చూసే ఎక్కుగ అవకాశం వుంటుంది.

4. పూరణ నియమం : అసంపూర్ణ ఆకృతులను అర్ధవంతమైన పూర్తి వస్తువులుగా పరికించి చూస్తాం.



5. ఆకృతి క్షేత్ర నియమం : రూబిన్ అనే మనోవిజ్ఞాన శాస్త్రవేత్త మొదటిసారిగా ఆకృతిక్షేత్ర సంబంధాన్ని వివరించి చెప్పాడు.



ప్రత్యక్ష ప్రక్రియకు కారకాలు : 1. మానసిక విన్యాసం 2. సాన్నిహిత్యం 3. గతానుభవం 4. వైఖరి 5. సందర్భం

## 4. అభ్యసనం - రకాలు

- ప్రయోజనం ఆధారంగా అభ్యసనం లో అనేక రకాలు ఉన్నాయి. అవి :

1. చలన అభ్యసనం : శరీర అవయవాలు, వాటిలో కండరాలు ప్రధానంగా వినియోగిస్తూ నేర్చుకునే కౌశలాలను 'చలన అభ్యసనం' అంటారు. ఉదా: పాకడం, టైపింగ్, సైకిల్ తొక్కడం, ఈత.
2. శాబ్దిక అభ్యసనం : ఒక వస్తువును చూసి, పోల్చుకు ఆ వస్తువుకు పేరు పెట్టి తెలపడం అతిచిన్న శాబ్దిక అభ్యసనం. భావాన్ని విశదం చేసేందుకు కొన్ని వాక్యాలను కలిపి రాయడం ఇవన్నీ పెరుగైన శాబ్దిక అభ్యసనానికి ఉదాహరణలు.
3. విచక్షణా అభ్యసనం : రెండు అంశాల మధ్య, సన్నివేశాల మధ్య గల బేధాన్ని గుర్తించడం ను విచక్షణా అభ్యసనం అందురు. ఉదా: ఇతర కుటుంబ సభ్యులమధ్య అమ్మను గుర్తించడం.
4. ప్రత్యక్ష అభ్యసనం : పరిసరాలకు ప్రేరితుడై, ఉద్దీపన పొంది, వీటికి సరైన అర్ధాలను ఇవ్వడంతో పాటు వాటిని గురించి తెలుసుకొనే దానిని ప్రత్యక్ష అభ్యసనం అంటారు.
   ఉదా: బిస్కెట్ తినేందుకని, పెన్సిల్ రాసేందుకని తెలుసుకోవడం.
5. భావనాత్మక అభ్యసనం : ఒకే విధమైన లక్షణాలు, సామాన్య గుణాలున్న వస్తువులు, అంశాల పట్ల సాధారణ భావాలు ఏర్పరుచుకోవడం. ఉదా: 1,4,9,16,25 లు వర్గసంఖ్యలు అని పేర్కొనడం.
6. సమస్యా పరిష్కార అభ్యసనం : ఆలోచన, పరిశీలన, వివేచనల పరిశీలన ఫలితాన్ని తెలపడం లాంటి అంశాల కలయిక ఈ రకమైన అభ్యసనం. ఉదా: 1, 4, 9, a, 25 లలో a విలువను చెప్పడం.

## 5. ఆలోచన

- "ప్రతీకాత్మక ప్రవర్తనయే ఆలోచన" - గిల్‌ఫర్డ్.
- "ఒక గమ్యంవైపు నిర్దేశించి పరస్పరంగా ముడిపడి ఉన్న ప్రవాహమే ఆలోచన" - వేలంటైన్.
- "అంతర్గత ప్రవర్తనయే ఆలోచన" - గారెట్.

ఆలోచన- లక్షణాలు :

- ఇది ఒక మానసిక చర్య.
- గమ్య సాధనకు నిర్దేశించిన ప్రక్రియ.
- సమస్యా పరిష్కార ప్రవర్తన కలిగి ఉంటుంది.
- చలనాత్మక అన్వేషణ కంటే మానసిక అన్వేషణకు ప్రధానంగా కీలకపాత్ర ఉంటుంది.

- ఇది ప్రతీకాత్మక భావన.
- బయటికి వినిపించని మానసిక సంభాషణ రూపంలో ఉంటుంది.
- యత్నదోష పద్ధతిని కూడి ఉంటుంది.
- అంతర్‌దృష్టితో ముడిపడి ఉన్న ప్రక్రియ.

ఆలోచన- రకాలు :

1. మూర్త ఆలోచన : - ఇది చాలా సులభమైన ఆలోచనా పద్ధతి.
   - ఒక విషయాన్ని ఏదో ఒక జ్ఞానం ద్వారా పొందుతూ ప్రత్యక్షంగా దాని గురించి ఆలోచించడాన్నే మూర్త ఆలోచన అంటారు.
   - ఉదా : 'సింహం' బొమ్మని చూస్తూ దాని గురించి ఆలోచించడం.
2. అమూర్త ఆలోచన; భావనల మీద ఆధారపడి నిరాకారమైన విషయాలను గురించి ఆలోచించడం.
   - తెలియని వాటి గురించి ఆలోచించడం.
   - కొత్త విషయాలు కనుక్కోవడంలో తోడ్పడే ఆలోచన.
   - దీనినే భావనాత్మక ఆలోచన అంటారు.
   - ఉదా : 'సత్యం' అన్న భావన.
3. ఊహాలోచన : పూర్తిగా మానసిక ప్రతిరూపాలపై ఆధారపడి ఉంటుంది.
   - స్మృతి పథకం లో మిగిలిన పూర్తి స్మృతి చిహ్నాల ప్రతిరూపాల ఆధారంగా భవిష్యత్‌ను ఊహించడం.
   - ఉదా: భవిష్యత్‌లో భారత రాజకీయ వ్యవస్థను గురించి ఆలోచించడం.
4. హేతుబద్ధ ఆలోచన : దీనినే తాత్విక ఆలోచన అని కూడా అంటారు.
   - ఇది అత్యున్నతమైన ఆలోచనా పద్ధతి.
   - ఈ పద్ధతిలో వివిధ రకాల భావనలను నిర్దిష్టమైన లక్ష్యాలతో హేతుబద్ధమైన వరుసక్రమంలో ఆలోచించి సమస్యా పరిష్కారం ను చేయడం జరుగుతుంది.
   - ఉదా : త్రిభుజంలో మూడు కోణాల మొత్తం $180^0$ కావున విషమ బాహుత్రిభుజంలో కూడా మూడు కోణాల మొత్తం $180^0$ అని నిర్ధారించడం.
5. సమైక్య ఆలోచన : వ్యక్తి తనకు అందుబాటులో దత్తాంశాలను ఉపయోగించి సమస్యకు ఒకే పరిష్కారాన్ని సూచిస్తాడు.
   - సమాధానాన్ని ఇవ్వడానికి ఉపయోగించే సాంప్రదాయక పద్ధతి ఇది.
   - సమైక్య ఆలోచనాశక్తి గలవారు ప్రజ్ఞా పరీక్షలో ఎక్కువ స్కోరు సాధిస్తారు.
6. విభిన్న ఆలోచన : సమస్యకు ఒక పరిష్కారం మార్గం కాక సమాన ప్రాధాన్యంగల అనేక పరిష్కార మార్గాలను సూచించగల శక్తి.
   - వీరు సృజనాత్మక పరీక్షలలో అత్యధిక స్కోరును సాధిస్తారు.

# డి.యస్.సి. 2006 స్కూల్ అసిస్టెంట్ - సైకాలజీ పేపర్

1. శిరోపాదాభిముఖ వికాస సూత్రము ఈ క్రింది దానిని తెలుపుతుండి.
   1. శిరస్సు వికము సరిగ్గా వుంటే మిగిలిన భాగాల అభివృద్ధి బాగుగా వుంటుంది.
   2. వికాసం తల నుంచి ఆరంభమై కింది శరీర భాగాలకు విస్తరిస్తుంది.
   3. శిరస్సు మరియు మిగిలిన శరీర భాగాలు విడదీయరానివి.
   4. వికాసము దేహ మధ్యస్థ భాగాన ఆరంభమై వెలుపల దూరంగా ఉన్న భాగాలకు విస్తరిస్తుంది.
2. ఒక విద్యార్థి శారీరక వయస్సు 10 సంవత్సరాలు. అతడి మానసిక వయస్సు 4 సంవత్సరాలు. అతని ప్రజ్ఞాలబ్ధి
   1. ఇంత అని నిర్ధిష్టంగా చెప్పలేము 2. సగటు కంటే ఎక్కువ.
   3. సగటు గా వుంటుంది. 4. సగటు కంటే తక్కువ.
3. 'బహుళ వైకల్యం 'భావన
   1. ఏదైనా ఒక వైకల్యం ఎక్కువగా వుండును. 2. ఒకే రకం వైకల్యం వున్న పిల్లలు ఎక్కువమంది వుండడము.
   3. ఒక వ్యక్తికి ఒక రకం వైకల్యం కంటే ఎక్కువ వైకల్యాలు వుండటం. 4. వివిద రంగాలలో వైకల్యం వుండటం.
4. ఇప్పుడు చూస్తున్న విషయము ఇంతకు మందెప్పుడో చూసినట్లు భ్రమ కలుగుట.
   1. విస్మృతి 2. జైగార్నిక్ ప్రభావం 3. దైజాపు 4. నిష్క్రియాత్మక స్మృతి
5. ఒక సంస్థలో పనిచేసే వ్యక్తి, ఆసంస్థ పేరు చెప్పి గౌరవాన్ని పెంచుకోవడం అనునది
   1. తాదాద్మీకరణం 2. స్వైర కల్పన 3. విస్తాపనము 4. ప్రక్షేపణం
6. మార్గదర్శకత్వము
   1. ప్రతి విద్యార్ధికి అవసరము. 2. సమస్యలు విద్యార్థులకు మాత్రమే అవసరము
   3. తల్లిదండ్రులు నిరక్షరాస్యులైన విద్యార్థులకు మాత్రమే అవసరము. 4. పదవ తరగతి విద్యార్థులకు అవసరం
7. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందిచవలసనది.
   1. క్లాస్ టీచర్ 2. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు 3. ఉపాధ్యాయులందరు 4. ప్రధానోపాధ్యాయుడు
8. సృజనాత్మక అభివృద్ధికి దోహద పడనిది
   1. వినూత్న ఆలోచన 2. విభిన్నాలోచన 3. అమూర్త ఆలోచన 4. సమైక్య ఆలోచన
9. పరతంత్ర చరము అనగా
   1. ప్రతి విషయములో విద్యార్థి ఇతరులపై ఆధారపడడం 2. స్వతంత్ర చరము ప్రభావానికి లోన కాని చరం
   3. జోక్యం చేసుకొనునది. 4. స్వతంత్ర చరము ప్రభావానికి లోనయ్యే చరం
10. పియాజే ప్రకారము సంజ్ఞానాత్మక వికాసం దాదాపుగా పూర్తి అయ్యే వయస్సు
    1. 12 సంవత్సరములు 2. 16 సంవత్సరములు 3. 20 సంవత్సరములు 4. 21 సంవత్సరములు

11. ప్రాజెక్టు పద్ధతికి ఈ క్రింది అభ్యసనా సిద్ధాంతము మూలము

1. కార్యసాధక 2. యత్న - దోష 3. అంతర్‌దృష్టి 4. సాంప్రదాయక

12. తరగతి గది నిర్వహణకు అంతగా ఉపయోగపడనిది.

1. ప్రేరణ 2. దండన 3. ప్రజాస్వామిక వాతావరణము 4. ఉపాధ్యాయుడు విద్యార్థులతో స్నేహ పూర్వకంగా వుండుట.

13. పట్టభద్రుడైన ఒక వ్యక్తి తనకు ఇష్టం లేని వ్యవసాయ వృత్తి మరియు బి.ఇడి., కోర్సులలో ఏదో ఒకటి ఎన్నుకోవలసి వచ్చినపుడు అతడు ఎదుర్కొనే సంఘర్షణా స్థితి

1. ఉపగమ - ఉపగమ సంఘర్షణ 2. పరిహార - పరిహార సంఘర్షణ

3. పరిహార - ఉపగమ సంఘర్షణ 4. ద్విఉపగమ పరిహారము

14. TAT పరీక్ష

1. ప్రక్షేపక పరీక్ష 2. అభ్యసన పరీక్ష 3. వైఖరి పరీక్ష 4. ఆసక్తి పరీక్ష

15. తరగతి గదిలో విద్యార్థుల ప్రతినిధిని నియమించుటలో ఉపయోగపడేది

1. సిరామరకల పరీక్ష 2. శారీరక పరీక్ష 3. సోషియోగ్రామ్ 4. ప్రజ్ఞాపరీక్ష

16. ఉద్దీపన లేకుండానే ప్రతిస్పందన ఏర్పడే అభ్యసన సిద్ధాంతము

1. సాంప్రదాయక 2. కార్యసాధక 3. యత్న-దోష 4. అంతర్‌దృష్టి

17. ఇంటర్వ్యూ పద్ధతి ద్వారా సేకరించిన సమాచారము సరియైనది కాదని అనుకున్నప్పుడు ఉపాధ్యాయుడు ఈ క్రింది పద్ధతిని ఉపయోగించవచ్చును.

1. కౌన్సిలింగ్ పద్ధతి 2. అంతఃపరీక్షణ పద్ధతి 3. పరిశీలనా పద్ధతి 4. చికిత్సా పద్ధతి

18. ఒక విద్యార్థి ప్రశ్నలకు జవాబులను చూడకుండా పుస్తకములో వున్నది వున్నట్లుగా వ్రాయగలడు. ఆ విద్యార్థి

1. చదువు పట్ల ఆసక్తి కలిగిన వాడు. 2. బహుముఖ ప్రజ్ఞకలవాడు. 3. సృజనాత్మకత కలవాడు

19. ' ఆవిష్కరణ అభ్యసనము ' వీరు ప్రతిపాదించిన సిద్ధాంతమునకు సంబంధించినది.

1. బ్రూనర్ 2. బీనే 3. ఆగస్టీన్ 4. థార్న్‌డైక్

20. ఏ వ్యక్తి రంగములో రాణిస్తాడో తెలుసుకొనుటకు అనువైనది.

1. ప్రజ్ఞాపరీక్ష 2. సహజ సామర్థ్య పరీక్ష 3. వ్రాత పరీక్ష 4. తరగతి గదిలో నిర్వహించే పరీక్షలు

21. సామన్య సంభావ్యతా వక్ర రేఖలో అంకమధ్యమము $+2\sigma$ అంకమధ్యమము - $2\sigma$ ల మధ్య వుండే స్కోరు

1. 68.261% 2. 95.4% 3. 94.5% 4. 95%

22. వ్యక్త్యంతర బేధాలు

1. వివిధ వ్యక్తులు ఒకే సన్నివేశములో వివిధ రకాలుగా ప్రవర్తించుట. 2. ఒకే వ్యక్తి వివిధ సన్నివేశాల్లో ఒకే రకంగా ప్రవర్తించుట

3. ఒకే వ్యక్తి వివిధ సన్నివేశాల్లో వివిధ రకాలుగా ప్రవర్తించుట 4. వ్యక్తుల ప్రవర్తనకు సన్నివేశాలకు సంబంధము లేకుండుట

23. విస్మృతికి కారణము కానిది.

1. మార్కుల కొరకు చదవడం 2. అర్థమైనా కాకపోయినా చేర్చుకోవడం

3. అవగాహన చేసుకొని చదవడం 4. ఉపాధ్యాయుడు విధించే దండనకు భయపడి చదవడం

24. ఆంగ్లములో ‘But‘ అనే పదమును నేర్చుకున్న తరువాత ‘Put‘ ను నేర్చుకొనేప్పుడు జరిగే అభ్యసన బదలాయింపు

1. శూన్యం 2. ద్విపార్శ్వము 3. అనుకూలము 4. ప్రతికూలము

25. ఆరు నెలల పాపను అధ్యయనము చేయుటకు ఉపయోగపడని పద్ధతి

1. ప్రయోగాత్మక పద్ధతి 2. పరిశీలనా పద్ధతి 3. అంతఃపరీక్షణ పద్ధతి 4. వ్యక్తి అధ్యయన పద్ధతి

26. కౌమార దశని “ ఒత్తిడి, ప్రయాస, కలత, జగడాలతో కూడుకొన్న దశ ” అని నిర్వచించినది.

1. కోహ్లన్ 2. స్టాన్లీహాల్ 3. వాట్సన్ 4. బాగ్లే

27. ఒక విద్యార్థికి ఆటలో మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో అమితమైన ఆసక్తి వున్నది. ఈ రెండింటిలో ఏదో ఒక దానిని ఎన్నుకొనుటకు ఆసక్తితో పాటు పరిగణ లోనికి తీసుకోవలసిన అంశము.

1. ఆదాయము 2. సహజ సామర్థ్యము 3. ప్రజ్ఞ 4. తల్లిదండ్రుల ప్రోత్సాహము

28. ఒక తరగతిలోని విద్యార్థులను ఉపాధ్యాయుడు మూడు సమూహాలుగా విభజించినాడు. అందులో మొదటి సమూహము వారికి ఇంటిపని చేసుకొని వస్తే బహుమతి ఇస్తానని ప్రకటించినాడు. రెండవ సమూహము వారికి ఇంటి పని చేసుకొని రాకపోతే దండన వున్నదని తెలిపినాడు. మూడవ సమూహమునకు ఇంటి పని ఇచ్చినాడు, కాని బహుమానాన్ని కాని, దండనను కాని ప్రకటించలేదు. దానిలో నియంత్రిత సమూహము ఏది?

1. మూడవ సమూహము 2. ఒకటవ సమూహము 3. రెండవ సమూహము 4. ఒకటి మరియు రెండవ సమూహము

29. ఈ క్రింది వానిలో ఖచ్చితముగా కొలవగలిగేది.

1. విద్యార్థి వికాసము 2. విద్యార్థి పెరుగుదల 3. విద్యార్థి వివిధ సబ్జెక్టులలో పెందిన జ్ఞానము 4. విద్యార్థి ఉద్వేగాలు

30. ‘కార్య విశ్లేషణ ’ పద్ధతి ఈ క్రింది వారిలో వీరికై ఉద్దేశింపబడినది

1. ప్రతి భావంతులకు 2. అభ్యసనలో వెనుకబడిన వారికి 3. బుద్ధిమాంద్యులకు 4.సందర్భానుసారంగాఎవరికైనను కావచ్చును

31. సాంప్రదాయక నిబంధనములో ‘గంట’ శబ్దము

1. సహజ మరియు అసహజ ఉద్దీపన 2. సహజ ఉద్దీపన 3. అసహజ ఉద్దీపన 4. యాత్రిక ఉద్దీపన

32. ఒక విద్యార్థికి వయస్సుకు మించిన అంశాలను బోధించినప్పుడు ఈ క్రింది సూత్రాన్ని పాటించనట్లు

1. అభ్యాస నియమము 2. సంసిద్ధతా నియమము 3. నిబంధనా నియమము 4. కార్యసాధక నియమము

33. ఒక విద్యార్థి బాగుగా నేర్చుకొనుటకు ఈ క్రింది వానిలో ఎక్కువగా ఉపయోగపడే కారకము

1. సరియైన పాఠ్యపుస్తకాలు 2. బహిర్గత ప్రేరణ 3. దండన 4. అంతర్గత ప్రేరణ

34. అనిర్దేశిక కౌన్సిలింగ్

1. స్వేచ్ఛగా చేయు కౌన్సిలింగ్ 2. నిర్దిష్ట లక్ష్యము లేకుండా కౌన్సిలింగ్ చేయుట
3. కౌన్సిలర్ ప్రముఖ స్థానమాక్రమిస్తాడు 4. కౌన్సిలీ ప్రముఖ స్థానమాక్రమిస్తాడు

35. సామాన్య సంభావ్యతా వక్రరేఖలో వైషమ్యం విలువ
1. 0 2. 0.263 3. 2 4. 3

36. వైఖరులను కొలిచేందుకు ఉపయోగించే మాపని
1. వెష్లర్ మాపని 2. బొగార్డస్ సోషల్ డిస్టెన్స్ స్కేలు 3. రోషాక్ సిరామరకల పరీక్ష 4. కాటిల్ మాపని

37. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రత్యేక పాఠశాలల్లో కాక సాధారణ పాఠశాలల్లో అందరితో కలిపి అందించే విద్య
1. ప్రత్యేక 2. సమైక్య 3. సహిత లేదా విలీన 4. సమైక్య లేదా ప్రత్యేక

38. రావన్స్ ప్రొగ్రెసివ్ మాత్రికల పరీక్ష
1. సహజ సామర్థ్య పరీక్ష 2. ప్రజ్ఞా పరీక్ష 3. మూర్తిమత్వ పరీక్ష 4. ఆసక్తి పరీక్ష

39. కోటి సహసంబంధ గుణకం కనుగొనుటకు సూత్రము
1. $1 - \left[\frac{6\Sigma D}{N(N^2-1)}\right]$ 2. $1 - \left[\frac{6\Sigma D^2}{N(N^2-1)}\right]$ 3. $1 - \left[\frac{6\Sigma D^2}{N(N-1)}\right]$ 4. $1 - \left[\frac{6D^2}{N(N^2-1)}\right]$

40. పరిశీలన ద్వారా అభ్యసించవచ్చునని ప్రతిపాదించిన మనో విజ్ఞాన శాస్త్రజ్ఞుడు
1. బ్రూనర్ 2. థార్న్‌డైక్ 3. స్కిన్నర్ 4. బందూరా

## డి.యస్.సి. 2006 ఎస్.జి.టి. - సైకాలజీ పేపర్

1. నవజాత శిశువు దశ
1. రెండు వారాల నుండి రెండు సంవత్సరాల వరకు 2. గర్భస్థ శిశువు నుంచి పుట్టిన తర్వాత రెండు వారాల వరకు
3. జననంతో మొదలయి రెండు వారాల వరకు 4. జననంతో మొదలయి రెండు సంవత్సరాల వరకు

2. "ప్రయోజనాత్మకంగా ప్రవర్తించడానికి, హేతుబద్ధంగా ఆలోచించడానికి, తన చుట్టూ వున్న పరిసరాలతో ఫలప్రదంగా మసలుకోవడానికి వ్యక్తికి అవసరమయ్యే సామర్థ్యము" నే ప్రజ్ఞ అని నిర్వచించినది
1. బినే 2. థార్న్‌డైక్ 3. వెష్లర్ 4. టెర్మన్

3. అంతర్గత బేధాలు
1. ఒక విద్యార్థికి మరొక బడటికి అగుపడకుండా వుండే బేధాలు 2. ప్రతి ఒక్కరిలో వుంటాయి
3. కొంతమందిలోనే వుంటాయి 4. విద్యార్థులలోనే వుంటాయి

4. పాఠశాల పూర్వ దశ అని దీనిని అంటారు ?
1. యవ్వనారంభ దశ 2. శైశవ దశ 3. ఉత్తర బాల్యం దశ 4. పూర్వ బాల్య దశ

5. అభ్యసనాన్ని మెరుగు పరిచే ప్రధాన కారకము.

1. చదవక పోతే దండించడము 2. చదవాలనే అంతర్గత ప్రేరణ 3. చదవాలనే బహిర్గత ప్రేరణ 4. ఉదయాన్నే లేచి చదవడం

6. ఒక విద్యార్థికి సృజనాత్మకత పెరుగుతూ వుంటే పరీక్షలలో వచ్చే మార్కులు తక్కువ అవుచున్నవి. ఇది ఏ రకమైనసంబంధాన్ని తెలుపుతుంది ?

1. నిర్దిష్టంగా ఏ సంబంధమని చెప్పలేము2. ధనాత్మక సంబంధము3. ఋణాత్మక సహసంబంధము 4. శూన్య సహ సంబంధము

7. అతి అభ్యసనము వలన

1. ఒకదానికి ఒకటిగా తికమక పడుతారు 2. అతిగా మాట్లాడుతారు

3. దారణ పెరుగుతుంది 4. ఏమి చదువుచున్నారో అర్థం కాని పరిస్థితి

8. పిల్లలు పాఠశాలకు సమయానికి వస్తే బహుమానాన్ని ప్రకటించి, ఒక ఆరు నెలలు బహుమానాలను ఇచ్చిన తదుపరి, బహుమానాన్ని ఇవ్వటము ఆపితే పిల్లలు సమయానికి రాకపోవుటము ఈ క్రింది నియమముపై ఆధారపడి వున్నది.

1. విచక్షణ 2. విరక్తి 3. విరమణ 4. పునర్బలనం

9. ఉపాధ్యాయుడు తమ విద్యార్థులలో గుర్తించిన అభ్యసన దోషాలను తొలగించడానికి చేయు పరిశోధన

1. మార్కుల కొరకై చేయు పరిశోధన 2. చర్యాత్మక పరిశోధన 3. మౌలిక పరిశోధన 4. సౌలభ్య పరిశోధన

10. వయస్సుతో నిమిత్తము లేకుండా ఎవరు ఎక్కువ పొడవు వుంటే వారే పెద్దవారిని గ్రహించే దశ

1. అమూర్త ప్రచాలక 2. సంవేదన - చాలక దశ 3. మూర్త ప్రచాలక దశ 4. నవ జాత శిశువు దశ

11. ఒక ఉపాధ్యాయుడు, విద్యార్థులు ఇంటి వద్ద చదివే సమయం మరియు వారు పొందే మార్కులకు సంబంధించి ప్రయోగమును నిర్వహించదలచెను. ఈ ప్రయోగములో విద్యార్థుల ఏకాగ్రత

1. ప్రాథమిక చరం 2. స్వతంత్ర చరం 3. పరతంత్ర చరం 4. జోక్యం చేసుకొనే చరం

12. వైషమ్యం అనగా

1. అంకమధ్యమం మరియు ప్రామాణిక విచలనలా కూడిక

2. పౌనఃపున్య విభాజకం నుంచి పొందిన దత్తాంశాల రేఖా స్వరూపానికి, సామాన్య విభాజక వక్రానికి మధ్య గల విచలనము

3. ఎలాంటి కారణము లేకుండా విద్యార్థిని తిట్టడము 4. విద్యార్థుల మార్కుల సరాసరికి మరియు బహుళకానికి మధ్య ఉండే తేడా

13. ఈ క్రింది వానిలో ఏది నేర్చుకొనుటకు అభ్యస నియమము తప్పనిసరి

1. టైపు చేయుటకు 2. ఇంటి పని చేయుటకు 3. లెక్కలు చేయుటకు 4. సృజనాత్మక కృత్యము చేయుటకు

14. 'కార్య క్రమాయుత అభ్యసనము' ఈ క్రింది సిద్ధాంతముపై ఆధారపడి యున్నది.

1. అంతర దృష్టి అభ్యసన సిద్ధాంతము 2. శాస్త్రీయ నిబంధన సిద్ధాంతము 3. యత్న-దోష సిదాంతము 4. కార్య సాధక నిబంధము

15. ఈ క్రింది పద్ధతులలో ఎక్కువ ఆత్మాశ్రయత కలిగినది.

1. పరిశీలనా పద్ధతి 2. ప్రయోగపద్ధతి 3. అంతఃపరిశీలన పద్ధతి 4. వ్యక్తి అధ్యయన పద్ధతి

16. తొమ్మిది మంది విద్యార్థులకు గణితములో వచ్చిన మార్కులు 50, 40, 65, 60, 85, 35, 90, 70, 60 ఈ మార్కులు మధ్య గతం

1. 60 2. 61.66 3. 70 4. 50

17. ప్రతిభావంతులైన పిల్లలకు విద్య గరపడం

1. తగిన విద్యా కార్యక్రమాల ద్వారా ఏ పాఠశాలలోనైనా సాధ్యమే. 2. ప్రభుత్వ పాఠశాలలో సాధ్యం కాదు

3. ప్రవేటు ఇంగ్లీషు మీడియమ్ పాఠశాలలో మాత్రమే సాధ్యం. 4. గ్రామాలలోని ఏ పాఠశాలలో కూడా సాధ్యం కాదు.

18. తిరోగమన అవరోధం అనగా

1. గతంలో నేర్చుకొన్న విషయాలు ఇప్పడు నేర్చుకొన్న విషయాలను ఆటంక పరచడం 2. ఆలోచనలు తిరోగమనముగా వుండటము

3. చెడు ప్రవర్తనకు ఆకర్షితులు కావడం 4. కొత్తగా నేర్చుకున్న విషయాలు గతంలో నేర్చుకున్న విషయాల పునఃస్మరణకు అవరోధం కలిగించడం

19. శ్రేష్ఠ గ్రహణ కౌన్సిలింగ్‌లో

1. వివిధ రకాలైన మంత్రణాల నుంచి మంచి విషయాలను గ్రహించి వాటిని అమలు చేస్తారు. 2. కౌన్సిలర్ ప్రముఖ స్థానమాక్రమిస్తాడు

3. కౌన్సిలీ ప్రముఖ స్థానమాక్రమిస్తాడు 4. కౌన్సిలర్ మరియు కౌన్సిలీ ఇద్దరు కూడ నిష్క్రియాత్మకంగా వుంటారు.

20. ఎలాంటి శిక్షణ లేకుండానే ఒక విద్యార్థి పాటలను బాగుగా పాడుచున్నాడు. దీనిని

1. ఆ విద్యార్థి ప్రజ్ఞగా చెప్పవచ్చును 2. అదృష్టము అనవచ్చును

3. సహజ సామర్థ్యము అనవచ్చును 4. పాఠ్యేతర విషయములలో ఆసక్తి అనవచ్చును

21. ఈ క్రింది వానిలో అభ్యసనము కానిది

1. మాతృ భాష నేర్చుకోవడం 2. ఈత నేర్చుకోవడం 3. చూసి వ్రాయడం 4. గౌణ లైంగిక లక్షణాలను పొందటము

22. ఒక విద్యార్థి వాస్తవిక వయస్సు ఎంతైతే వున్నదో అంతే మానసిక వయస్సు వున్నట్లయితే, ఆ విద్యార్థి ప్రజ్ఞాలబ్ధి

1. 120 2. 80 3. 90-110 4. 100

23. ఒక ఆరవ తరగతి విద్యార్థి ఒక కథను నేర్చుకొనుటకు 10 సార్లు చదివినాడు. రెండు నెలల తర్వాత అదే కథను నేర్చుకొనుటకు మరల 5 సార్లు చదివినాడు. ఆ విద్యార్థి పొదుపు గణన.

1. 10 2. 60 3. 50 4. 40

24. సాంఘిక అభ్యసనా సిద్ధాంతమును ప్రతిపాదించినది.

1. స్కిన్నర్ 2. బండూరా 3. థారన్‌డైక్ 4. ఇవాన్ పావ్‌లోవ్

25. పెద్దవారు పరిస్థితులను ఎదుర్కొనలేక చిన్న పిల్లల లాగా ప్రవర్తించటాన్ని ఇలా అంటారు.

1. తాదాత్మీకరణం 2. ప్రతిగమనం 3. పరిహారము 4. దమనం

26. సృజనాత్మక ప్రక్రియ దశలు వరసగా

1. సన్నాహం, అంతర్ దృష్టి, గుప్త, స్థితి నిరూపణం 2. సన్నాహం, అంతర్ దృష్టి, నిరూపణం, గుప్తస్థితి.

3. సన్నాహం, గుప్తస్థితి, అంతర్ దృష్టి, నిరూపణం 4. గుప్త స్థితి, సన్నాహం, అంతర్ దృష్టి, నిరూపణం.

27. ఎవరైనా ఒక రంగములో రాణించాలంటే

1. మార్కులు బాగా రావాలి 2. ఆసక్తి ఉండాలి 3. ప్రజ్ఞ ఉంటే చాలు 4. ఆసక్తి మరియు సహజ సామర్థ్యము ఉండాలి

28. వైఖరులు

1. పాఠశాలలో చేరిన తరువాత ఏర్పడతాయి 2. అభ్యసనము వల్ల ఏర్పడతాయి

3. ఎలా ఏర్పడతాయో నిర్దిష్టంగా చెప్పలేము 4. పుట్టుకతో వస్తాయి

29. బెల్స్ అడ్జస్ట్‌మెంటు ఇనెంటరి

1. గృహం, ఆరోగ్యం, సాంఘిక, ఉద్వేగ మరియు వృత్తి సర్దుబాటుకు సంబంధించినది.

2. పాఠశాల బెల్‌కు విద్యార్థుల ప్రవర్తనకు సంబంధము వున్నది లేనిది తెలుసుకొనుటకు

3. పాఠశాల వదలుటకు కొట్టిన లాంగ్‌బెల్ అప్పుడు విద్యార్థులను పరిశీలించుటకు ఉపయోగపడుతుంది

4. పాఠశాల ప్రారంభము అగుటకు కొట్టిన బెల్‌కు మరియు లాంగ్ బెల్‌కు మధ్య విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించుటకు ఉపయోగపడుతుంది.

30. సిరా మరకల పరీక్షను రూపొందించినది

1. బీనే 2. మిన్నెపాట 3. వినిలాండ్ 4. హెర్మన్‌రోషాక్

31. ఎరిక్‌సన్ మనో-సాంఘిక వికాస సిద్ధాంతములోని క్రీడాదశ లక్షణాలు

1. చొరవ చూపడం - తప్పు చేశానన్న భావన 2. స్వయం ప్రతిపత్తి - సందేహం 3. నమ్మకం - అపనమ్మకం

4. శ్రమించడం - న్యూనత

32. సాధారణ పాఠశాలలో చేర్చుటకు వీలుగా లేని పిల్లలు

1. అభ్యసనలో వెనుకబడిన పిల్లలు 2. ప్రతిభావంతులైన పిల్లలు 3. అత్యధిక సృజనాత్మకత గల పిల్లలు

4. అత్యధిక బుద్ధి మాంద్యత గల పిల్లలు

33. విద్యార్థులలో భావనలు ఏర్పడడం

1. ఉపాధ్యాయులకు సంబంధము లేదు 2. వారి ప్రజ్ఞ పై మాత్రమే ఆధారపడి వుంటుంది

3. ప్రజ్ఞతో పాటు బోధనాభ్యసన అనుభవాలను బట్టి 4. గర్భస్థ శిశు దశలో జరుగుతుంది

34. ఒక విషయాన్ని బాగా జ్ఞాపకము వుంచుకొనుటకు చేయవలసినది

1. పునఃస్మరణ 2. ప్రొద్దునే లేని చదవడం 3. యాంత్రికంగా పదే పదే చదవడం 4. చేయటము ద్వారా నేర్చుకోవడం

35. 'అభ్యసనా బదలాయింపు' ను ఇలా నిర్వచించవచ్చును.

1. ఒక స్థితిలో జరిగిన అభ్యసనం పూర్తిగా గానీ, పాక్షికంగా గానీ ఇతర పరిస్థితులకు అనుప్రయుక్తం కావడం

2. ఒక చేతితో చేసనది మరొక చేతితో చేయగలగటం 3. ఒక స్థితిలో నేర్చుకున్నది మరొక స్థితిలో ఉపయోగపడడం

4. ఒక తరగతిలో నేర్చుకున్నవి మరొక తరగతిలో గుర్తుంచుకోవడం

36. ఒక విద్యార్థి చదువులో వెనుకబడుటకు గల కారణమును తెలుసుకొనుటకు సరైనది

1. రోజూ ఎంత సమయము చదువుచున్నాడో తెలుసుకొనుట 2. విద్యార్థి తల్లిదండ్రుల విద్యాస్థాయి 3. పరిశీలనా పద్ధతి

4. వ్యక్తి అధ్యయన పద్ధతి

37. పిల్లలు చేసే పనులకు ప్రతిస్పందనలుగా వచ్చే శిక్ష, బహుమానం, అభిమానం మొదలైన వాటి ఆధారంగా పెంపొందే నైతిక వికాస దశ

1. నైతిక స్థాయి 2. సాంప్రదాయ స్థాయి 3. పూర్వ సాంప్రదాయ స్థాయి 4. ఉత్తర సాంప్రదాయ స్థాయి

38. ఉపాధ్యాయుడికి ఉండవలసిన అతి ముఖ్యమైన అంశము

1. మానసిక ఆరోగ్యమును కలిగి వుండటము 2. కోపము లేకుండా వుండటము

3. నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తూ పిల్లలతో ఇంటిపనిని చేయించడం 4. పిల్లల తల్లిదండ్రులతో సత్సంబంధాలను కలిగి వుండటము.

39. అశాబ్దిక పరీక్షలు

1. చదువురాని వయోజనుల కొరకు 2. అక్షరాస్యులకు మాత్రమే ఉద్దేశించినవి 3. నిరక్ష్యరాస్యులకు మాత్రమే ఉద్దేశించినవి

4. ఎవరికైనను కావచ్చును

40. ఒక విద్యార్థి మొదట ఇచ్చిన ఐదు లెక్కలను ఎంత ప్రయత్నించినప్పటికి చేయలేకపోయినాడు. ఆరవ లెక్క అతడు చేయగలిగేది అయినప్పటికి అతడు చేయలేదు. దానిని వివరించే సూత్రము.

1. యత్న - దోష నియమము 2. అభ్యాసన నియమము 3. సంసిద్ధతా నియమము 4. ఫలిత నియమము

## సైకాలజీ మోడల్ పేపర్

1. ప్రయోగంలో ఒక ఫలితాన్ని కలిగించడానికి క్రమబద్ధంగా, స్వతంత్రంగా ఉపయోగించే చరాన్ని ఏమంటారు?

1. మధ్యస్థ చరము 2. పూర్వచరము 3. పరతాంత్ర చరము 4. స్వతంత్ర చరము

2. స్మృతి -విస్మృతి ఎట్లా సంభవిస్తాయి? అనేది విద్యా మనోవిజ్ఞాన శాస్త్ర పరిధిలోని ఈ ప్రవర్తనాంశములోనిది

1. విద్యాసాధన 2. సాంఘికీకరణ 3. విద్యార్థిమూలప్రవృత్తి 4. అభ్యసన ప్రక్రియ

3. స్మృతి యొక్క ముఖ్యకారకం ?

1. అభ్యసనం 2. ధారణ 3. గుర్తింపు 4. పునఃస్మరణ

4. ఉత్సుకత దీని నుండి ఉద్భవిస్తుంది

1. ప్రేరకం 2. లక్ష్యం 3. అవసరం 4. ప్రోత్సాహకం

5. ఉద్దేశపూర్వక విస్మృతి

1. అమ్నీషియా 2. ఫ్యూడ్ 3. దమనం 4. అవరోధం

6. ఒక వ్యక్తి నిర్వహణలో సంఘర్షణకు గురి అయితే అతనికి ఈ మార్గదర్శకత్వం అవసరం.

1. సామాజిక మార్గదర్శకత్వం 2. ఔద్యోగిక మార్గదర్శకత్వం 3. విద్యా విషయక మార్గదర్శకత్వం 4.వ్యక్తిగత మార్గదర్శకత్వం

7. థర్‌స్టన్ ప్రాథమిక శక్తుల సిద్ధాంతం అదారంగా రూపొందించిన సహజ సామర్థ్యల పరీక్ష

1. డిఫరెన్షియల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ 2. ఫ్లైయింగ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ 3. టీచింగ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ 4. మెట్రోపాలిటన్ రెడినస్ టెస్ట్

8. నిరక్షరాస్యుల ప్రజ్ఞను సామూహికంగా మాపనం చేయడానికి ఉపయోగపడే పరీక్ష

1. భాటియా ప్రజ్ఞా పరీక్ష 2. ఆర్మీ ఆల్ఫా పరీక్ష 3. ఆర్.పి.ఎమ్. టెస్ట్ 4.వెష్లర్ మాపని

9. వైఖరులకు సంబంధించి క్రింది ప్రవచనాలలో సరికానిది ఏది.

1. ఇవి అభ్యసనం వలన ఏర్పడవు 2. ఇవి మారుతు ఉంటాయి 3. ఇవి వ్యక్తి యొక్క ఉద్వేగాలతో కలసి పనిచేస్తాయి
4. 1 మరియు 3

10. ముందుగానే యోచించిన సన్నివేశంలో వ్యక్తిని వుంచి వారి ప్రతి స్పందనల ఆధారంగా మూర్తిమత్వాన్ని మాపనం చేయునవి.
1. మూర్తి మత్వ శోధికలు 2. స్థితి పరీక్షలు 3. వైఖరి మాపనలు 4. ప్రశ్నావళి

11. ఎరిక్సన్ ప్రకారం కౌమారదశలో పిల్లవాడు ఈ మనోసాంఘిక క్లిష్ట పరిస్థితినిఎదుర్కుంటాడు
1. చొరవచూపడం-తప్పుచేశానన్న భావన 2. పాత్ర గుర్తింపు - సంగ్ధిత 3. సన్నిహితం - ఏకాంతం
4. శ్రమించడం-న్యూనతాభావం

12. విద్యార్థికి ఉపాధ్యాయుడు, పెట్టిన ఈ పరీక్షలో ఫస్ట్ వచ్చిన వారికి బహుమతి ఇస్తానని ప్రకటించాడు. దీని వలన ఆ విద్యార్థి ఫస్ట్ ర్యాంకు సాధించాలని కృషి చేసాడు. ఇది ఏ అభ్యసనా సిద్ధాంతమునకు సంబంధించినది.

13. పూర్వపరిచయం గల విషయాలు నేర్చుకునేటప్పుడు ఏరకమైన అభ్యసన వక్రరేఖ ఉంటుంది.
1. కుంభాకార 2. పుటాకార 3. కుంబాకార - పుటాకార 4. ఒ అక్షానికి సమాంతరం

14. పొదుపు పద్ధతిని ప్రవేశపెట్టినది.
1. ఎబ్బింగాన్ 2. విలియంజేమ్స్ 3. విల్‌బర్ట్‌జేమ్స్ 4. లెవిన్

15. పరీక్ష సరిగా వ్రాయకపోవడానికి కారణం అడగగా, పరీక్షలవలన ఉపయోగం లేదు అనే కుర్రవాడు ఉపయోగించే రక్షణతంత్రం.
1. హేతుకీకరణం 2. ప్రక్షేపనం 3. పరిహారం 4. విస్తాపనం

16. క్రింది వాక్యానాలలో సరైనది కానిది.
1. మూర్తిమత్వం గతిశీలమైనది 2. మూర్తిమత్వం వ్యక్తి యొక్క వివిధ లక్షణాల సమ్మేలనం
3. సమరూప కవలలు ఒకే మూర్తి మత్వాన్ని కలిగి ఉంటారు. 4. మూర్తిమత్వం ఏకీకృతమైనది

17. విద్యార్థులు సూత్రాలు, సిద్ధాంతాలలోని సమనత వలన అభ్యసన బదలాయింపు జరుగుతుందని పేర్కొన్న సిద్ధాంతం
1. ఆదర్శాల సిద్దాంతం 2. సామాన్యీకరణ సిద్దాంతం 3. సమరూప మూలకాల సిద్దాంతం 4. ట్రాన్స్‌పొజిషన్ సిద్దాంతం

18. విరోధ స్వభావం ఏ దశకు చెందిన శిశువు యొక్క లక్షణం
1. ఉత్తర బాల్య దశ 2. ఉత్తర కౌమార దశ 3. యవ్వనారంభ దశ 4. పూర్వకౌమార దశ

19. తరగతి గదిలో పిల్లలతో పాటు ఉంటూ వారి సహజ సిద్ధ ప్రవర్తనను పరిశీలించండం ఏరకమైన పరిశీలన.
1. ప్రయోగాత్మక పరిశీలన 2. నియంత్రిత పరిశీలన 2. అనియంత్రిత పరిశీలన 4. కృత్రిమ పరిశీలన

20. $\text{Mdn} = L + \left[\frac{\frac{N}{2} - \text{Cum F}}{\text{fm}}\right] \times i$ లో fm అనగా
1. మాధ్యమిక తరగతి దిగువ హద్దు 2. మాధ్యమిక తరగతి సంచిత పౌనఃపున్యం 3. మాధ్యమిక తరగతి ముందున్న తరగతి పౌనఃపున్యం 4. మాధ్యమిక తరగతి పౌనఃపున్యం

21. అత్యంత విశ్వసనీయమైన చరశీలతామానం
1. చతుర్థాంశక విచలనం 2. ప్రామాణిక విచలనం 3. ప్రథమ విచలనం 4. సగటు విచలనం

22. సామన్య విభజన వక్రరేఖలో అంకమధ్యమం, -2 ప్రామాణిక విచలనాలకు మధ్య విస్తరించి ఉండే దత్తాంశాలు
1. 95.44% 2. 47.72% 3. 68.26% 4. 34.13%

23. ఈ పరిశోధన ఫలితంగా సూత్రాలు, సిద్ధాంతాలు రూపొందించబడవు.
1. చర్యాత్మక పరిశోధన 2. మౌలిక పరిశోధన 3. వర్ణనాత్మక పరిశోధన 4. తీవ్రత

24. క్రింది వానిలో అవధానానికి సంబంధించిన వ్యక్తిగత కారకం కానిది.
1. వాత్సల్యం 2. అవసరం 3. అభిరుచి 4. తీవ్రత

25. ఒక వ్యక్తి స్నేహితులకు రమ అనే అమ్మాయి దగ్గర పుస్తకం అడిగి తీసుకొని వస్తానని పందెం కాసాడు. కాని ఆ అమ్మాయితో మాట్లాడాలంటే భయం అటువంటి పరిస్థితిలో ఆ వ్యక్తి ఎదుర్కొంటున్న సంఘర్షణ ఏమి?
1.పరిహార-పరిహార 2.పరిహార-ఉపగమ 3.ఉపగమ-ఉపగమ 4.ద్విపరిహార-ఉపగమ

26. "Measurement of Intelligence" గ్రంథ రచయిత
1. బిన్నెట్ 2. కాటిల్ 3. డైక్ 4. గాల్టన్

27. ఫ్రాయిడ్ ప్రకారం ఈ దశలో స్థిరీభవనం చెందుటవలన మొండివారిగా తయారౌతారు.
1. మౌఖిక దశ 2.ఆసన దశ 3. శిశ్న దశ 4. గుప్తదశ

28. ఈ రకమైన మంత్రణంలో సమస్యకు ఎక్కువ ప్రాధాన్యత యివ్వబడుతుంది
1. అనిర్ధేశిక 2. నిర్ధేశిక 3. మిశ్రమ 4. 1 మరియు 2

29. బండూరా ఏ దేశానికి చెందినవాడు
1. ఆస్ట్రేలియా 2. స్విట్జర్లాండ్ 3. కెనడా 4. ఫ్రాన్స్

30. క్రెష్మర్ ప్రకార బాహ్య వర్తులు
1. వికృతకాయులు 2. ప్రాంశుకాయులు 3. లంబకృశకాయులు 4.పీవరకాయులు

31. అన్ని రకాల కారకాలు ప్రజ్ఞను నిర్ణయిస్తాయని పేరొన్నది
1. స్పియర్‌మన్ 2. థర్‌స్టన్ 3. బినే 4. థార్న్‌డైక్

32. క్రింది వాటిలో డెఫరెన్షియల్ అప్టిట్యూడ్ టెస్ట్‌లోని ఉప పరీక్షకానిది
1. శాబ్దిక వివేచనం 2. సంఖ్యాసామర్థ్యం 3. సాదృశ్యాలు 4. ప్రాదేశక సంబంధాలు

33. ఒకే సమస్యకు అనేక పరిష్కారాలుంటాయని ఏ దశ శిశువు అనుకుంటాడు.
1. సంవేద చాలకదశ 2. మూర్త ప్రచాలక దశ 3. అమూర్త ప్రచాలక దశ 4. పూర్వ ప్రచాలకదశ

34. న్యాయం, ధర్మం మొదలగు వాటి గురించి ఈ దశ శిశువు ఆలోచిస్తాడు
1. సాంప్రదాయదశ 2. ఉన్నత సాంప్రదాయదశ 3. పూర్వ సాంప్రదాయదశ 4. ఉత్తర సాంప్రదాయదశ

35. జ్ఞానేంద్రియ వికాసం ఎక్కువగా జరుగుదశ
1. శైశవ దశ 2. యవ్వనారంభదశ 3. పూర్వకౌమారం 4. ఉత్తర బాల్యం

36. విద్యా తత్వంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చిన వాదం.
1. సంరచనాత్మక వాదం 2. వ్యవహారిక సత్తావాదం 3. ప్రాకృతిక వాదం 4. ఆదర్శ వాదం

37. సంరచనాత్మక వాదం ప్రకారం మనో విజ్ఞాన శాస్త్రం దీనినీ అధ్యయనం చేస్తుంది
1. అచేతనత్వం 2. చేతనత్వం 3. మనస్సులోని విషయాలను 4. 2 మరియు 3

38. ఒక నిర్ధిష్ట దశలో ఆలోచనతో, ఆత్మవిమర్శతో సర్దుబాటు చేసుకోగలిగే శక్తియే ప్రజ్ఞా
1. ఎడ్వర్డ్స్ 2. బినే 3. స్పెన్సర్ 4. స్టెర్న్

39. పదాలు సరిగా పలకకపోవడాన్ని ఏమంటారు.
1. ఆల్బినిజం 2. డిస్‌లెక్సియా 3. సాస్టిసిటీ 4. ఎతిటోసిస్

40. మానసిక వయస్సు అనే భావనను ప్రవేశపెట్టినది.
1. స్టెర్న్ 2. టెర్మన్ 3. బినే 4. గాల్టన్